తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com

WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-2-2018 ఆదివారం సంపుటి : 24 సంచిక : 18 పేజీలు :16 వెల : 6.00



19 నుండి ఎర్ర జొన్నల కొనుగోలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 19నుండి ఎర్ర జొన్నలను కొనుగోలు చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎర్రజొన్నల కొనుగోలు విధివిధానాలపై హైదరాబాద్‌లోని అధికారిక నివాసంలో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఎర్ర జొన్న పంటను రైతులు సాగు చేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 50వేల ఎకరాలో ఎర్రజొన్న సాగైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు మార్క్‌ఫెడ్ ద్వారా ఎర్ర జొన్నలను క్వింటాలుకు 2,300 రూపాయల చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఐదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.



శనివారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతిభవన్ వద్ద రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని మోడీతో ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహాని

పిఎన్‌బి కుంభకోణంలో
పలువురు కీలక వ్యక్తుల అరెస్టు

అధికారులకు సమన్లు పంపిన సివిసి

ఆర్థికశాఖ, బ్యాంక్ అధికారులకూ నోటీసులు



నీరవ్-మెహుల్‌చోక్సీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: దేశ బ్యాంకింగ్‌రంగాన్ని కుదిపేసిన పంజాబ్‌నేషనల్‌బ్యాంకు వేల కోట్ల కుంభకోణంపై కేంద్రవిజిలెన్స్ కమిషన్ ఇటు బ్యాంకు అధికారులు, ప్రభుత్వ ఆర్థికశాఖ అధికారులను కూడా హాజరుకావాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సమన్లను శనివారం జారీచేసింది. ఇప్పటికే ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెకట్రేట్, సిబిఐ, ఆదాయపు పన్నుశాఖ అధికారులు దర్యాప్తుచేస్తున్న ఈకేసులో తాజాగా కేంద్రవిజిలెన్స్ కమిషన్ కూడా బ్యాంకు యాజమాన్యం,ఆర్థికశాఖ అధికారులను హాజరుకావాలని ఆదేశించింది. సివిసికి ఈనెల 19వ తేదీలోపు హాజరు కావాల్సి ఉంది. ప్రభుత్వపరంగాజరిగే అవినీతిపై విచారణజరిపే అత్యున్నతస్థాయి సంస్థ సివిసి కావడంతో పంజాబ్‌నేషనల్‌బ్యాంకు కుంభకోణం చివరకు సివిసికి సైతం చేరింది. సోమవారం ఉదయం 11 గంటలకల్లా బ్యాంకు ≫2



శనివారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ వద్ద అభిమానులకు అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌కు
వెల్లువెత్తిన ప్రజ

పుట్టిన రోజు సందర్భంగా సిఎం కెసిఆర్‌కు జనం నీరాజనం

ఎపిలోనూ ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

6లో

ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌కు అభిమానులు వెల్లువలా తరలి వచ్చారు. రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాష్ నడ్డా, గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రక్షణ, వాణిజ్యంలో
పరస్పర సహకారం

ఇరాన్-భారత్‌ల మధ్య తొమ్మిది ఒప్పందాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: రక్షణ,వాణిజ్యం, విద్యుత్‌రంగాల్లో ఇరాన్‌తో పరస్పరసహకారం మరింత పెంపొందుతుందని భారత ప్రధాని నరేంద్రమోడీ ధీమా వ్యక్తంచేసారు. ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహనితో జరిపినచర్చల్లో రెండుదేశాలమధ్య పరస్పరసహకారం మరింత పెంపొందుతుందన్న భావన వ్యక్త అయిందని అన్నారు. రెండువైపులా మొత్తం తొమ్మిది ఒప్పందాలుజరిగాయి. వీటిలో ద్వంద్వపన్నుల నిరోదక ఒప్పందం కూడా ఒకటి. ప్రాంతీయ అంశాలపై తమ విస్తృత స్థాయి సమావేశంలో చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు తేలింది. విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రవీష్‌కుమార్ మాట్లాడుతూ ఇరుదేశాల అధిపతులమధ్య వాణిజ్య, పెట్టుబడులు, కనెక్టివిటీ, రక్షణరంగం, భద్రత, ప్రాంతీయ అంశాలపై చర్చలు జరిగాయని అన్నారు. రౌహనితో కలిసి మీడియాసమావేశంలో ప్రధాన ఇమోడీ మాట్లాడుతూ ఇరాన్ అధ్యక్ష పర్యటనతో రెండుదేశాలు తమ సంబంధాలను కీలకరంగాల్లో మరింత విస్తృతంచేసుకోవాలన్న ఆసక్తి వ్యక్తం అయిందని అన్నారు. ఉగ్రవాదంనుండి పొంచి ఉన్నముప్పు, మాదకద్రవ్యాల రవాణా, ఇతర సవాళ్లపై ఆయన మాట్లాడారు. ≫2



శనివారం విద్యాశాఖాధికారులతో సమీక్ష జరుపుతున్న డిప్యూటీ సిఎం కడియం

టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణకు
ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

పేపర్లు దిద్దడం కోసం ప్రభుత్వ టీచర్లనే నియమించాలి: డిప్యూటీ సిఎం కడియం

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు ప్రైవేటు స్కూళ్లు,కాలేజీల యాజమాన్యాలు బహిష్కరించడంతో ప్రత్యామ్నాయఏర్పాట్లును ప్రభుత్వం చేస్తుంది. టెన్త్, ఇంటర్ , డిగ్రీ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన మొత్తాన్ని వెంటనే ఇవ్వకపోతే పరీక్షలను బహిష్కరిస్తామని కేజీ టు పీజీ విద్యా సంస్థల జేఎసి ఇచ్చిన పిలుపు నేపథ్యంలో ఆయా పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ అధికారులతో డిప్యూటీ సిఎం, విద్యాశాఖమంత్రి కడియం శనివారం సచివాలమంలో సమీక్ష నిర్వహించారు. ఈపరీక్షలను అనుకున్న సమయానికే యధావిధిగా ≫2

విభజన నష్టం నుంచి తేరుకోని కాంగ్రెస్

తెలంగాణలోనూ బలపడలేకపోతున్న బిజెపి
టిడిపి-బిజెపిలో పరస్పర అవిశ్వాసం
గాలికి కొట్టుకుపోయిన మిత్ర ధర్మం

సొంతంగా ఎదుగుదలకు బిజెపికి అవకాశాలున్నాయా?



కోనేటి రంగయ్య / హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఎపి, తెలంగాణ రాష్ట్రాలను విభజించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం తర్వాతి పరిణామాలతో రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ రాజకీయంగా తీవ్రంగా నష్టపోయింది. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ఏర్పాటు చేసినప్పటికీ కాంగ్రెస్‌కు 2014 ఎన్నికల్లో పరాజయం తప్పలేదు. ఇక ఎపిలో కాంగ్రెస్ దాదాపు తన ఉనికినే కోల్పోయిన పరిస్థితి నుంచి ఇప్పటికీ కోలుకోలేక పోతున్నది. తెలంగాణలో ప్రసుత్తం కొంత బలం సమీకరించుకున్నట్లుగా చెబుతున్నా, అది వచ్చే ఎన్నికల నాటికి ఎంతవరకు విజయపథంలో నడిపిస్తుందో వేచి చూడాల్సిందే. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పరిస్థితిని అంచనా వేస్తే సగటున అంతఆశజనకంగా లేకపోగా, ఈ రెండు రాష్ట్రాల్లోనూ బలపడాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ చేసిన, చేస్తున్న ప్రయత్నాలు కూడా అంతగా ఫలప్రదం అవుతున్నట్లుగా కనిపించడంలేదు. తాజాగా జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం అవలంభించిన వైఖరికితోడు నిధుల కేటాయింపులు, ప్రధానితోపాటు ఇతర కేంద్ర మంత్రుల ప్రసంగాలు రెండు రాష్ట్రాల్లోనూ బిజెపి గ్రాఫ్‌ను పెంచేడానికి ఏ మాత్రం దోహదం చేయలేదనే విమర్శలు వస్తున్నాయి. విభజన జరిగిన విధానం ముఖ్యంగా పార్లమెంట్ తలుపులు మూసివేసి బిల్లు ఆమోదించారని స్వయంగా ప్రధాని చేసిన ప్రసంగం తెలంగాణలో ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. ఈ విషయంలో ఎపి ప్రయోజనాలను ఫణంగా పెట్టి, కాంగ్రెస్ తప్పుచేసిందని ప్రధాని భావన అయినప్పటికీ దీంతో తెలంగాణ ప్రజలకు మాత్రం బిజెపిపై మరో అభిప్రాయం వ్యక్తమయ్యే ప్రమాదం ఏర్పడింది. ఇక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అనుకూలంగా ప్రధాని పార్లమెంట్‌లో ఎంతో ఉద్వేగంగా చివరికి టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు ప్రచారాస్త్రమైన ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ తర్వాతి పరిణామాలు ఏ మాత్రం ఎపి ప్రజలను ముఖ్యంగా అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీని సంతృప్తిని కలిగించలేదు. సరికదా నాటి నుంచి నేటి వరకు బిజెపి-టిడిపి మధ్య ఉన్న మిత్రధర్మం ఎప్పుడో గాలికి కొట్టుకు పోయింది. ఇది వచ్చే ఎన్నికలు నాటికి (2019) ఎలాంటి రూపుతీసుకుంటుందో కానీ ఎపిలో అటు టిడిపి, ఇటు బిజెపి నేతలు చేసుకుంటున్న విమర్శలు వారి మధ్య ఇక పొత్తుకు అవకాశం లేనంతగా పరిస్థితి దిగజారినట్లు కనిపిస్తున్నది. మారిన పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ తెలుగు రాష్ట్రాల్లో పాగా వేయాలనే ఆలోచన ఎంతవరకు విజయవంతం అవుతుంది? ఆ పార్టీ వ్యూహం ఎలా ఉండబోతున్నది? ఎపిలో పొత్తు ఇకపొసగదా? తెలంగాణలో బలం-బలగాన్ని పెంచుకునేందుకు కొత్తగా ఎలాంటి కార్యాచరణ ఉండబోతున్నదనే విషయాలపై బిజెపిలో మరింత లోతుగా చర్చ జరగాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ప్రస్తుతం భారత ఉప రాష్ట్రపతిగా ఉన్న వెంకయ్య నాయుడు ≫2



శనివారం చెన్నైలో ఎంఎంఎ సమావేశంలో పాల్గొన్న మంత్రి కెటిఆర్

మంత్రి కెటిఆర్‌కు మరో గౌరవం

ఎంఎంఎలో ప్రసంగించిన మంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: భారత దేశం రానున్న రోజుల్లో మరింత ముందుకు వెళుతుందని, ముఖ్యంగా దేశానికి ఉన్న యువశక్తి దేశాన్ని భవిష్యత్తులోకి నడుపుతుందని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. మంత్రి కెటిఆర్‌కు మరోక అరుదైన గౌరవం దక్కింది. మద్రాస్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శనివారం చెన్నైలో జరిగిన ≫2

'జిఎస్‌టి' వివాదంలో ఆర్జీవి



శనివారం హైదరాబాద్‌లో సిసిఎస్ పోలీసు విచారణకు హాజరైన సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ

అభియోగాలు రుజువైతే దర్శకుడు రాంగోపాల్ వర్మకు రెండు నుంచి ఏడేళ్లు జైలు శిక్ష పడే అవకాశం

వచ్చే శుక్రవారం తదుపరి విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మపై వచ్చిన అభియోగాలు సాదాసీదావి కావని న్యాయ నిపుణులు అంటున్నారు. మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం, మహిళల మనోభావాలను భంగం కలిగించడం వంటి ఆరోపణలను రాంగోపాల్ వర్మ ఎదుర్కొంటుండడం తెలిసిందే. వర్మ నిర్మించిన గాడ్ సెక్స్ ట్రూత్ (జిఎస్టీ)పై మహిళలు భగ్గుమంటుండడం విదితమే. ఈ విషయంలో ఆయనపై కేసు నమోదు చేయాలని, విచారించాలని, అరెస్టు చేయాని మహిళా సంఘాలు అటు ఎపి, ఇటు తెలంగాణలో ఫిర్యాదులు కూడాచేశాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో రాంగోపాల్ వర్మకు నోటీసులు జారీ చేసిన సిసిఎస్ పోలీసులు విచారణకు పిలిపించి మూడున్నర గంటల పాటు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. అయితే ఇదే సమయంలో మరోసారి వి చారణకు రమ్మని పోలీసులు తాఖీదులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వర్మపై వచ్చిన అభియోగాలు, జిఎస్టీ సినిమా వివాదంలో ఆయన పాత్రపై పోలీసులు కచ్చి తమైన ఆధారాలు సేకరించి కోర్టులో రుజువు చేయగలిగితే వర్మకు రెండేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే వీలుందని న్యాయ నిపుణులు అంటున్నారు. గతంలో ఈ తరహా కేసుల్లో 50శాతం వరకు రుజువయ్యాయని వారు తెలిపారు. ఇదే సమయంలో అనేక మంది జైలు శిక్షను అనుభవించారని వారు చెబుతున్నారు. మరోవైపు వర్మ విషయంలో సిసి ఎస్ పోలీసులు ఒకింత ఆగ్రహంతో పాటు కఠినంగానే వుండడం గమనార్హం. ఇంతకు ముందు పిలిచినపుడు వర్మ రాకపోవడంతో సిసిఎస్ పోలీసులు ఆగ్రహంతో వున్నారు. ఇదే సమయంలో మహిళా సంఘాల నాయకులు కూడా వర్మపై చర్యల కుగానూ మరోదఫా పోలీసులను కలిశారు. వర్మను ≫2

కెసిఆర్‌కు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి
శుభాకాంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం పురస్కరించుకుని రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాష్ నడ్డా, గవర్నర్ నరసింహన్, మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బీహార్ గవర్నర్ సత్యపాల్ మాలిక్, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్ సింగ్, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత జానారెడ్డి, ఎంపి జ్యోతిరాదిత్యా సింధియా తదితరులు కూడా సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వారం - వర్జ్యం

18-2-2018 ఆదివారం
హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
ఫాల్గుణమాసం శుక్లపక్షం
తదియ తె. 5.17
పూర్వాభాద్ర మ. 12.46
రా. సా. 4.30-6.00
యమ. మ. 12.00-1.30
వ. రా. 10.43-12.23వ

వార్తాఫలం

మేషం: రుణాలు తీర్చక ఇబ్బందులకు అవకాశం. అధికార కోపాలకు గురయ్యే అవకాశం. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలుంటాయి.

వృషభం: వ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

మిథునం: ధనవ్యయాలకు అవకాశం. రుణాలు తీరుస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

కర్కాటకం: దారిద్ర్యబాధలకు అవకాశం. రుణాలు చేసేఅవకాశం. సంతోషలాభాలను పొందుతారు.

సింహం: ధనవ్యయాలు చేస్తారు. శారీరక మానసిక బాధలకు అవకాశం. వ్యవహారంలో విజయాన్ని పొందుతారు.

కన్య: ధనవ్యయాలకు అవకాశం. రుణాలు తీరుస్తారు. కొన్ని అనారోగ్య సమస్యలకు అవకాశం.

తుల: ఆరోగ్యసమస్యలకు అవకాశం. కార్యసాఫల్యత, గౌరవాభివృద్ధికి అవకాశం. శత్రువులచే కార్యహాని.

వృశ్చికం: ప్రశాంతత, వ్యాపారంలో వృత్తిలో ధనలాభాలకు అవకాశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం.

ధనుస్సు: వృత్తివ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. అనుకోని ఖర్చులకు అవకాశం. సంతాన విషయ చర్చలకు అవకాశం.

మకరం: ఇంటిఅవసరాల కోసం రుణాలు చేసే అవకాశం. కొన్ని కలహాలకు అవకాశం. వృత్తియందు ధనలాభాలను పొందుతారు.

కుంభం: నూతన వస్తు, వస్త్రభూషణాల కొనుగోలు, వృత్తి యందు లాభాలను పొందుతారు. బుద్ధిమాంద్యంతో ఉంటారు.

మీనం: అనారోగ్యం, శత్రుబాధలకు అవకాశం. ద్రవ్యనాశనానికి అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

కీలక వ్యక్తుల అరెస్టు

≫ ఎండిసిఇఒ సునీల్‌మెహతా సివిసిముందు హాజరవుతారని సమాచారం. ఆర్థికశాఖ తరఫున అదనపు కార్యదర్శి హాజరుకావాల్సి ఉంది. బ్యాంకింగ్ వ్యవస్థను కుదిపేసిన ఈ కుంభకోణంపై బ్యాంకు చీఫ్ విజిలెన్స్ అధికారి విజిలెన్స్ కమిషన్‌కు నివేదిక ఇస్తుందని అంచనా. ఆ తర్వాత సివిసి బ్యాంకు సీనియర్ అధికారులు, ఆర్థికశాఖలోని ఆర్థికసేవల విభాగం అధికారులను కూడా విచారణచేస్తుంది. అయితే ఇందుకు సంబంధించి వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా ముందురోజే సమావేశం నిర్వహించిందని అంచనా. పంజాబ్‌నేషనల్‌బ్యాంకులో నిఘాపర్యవేక్షణ విధానంపై సివిసి కూడా దర్యాప్తుచేస్తుంది. ఇండియన్ బ్యాంకింగ్ అసోసియేషన్ కూడా మొత్తంప్రభుత్వరంగ బ్యాంకింగ్ అధిపతులందరితోను సమావేశం నిర్వహిస్తుందని అంచనా. ముంబైలోని కేంద్ర కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తుందని అంచనా. 2011లోప్రారంభం అయిన ఈ కుంభకోణం జనవరి మూడవారంలోనే వెలుగులోనికి వచ్చింది. బ్యాంకు అధికారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేయడంతో మొత్తం వెలుగులోనికి వచ్చింది. అంతేకాకుండా ఈనెల 13వ తేదీ బ్యాంకు రెండో ఫిర్యాదు సైతం చేసింది. గతనెల 31వ తేదీ బ్యాంకు ఈ ఫిర్యాదులపై కేసులు నమోదుచేసింది. ఇలా ఉండగా ఈ కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న బ్యాంకు ఉన్న గోకుల్‌శెట్టితోపాటు మరో అధికారినిసైతం అరెస్టుచేసారు. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీకి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి పిఎన్‌బి డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టిని, పిఎన్‌బి సింగిల్‌విండో అధికారి మనోజ్ ఖరాత్‌ను, నీరవ్‌మోడీ గ్రూప్ సంస్థలకు అధికారిక సంతకందారు హేమంత్ భట్‌ను సిబిఐ అరెస్ట్‌చేసింది. ఎటువంటి రుణ పరిమితి లేకుండా, నగదు మార్జిన్‌లేకుండానే లెటర్స్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌ఒయు) పొందేందుకు గోకుల్ నాథ్ శెట్టి, మనోజ్ ఖరాత్, హేమంత్ భట్‌లతో కలిసి నీరవ్‌మోడీ ఈ కుట్రకు పాల్పడ్డారని పిఎన్‌బి తన ఫిర్యాదులో పేర్కొన్న సంగతి తెలిసిందే. వీరిని నేడు ముంబైలోని సిబిఐ స్పెషల్ కోర్టు ముందు హాజరుపరచారు. నీరవ్ మోడీకి గోకుల్ నాథ్ శెట్టి అత్యంత సన్నిహితుడిగా ఉండేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలో ముంబైలోని ఆయన నివాసంలో కూడా సిబిఐ సోదాలు నిర్వహించింది. ఈ స్కాంలో గోకుల్ శెట్టిని సహ నిందితుడిగా బ్యాంకు పేర్కొంది. దాదాపు రూ.11,400కోట్ల కుంభకోణానికి పాల్పడిన నీరవ్ మోడీ ప్రస్తుతం అమెరికాలో తలదాచుకుంటున్నట్లు వినికిడి. ఆయన ప్రస్తుతం న్యూయార్క్‌లోని జెడబ్ల్యు మారియట్స్ ఎస్సెక్స్ హౌజ్‌లో ఉన్నట్లు సమాచారం. నీరవ్ మోడీని పట్టుకోవడం కోసం సిబిఐ , ఇడి అధికారులు వేట కొనసాగించారు. ఆయన్ను పట్టుకునేందుకు భారత్ ఇంటర్‌పోల్ సహాయంకోరింది. మరోవైపు పిఎన్‌బిలో స్కాం దెబ్బకు ఇతర బ్యాంకులు విలవిలలాడుతున్నాయి. వేలకోట్ల రూపాయల్లో బ్యాంకులు భారీగా రుణాలిచ్చిన బ్యాంకులు ఇప్పుడు ఆ రుణాల రికవరీకోసం తాపత్రయపడుతున్నాయి. అధికారి పదవీవిరమణచేసిన తర్వాత కూడా ఈ కుంభకోణం కొనసాగిందా అన్నప్రశ్న ఉత్పన్నమవుతోంది. బ్యాంకు ఫిర్యాదులను అనుసరించిచూస్తే డిజిఎం గోకుల్‌నాథ్‌శెట్టి ముంబైలోని బ్రాడీ హౌస్ మెయిన్‌బ్రాంచ్‌లోనియమితులయ్యారు. మనోజ్‌హేమంత్ కారత్‌తోపాటు సింగిల్‌విండో పర్యవేక్షిస్తున్నారు. వీరిద్దరిఅవినీతి వ్యవహారాలకు పాల్పడి ఎల్‌ఒయులు విదేశీ లెటర్స్ఆఫ్‌క్రెడిట్‌లు జారీచేసారని గీతాంజలి గ్రూప్ కంపెనీలకు సుమారు 4886.72 కోట్లు జారీచేసినట్లు తేలింది. వాస్తవానికి 90రోజుల పరిమితిని సైతం ఉల్లంఘించినట్లు తేలింది. శెట్టి 2017 మే 31వ తేదీ రిటైర్ అయ్యారు. మొత్తం 143 ఎల్‌ఒయులు మార్చి ఒకటవ తేదీన జారీచేస్తే తాజాగా ఆరు ఎంఒయులు చెల్లింపులకోసం ఈ ఏడాది ఏప్రిల్ 23వ తేదీకి రానున్నాయి. అలాగే విదేశీ లెటర్‌ఆఫ్‌క్రెడిట్స్ కూడా ఇద్దరు అధికారులు చిన్నచిన్న మొత్తాలకే బుకీఅయ్యారు. స్విఫ్ట్ లావాదేవీల నెట్‌వర్క్‌ద్వారా లబ్ధిదారుని బ్యాంకుకు ఎస్ఎంఎస్ పంపించారు. పంజాబ్‌నేషనల్‌బ్యాంకు కేంద్ర బ్యాంకింగ్ వ్యవస్థకుఎలాంటి సమాచారంలేకుండానే జరిగింది.

పరీక్షల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

≫ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికార్లను ఆయన ఆదేశించారు. అలాగే పేపర్లు దిద్దడంలో పూర్తిగా ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని, వీలైనంత ఎక్కువగా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే పరీక్ష కేంద్రాలు ఉండేలా చూడాలని సూచించారు. అనుకున్న సమయానికి పరీక్షలు నిర్వహించే విధంగా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని హైస్కూళ్లు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఫర్నిచర్ బాగుందన్నారు. వీలైనంత వరకు పరీక్ష కేంద్రాలను అక్కడే ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలన్నారు. పరీక్షల నిర్వహణ, పేపర్ల దిద్దటం కూడా పూర్తి స్థాయిలో ప్రభుత్వ విద్యాసంస్థలు, మైనార్టీ సంస్థలు, ఇతర విద్యాలయాల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్విజిలేటర్లుగా వీలైనంత వరకు ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించాలన్నారు. వీటికి సంబంధించిన సూక్ష్మస్థాయి ప్రణాళిక రూపొందించాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించేలా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈసమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి రంజీవ్ ఆర్. ఆచార్య, ఉన్నత విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్, ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కిషన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



శనివారం పుట్టిన రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సిఎం కెసిఆర్ దంపతులు



శనివాం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్ వద్ద మహాత్మునికి నివాళులర్పిస్తున్న ఇరాన్ అధ్యక్షుడు రౌహని

కెటిఆర్‌కు మరో గౌరవం

≫ సంస్థ 2018 వార్షిక సమావేశానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందస్సు ముగింపు సమావేశంలో టర్నింగ్ టూ గ్రో అనే అంశంపై మంత్రి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం గత మూడు సంవత్సరాల్లో ఏవిధంగా ఎదిగింది, ప్రభుత్వ పాలసీల్లో ఎలా విజయం సాధించింది అనే అంశాన్ని మంత్రి వివరించారు.

పరస్పర సహకారం

≫ రౌహని పరంగా మాట్లాడుతూ ఉగ్రవాదం, హింసావాదాన్ని తాము తుదముట్టించేందుకు సంయుక్తంగా కృషిచేస్తామన్నారు. రాజకీయంగాను, దౌత్యపరమైన కార్యాచరణద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఛబహార్ ఓడరేవులాంటి అత్యంత కీలకమైన ఓడరేవు అభివృద్ధిలో ఇరాన్ అధ్యక్షుడు చూపించిన చొరవ శ్లాఘనీయమని ప్రధానిమోడీ పేర్కొన్నారు. ఇక పన్నుల ఒప్పందంపరంగా ఆయన మాట్లాడుతూ రెండువైపులా నేరస్తుల అప్పగింత ఒప్పందంపై సంతకాలు జరిగాయని, వీసా విధానాన్ని సరళీకృతంచేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రాష్ట్రపతి భవన్‌లో రౌహనికి సాదరస్వాగతం లభించింది. ఉదయం విదేశాంగమంత్రి సుష్మస్వరాజ్ రౌహనిని కలిసి వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

'జిఎస్‌టి' వివాదంలో ఆర్జీవి

≫ అరెస్టు చేయాల్సిందేనని వారు పట్టుబడుతున్నారు. కాగా వర్మను వచ్చే శుక్రవారం నాడు విచారణకు రమ్మని ఆదేశించిన సిసిఎస్ పోలీసులు అదే రోజున అరెస్టు చేసే అవకాశాలున్నాయి. వర్మను అరెస్టు చేసేందుకు కావాల్సిన సాక్ష్యాధారాలను ఆలోపు సేకరించాలని సిసిఎస్ పోలీసులు భావిస్తున్నారు. ఈ వారం రోజుల వ్యవధిలో వర్మ లాప్‌టాప్‌లో వున్న సమాచారం పై ఎఫ్‌ఎస్‌ఎల్ అధికారులు ఓ నివేదిక ఇచ్చే వీలుండడం కూడా పోలీసులకు కలిసి వచ్చే అంశమని న్యాయ నిపుణులు అంటున్నారు.

త్వరలో ఆర్టీసీలో 280 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: నిరుద్యోగులకు శుభవార్త. త్వరలో టిఎస్‌ఆర్టీసీలో 280 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. స్టేట్ పోలీసు రిక్రూట్‌మెంట్‌బోర్డు ద్వారా పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తేరుకోని కాంగ్రెస్

≫ జాతీయ నాయకుడుగా ఎదుగుతున్న సమయంలోనే బిజెపి భవిష్యత్తు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించే వారు. సమైక్య రాష్ట్రంలో అంటే గతంలోనే ఎపిలో బిజెపి అధికారంలోకి రావడానికి ఉన్న అవకాశాలను ప్రస్తావిస్తూ...తమ పార్టీ ముందుగా కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీని సాధించుకునే స్థాయి తప్పక వస్తుందని వెంకయ్య విశ్వసిస్తుండే వారు. అయితే కేంద్రంలో బిజెపి ఇప్పటికే అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఉన్నప్పటికీ ఇంకా తెలుగు రాష్ట్రాల్లో పార్టీ వెంకయ్య ఆశించిన స్థాయిలో బలం పెంచుకోలేదు. అయితే విభజన తర్వాత తెలంగాణలో తమ పట్టు పెంచుకోవానికి ప్రారంభంలోనే కార్యాచరణకు పూనుకున్నట్లుగా వార్తలు వచ్చాయి. ఇక ఎపిలో మిత్ర పక్షంగా టిడిపి ఉన్నందున పైగా కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మంత్రివర్గంలో కూడా కలిసి ఉన్నందున ఎపి వరకు వెంటనే బిజెపిని స్వంతంగా బలపడేలా చర్యలు తీసుకోలేకపోయారు. తర్వాతి దశలో ఎపిలోనూ బలం పెంచుకోవాలని ప్రతిపాదించినప్పటికీ ఈ దిశలో కొంత ప్రయత్నం జరిగినప్పటికీ ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ ని ఈ స్థాయిలో నిర్మించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి గడ్కరీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆహ్వానించి తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక ఎన్నికల సంవత్సరం ముందుండటంతో ఈ ప్రయత్నాలు మరింతగా పెరిగే అవకాశాలున్నాయి. తెలంగాణలో తమ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే స్థాయిలో తమ కార్యక్రమాలుంటాయని, ఈ మేరకు అమిత్ షా పర్యటనలు పెరుగతాయని,రాష్ట్ర బిజెపి నేతలు పలు సందర్భాల్లో ప్రకటించారు. తెలంగాణ నేతలు కూడా జిల్లాల్లో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ఆయా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇతర పార్టీ నేతలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నందున బిజెపి పట్ల జిల్లాల నేతల ఆయా పార్టీ నుంచి పిరాయించేందుకు తమతో టచ్‌లో ఉన్నారని వారు చెబుతున్నారు.అయితే కేంద్ర బడ్జెట్ సమర్పరణ తర్వాత జరుగుతున్న పరిణామాలు బజెపికి ప్రతికూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. అయితే తెలంగాణకు అదనంగా కేంద్రం నుంచి సహాయం లభించలేదని, ఒక్క నీటిపారుదల ప్రాజెక్టును కూడా కేంద్రం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించలేదని, విభజన హామీలు అమలు చేయలేదని టిఆర్ఎస్ చేసే విమర్శలకు బిజెపి సమాధానం చప్పుకోవాల్సి ఉంటుంది. ప్రతిపక్ష పార్టీగా కాంగ్రెస్ కంటే తామే గట్టి ప్రత్యామ్నాయంగా బిజెపి తెలంగాణలో రుజువు చేసుకొని ప్రజల మన్నలను పొందాల్సి ఉంటుందనిభావిస్తున్నారు.

ఎపిలో ఎటూ తేల్చుకోలేక పోతున్న బిజెపి

ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీని బలోపేతం చేయడానికి బిజెపి చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో లేవని దీనికి కారణం తమ రాష్ట్ర పార్టీ అధ్యక్షుని మార్పు విషయంలోనే పార్టీ ఎటూ తేల్చుకోలేకపోయిందని పార్టీ నేతలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పార్టీలో దూకుడగా వ్యవహరిస్తున్న సోము వీర్రాజును ఎపి బిజెపి అధినేతగా నియమిస్తారని గతంలో పెద్దయెత్తున ప్రచారం జరిగినప్పటికీ టిడిపి నుంచి ఇబ్బందులు ఎదురవుతాయనే ఆందోళనతో ఈ మార్పు చేయలేదని అంటున్నారు. అయితే తాజాగా వీర్రాజు ఎపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి అధిష్ఠానం అండదండలు లేవని టిడిపి అనుకూలురు ప్రారంభంలో ప్రచారం చేయడంతోపాటు అమిత్ షా ఆయనను మందలించారని కూడా ప్రచారంలోకి తెచ్చారు. కానీ వీర్రాజ్ తన దాడిని ఇంకా అధికంగా కొనసాగిస్తున్న నేపథ్యంలో అమిత్‌షా నుంచి ఆయనకు ప్రతికూలత లేదని భావిస్తున్నారు. బడ్జెట్ తర్వాతి పరిణామాలే ఎపిలో ఇరు పార్టీల మిత్రత్వంపై అనుమానాలు పెరిగి,పరస్పర విమర్శలతో చాలా దూరం వెళ్లిపోయారు. చివరికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రధాని, కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో ఎపికి మేలు జరగడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు టిడిపి-బిజెపి కి చెందిన ద్వితీయ స్థాయి నేతల మధ్యనే కాట్లాట కొనసాగగా తాజాగా చంద్రబాబు కూడా బిజెపిపై విమర్శల దాడి ప్రారంభించారు. ఎపికి న్యాయం చేయడం కోసమే తాము బిజెపితో పొత్తు పెట్టుకున్నామని, ఇప్పటికీ న్యాయం జరగలేదని ముఖ్యమంత్రి అంటున్నారు. రాష్ట్ర ప్రజలకు నష్టం జరిగితే తాము గట్టిగా నిలబడక తప్పదని కూడా పరోక్షంగా బిజెపిని హెచ్చరించారు. ఎపి ప్రజల ఆత్మగౌరవం విషయాన్ని ప్రస్తావించారు. ఈ విషయంలో రాజీపడే అవకాశాలుండవని, బిజెపి సహకరించాలని, విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతానని చంద్రబాబు ప్రకటించడంతో ఇక బిజెపి, టిడిపి కలసి ఉండటంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో బిజెపినేతలు కూడా తక్కువగా ఏమి మాట్లాడటం లేదు. ఒకవైపు ఎంఎల్‌సి సోము వీర్రాజు అంతే స్థాయిలో విమర్శలు దాడి చేస్తున్నారు. ఇక హస్తిన వేదికగా బిజెపి అధికార ప్రతినిధికి తోడు ఎపి రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు కూడా గణాంకాలను వివరిస్తూ ఎపికి ఎంతో మేలు జరుగుతున్నది వెల్లడిస్తున్నారు. కాంగ్రెస్ విభజన పేరుతో అన్యాయం చేసిందని అంటున్న టిడిపి నేతలు, బిజెపి కూడా ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, విభజన చట్టం ప్రకారం అన్నీ జరగాల్సిందేనని కూడా టిడిపి పట్టుబడుతున్న నేపథ్యంలో వివాదం చాలావరకు వెళ్లింది. ఇది వచ్చే ఎన్నికల నాటికి పరిష్కారం అవుతుందా? లేక రాజకీయంగా విమర్శల దాడి పెరిగి త్వరలో మంత్రివర్గాల నుంచి తప్పుకుంటారా? అక్కడ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ఎపికి చెందిన టిడిపి పార్టీ సభ్యులిద్దరూ రాజీనామా చేస్తారా? అదే విధంగా ఎపి మంత్రివర్గంలో ఉన్న బిజపి సభ్యులు కూడా వైదొలుగుతారా? ఇక బిజెపి వ్యూహం ఎలా ఉండబోతున్నదనేది చర్చనీయాంశమైంది.

సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తున్న ఎన్డీఏ

మోడీ రంగు బయటపడుతోంది.. తెలంగాణలో నిర్బంధం పెరుగుతోంది

జాతీయ స్థాయిలో వామపక్ష ప్రజాతంత్ర సెక్యులర్ శక్తులతో కూడిన ప్రత్యామ్నాయం: ఖమ్మం బహిరంగ సభలో సురవరం

ఖమ్మం రూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తుందని మాటలు పేదలకు, చేతలు సంపన్నవర్గాలకు అన్న రీతిలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. కార్పొరేటర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఈసర్కార్ పేదలను, మధ్య తరగతి ప్రజలను పూర్తి విస్మరించిందని ఆయన ఆరోపించారు. కార్మికవర్గంపై దాడులు జరుపుతూ రైతుల పొట్టకొడుతుందని అన్నారు. సిపిఐ 21వ ఖమ్మం జిల్లా మహాసభలను పురస్కరించుకుని శనివారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం పంచాయతీ రజబ్‌ఆలీ చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు. మహాసభల ఆహ్వాన సంఘం కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో సురవరం మాట్లాడుతూ మానవాళికి అత్యంత ప్రమాదకరంగా మారే నిర్ణయాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్నాడని ట్రంప్ నిర్ణయాలు యావత్ ప్రపంచంపైన ప్రభావం చూపుతుందన్నాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వాతావరణ సమతుల్యత కోసం తీసుకుంటున్న నిర్ణయాలను సైతం మోదీ వ్యతిరేకించడం శోచనీయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. కేంద్రంలోని మోదీ విధానాలు సంపదను మరింత కేంద్రీకరించే విధంగా ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో 49శాతం సంపద ఒక్కశాతం సంపన్న వర్గాల చేతుల్లో ఉంటే మూడేళ్ళ మోదీ హయాంలో సంపన్న వర్గాలైనా ఒక్కశాతం ప్రజల చేతుల్లోకి, 73శాతం సంపద చేరిందని, 99శాతం ప్రజల చేతుల్లో కేవలం 27% సంపదను మాత్రమే ఉందని ఆయన వెల్లడించారు. ఈఆర్థిక గణాంకాలు ప్రతిపక్షాల ఆరోపణలు కావని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు వెల్లడించిన నిజాలని సురవరం తెలిపారు. మోదీ పేదలు, కార్మికుల గురించి మాటలు మాత్రమే చెబుతున్నారని ఆయన చేతలు మొత్తం సంపన్న వర్గాలకు కార్పొరేట్ శక్తులకు సానుకూలంగా ఉంటున్నాయన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, అప్పులు, ఆహార ధన్యాల ధరలు పెరిగిపోతున్నా రైతులకు మాత్రం గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. కొన్ని వ్యవసాయోత్పత్తుల సాగుకు సంబంధించి రవాణా ఖర్చులుకూడారాని దయనీయ పరిస్థితి నెలకొంద న్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో రైతులు అక్కడి ప్రభుత్వాలకు ఎదురు తిరిగి పోరాటం నిర్వహిస్తున్నారని ఈ పోరాట క్రమంలోనే అక్కడి ప్రభుత్వాలు రైతులను కాల్చి చంపాయని సురవరం తెలిపారు. వ్యవసాయోత్పత్తుల ధరల నియంత్రణకు సంబంధించి మోదీ సర్కార్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను కేసిఆర్, చంద్రబాబులు సమర్థించడం శోచనీయమన్నారు. అనేక దశబ్ధాల పాటు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సైతం మోదీ సర్కార్ హరించి వేస్తుందన్నారు. లక్షలాది కార్మికుల ఉపాధిని పొగొడుతున్నారని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు విదేశాల్లో నల్లధనం వెలికి తీయడంతో పాటు దేశ ప్రజలకు పంచుతానని చెప్పారని, 71లక్షల కోట్ల రూపాయాలు విదేశాల్లో ఉన్నాయని, ఒక్కొక్కరికి రూ. 15లక్షలు చొప్పున పంచుతానని చెప్పిన ప్రధాని మోదీ విదేశాల నుంచి ఒక్కరూపాయి కూడా తెచ్చిన దాఖలాలు లేవన్నారు. అవినీతి రహిత, అవినీతికి దూరమంటూ మాటలు చెప్తున్న మోదీ బీజేపీ పాలిత రాష్ట్రాలు అయిన ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, చత్తీష్‌ఘడ్‌లో బీజేపీ నేతల అవినీతి గుట్టు రట్టైందని, స్వయంగా పత్రికలు మోదీ అవినీతిని సైతం వెల్లడించాయన్నారు.



ఖమ్మం జిల్లా సిపిఐ మహాసభలలో పాల్గొన్న ప్రజలు

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:140 DrawDate on:17/02/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 864699
2nd Prize Rs.7000/- 86422
3rd Prize Rs.3500/-
14385 15443 29501 43846 53101
67987 73274 76751 88591 93903
4th Prize Rs.200/-
1002 1484 1933 2503 3658 4416 5374
6215 8642 9242
5th Prize Rs.100/-
0309 0528 1726 2450 2810 2932 3778
4234 8693 9400
6th Prize Rs.50/-
0010 1372 3268 5154 6838 7701 9188
0246 1385 3458 5228 6911 7718 9380
0304 1394 3472 5273 6935 7819 9408
0307 1430 3643 5338 6950 7974 9424
0405 1478 4043 5470 7125 8071 9466
0426 1636 4152 5563 7187 8180 9759
0502 1676 4232 5608 7205 8182 9791
0531 2220 4271 5691 7225 8369 9894
0775 2251 4317 5823 7239 8403 9955
0906 2397 4366 5950 7317 8465 9970
0927 2495 4527 6145 7421 8509
1114 2825 4596 6171 7446 8634
1173 3001 4898 6410 7463 8646
1317 3015 4940 6476 7469 8759
1328 3125 4947 6668 7686 9032

KUIL SERIES
1st Prize Rs.50000/- 492272
2nd Prize Rs.7000/- 46706
3rd Prize Rs.3500/-
01645 11510 19700 51787 58141
68251 72163 74654 85160 98020
4th Prize Rs.200/-
0073 0956 3014 3963 4517 4855 6282
6690 7193 9492
5th Prize Rs.100/-
1679 3697 4157 6045 6483 7195 7214
7527 7561 8389
6th Prize Rs.50/-
0064 1559 3929 4823 6094 7094 8743
0308 1701 3946 4848 6163 7147 9009
0311 1773 3979 4881 6315 7310 9277
0356 1798 4045 4901 6348 7398 9488
0910 2154 4121 4941 6393 7506 9510
1046 2232 4171 4966 6446 7568 9587
1064 2321 4180 5157 6517 7599 9742
1120 2752 4200 5248 6534 7966 9814
1127 2754 4212 5320 6634 8115 9883
1256 2874 4214 5328 6663 8305 9901
1311 2884 4406 5391 6759 8374
1326 3027 4575 5520 6766 8439
1476 3214 4630 5554 6832 8500
1494 3298 4644 5692 6952 8698
1515 3614 4645 5808 6988 8737

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:140 DrawDate on:17/02/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 299993
2nd Prize Rs.7000/- 40979
3rd Prize Rs.3500/-
03580 29673 38820 43712 49430
55579 70694 79014 85023 97049
4th Prize Rs.200/-
0421 0978 1230 1353 2373 2504 2734
6716 9138 9845
5th Prize Rs.100/-
2863 3004 3468 3743 3962 4613 4624
6357 7865 8969
6th Prize Rs.50/-
0080 1806 3202 4418 5419 7374 9151
0152 1819 3534 4441 5656 7376 9323
0341 1829 3956 4458 5713 7495 9325
0437 1849 3972 4471 5798 7505 9384
0657 1999 4029 4524 5958 7517 9474
0813 2158 4080 4552 6044 7547 9559
0839 2191 4112 4570 6125 7685 9608
0935 2290 4133 4621 6305 7790 9645
1032 2313 4134 4797 6354 8279 9713
1034 2425 4197 4961 6580 8288 9988
1154 2708 4222 5007 6910 8447
1163 2858 4246 5018 7064 8574
1507 2995 4252 5120 7154 8609
1556 3017 4330 5181 7156 8752
1784 3035 4358 5215 7344 8948

DEER SERIES
1st Prize Rs.50000/- 417174
2nd Prize Rs.7000/- 59442
3rd Prize Rs.3500/-
09316 48129 53615 60068 63248
75906 76466 81240 85657 97904
4th Prize Rs.200/-
0460 2332 4310 6356 6644 7174 7218
7641 7843 8606
5th Prize Rs.100/-
1265 2483 3282 4082 4426 4869 7141
7161 7447 9919
6th Prize Rs.50/-
0006 1551 3362 4877 6744 8455 9502
0109 1727 3447 5021 6796 8553 9541
0278 1846 3464 5167 6804 8571 9582
0645 1974 3475 5194 6854 8581 9591
0680 2130 3729 5410 6860 8594 9758
0847 2354 3733 5771 7050 8669 9839
0885 2367 3745 5783 7328 8715 9841
0899 2460 3799 5889 7372 8982 9858
0944 2514 3850 5895 7572 9035 9878
0960 2747 3934 6132 7959 9037 9975
1018 2765 3945 6365 8276 9152
1106 2975 4015 6414 8380 9291
1224 3157 4182 6416 8390 9304
1324 3209 4513 6473 8405 9310
1458 3328 4522 6701 8419 9412

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:140 DrawDate on:17/02/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 561140
2nd Prize Rs.7000/- 97773
3rd Prize Rs.3500/-
06797 08945 29426 51670 53115
56575 65335 92762 93294 98474
4th Prize Rs.200/-
1637 2343 2830 3098 3822 5358 5403
7938 9052 9473
5th Prize Rs.100/-
1183 1329 1354 1783 4773 5513 6460
6693 7035 9480
6th Prize Rs.50/-
0027 1536 2947 4708 5856 7549 9210
0075 1562 2979 4811 6018 7555 9371
0076 1624 3039 5004 6029 7754 9431
0240 1715 3041 5033 6052 7783 9433
0355 1734 3195 5036 6144 7804 9441
0459 1988 3385 5192 6245 7924 9447
0487 2021 3552 5250 6346 8041 9489
0533 2042 3612 5274 6539 8188 9754
0664 2162 3753 5302 6658 8226 9757
0798 2262 3970 5423 6713 8254 9984
0836 2395 4042 5449 6793 8478
0997 2459 4118 5474 6836 8559
1271 2516 4186 5553 7323 8613
1297 2775 4448 5591 7406 8901
1535 2903 4666 5638 7499 8935


NALLANERAM SERIES
1st prize Rs.50000/- 171306
2nd Prize Rs.7000/- 12906
3rd Prize Rs.3500/-
20435 30160 40255 42413 57616
58551 60373 69508 80027 82298
4th Prize Rs.200/-
1159 2124 2739 3003 4479 5249 5399
9349 9704 9792
5th Prize Rs.100/-
0067 0418 0549 0573 2233 3109 3669
4411 5064 6292
6th Prize Rs.50/-
0020 1300 2466 4116 5706 7481 8964
0048 1331 2486 4185 5839 7487 9011
0094 1335 2611 4206 5870 7493 9104
0166 1487 2634 4215 6113 7515 9383
0186 1543 2735 4355 6165 7677 9471
0327 1571 3242 4410 6486 7833 9509
0364 1641 3272 4812 6547 7900 9691
0532 1906 3690 5166 6997 8081 9855
0593 2016 3693 5179 7013 8318 9888
0701 2064 3744 5333 7083 8408 9917
0789 2077 3748 5361 7109 8481
0946 2197 3967 5369 7145 8492
0980 2254 3968 5384 7280 8607
1156 2323 4009 5510 7288 8749
1259 2331 4038 5683 7475 8818

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:140 DrawDate on:17/02/18

KUMARAN SERIES
1st prize Rs.50000/- 328234
2nd Prize Rs.7000/- 62909
3rd Prize Rs.3500/-
14589 37719 46916 56524 63352
74164 78327 84690 87444 88407
4th Prize Rs.200/-
0291 1307 2488 2630 2797 3276 3896
7619 8721 9068
5th Prize Rs.100/-
0202 1381 1444 3378 5201 5432 6669
7467 7981 8542
6th Prize Rs.50/-
0205 2085 3423 4743 6730 7923 9178
0249 2136 3568 4817 6871 7955 9302
0333 2318 3595 4821 6995 7956 9451
0346 2426 3670 4931 7016 8014 9498
0387 2588 3761 4971 7119 8186 9588
0471 2649 3767 5022 7190 8302 9597
0539 2668 3867 5205 7242 8329 9675
0774 2701 3877 5217 7313 8382 9820
0993 2732 3883 5227 7424 8433 9943
1244 2773 3912 5565 7472 8545 9952
1321 2901 4130 5606 7502 8787
1440 2939 4136 5620 7563 8833
1811 2944 4344 5673 7581 8957
1914 3047 4372 6135 7605 9057
2081 3114 4581 6717 7835 9156

VISHNU SERIES
1st prize Rs.50000/- 345552
2nd Prize Rs.7000/- 82683
3rd Prize Rs.3500/-
00692 08293 21303 47382 59541
68799 72517 79833 88948 92617
4th Prize Rs.200/-
0250 0496 1187 4455 4740 6270 7213
7543 9256 9904
5th Prize Rs.100/-
0136 1229 1273 3699 5505 5737 6400
7692 9483 9827
6th Prize Rs.50/-
0065 1391 2969 4308 5727 8037 9373
0099 1565 3031 4321 5734 8059 9393
0105 1566 3091 4348 5947 8185 9649
0124 1567 3129 4588 5982 8187 9670
0313 1572 3147 4619 6681 8291 9697
0380 1793 3253 4684 6702 8323 9767
0429 1894 3484 4731 6907 8411 9799
0552 1923 3492 4748 6972 8554 9880
0816 1937 3609 5046 6993 8590 9936
0835 2115 3705 5168 7009 8649 9971
1091 2487 3849 5237 7171 8795
1095 2585 3907 5245 7492 8930
1190 2643 3981 5392 7673 8944
1208 2840 4057 5457 7717 8956
1212 2842 4245 5599 7919 9157

లెజండరీ సింగర్ ఆశాభోంస్లేకి అత్యంత ప్రతిష్టాత్మకమైన యశ్‌చోప్రా అవార్డు



హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: లెజండరీ సింగర్ ఆశాబోంస్లేకి అత్యంత ప్రతిష్టాత్మకమైన యాశ్‌చోప్రా మెమోరియల్ జాతీయ అవార్డు-2018ని టి.సుబ్బిరామిరెడ్డి ఫౌండేషన్ ముంబాయిలో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టి.సుబ్బిరామిరెడ్డి, మహారాష్ట్ర గవర్నర్ విదా ్యసాగర్ రావు, బాలివుడ్ నటి రేఖలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేఖ ఆశాభోస్లేకి తమ అభినందనలు తెలియజేస్తూ, పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో పమ్‌చోప్రా, అల్కా యాగ్నిక్, జాకీ షాఫ్, పరిణితి చోప్రా, పూనమ్ దిలాన్, జయప్రదలు పాల్గొన్నారు. ఈ అవార్డు గతంలో లతా మంగేష్కర్, అమితాబచ్చన్, రేఖ, షారూఖ్ ఖాన్ అందుకు 84 సంవత్సరాల ఆశాభోస్లే సుదీర్ఘ సినీ సంగీత ప్రస్థానంలో ఏడు దశాబ్దాలుగా, 11వేల పాటలు పాడారు. ఇప్పటి వరకు 20 భాషల్లో పాటలు పాడి ప్రేక్షక హృదయాల్లో సుస్థిత స్థానం సంపాదిం చుకున్నారు. ఈ అవార్డు జ్యూరిలో యాశ్‌చోప్రా సతీమణి పమేలా చోప్రా, బోనికపూర్, మధుర్ బాండార్కర్, సింగర్ అల్కా యగ్నిక్, నటుడు పద్మిని కోహ్లాపూర్, స్క్రిప్ట్ రైటర్ హాని ఇరానీ, అను, శశి రంజన్ సభ్యులుగా ఉన్నారు. 2012లో చనిపోయిన యశ్‌చోప్రా జ్ఞాపకార్థ టి.సుబ్బిరామిరెడ్డి, అను రంజన్, శశి రంజన్ కలిసి ఈ అవార్డును నెలకొల్పారు. అవార్డుతో పాటు రూ.10లక్షల నగదును అందజేశారు.

రౌండ్ టేబుల్ సమావేశానికి జనసేన మద్దతు

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి విజయవాడలో ఆదివారం నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశాని కి జనసేన మద్దతు ప్రకటించింది. ఈ మేరకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎపిలో వున్న ఐదు కోట్ల మంది ప్రజల గొంతుక ప్రతిధ్వనించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనసేన తరఫున ప్రతినిధి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశం నిర్వహిస్తు న్న వారిని పవన్ కల్యాణ్ అభినందించారు.

తెలంగాణాను కోటి ఎకరాల మాగాణిగా చేస్తాం

ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు: మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఒక ఇంజనీర్‌లా ప్రాజెక్టులన్ని రీడిజైనింగ్ చేశారని ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం ఎన్నో పద వులు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి సిఎం కెసిఆర్ అన్నారు. దేశంలో ఫుల్ కరెంటు ఉంటే కర్ణాటకలో రైతులకు ఉచిత విద్యుత్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రైతులకు 24గంటల విద్యుత్ ఇస్తున్న ఘనత కూడా టిఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.75వేలు ఇస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో విద్యుత్ వస్తే వార్త_ని, టిఆర్‌ఎస్ పాలనలో విద్యుత్ పోతే వార్తన్నారు. మహిళలు మంచినీటిని ఇబ్బంది పడవద్దనే మిషన్ భగీరథ కార్యక్రమం చేపట్టినట్లు హరీష్‌రావు తెలిపారు.

దొంగతనానికి పాల్పడిన మహిళపై చేయి చేసుకున్న ఎసిపి

క్రమశిక్షణ చర్యల కింద వేటు వేసిన పోలీస్ కమిషనర్

తిరుమలగిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: వ్యాపారుల దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడిన మహిళలను మీడియా ముందు ప్రవేశ పెట్టిన సందర్భంలో ఓ మహిళపై చేయి చేసుకున్న బేగంపేట ఏసీపీ రంగారవ్‌పై పోలీస్ ఉన్నాతాధికారులు క్రమశిక్షణ చర్యల క్రింద వేటు వేశారు. ఇటీవల బొల్లారంలోని పయనీర్ బజార్‌లోని అరిహంట్ జూవలరి షాపులో ఈ నెల 09వ తేదిన మధ్యహన్నం రెండుగంటల సమయంలో ముగ్గురు మహిళలు నగలు కోనుగోలు చెసేందుకు షాపుకు వచ్చారు. ఈ సమయంలో ఓ మహిళా షాపులో ఉన్న వ్యక్తి దృష్టిమరలచగా మిగిలిన ఇద్దరు మహిళలు సుమారు కిలోనర వెండి అభరణాలను దోంగిలించారు. విరు వెల్లిన తరువాత షాపు యాజయాని సాయంత్రం వేళలో అభరణాలను సరిచుసేసరికి లేక్క సరిపోక పోవడంతో అనుమానంతో బొల్లారం పోలీసలకు షాపు యాజమానురాలు పుష్పాదేవి ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిధుతులు ఫిర్జాదిగుడకు చేందిన బుట్టి.మంగ అలియాస్ పద్మ, సువర్ణ, విజయ(35), రామంతాపుర్ వివేకాందనగర్ నివాసి పప్పుతోట్టి ఎలిజబేత్‌రాణి అలియాస్ మమ్మి (25), రామంతాపూర్ చేందిన మున్నేలి.స్వాతి (29)లతో పాటు కర్మన్‌గాట్‌కు చేందిన భాగ్యమ్మ (50)లు ముటాగా ఏర్పడి బంగారు అభరణాల షాపులను టార్గేట్ చేసుకోని షాపు యాజమాని దృష్టి మరల్చి దోంగతానాలకు పాల్పదుతున్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం మధ్యాహన్నం ఏసీపీ రంగారావ్ అధ్వర్యంలో బొల్లారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నిధుతులను మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో నిధుతురాల్ల ముకానికి ఉన్న మాస్కూలను తోలగించాలని మీడియా ప్రతిధులు పోలీసులను కోరారు. పోలీసులు మాస్కూలు తిలగించాలని నిధుతురాల్లకు సూచించడంతో ఓ నిధుతురాలు పోలీసులపైకి కోపంగా చుసింది. దీనితో ఏసీపీ కలుగచేసుకోని దోంగతనం చేసినప్పుడు లేని సిగ్గు ఇప్పుడేందుకంటు మహిళపై చేయి చేసుకున్నాడు. ఈ సంఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఏసీపీ రంగారావ్‌పై చర్యలు తీసుకున్నారు. ఏసీపీని పోలీస్ ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేసినట్లు తెలిసింది.

చిక్కు కేసుల పరిష్కారంలో దిట్ట ఎఫ్ఎస్ఎల్

నాటి అనార్ గుప్తా, అమర్‌మణి త్రిపాఠి కేసుల నుంచి నేటి నరబలి ఘటన వరకు అన్నింటా 100 శాతం ఫలితాలు

డి.మురళీధర్ అమర్‌నాథ్/ హైదరాబాద్

తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబోరేటరి (ఎఫ్ఎస్ఎల్) ఖ్యాతి మరోసారి వినితికెక్కింది. గజిబిజి కేసులు, చిక్కుముళ్ల కేసుల పరిష్కారంలో తనదైన శైలిలో శాస్త్రీయం గా నూటికి నూరు శాతం ఫలితాలు వచ్చేలా పరిశోధనలు చేసి ఫలితాలు వచ్చేలా చూడడంలో ఎఫ్ఎస్ఎల్ మరోమారు అగ్రగామిగా నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచ లనం రేకెత్తించిన ఉప్పల్ నరబలి కేసులో నిందితులను గుర్తించడంలో ఎఫ్ఎస్ఎల్ అందించిన డిఎన్ఎ నివేదికే కీలకంగా నిలవడంతో పక్షం రోజుల పాటు పోలీసులను ఉక్కిరి బిక్కిరి చేసిన ఈ కేసు ఓ కొలిక్కి వచ్చింది. వాస్తవానికి ఈ తరహా క్లిష్టమైన కేసులను ఓ కొలిక్కి తేవడం ఎఫ్ఎస్ఎల్‌కు కొత్తేమి కాదు. జమ్మూ కాశ్మీర్ మిస్ గా ఎంపికై ఆ తరువాత బాలీవుడ్‌లో కొంత కాలం పాటు రాణించిన అనార్ గుప్తాకు సంబంధించినట్లుగా చెబుతూ వెల్లడైన బ్లూ ఫిలిం రెండు దశాబ్దాల క్రితం కలకల ం రేపగా, తాను అమాయకురాలని ఆ యువతి వాదించింది. చివరకు దీనిపై పరిశోధించిన ఎఫ్ఎస్ఎల్ ఆ బ్లూ ఫిలిం నకిలీదని తేల్చింది. దీని తరువాత ఉత్తరప్రదేశ్ లో సంచలనం రేపిన అప్పటి మంత్రి అమర్‌మణి త్రిపాటి వ్యవహారం, మల్కాజిగిరిలో రైల్వే అధికారి బలదేవరాజ్ సేథ్ కుటుంబం దారుణ హత్యోదంతం, వైజాగ్‌లో ని ఏజెన్సీలో కొందరు మహిళలపై సిఆర్‌పిఎఫ్ జవాన్లు అత్యాచారం చేసినట్లు వచ్చిన ఆరోపణల్లోనూ ఎఫ్ఎస్ఎల్ కీలకంగా వ్యవహరించి నిందితులను పట్టుకునేందుకు పోలీసులకు సహకరించింది. ఈ క్రమంలోనే ఎఫ్ఎస్ఎల్‌కు అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని చెప్పాలి.

ఏ రాష్ట్రంలో అయినా పోలీసు శాఖకు వెన్నుదన్నుగా వుండేది ఎఫ్ఎస్ఎల్ అనేది నిర్వివాదాంశం. హత్యలు, మానభంగాలు, గర్భిణుల హత్యలతో పాటు నరబలులు, అంతు చిక్కని మిస్టరీ కేసులు పోలీసులకు చాలాసార్లు ఇబ్బందికరంగా మారుతుండడం తెలిసిందే. కొన్నిసార్లు ఈ కేసుల దర్యాప్తు చాలా కాలం పాటు కొలిక్కి రాకపోవడం విదితమే. ఈ క్రమంలోనే ఎఫ్ఎస్ఎల్ సేవలు పోలీసులకు ఎంతగానో ఉపయోగపడుతుంటాయి. అయితే అన్ని రాష్ట్రాల ఎఫ్ఎస్ఎల్ విభాగాలు పరిశోధన , నిందితుల అరెస్టుకు సంబంధించి కీలక ఆధారాలు అందించలేక పోతుండడం గమనార్హం. అయితే దీనికి భిన్నంగా తెలంగాణ ఎఫ్ఎస్ఎల్ దేశంలోనే నంబర్ 1 ఫో రెన్సిక్ ల్యాబ్ నిలువడం చెప్పుకోదగ్గ అంశం. ఆ మాటకు వస్తే ప్రపంచస్థాయిలోనే తెలంగాణ ఎఫ్ఎస్ఎల్‌కు గుర్తింపు వుందని చెప్పాలి. ఉమ్మడి ఎపి హయాంలోనే ఎ ఫ్ఎస్ఎల్‌కు ఈ గుర్తింపు వచ్చింది. అప్పట్లో ఎఫ్ఎస్ఎల్‌కు డైరక్టర్‌గా పనిచేసిన కెపిఎస్ గాంధీ (ప్రస్తుతం ఎపిలో నూతనంగా నిర్మించనున్న ఎఫ్ఎస్ఎల్ విభాగంలో ముఖ్య సలహాదారుగా వున్నారు) ఈ విభాగాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దడంలో తనవంతు కృషి చేశారని చెప్పాలి. అప్పటి నుంచి ఇప్పటి వరకు పోలీసులకు అంతు చిక్కకుండా అనేక కేసులను తెలంగాణ ఎఫ్ఎస్ఎల్ కొలిక్కి తెచ్చింది. ఎఫ్ఎస్ఎల్ పరిశీలించిన ముఖ్యమైన కేసుల్లో జమ్మూ కాశ్మీర్ మాజీ మిస్ అనార్ గుప్తా కేసు ఎంతో ముఖ్యమైనదని చెప్పాలి. రెండు దశాబ్దాల క్రితం అనార్ గుప్తా మిస్ జమ్మూ కాశ్మీర్‌గా ఎంపికైంది. అనంతరం ఆ యువతి సినీ రంగంలో కూడా రాణించింది. అయితే అనుకోకుండా ఆ యువతి బ్లూ ఫిలిం వివాదంలో చిక్కుకుంది. ఆ యువతి నటించినదిగా చెప్పుకున్న బ్లూ ఫిలిం అప్పట్లో టివిల్లో చక్కర్లు కొట్టింది. దీంతో ఆ యువతిని ఆ రాష్ట్రానికి చెందిన ఓ వర్గం సామాజిక బహిష్కరణ చేసింది. అయితే ఆ బ్లూ ఫిలిం తనది కాదని అనార్ గుప్తా వాదించి, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన జమ్మూ కాశ్మీర్ పోలీసులు ఆ యువతి నటించినదిగా చెప్పిన బ్లూ ఫిలింను స్వాధీనం చేసుకుని అప్పటి ఉమ్మడి ఎపి ఎఫ్ఎస్ఎల్‌కు పంపారు. దీనిని శాస్త్రీయంగా పరిశీలించిన ఇక్కడి ఎఫ్ఎస్ఎల్ నిపుణులు ఆ చిత్రంలో వున్నది అనార్ గుప్తా కాదని, ఇది నకిలీ బ్లూ ఫిలిం అని తేల్చారు. దీంతో అనార్ గుప్తాకు నిర్దోషిగా విముక్తి లభించింది. ఈ కేసు తరువాత రెండు దశాబ్దాల క్రితం ఉత్తరప్రదేశ్‌లో మాయావతి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఆ రాష్ట్ర మంత్రిగా వున్న అమర్‌మణి త్రిపాటిపై వచ్చిన అభియోగం కూడా ఇక్కడి ఎఫ్ఎస్ఎల్ నిపుణులే తేల్చారు. గర్భిణిగా వున్న ఓ మహిళా జర్నలిస్టు హత్యకు గురికాగా, దీని వెనుక అమర్‌మణి త్రిపాటి హస్తం వుందని మహిళా సంఘాలు ఆరోపించాయి. చివరకు హత్యకు గురైన మహిళా జర్నలిస్టు గర్భంలో వున్న పిండాన్ని ఇక్కడి ఎఫ్ఎస్ఎల్ కు పంపారు. దీనిని పరిశీలించిన నిపుణులు అమర్‌మణి త్రిపాటి కారణంగానే ఆ మహిళ గర్భం దాల్చిందని తేల్చారు. దీంతో మాయవతి తన మంత్రి వర్గంలోని అమర్ మణి త్రిపాటిని బర్తరఫ్ చేయడంతో పాటు పోలీసు విచారణకు ఆదేశించారు. అప్పట్లో ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఇలా ఇక్కడి ఎఫ్ఎస్ఎల్ కారణంగా ఓ రాష్ట్ర మంత్రి, ఓ మహిళ హత్య కేసులో నిందితుడుగా తేలారు. ఈ రెండు ఘటనలకు భిన్నంగా జరిగిన మరో ఉదంతం దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి బల్‌దేవ్‌రాజ్ సేథ్ కుటుంబం హత్య. నగర శివార్లలోని మల్కాజిగిరిలో వుంటున్న సేథ్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలను ఇంట్లో పనిచేసే బిహార్‌కు చెందిన వ్యక్తులు అతి దారుణంగా హత్య చేసి, శవాలను ఓ కారులో వేసుకుని కొద్ది దూరంలో గల రైల్వే ట్రాక్‌పై వేసి పెట్రోల్ పోసి దహనం చేశారు. ఈ ఘటన కూడా దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ట్రాక్ విభాగం అధిపతిగా వుండేవారు. విధి నిర్వహణలో నిజాయితిగా వ్యవహరించే ఆయనని కచ్చితంగా వుండేవారని సహచరులు చెబుతారు. ఈ క్రమంలో రైలు పట్టాల కాంట్రాక్టర్లు ఎవరైనా ఆయన్ను హత్య చేసి వుంటారని పోలీసులు భావించారు. అయితే ఆ దిశగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. ప్రస్తుత తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డి కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ కమిషనరేట్‌కు తొలి కొత్వాల్‌గా వ్యవహరించిన రోజులవి. బల్‌దేవ్‌రాజ్ సేథ్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలను హత్య చేసిన ఘటనలో అప్పటి సైబరాబాద్ కొత్వాల్ మహేందర్ రెడ్డి 12 గంటల వ్యవధిలోనే మిస్టరీని చేధించారు. ఈ విషయంలో పోలీసులకు ఎఫ్ఎస్ ఎల్ అధికారులు సహకరించారు. తాజాగా ఉప్పల్‌లో జరిగిన నరబలి తరహాలోనే ఈ నలుగురి హత్యలు జరగడం విశేషం. చిన్న వివాదం కారణంగా సేథ్ ఇంట్లో పనిచేసే బిహార్‌కు చెందిన వ్యక్తులు మొదట సేథ్‌ను తుపాకితో కాల్చి చంపారు. ఆ తరువాత ఆయన భార్యను, అనం తరం ఇద్దరు పిల్లలను కత్తులతో గొంతులు కోసి చంపారు. సేథ్ ఇంట్లోనే ఈ ఘోరం జరిగింది. ఈ సందర్భంగా ఇంట్లో రక్తం ఏరులై పారింది. హత్యల తరువా త నలుగురి శవాలను ఓ కారులో వేసుకున్న నిందితులు కారును కొద్ది దూరంలో గల రైల్వే ట్రాక్ సమీపంలో వుంచి శవాలను పెట్రోల్ పోసి దహనం చేశారు. దీని త రువాత సేథ్ ఇంట్లో రక్తం ఆనవాలు లేకుండా వుండేందుకు డెటాల్, పినాయిల్‌తో పాటు రసాయన ద్రావకాలను పోసి శుభ్రం చేశారు. దీంతో సేథ్ ఇంట్లో పోలీసులకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. తాజాగా ఉప్పల్‌లో నరబలి కేసులో రాజశేఖర్ ఇంట్లో రక్తం మరకల ఆనవాళ్లను గుర్తించేందుకు వాడిన అధునాతన సూపర్ లైట్‌ను వాడి సేథ్ ఇంట్లో గోడలకు, టయిల్స్ మధ్య వున్న రంధ్రాల్లోని రక్తం మరకల ఆనవాళ్లను వెలికి తీశారు. దీని తరువాత సేథ్ ఇంట్లోని పనివాళ్లను పోలీసులు తమదైన శైలిలో విచారించగా వారు తమ నేరాన్ని అంగీకరించారు. ఈ కేసులో నిందితులందరికి జీవిత ఖైదు శిక్ష పడింది. వీరంతా ప్రస్తుతం చర్లపల్లి జైల్లో వున్నారు. ఈ కేసులో కేవలం 12 గంటల వ్యవధిలోనే మిస్టరీని చేధించేందుకు ఎఫ్ఎస్ఎల్ ఎంతో చేయూతనందించింది. ఈ ఘటనల విషయం ఇలావుంటే 2010లో వైజాగ్ ఏజెన్సీ ఏరియాలో గిరిజన మహిళలపై సిఆర్‌పిఎఫ్ జవాన్లు అత్యాచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో బాధిత మహిళలను అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో నిజానిజాలను వెలికి తీసే బాధ్యతను ఎఫ్ఎస్ ఎల్‌కు అప్పగించారు. ఈ విచారణలో గిరిజన మహిళలపై అత్యాచారం జరగలేదని, కావాలనే కొందరు ఇలాచేయించారని ఎఫ్ఎస్ఎల్ తేల్చింది. దీంతో 30 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లపై మోపిన అభియోగాలు అబద్ధమని తేలింది.

నరబలిలో కీలకంగా మారిన ఎఫ్ఎస్ఎల్ పరిశోధన: ఇదిలావుండగా ఉప్పల్‌లో జరిగిన నరబలి కేసులో ఎఫ్ఎస్ఎల్ నివేదికే కీలకంగా మారింది. మొండెం లేని తలను గుర్తించిన పోలీసులు దీనిని నరబలిగా నిర్ధారించినా ఈ కేసులో నిందితులు ఎవరనేది తేల్చడంలో నానా అగచాట్లకు గురయ్యారు. ఈ తల ఎవరిదనే విషయం కూడా తేలలేదు. చివరకు ఎఫ్ఎస్ఎల్ నిపుణుల డిఎన్ఎ పరిశోధన కారణంగా ఈ తల ఓ ఆడ శిశువుదని తేలింది. దీని తరువాత నరబలి కేసులో క్యాబ్ డ్రైవర్ రాజశేఖర్ దంపతులతో పాటు ఇతరులను నిందితులుగా తేల్చడంలో కూడా ఎఫ్ఎస్ఎల్ కీలక భూమిక వహించింది. తన ఇంట్లో నరబలి కోసం తాంత్రిక పూజలు నిర్వహించిన రాజశేఖర్ ఇంట్లో రక్తం ఆనవాలు లేకుండా రసాయనాలతో ఇంటిని శుభ్రం చేశాడు. అయితే ఎఫ్ఎస్ఎల్ నిపుణులు ఇంట్లో శాస్త్రీయంగా పరిశోధన చేసి గోడల సందుల్లో, ఇంట్లోని టయిల్స్ మధ్య భాగాల్లో వున్న రక్తపు మరకలను వెలికి తీశారు. వీటి ఆధారంగా నిందితులందరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితుల అరెస్టుకు ఎఫ్ఎస్ఎల్ పరిశోధనే కీలకంగా మారాయని చెప్పాలి. మొత్తం మీద తెలంగాణ ఎఫ్ఎస్ఎల్ క్లిష్ట కేసుల పరిశోధనలో మరోమారు తనకు తానే సాటి అని చాటి చెప్పింది.

జెఎఫ్‌సి నివేదిక అధికారిక రిపోర్టే

ముగ్గురు సభ్యులతో సబ్ కమిటీ -రెవెన్యూ లోటు తదితర అంశాలపై రెండో రోజు చర్చ -ముగిసిన సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: పాయింట్ ఫ్యాక్ట్స్ ఫైండింగ్ కమిటీ (జెఎఫ్‌సి) ఇచ్చే నివేదిక అధికారిక రిపోర్టు లాంటిదేనని కమిటీ అభిప్రాయపడింది. హైదరాబాద్‌ని ఒక ప్రముఖ హోటల్‌లో రెండో రోజు శనివారం జెఎఫ్‌సి సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన జిల్లాలు, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, రెవెన్యూ లోటుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న వాదనలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి ననిధులు, వచ్చిన నిధులు, విభజన హామీల్లో ఎన్ని అమలయ్యాయి, ఇంకా ఎన్నిపెండింగ్‌లో ఉన్నాయని అనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ సాయానికి సంబం ధించిన లెక్కల వివరాలను పరిశీలించేందుకు జెఎఫ్‌సి ముగ్గురు సభ్యులతో కూడిన సబ్ కమిటీని నియమించింది. ఈ సబ్ కమిటీలో కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఐవైఆర్ కృష్ణారావు, మాజీ ఐఏఎస్ అధికారి చంద్రశేఖర్ ఉన్నారు. ఈ కమిటీ ప్రత్యేక హోదా, కేంద్రం ఇచ్చిన నిధులు, విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు జరిగిన తీరు, రైల్వే జోన్ తదితర 11 అంశాలపై స్పష్టత తీసుకురానుంది. ఈ నిజనిర్ధారణ కమిటీ వారం రోజుల్లో నివేదికను ఇవ్వనుంది. కాగా కేంద్రం చేసిన సాయం లెక్కల వివరాలు కలిగిన 118 పేజీల నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జెఎఫ్‌సికి అందించింది.

అన్నీ నిర్ధారించుకున్నాకే ప్రకటన: అరుణ్‌కుమార్: జెఎఫ్‌సి సమావేశంలో పాల్గొన్న మాజీ కాంగ్రెస్ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇద్దరు అధికారులను తమ వద్దకు పంపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన సాయం 100 శాతం నిజం అని నిర్ధారించుకున్నాకే నిజమని ప్రకటిస్తామన్నారు. ఇటువంటి అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో జెజెఎఫ్‌సీ సభ్యుడు పద్మనాభం చర్చిస్తారని తెలిపారు. ప్రజల్లో ప్రస్తుతం కొంత తికమక ఉందన్నారు. ప్రత్యేక హోదా విషయాన్ని అధికార పార్టీ కూడా పూర్తిగా వదలిపెట్టలేదని, మళ్లీ ఆ అంశాన్ని అడుగుతామా అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వానికి కొద్దిగా లోపల ఉన్నట్లు తెలుస్తోందని వ్యాఖ్యానించారు.

ఎంపీలు పనిచేయకపోవడంతోనే హోదా రాలేదు: పవన్‌కల్యాణ్: ఎంపీలు సరిగా పనిచేయకపోవడంతోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా రాలేదని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ విమర్శించారు. జజెఎఫ్‌సి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఎవరి వ్యక్తిగత సమస్య కాదన్నారు. ప్రత్యేక హోదాపై కేంద్రాన్ని నిలదీసేందుకు ఎంపీలు ఎందుకు భయపడుతున్నారో తెలియడం లేదని వ్యాఖ్యానించారు. ప్రత్యేక హోదా, హామీల అమలు విషయంలో ఎందుకు ఇంత గట్టిగా పోరాడు తున్నామంటే అప్పట్లోరాజకీయ అనుభవజ్ఞులు కొద్దిమంది అనుకుని ఆంధ్రా, తెలంగాణలను కలిపారని చెప్పారు. తెలంగాణకు అండగా నిలబడతాం అని వారు అన్నారని, అయితే వాటిని పాటించకపోవడం వల్ల దశాబ్దాల పాటు సమస్య పేరుకుపోయి జఠిలమై తెలంగాణను విడగొట్టాల్సి న పరిస్థితి వచ్చిందని వివరించారు. అలాగే ఇప్పుడు కూడా ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి ఇలాగే మభ్యపెడితే ప్రజల్లో విసుగు వచ్చేస్తుందన్నారు. యూపీఏ హయాంలో కూడా ఎంపీలు సరిగా స్పందించలేకపోయారని వ్యాఖ్యానించారు. సమస్యలన కేంద్రం దృష్టికి తీసుకెళ్ల లేదని పేర్కొన్నారు. ఒక వేళ దాన్ని కేంద్రం దృష్టికి తీసకెళ్లినా వాళ్లంటే అందరికీ భయం ఉండేదని, వారి వ్యక్తి గత సమస్యలు, ఆశలు, అవకాశాలు తమకు దక్కవేమోనన్న భయంతోనే కేంద్రాన్ని ఎదిరించి మాట్లాడేధైర్యం చేయలేదని వెల్లడించారు. అపుడు యూపీఏలో అదే జరిగిందని, ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వ హయాంలో కూడా అదే జరుగుతోందని తెలిపారు. అయితే అవి చేయకపోయే సరికి జై ఆంధ్రా ఉద్యమం వచ్చిందని తెలిపారు. దీనిలో కొన్ని వందల మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. అలాగే తెలంగాణ ఉద్యమం లోనూ ప్రాణాలు కోల్పోయారని, అది సమసిపోయిందను కున్నా రని వెల్లడించారు. అయితే నివురు గప్పిన నిప్పులా ఉన్న ఆ ఉద్య మం బద్దలై 10 లక్షల మంది ప్రజలు బయటకు వచ్చి మా రాష్ట్రం మాకు కావాలి, మీరంతా వెళ్లిపోండనే పరిస్థితికి దారి తీసిందని తెలియచేశారు. రాజకీయ నాయకులు చేసిన తప్పులకు శిక్షను ప్రజలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యా నంతరం జరిగిన ఈ సమస్య ఇప్పుడు విద్యార్థులకూ తగిలే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకోసారి ఆ తప్పు జరగ కుండా భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలం టే ఏం చేయాలనే కచ్చితమైన ఆలోచనా విధానంతో వెళ్తున్నామని, అందుకు ఇది మొదటి మెట్టని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ గురించి కూడా చర్చకు వచ్చిందన్నారు. అయితే ఇంకా విస్తృతంగా చూడాలి ్స ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విడగొట్టే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చాలా ఇస్తామన్నారని చెప్పారు. తెలంగాణకు మేజర్‌గా ఇవ్వాల్సి నవన్నీ ఇచ్చేశారని, అయితే తెలంగాణ విషయంలో కేంద్రం ఇచ్చిన హామీలు ఇంకా కొన్ని మిగిలే ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక హోదా విషయంలో తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాజీనామాలు చెయవచ్చని, అవిశ్వా తీర్మానం సైతం ప్రవేశపెట్టవచ్చన్నారు.

సమాచర హక్కు చట్టాన్ని ఆశ్రయించిన జెఎఫ్‌సి: ఆంధ్రప్రదేశ్‌కు భారీగా సాయం చేశామంటున్న కేంద్రప్రభుత్వం వాటికి సంబంధించిన లెక్కల వివరానలు విడుదల చేయకపోవడంతో జెఎఫ్‌సి సమాచార హక్కు చట్టాన్ని ఆశ్రయించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటి వరకూ ఇచ్చిన నిధుల వివరాలను తెలపాలని కేంద్రాన్ని కోరింది. ఆర్‌టిఐ దరఖాస్తుపై జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్, అరుణ్‌కుమార్ లతో సహా 20 మంది సంతకాలు చేశారు.

పాట్నాలో వెయ్యిమంది విద్యార్థుల బహిష్కరణ

పాట్నా,ఫిబ్రవరి 17: 12వ తరగతి పరీక్షల్లో అవకతవకలకు పాల్పడినందుకుగాను బీహార్‌లో సుమారు వెయ్యిమంది విద్యార్థులను పరీక్షలనుంచి బహిష్కరించినట్లు అధికారులు వెల్లడించారు. బీహార్ పాఠశాల విద్యాపరీక్షలబోర్డు ఛైర్మన్ ఆనంద్‌కిశోర్ మాట్లాడుతూ పాట్నాలో వెయ్యింది విద్యార్థులపై క్రమశిక్షణ వేటు వేయకతప్పలేదని, శుక్రవారంతో ముగిసిన పరీక్షల్లో వీరంతా అవకతవకలకు పాల్పడినట్లు వెల్లడించారు. ఈనెల 6వ తేదీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. మొత్తం 25 మంది నకిలీ ఎగ్జామినర్లను సైతం పట్టుకున్నామని, వారందరిపైనా ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసామని, పరీక్షల్లో అవకతవకలకు మద్దతిచ్చిన విద్యార్థుల సంరక్షకులపై కూడా కేసులు నమోదుచేస్తుననట్లు వెల్లడించారు. ఈసారి పరీక్షలను పూర్తిస్థాయి చట్టబద్ధతతో నిర్వహించా మని గతంలో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటుడేవని, ఈపర్యాయంకఠినంగా వ్యవహరించామని ఆయన అన్నారు. మొత్తం 1,12,07,096మంది విద్యార్థులు 12వ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1384 కేంద్రాల్లో 12వ తరగతి పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.

ఇంజినీరింగ్ విద్యపై అధ్యయనం చేయాలి: ప్రొ. కోదండరామ్



సభలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ఎం.కోదండరామ్. చిత్రంలో ప్రొ. ఇటికాల పురుషోత్తమ్, వెంకటరెడ్డి తదితరులున్నారు.


సైఫాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్యపైన, విద్యార్థుల సమస్యలపైన లోతుగా అధ్యయనం చేసి చర్చించవలసిన అవసరం ఉందని తెలంగాణ జెఏసి ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ చెప్పారు. విద్యార్థుల సెలెక్షన్, టీచీంగ్, పరీక్ష విధానంపై సమగ్రంగా విచారణ జరగాలని, కంపెనీలకు అనుగుణంగా విద్యా విధానం ఉండాలని ఆయన సూచించారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన తెలంగాణ ఇంజనీరింగ్ స్టూడెంట్ జెఎసి రాష్ట్ర కమిటి ఆవిర్భావ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు తమ సమస్యలపై రిటైర్డ్ ప్రొఫెసర్‌లతో చర్చించాలని, గ్రూపు సమావేశాలు నిర్వహించుకోవాలని, అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. లేని పక్షంలో భవిష్యత్తు ఉండదని, వచ్చే జూన్ నాటికి డిమాండ్లు సాధించుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యపై ప్రభుత్వం ఒక సంస్థను ఏర్పాటు చేయాలని కోదండరామ్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వమే పూర్తి ఫీజులను చెల్లించాలని, పదివేల ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు ఒక రకమైన ఫీజుల రీయంబర్స్‌మెంట్, పదివేలపైన వచ్చిన వారికి మరొక రకమైన ఫీజులు చెల్లించడం సమంజసం కాదని, అందరికి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని, ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకం వచ్చిన తరువాత పేద విద్యార్థులు సైతం ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని పూర్తి ఫీజులు చెల్లించకపోవడంతో ఆనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువులు మానుకొని, ఇతర కోర్సులకు వెళుతున్నారని, విద్య వ్యాపారంగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థులకు పూర్తి ఫీజులను చెల్లించాలని లేని పక్షంలో ప్రతి జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసి అనుబందంగా హాస్టల్ సౌకర్యం కల్పించాలని, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని కోదండరామ్ డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులకు ఎన్నికలపైనే దృష్టి ఉందని, విద్యపైన ఉండదని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ జెఎసి కో-ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత 163 ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడరాదని, బతికి ఉండి సాధించుకోవాలని సూచించారు. ప్రభుత్వ 45నెలల పాలనలో 730 డిగ్రీ కళాశాలలు, 440 జూనియర్ కళాశాలలు, 2,470 పాఠశాలలు మూతపడ్డాయని, ఇంకా పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం లక్షా 50 వేల మంది విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసిందని, ఈ ప్రభుత్వం 50 వేల మంది విద్యార్థులకు ఫీజుల రీయంబర్స్‌మెంట్ చెల్లించడానికి రకరకాల నియమనిబంధనలు విధించిందని పురుషోత్తం ఆరోపించారు. మెట్రో రైల్వేలో ఇతర రాష్ట్రాల వారికి 3,600 ఉద్యోగాలు వచ్చాయని, తెలంగాణ వారికి ఉద్యోగాలు రాలేదన్నారు. తెలంగాణ జెఎసి అధికార ప్రతినిధి వెంకటరెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలను మూసివేసి రాష్ట్రం పరువు తీశారన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన తెలంగాణ ఇంజనీరింగ్ స్టూడెంట్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ర్యాంకులతో సంబంధం లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను మూసివేయాలని, అర్హత కలిగిన వారిని ఉపాధ్యాయులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సభలో జెఎసి నాయకులు కార్తిక్‌రెడ్డి, అభినవ్, అబ్దుల్ రహెమాన్, సంపత్, సుజీత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా చుట్టూ రాజకీయాలు

సి.హెచ్.వి రఘుబాబు

సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా మళ్లీ తెరపైకి వచ్చింది. ఇప్పుడు ప్రత్యేకహోదా, విభజన హామీల అమలు కోసం వివిధ రాజకీయ పార్టీలు నాలుగేళ్ల తర్వాత గళమెత్తుతున్నాయి. ప్రతి పక్షం, అధికార పక్షం మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ ప్రత్యేక హోదా కోసం ఇప్పటి వరకూ పెద్దగా పట్టించుకోని నేతలు, ఇప్పుడు ఆదే జపాన్ని చేస్తున్నారు. ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని కేంద్రంలోని తెలుగుదేశం మిత్రపక్షమైన బిజెపి ప్రభుత్వం ఇప్పటికే పలుమారు స్పష్టం చేసింది. దాని స్థానంలో ప్రత్యేక ప్యాకేజీని అమలు చేస్తా మని స్పష్టం చేసింది. దీంతో ఏపీలోని టిడిపి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని సమర్థించారు. అయితే బిజెపికి, తెలుగుదేశంకు మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో మళ్లీ ఇప్పుడు ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని వచ్చేఎన్నికల్లో లబ్దిపొందేందుకు రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. వాస్తవాన్ని పరిశీలిస్తే రాష్ట్రవిభజనతో ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరగ్గా, విభజన చట్టంలో హామీలు నెరవేరక రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా సహా అనేక హామీలు ఇచ్చారు. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు తిరుపతిలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా పదేళ్లు కాదు, పదిహేనేళ్లు కావాలని కోరారు. తాము అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కుతుందని తెలుగుదేశం, బిజెపిలు ప్రకటించాయి.ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టాయి. కానీ అధికారంలోకి వచ్చాక హోదాను అటకెక్కించాయి. అంతేకాకుండా అప్పట్లో కేంద్రంలో అధికారంలోఉన్న కాంగ్రెస్ ప్రధాని మన్మోహన్‌సింగ్ సైతం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను కల్పించనున్నట్లు పార్లమెంట్‌లో ప్రకటించారు. 20 ఫిబ్రవరి 2014న రాజ్యసభలో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నాలుగు ప్రధాన హామీలు ఇచ్చారు. వీటిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐదు సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం సెక్షన్ 90కింద పోలవరం ప్రాజెక్టు,సెక్షన్94 కింద పారిశ్రామికీకరణకు పన్ను రాయితీలు, రాష్ట్ర రెవెన్యూ లోటుని అంచనా వేసే బాధ్యత 14వ ఆర్థిక సంఘానికి అప్పగించడం వంటి పలు అంశాలు ఉన్నాయి. దీన్ని సమర్థించిన నాటి ప్రతి పక్షమైన బిజెపి కూడా హోదా ఐదేళ్లు కాదు పదేళ్లు ఇవ్వాలని పట్టుపట్టింది. ఆవిధంగా కాంగ్రెస్, బిజెపిలు రెండూ కలిసి రాష్ట్రాన్ని విభజించాయి. హోదాను ఇవ్వకపోతే కేంద్ర కేబినెట్ నుండి తమ పార్టీ మంత్రులను ఉపసంహరించుకుంటామని ఏపీ సీఎం చెప్పేందుకు ధైర్యం చేయడం లేదు. ప్రత్యేక హోదా ఇస్తామని, విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని ప్రతిపక్షాలు పోరుకు సిద్ధమవుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు విషయమై బిజెపి, టిడిపి మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. కేంద్రం విభజన హామీలు అమలు చేయలేదని, నిధులు ఇవ్వడం లేదని తెలుగుదేశం పార్టీ నేతలు బిజెపిపై మండిపడుతున్నారు. వీటిని ఖండిస్తూ బిజెపి నేతలు కూడా తాము రాష్ట్రానికి ఏం చేశారనేది చెబుతూనే కేంద్రం ఇచ్చిన నిధుల వినియోగంలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఇటీవల విభజన చట్టంలో పేర్కొన్న అంశాల్లో వేటికి ఎంతెంత నిధులు విడుదల చేసిందనే వివరాలను బిజెపి నేతలు విడుదల చేశారు. అయితే వాటిలో వాస్తవం లేదని తెలుగుదేశం నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ఏరాష్ట్రానికి చేయనంత సాయం ఆంధ్రప్రదేశ్‌కు చేసిందని,అధికంగానే నిధులు ఇచ్చిందని బిజెపి పేర్కొంటుండగా అంతగా నిధులు ఇవ్వలేదని తెలుగుదేశం పేర్కొంటోంది. ఈనేపథ్యంలో పార్లమెంటు సమావేశాల్లో తెలుగుదేశం ఎంపీలు ప్రత్యేక హోదా కోసం ఆందోళన చేస్తున్నారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై మొత్తం రాష్ట్రంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రత్యేక హోదా, విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు విషయంలో బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం చేశారని రాష్ట్రానికి చెందిన టిడిపి, వైఎస్సాఆర్‌సిపి నాయకులు తమ దైన రీతిలో పోరాడుతున్నాయి. దీనికి తగినట్లుగా కాంగ్రెస్ నాయకులు కూడా తమ నిరసన తెలుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను ఇవ్వాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. మరోపక్క కేంద్రం, రాష్ట్రం లెక్కలకు మధ్య తేడా ఉండడంతో వాస్తవాన్ని తెల్చుతామంటూ రాజకీయ పార్టీ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రకటించారు. ఇందులోభాగంగా లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్‌నారాయణ్, మాజీ కాంగ్రెస్ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్‌లతో పవన్‌కళ్యాణ్ భేటీ అయి కేంద్రం, రాష్ట్రం మధ్య ఉన్న లెక్కలను తేల్చాలని నిర్ణయించారు. ఇందుకు జాయింట్ ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ (జెఎఫ్‌సి)ని కూడా ఏర్పాటు చేశారు.అయితే ఈ కమిటీలో ఉండేందుకు తెలుగుదేశం, వైఎస్సార్‌సిపి ఆసక్తి చూపలేదు.ఈ కమిటీ తొలి సమావేశం శుక్రవారం నుండి రెండు రోజుల పాటు జరిగాయి. కాగా ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీ గతం నుండీ పోరాడుతూనే ఉంది. ప్రత్యేక ప్యాకేజీ కాదు, ప్రత్యేక హోదా కావాలని పట్టుపడుతోంది. ఏపీకి ప్రత్యేక హోదా రాష్ట్ర ప్రజల హక్కు నినాదంతో ప్రతిపక్షం రాష్ట్రంలో ఉద్యమాలకు ఊపిరిపోసింది. రాష్ట్రంలో ధర్నాలు, దీక్షలు, రిలే దీక్షలు,నిరసన ర్యాలీలతో హోరెత్తించింది. ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్ ముడిపడి ఉందన్న నిజాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ప్రతిపక్ష పార్టీ అధినేత దీక్ష చేపట్టడంతో పాటు, రాష్ట్రంలో గుంటూరు వేదికగా ఏడు రోజుల పాటు నిరవధిక నిరాహార దీక్ష సైతం చేపట్టారు.అంతేకాకుండా యువభేరి సదస్సులతో యువతను, నిరుద్యోగులను చైతన్య పరిచారు. పార్లమెంట్ సమావేశాల్లో హోదా కోసం ఎంపీలు తమ పోరు కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లో విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా అమలు చేయాలంటూ కేంద్రంపై అధికార, విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రతిపక్షమైన వైఎస్సార్‌సిపి ఒక్కసారిగా వ్యూహం మార్చేసింది. ప్రత్యేక హోదాను ప్రకటించకపోతే ఏప్రిల్ 6వ తేదీ తర్వాత తమ పార్టీ ఎంపీలు రాజీనామా చేస్తారని వైఎస్సార్‌సిపి ప్రకటించింది. దీంతో రాజకీయ వేడి మరింత రగులుతోంది. దీనితో తెలుగుదేశం అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందుబాటులో ఉన్న కీలక నేతలు, ఎంపీలు, మంత్రులతో సమావేశమై వైసిపి నిర్ణయం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అంతేకాకుండా ప్రత్యేక హోదా మన హక్కు, ప్యాకేజీతో మోసపోవద్దు అనే నినాదంతో మార్చి 1న తేదీన కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, మార్చి 5వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్‌వద్ద ధర్నాచేయాలని వైసిపి నిర్ణయించింది. తెలుగుదేశం కూడా ఇందుకు కట్టుబడి ఉందాలని సవాల్ చేస్తోంది. మరోపక్క ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకై ఈనెల 8వ తేదీన వామపక్షాలు రాష్ట్ర బంద్ నిర్వహించాయి. ఢిల్లీలో మార్చి 6వ తేదీన మహాధర్నా చేపట్టాలని నిర్ణయించాయి.

ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం 2014లో పేర్కొన్న అన్ని హామీలను అమలు చేయాలని, వెంటనే ప్రత్యేక హోదాను ఇవ్వాలని ఏపీ సిపిఎం కమిటీ తీర్మానించింది. ప్రత్యేక హోదా సాధన సమితి 2017 నవంబర్‌లో ఛలో అసెంబ్లీని సైతం చేపట్టింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక హోదా మీదే చర్చ జరుగుతోంది. ప్రస్తుత నియమాల ప్రకారం ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే ప్రధానమంత్రి అధ్యక్షతన కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రత్యేక హోదా పొందడానికి రాష్ట్రానికి ఉండాల్సిన ప్రమాణాలు, పరిస్థితులను కేంద్రప్రభుత్వం ఇలా పేర్కొంది. కొండ ప్రాంతాలు, కఠిన భూ భాగాలు, తక్కువ జనసాంద్రత లేదా అధిక గిరిజన జనాభా, పొరుగు దేశాల సరిహద్దు వెంబడి ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలు, ఆర్థిక, మౌలిక వసతుపాయాలలో వెనకబాటుతనం, స్థిరంగా లేని రాష్ట్ర ఆర్థిక వనరులు అంటే అతి తక్కువ వనరులు కలిగి ఉండి, తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ తమ అభివృద్ధి వనరులను సమీకరించుకోలేని స్థితిలో ఉన్న రాష్ట్రాలుగా ఉండాలి. 1969లో ఆర్థికంగా అనుకూలతలు గల రాష్ట్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి కేంద్రం నిధుల కేటాయింపు, వివిధ రకాల పన్నుల్లో మినహాయింపు ద్వారా ఆయా రాష్ట్రాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఐదవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును అనాటి జాతీయ అభివృద్ధి మండలి అంగీకరించడంతో రాష్ట్రాలకు ప్రత్యేక హోదా భావన అమల్లోకి వచ్చింది. అప్పటి దేశంలో ఉన్న 17 రాష్ట్రాల్లో అస్సాం, నాగాలాండ్, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చారు. ఆ తర్వాత ఎనిమిదిరాష్ట్రాలకు ప్రత్యేక హోదా లభించింది. 1970-71లో హిమాచల్‌ప్రదేశ్, 1971-72లో మణిపూర్, మేఘాలయ, త్రిపురలకు, 1975-76లో సిక్కింకు, 1986-87లో అరుణాచల్ ప్రదేశ్, మిజోరాంలకు, 2001-02లో ఉత్తరాఖండ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చారు. ప్రస్తుతం మొత్తం 11 రాష్ట్రాలు ఈ హోదాను కలిగి ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయి. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు కేంద్రం నిధులు 90 శాతం గ్రాంట్లుగా, 10 శాతం అప్పులుగా వస్తాయి. గ్రాంట్లు ద్వారా వచ్చిన సొమ్మును తిరిగి చెల్లించనక్కర లేదు. లోన్ ద్వారా ఐతే తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాల్లోని పరిశ్రమలకు భారీగా రాయితీలు ఇస్తారు. 100 శాతం ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు లభిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో కూడా 100 శాతం రాయితీ ఉంటుంది. పన్ను మినహాయింపులు, ఫ్రైలు రీయింబర్స్‌మెంట్‌లు దక్కితే పారిశ్రామిక వేత్తలు రెక్కలు కట్టుకుని వచ్చి వాలిపోతారు. ప్రత్యేక హోదాతో పెద్ద సంఖ్యలో పరిశ్రమలు వస్తాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు సమకూరుతాయి. పన్ను రాయితీలు, ప్రోత్సాహకాల వల్ల మనం కొనుగోలు చేస్తున్న అనేక వస్తువుల ధరలు సగానికి తగ్గుతాయి. విద్యుత్ సగం ధరకే 20 ఏళ్ల పాటు లభ్యమవుతుంది. వీటితోపాటు పలు లాభాలు కూడా హోదాతో పొందవచ్చు. ప్రత్యేక హోదా ఉండడం వల్లే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 2వేల పరిశ్రమలు వచ్చాయి. తర్వాత పొందిన అవకాశాలు విపరీతంగా పెరిగాయి. వెనుకబడిన రాష్ట్రమైన హిమాచల్ ప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వల్ల 10వేల పరిశ్రమలు వచ్చాయి. ప్రత్యేక హోదా వల్ల రైతులకు కూడా అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక వ్యవసాయానికి కావాల్సిన ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు లాంటివి ఎస్సీ, ఎస్టీలకు చెందిన రైతులకు 50 శాతం సబ్సిడీ, మిగిలిన రైతులకు 90 శాతంలోను వడ్డీ మినహాయింపుతోపాటు, 10 శాతం గ్రాంట్ లభిస్తుంది. అంటే దాదాపు ఒక్కొక్క రైతుకు కనీసం ఏడాదికి 10 వేల రూపాయల వరకూ వివిధ రూపాల్లో సబ్సిడీ వస్తుంది. కేంద్రానికి ఆదాయపు పన్ను, సెంట్రల్ ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్స్, కస్టమ్స్ సుంకాల ద్వారా ఆదాయంలో సుమారు60నుండి62శాతం ఆదాయాన్ని రాష్ట్రానికి నిధులుగా ఇస్తుంది. ఇవి కాక గ్రాంట్లు,రుణాల కూడా వివిధరకాలుగా వస్తాయి. మాములు రాష్ట్రాల స్కీం టికి కలిపి 70 శాతం ఉంటే, హోదా ఉన్న రాష్ట్రాలకు 30శాతం ఉంటుంది. జనాభా శాతాన్ని బట్టిచూస్తే ఆరు లేక ఏడు శాతం జనాభా ఉండే హోదా రాష్ట్రాలకు 30 శాతం సాయం వస్తుంది. కాగా 14వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం ఒప్పుకున్న తరువాత కేంద్రం నుండి వచ్చే సాధారణ సహాయం, అదనపుసాయం, ప్రత్యేక సాయం, కేంద్ర ప్రాయోజిత పథకాలువంటివాటి రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. రాష్ట్రాల సమస్త అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాము సిఫార్సులు చేసినట్లుగా 14వ ఆర్థిక సంఘం చెబుతోంది. దీంతో 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు కేంద్రం వసూలు చేసే పన్నులలో 42 శాతం పన్నును, 2015-16లో రాష్ట్రాలకు బదిలీ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. ఐతే 2014-15 సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ.అంటే కేంద్రం పన్నుల వాటాగా రాష్ట్రాలకు 2014-15లో 3.48లక్షల కోట్ల రూపాయలను బదలాయిస్తే, 2015-16లో 5.26 లక్షల కోట్ల రూపాయలను బదిలీ చేసేందుకు ముందుకు వచ్చింది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ బిజెపితో కలిసి నడుస్తున్న తెలుగుదేశానికి ఈ ప్రత్యేక హోదా సాధన ఒక గుదిబండగా మారింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ప్రత్యేక హోదాను సాధించుకునేందుకు పోరాటాలు చేయాలి .




ఆంధ్రప్రదేశ్

ఎపిలో "డెడ్‌లైన్"ల వేడి!

మిట్టపల్లి శ్రీనివాస్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రధాన రాజకీయ పార్టీల డెడ్‌లైన్‌లఅల్టిమేటమ్‌లతో వేడెక్కాయి. అధికార టిడిపి, విపక్ష వైఎస్ఆర్ సిపిలు కేంద్రంలోని బిజెపిని లక్ష్యంగా పెట్టుకుని హెచ్చరికలు జారీ చేయడంతో ఇక్కడి రాజకీయాలు రసవత్తరంగామారాయి.ముందస్తుగా ఎన్నికలు జరిగే సూచనలు ఉండటంతో అటు లోక్‌సభ ఇటు అసెంబ్లీ ఎన్నికలకు అధికార విపక్షాలు ఎన్నికల రాజకీయాలు ప్రారంభించాయి. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందనే ఆరోపణతో రెండుపార్టీలు బిజెపిని నిందిస్తున్నాయి.మార్చి ఐదులోగా విభజన చట్టంకింద ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోతే అంచెలంచెలుగా కేంద్రంపై యుద్ధంచేస్తామని టిడిపి ప్రకటించగా, ఏప్రిల్ ఆరున ఆంధ్రప్రదేశ్‌కు నిధుల విషయంలో న్యాయం జరక్కపోతే తమపార్టీ ఎంపిలు రాజీనామాలు సమర్పిస్తారని వైఎస్ఆర్‌సిపి డెడ్‌లైన్ ప్రకటించింది. రెండు పార్టీలనుంచి దాడిఎదుర్కొంటున్న బిజెపి ముందస్తు ఎన్నికల్లోనైనా లేదా కాలపరిమితి లోపు జరిగే ఎన్నికల్లో ఎవరితో పొత్తు పెట్టుకుంటుందనేది సస్పెన్స్‌గా మిగిలింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో ఎన్నికల పొత్తు కుదుర్చుకుని విజయం సాధించిన తెలుగుదేశం వచ్చేఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టం మేరకు నిధుల చేయూత అందిస్తేనే బిజెపికి స్నేహహస్తం అందించే అవకాశం కనిపిస్తుంది. తెలుగుదేశం పార్టీ పోలవరం ప్రాజెక్టు, అమ రావతి రాజధాని నిర్మాణాలు పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నది. కానీ ఈరెండు ప్రధాన ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధుల సహకారం పొందడంలేదు. పైగా అనేక నిర్మాణ పనులకు కేంద్రం స్వయంగా అభ్యంతరాలు తెలుపుతున్నది. ఈ రెండు ప్రాజెక్టులకు నిధులే కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించికీలకమైన విశాఖ రైల్వేజోన్, దుగ్గరాజపట్నం పోర్టు, విభజనతో నష్టపోయిన రెవెన్యూలోటు భర్తీకోసం, ప్రత్యేకప్యాకేజి నిధుల వరదల కోసంచంద్రబాబునాయుడు గడచిన నాలుగేళ్లుగా కేంద్రానికి అవిశ్రాంతంగా విజ్ఞప్తులు అందచేస్తూనే ఉన్నారు. ఆయన మాటలప్రకా రమే ఇప్పటికీ ఆయన తన డిమాండ్ల సాధనకోసం 29 సార్లు ఢిల్లీ యాత్ర చేపట్టారు. అయినా కేంద్రంమొక్కుబడి కేటాయింపులు విధిల్చింది. ముఖ్యంగా కేంద్రప్ర భుత్వానికి చివరి బడ్జెట్‌గా చెపుతున్న బడ్జెట్‌లో కూడా ఎపికి కేటాయింపులపై కనీస హామీలు కూడా రాక పోవడంతో తెలుగుదేశం తీవ్ర నిరాశకు గురయింది. ఏహామీలు నెరవేర్చకున్నా కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధిచేయ కుండా కేంద్రంలో భాగస్వామిగా ఉన్నా ఫలితంలేదనే భావనకు తెలుగుదేశం పార్టీ వచ్చింది. అయితే తెగతెంపు లు చేసుకుంటారా? లేదా చివరిక్షణంలో మొక్కుబడి ప్యాకేజిలతో సర్దుకుపోతారా అన్నది బిజెపి తదుపరి ప్రతిస్పందనలపైన ఆధారపడి



చంద్రబాబునాయుడు



జగన్

ఉంది. ఈ విషయంలో చంద్రబాబునాయుడు బిజెపితో తెగతెంపులు తమకు లాభమానష్టమా అనే విషయాలను బేరీజువేసు కుంటున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజల్లో ఈ విషయంలో ఉన్న అభిప్రాయాలను ఆయన క్షేత్రస్థాయినుంచి తెలుసుకుంటున్నారు. అందుకే చంద్రబాబుకూడా తమ డిమాండ్ల సాధనకు డెడ్‌లైన్లను ప్రకటించినా ఆలోపే బిజెపితో తెగతెంపులు చేసుకునే అవకాశాలు కనిపించడంలేదు. ముందుగా కేంద్రంలో మంత్రులుగా ఉన్నవారిచేత రాజీనామాలు చేయిస్తారని దేశం వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. వీలున్నంతగా కేంద్రంపై రాజ కీయవత్తిడి పెంచడానికి చంద్రబాబు పావులు కదుపుతున్నారు. బడ్జెట్‌లో ఎపికి చేసిన అన్యాయంపై పాదయాత్రలో ఉన్న వైఎస్ఆర్‌సిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది చంద్రబాబు వైఫల్యమని నిప్పులు చెరగడమే కాకుండా ధైర్యం ఉంటే ఈ విషయంపై తమ ఎంపిలు ఏప్రిల్‌ఆరులోగా రాజీనామా చేస్తారని టిడిపి ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారా? అంటూ సవాల్ విసిరారు. జగన్ సవా ల్ విసిరిన తర్వాత టిడిపి రాజకీయాల్లో కలకలం రేగింది. జగన్ ఈ విషయంలో రాజకీయ లబ్ధిపొందడానికి ముందే తాము ఏదైనా ఒకప్రకటన చేయాలని నిర్ణయించుకుని మార్చిఐదున డెడ్‌లైన్‌గా నిర్ణయించారు. ఆలోపు తాము ఇచ్చినడిమాండ్లలో 80 శాతం నెరవేరితే తప్ప,తాము తమ డిమాండ్లపై వెనక్కితగ్గమని అవసరమైతే రాజకీయ పోరాటంచేస్తామని పరోక్షంగా రాజీనామాల అస్త్రాన్ని ప్రకటించారు. ఈ రెండు పార్టీల డెడ్‌లైన్లను పట్టించుకోని బిజెపి తన పార్టీ ప్రతినిధులతో ఇప్పటివరకూ ఎపికి ఇచ్చిన హామీలు కేటాయింపులు క్షేత్రస్థాయిలో జరిగిన ప్రగతి గురించి గణాంకాలతో సహా ప్రగతిని వేదికను విడుదల చేయించింది. ముఖ్యంగా బిజెపి ప్రతినిధులు హరిబాబు, సోమువీర్రాజు ప్రతిరోజూ టిడిపితో రాజకీయ యుద్ధమే చేస్తున్నారు.

కేంద్రం ఎపికి విభజన చట్టం ప్రకారం ఇవ్వాల్సిన సంస్థలను, నిధులను ఇస్తున్నదని అయితే అవి ఒక్క రోజుతో పూర్తికావని వివరణ ఇస్తున్నది. 2014అసెంబ్లీ ఎన్నికల్లో హోరాహోరీగా జరిగిన పోటీలో మొత్తం 175 సీట్లలో తెలుగుదేశం పార్టీ 102 సీట్లను బిజెపి నాలుగు సీట్లను వైఎస్ఆర్‌సి 67సీట్లను గెలుచుకున్నవి.ఈ రెండుపార్టీల మధ్య ఓట్లశాతం తేడా రెండుశాతమే అయినాసీట్ల తేడా మాత్రం చాలా ఎక్కువ. ఈఎన్నికల్లో విజయం సాధించిన టిడిపికి కోటి 33లక్షల ఓట్లురాగా విపక్షంలో ఉన్న వైఎస్ఆర్‌సికి కోటి 27లక్షల ఓట్లువచ్చాయి. అంటే కేవలం ఆరు లక్షలఓట్ల తేడాతో వైఎస్ఆర్‌సి అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. దాదాపు 40 సీట్లలో రెండుపార్టీలు ఐదువేలలోపు ఓట్లతోనే ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు సాధించారు. టిడిపికి ఈ ఎన్నికల్లో బిజెపి పవన్‌కళ్యాణ్ ప్రచారం ప్రభావం కనిపించగా వైఎస్ఆర్‌సి విపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. ఈనేపథ్యంలో ఈ ఎన్నికలలో దూ ఆర్ డైగా జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీఎన్నికల గడువుఏడాది ముందు నుంచే తన తండ్రిబాటలో పాదయాత్రను చేపట్టి అధికా రపక్షంపై ఏకధాటిగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.

దక్షిణాఫ్రికా

మారిన బొమ్మ..

ఎ.వి.వి. ప్రసాద్

దక్షిణాఫ్రికాలో కథ మారింది. అధ్యక్షుడుగా ఉన్న జాకబ్‌జుమాఎట్టకేలకు పదవికి రాజీనామా చేయడంతో ఆయనకు అధికార ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి)కు మధ్య తలెత్తిన ప్రతిష్టంభనకు కూడా తెరపడింది. ఆయన రాజీనామా చేయకపోతే ప్రతి పక్ష పార్టీలతో కలిసి పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం పెట్టయినా అధికారం నుంచి తొలగించాలని ఎఎన్‌సి భావించిందంటే జుమా దేశానికి ఎంత తలనొప్పిగా మారాడో అర్థమవుతుంది.తొమ్మిదేళ్లుగా నిరంకుశపాలన సాగిస్తున్న జుమాకు వ్యతిరేకంగా కొంతకాలంనుంచి ప్రతిపక్షాలు నిరసనగళం వినిపిస్తూనే ఉన్నాయి. ఈ మధ్య జుమాపై అవినీతి ఆరోపణలు కూడా వెల్లువెత్తడంతో పార్టీ అధిష్టానం కూడా ఆయనకు వ్యతిరేకంగా చర్యలు మొదలుపెట్టింది. రెండు నెలల క్రితమే ఉపా ధ్యక్షుడైన రామ్‌ఫోసా పార్టీ అధ్యక్షుడు కూడా కావడంతో జుమాకు వ్యతిరేకంగా పార్టీలో కూడా 'వ్యతిరేక పవనాలు' అధికమయ్యాయి.ఇక అవిశ్వాసం తప్పదనుకొన్న నేపథ్యంలో జుమా గత బుధవారం (14,ఫిబ్రవరి) రాజీనామా చేయడంతో ఉపాధ్యక్షుడుగా ఉన్న రామ్‌ఫోసా నే దక్షిణాఫ్రికా అధ్యక్షుడుగా పదవిని అధిష్ఠించారు.

అవినీతి ఆరోపణలలో నిండా మునిగిన జుమా రాజీనామాకు తిరస్కరించడంతో పార్టీ అధిష్ఠాన కమిటీ గత సోమవారం సమావేశమై ఆయన్నిఅధికారం నుంచి తొలగించాలని నిర్ణయించింది. అయితే అందుకు గడువును ఏదీ ప్రకటించకపోయినా, వారం పదిరోజులలో అతడు రాజీనామా చేసేవిధంగా చర్యలను తీసుకోవాలని అనుకొంది. తొలుత రాజీనామాకు అంగీకరించక పోయినా, ఆ తర్వాత పార్టీ పెద్దల నుంచి వస్తున్న ఒత్తి డులతో అధికారంనుంచివైదొలగడానికిసంసిద్ధతను ప్రకటించాడు గాని- అందుకు ఆరు నెలల గడువును కోరాడు. తాను ఎందుకు రాజీనామా చేయాలో పార్టీ ఎలాంటి కారణాలను చెప్పలేదనీ, వారు, వీరు చేసే ఆరోపణలు ఆధారంగా తాను పదవి నుంచి తప్పుకో ననీ చెప్పి భీష్మించడంతో ఆఖరిఆయుధంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఎఎన్‌సి భావించింది. జుమా సంక్షోభం నేపథ్యంలో మరోవైపు దక్షిణాఫ్రికా పోలీసులు భారతసంతతికి చెందిన గుప్తా కుటుంబం నివాసంలో సోదాలు నిర్వహించడం కూడా అటు దక్షిణాఫ్రికాలోనే గాక ఇండియాలో కూడా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ వివాదాస్పద వ్యాపార కుటుంబంతో జుమాకు సంబంధాలున్నాయని తేలడంతో పోలీసులు తనిఖీలు జరిపి ముగ్గురిని అరెస్టు చేయడంమరింత సంచలనాన్ని కలిగించింది.గుప్తా సోదరులు దక్షిణాఫ్రికా రాజకీయాలపై విస్తృత ప్రభావం చూపడంతో అవి కొంతకాలం నుంచి వివాదాస్పదమవుతూనే ఉన్నాయి. గుప్తా సోదరులు వారి వ్యాపార ప్రయోజనాల కోసంప్రభుత్వాన్ని తమగుప్పెట్లో ఉంచు



జాకబ్ జుమా



రామ్‌ఫోసా

కొనడానికి ప్రయత్నిస్తున్నారనీ, అధ్యక్షుడు జుమాను కూడా వారుప్రలోభాలకు గురిచేస్తున్నా రనీ కొంతకాలం నుంచిఆరోపణలు వినిపిస్తున్నాయి.పేదనల్లజాతి రైతుల కోసం ఉద్దేశించిన డైరీప్రాజెక్టు నుంచి గుప్తాసోదరులు పెద్దఎత్తున సొమ్ము కాజేసినట్లుకూడా ఆరోపణలున్నాయి. అయి తే పార్లమెంటుగాని,ఎఎన్‌సి అధిష్ఠానంగాని ఆ ఆరోపణలను అంతగా పట్టించుకొనకపోవడంతో జుమా ఎదురు లేకుండా అధికారంలో కొనసాగుతూ వచ్చారు. అయితే ఇటీవల జుమాపై ఆరోపణలు అధికమవడంతో వాటిని కంట్రోల్ చేయడానికి ఎఎన్‌సి జుమా రాజీనామా ఒక్కటే పరిష్కారమని భావించి ఆ దిశగాచర్యలు తీసుకొంది.

గుప్తా వ్యాపార ప్రయోజనాలకు పనికివచ్చే అనేక నిర్ణయాలను తీసుకొన్నాడన్నది జుమాపైగల ప్రధాన ఆరోపణ.అతడుగుప్తా సోదరులనుంచి 'క్విడ్‌ప్రోకో' నిధులు భారీగానే పొందాడనీ, ఆ కారణంగా గుప్తా సోదరులు పెద్ద అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించారనీ ఆరోపణలున్నాయి.ఉత్తరప్రదేశ్‌కుచెందినఅతుల్,రాజేష్, అజయ్ అనే ముగ్గురు సోదరులు కొన్ని దశాబ్దాల క్రితమే దక్షిణాఫ్రికాకు వలసవచ్చి వ్యాపార కార్యకలా పాలు మొదలుపెట్టినట్లు సమాచారం. కంప్యూటర్లు, మైనింగ్, విమానయానం,ఇంధనం, మీడియా, తదితర రంగాలలో అప్రతిహతంగా వారి వ్యాపార సామ్రాజ్యం విస్తరించడంతో ప్రభుత్వ పెద్దలు కూడా గుప్తాసోదరులు ఆడిందే ఆటగా మారిపోయారు. జుమా మూడో భార్యకు గుప్తాకంపెనీల వ్యాపార వ్యవహారాలతో సన్నిహిత సంబంధాలున్నట్లు కూడా చెబుతారు. ఆకారణం వల్లే ప్రభుత్వానికి చెందిన రహస్య సమాచారం,కాంట్రాక్టులు గుప్తాసోదరులకు తేలికగా దొరుకుతున్నాయనీ,ప్రభుత్వంలోఎవరిని నియమించాలి, ఎవరిని తొలగించాలనే విషయంలో కూడా గుప్తా సోదరుల ప్రభావం ఉంటున్నదనీ చెబుతున్నారు. గుప్తా కుటుంబం కనుసన్నల్లో దక్షిణాఫ్రికా ప్రభుత్వం నడుస్తున్నదనే ఆరోపణలు కూడా ఇటీవల ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యం లోనే జుమాను తొలగించి పరువు నిలబెట్టుకోవాలని ఎఎన్‌సి భావించి అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన చేసింది. అలా జరిగి ఉంటే మరింత అప్రతిష్టకు గురికావలసి వస్తుందనుకొన్న జుమా ముందే రాజీనామా చేసి కొత్త అంకానికి తెరలేపారు. జుమా రాజీనామాచేయగానే రామ్‌ఫోసాను కొత్త అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు ఎఎన్‌సి ప్రకటించింది. వేరే అభ్యర్థులెవరూ లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు పేర్కొన్నారు. అయితే ప్రతి పక్షమైన ఎకనమిక్ ఫ్రీడమ్ ఫైటర్స్ పార్టీ రామ్‌ఫోసా నియామకాన్ని కూడా వ్యతిరేకిస్తోంది. పార్లమెంటును రద్దు చేసి అధ్యక్ష పదవికి తాజా ఎన్నిక జరిపించాలన్నది ప్రతిపక్షం డిమాండ్.ఎఎన్‌సి ఈ డిమాండ్‌ను తొలుత తిరస్కరించినా,మరోసారి సంక్షోభం తలెత్తకుండా ఎన్నికలకు వెళ్తేనే మంచిదని భావిస్తోంది. కొత్త అధ్యక్షుడైన రామ్‌ఫోసా ఈ విషయంపై త్వరలోనే నిర్ణయం ప్రకటిస్తారని కూడాచెబుతోంది.దీనిని బట్టి చూస్తే త్వరలోనే అధ్యక్షఎన్నిక జరిగే అవకాశాలున్నాయనిపిస్తుంది.రామ్‌ఫోసాపై కూడా అవినీతి ఆరోపణలు ఉండడంతో తాజా ఎన్నికలే సరైన ప్రత్యామ్నాయం.

పిహెచ్‌డి పూర్తి చేస్తేనే టీచింగ్‌లో ఎంట్రీ లెవెల్ పోస్టులు



పచ్చల రాజేష్

ఇటీవల కేంద్రం ప్రతిపాదించిన భారతదేశ బడ్జెట్‌లో ఉన్నత విద్యకి కేటాయింపులు చూసుకుంటూ ఈ తలరాతలుఎప్పుడు మారుతాయా అని దేశవ్యాప్తంగా ఆలోచనలు చేసుకుంటున్నభారతదేశ యువతను ఆకస్మాత్తుగా యుజీసీనుండి వచ్చిన 84 పేజీల చిత్తుప్రతి (డ్రాఫ్ట్) ఆందోళనలోకి నెట్టేసింది. భారతదేశంలోని వర్సిటీలలో, డిగ్రీ కాలేజీల్లో అధ్యాపకుల నియామకానికి, ఇప్పటికే ఉన్న వారికి పదోన్న తులకి సంబంధించిన ప్రతిపాదనలు అవి. ఈ నెల 28వ తేదీ దాకా అభిప్రాయాలు తెలపమని సమయం కూడా ఇచ్చింది. అయితే వీటిలోని కొన్నిఅంశాలు ఆశావహులకు తీవ్ర నిరాశ కలిగించేలా ఉన్నాయి. అవి ఒకటి 2021 జూలై కల్లా పీహెచ్‌డి పూర్తి చేసిన వారికే టీచింగ్‌లో ఎంట్రీ లెవెల్ పోస్టులు అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అర్హత ఉన్నట్లు. రెండు అధ్యాపకుల నియామకానికి ఇంటర్వ్యూకి అర్హత సాధించడానికి వారి విద్యా జీవితంలో పొంది న డిగ్రీలలో వచ్చిన మార్కుల శాతాన్ని బట్టి వారికి మార్కులు కేటాయించడం. వాస్తవానికి 2021 జూలై కల్లా పిహెచ్‌డి తప్పనిసరి చేయడం ఒక పెద్దజాతీయ విద్యావిపత్తు. ఇప్పటిదాకా నెట్ వంటి జాతీయ అర్హత పరీక్ష, సెట్ వంటి రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష ఈ రెండూ కాని పక్షంలో 2009యుజిసి గైడ్‌లైన్స్ ప్రకారం పిహెచ్‌డి పూర్తి చేసిన వారికి అధ్యాపకులుగా అవకాశం కల్పిస్తూ ఉన్నారు. ఇప్పుడు వీటితోపాటు పిహెచ్‌డిని కూడా తప్పనిసరి చేయడం వల్ల ఒరిగే ప్రయోజనమేమీ లేకపోగా అసలే అధ్యాపక ఉద్యోగాల భర్తీ జరగక కునారిల్లుతున్న ఉన్నత విద్య, ప్రమాణాల పరంగా మరింత దిగజారుతుంది. ఒక పిహెచ్‌డి పూర్తి చేయడం డిగ్రీ పీజీ పూర్తి చేయడం వంటి ప్రక్రియ కాదు.అంత తొందరగా విద్యార్థిగా నమోదు చేసుకోగల అవకాశం లేదు. పైగా అదిక సమ యం పట్టే విషయం. ఒక పిహెచ్‌డి అడ్మిషన్ పొందాలంటే పీజీ పూర్తి చేసి ఉండాలి. నెట్, సెట్ వంటి జాతీయ రాష్ట్రస్థాయి అర్హత పరీక్షల ద్వారా కానీ, లేదా యూనివర్శిటీల ప్రవేశ పరీక్ష ద్వారా కానీ మాత్రమే పిహెచ్‌డి అడ్మిషన్ పొందగలం. దేశంలోని కేంద్రీ య విశ్వవిద్యాలయాలు ఏటా పిహెచ్‌డి అడ్మిషన్ల ప్రవేశ పరీక్షను నిర్వహిస్తాయి. తర్వాత ఇంటర్వ్యూల ద్వారా సంబంధిత సబ్జెక్టుల్లో ప్రవేశాలు చేపడతాయి. ప్రతి సబ్జెక్టులో అక్కడున్న అధ్యా పకుల అర్హతను బట్టి అప్పటికే తమ వద్ద ఉన్న ఖాళీలను బట్టి సీట్ల సంఖ్య ఉంటుంది. అందుకే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇక రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాల్లో పిహెచ్‌డి ప్రవేశపరీక్ష ఏటా జరగదు. రెండేళ్లకోసారి, మూడేళ్లకోసారి నిర్వహిస్తుంటారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్, పిహెచ్‌డి చేసే వారికి నెలకు ఐదువేలు, ఎనిమిదివేలు ఉపకారవేతనం అందచేయబడుతుంది. కానీ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఇవేమీ ఉండవు. అందువల్ల ఎక్కువ మంది అడ్మిషన్ పొందాక బయట తమ జీవనోపాధి చూసుకుంటూ పిహెచ్‌డి అధ్యయనం చేస్తారు. దానితో వారికి ఈ డిగ్రీ పొందడానికి ఎక్కువ సమయం పడుతుంది. సాధారణంగా పిహెచ్‌డి పట్టా పొందాలంటే ఒక ప్రక్రియ ఉంటుంది. ఎవరైనా తమ సిద్ధాంత గ్రంథాలు మూడు సంవత్సరాల తర్వాత సమర్పించవచ్చు. వాటిని పరిశీలనకు పంపడం తర్వాత ఆ సిద్ధాంతాన్ని డిపెండ్ చేసుకునే వైవా ఇవన్నీ జరుగుతాయి. ఇదంతా జరగడానికి నాలుగేళ్ల కనీసం పడుతుంది. అది కూడా వేగంగా చేసినట్లయితే కొన్ని సార్లు ఆలస్యమయి ఆ సమయం ఏడు లేదా ఎనిమిది ఏళ్లు పట్టే వారు ఉన్నారు. ఒకోసారి నిర్దేశిత సమయం ముగిసిపోయి మరలా పునఃప్రవేశం పొందేవారూ ఉంటారు. ఇంత సమయం పట్టే ఒక డిగ్రీని అధ్యాపక ఉద్యోగాల నియామకానికి అర్హతగా పెట్టడం వల్ల ఏమి సాధించాలనుకుంటున్నట్టు? పిహెచ్‌డి వంటి ఉన్నత విద్యపై ఇప్పుడిప్పుడే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అవగాహన ఏర్పడుతున్న నేపథ్యంలో ఆ డిగ్రీనే ఒక నిర్దేశిత సమయానికి తప్పనిసరి చేసినట్లయితే వారి హక్కులు ఎలా కాపాడగలం. నిజంగానే ఈ అర్హతప్పనిసరి చేస్తే ఇప్పుడు పిహెచ్‌డి అడ్మిషన్ పొందే విద్యార్థులు కూడా 2021కి డిగ్రీ పొందలేరు. అదొకటైతే 2021 జూలై తర్వాత, ఇప్పుడు అర్హతలుగా ఉన్న నెట్, సెట్ వంటి పరీక్షలలో ఉత్తీర్ణులైన వారు పిహెచ్‌డి పూర్తి చేసేదాక అధ్యాపక ఉద్యోగాలకు అర్హులేకారు. ఇదేమి న్యాయం. ఇప్పుడు ఈరూల్‌పెట్టడం వల్ల కొండంత ఆశతో జాతీయస్థాయి అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులయి టీచింగ్ వైపు మళ్లాలి అనుకునే ప్రస్తుతం డిగ్రీ, పీజీ విద్యార్థుల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ నిర్ణయం దానితో ఇప్పటికే ఉన్న దానికంటే మరింత మానవ వనరుల కొరత ఏర్పడుతుంది ఉన్నత విద్యారంగంలో.

పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథాలలోని విషయాలు చౌర్యానికి గురవడం, కొందరు వీటిని డబ్బులు తెచ్చిపెట్టే మార్గంలా భావించడంతో పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథాలు ఒక ఆదాయ వనరుగా మారాయి అన్న వాదన ఉన్నత విద్యావర్గాల్లో బలంగా వినిపిస్తుంది. అటువంటి వారికి విద్యను బోధించడం ఎలా తెలుస్తుంది అని నెట్ వంటి జాతీయ స్థాయి అర్హతపొంది ఉద్యోగాలు కోరుకునేవారు వాదిస్తుంటే కేవలం మల్టిపుల్ చాయిస్ ప్రశ్నాపత్రాలకు సమాధానమిచ్చి టీచర్లు ఎలా అయిపోతారు అనే వాదన పిహెచ్‌డిని సమర్థించే వారిలో ఉంది.యుజిసి మాత్రం ఈ ఇద్దరి జుట్లకు ముడేస్తేపోతుంది అన్నట్టు వ్యవహరిస్తుంది. దేశంలో జాతీయ విశ్వవిద్యాలయాలు మొదలుకుంటే రాష్ట్రస్థాయి విశ్వవి ద్యాలయాలు, డిగ్రీ కాలేజీల్లో ఖాళీలు కలిపితే సంఖ్య వేలల్లో తేలుతుంది. నిధులు లేక రాష్ట్ర విశ్వ విద్యాలయాలు మూలుగుతు న్నాయి. అధ్యాపక ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడం, అభ్యర్థుల నుండి ఫీజు వసూలు చేయడం ఏదో కారణంతో వాయిదా వేయ డం ఇలా అభ్యర్థుల జేబులు గుల్ల కావడం తప్ప భర్తీ జరిగిందేలేదు. ఇప్పటికీ బోధన జాతీయస్థాయిలో విద్యాలయాల్లో కూడా కాంట్రాక్ట్ టీచర్లతో బోధిస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణమో అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ కొంత భర్తీ చేసారనే అనుకుందాం. భర్తీ అయిన పోస్టుల్లో కూడా పిహెచ్‌డి ఉండి మూడేళ్ల బోధనా అనుభవం ఉన్నవారే పిహెచ్‌డి పర్యవేక్షకులుగా ఉండాలి. మరి భర్తీ అయి కూడా మూడేళ్ల అనుభవం లేనివారు పర్యవేక్షకులుగా ఉండే అవకాశం లేనప్పుడు అవసరమై నమేర పిహెచ్‌డి పరిశోధకులను ఎలా తయారు చేయగలం? ఇవేమీ యుజిసి ఆలోచనకు తట్టకపోవడం మరీ విడ్డూరం. ఒకసారి తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితి గమనిస్తే ఆంధ్రాలో, తెలంగాణలో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. నియామకాలకు ఏవో చట్టపరమైన కారణాలు అడ్డుపడుతూనే ఉన్నాయి. ఒక దశాబ్దం క్రితమే నెలకొల్పబడిన విశ్వవిద్యాలయా ల్లో అధ్యాపకుల కొరత కొత్తగా చెప్పాలిందేమీ లేదు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు పిహెచ్‌డి అడ్మిషన్లు ఉమ్మడిప్రవేశపరీక్ష ద్వారా ఇవ్వాలి అనే ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఇవెప్పటికి జరిగేనో తెలియదు.

వీరంతా 2021 జూలై కల్లా పిహెచ్‌డి పూర్తి అవ్వాలి అనే నిబంధన బాధితులుగా మారతారనడంలో సందేహం లేదు. ఇక అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీకి అభ్యర్థులను ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్టు చేయడానికి విద్యాజీవితంలో పొందిన డిగ్రీల మార్కుల శాతాన్ని బట్టి ఇచ్చే ప్రాధాన్యంలో కూడా కొంత గందరగోళానికి తెరతీసింది. వర్సిటీలలో భర్తీ చేసే ఉద్యోగాలకు పిహెచ్‌డికి ఇచ్చే మార్కులు 30గా నిర్ణయిస్తే కాలేజీల్లో అధ్యాపకుల భర్తీకి పిహెచ్‌డికి 20 మార్కులు కేటాయించారు. జాతీయస్థాయి అర్హత పరీక్ష నెట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి వర్సిటీల్లో ఏడు మార్కులు కేటాయిస్తే కాలేజీల్లో భర్తీకి 10 మార్కులు కేటాయిం చారు. ఒకే తరహా ఉద్యోగాలకు ఒక డిగ్రీకి వేర్వేరు మార్కులు ఎందుకో ఇప్పటికీ అర్థంకాని పరిస్థితి. అలాగే డిగ్రీ పీజీలలో పొందిన మార్కుల శాతాని ్న బట్టి కూడా మార్కులు ఇవ్వడం జరుగుతుంది. ఒకప్పుడు 50 శాతం సాధించడం గొప్పఅయితే ఇప్పుడు 80 శాతం సాధించడం గొప్ప. కాలానుగుణంగా మారిన పోటీలో అర్హులైన వారంతా ఒక దశాబ్ద కాలంలోని విద్యార్థులే అయినప్పుడు వారి మధ్యే గత మార్కుల బట్టి నిర్ణయం బాధాకరం. దేశమంతా విద్యావ్యవస్థ ఒకటిగా ఉన్నప్పుడు ఒకే రకమైన సదుపాయాలు అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్నప్పుడు చేయాల్సిన పనిని అస్తవ్యస్తంగా ప్రాంతాలను బట్టి ప్రాధ్యాతలు మారిపోయే దేశంలో ఒక ఉన్నతస్థాయి కాలేజీ నుండి వచ్చి వార్కి సదుపాయాలు లేని ప్రదేశాల నుండి అసలు చదువుకునే హక్కే తృణీకరించబడ్డ వర్గాల నుండి కష్టపడి చదువుకొన్న వారి మధ్య డిగ్రీ పీజీ మార్కుల శాతం ఏమి సాధిస్తుంది. అందరూ అర్హత కలిగిన వారే. ఉన్నత జీవితం వైపు అడుగులెయ్యాలని ఉన్నత విద్యవైపు మరిలే వారిని అర్థంలేని ప్రక్రియలతో అనర్హులను చేయడం, విద్యావ్యవస్థను మరింత నిర్వీర్యమయ్యే ప్రతిపాదనలు చేయడం అర్థరహితం. ఇది కంప్యూటర్ సరఫరా చేయకుండా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవ్వు అన్నట్టుంది. ఒక మనిషి నేర్చుకుంటూనే ఉంటాడు. నేర్చుకోవడం అంటే జీవితంలో విలువలు అత్యున్నత స్థాయి ప్రమాణాలు అలవరచుకోవడమే. టీచింగ్‌లో కూడా లెర్నింగ్‌కు అర్థమిదే. కాబట్టి మార్కులు శాతాలు అనే నిర్ణయం, ఒకే ఉద్యోగానికి వేర్వేరు మార్కుల నిర్ణయం, భవిష్యత్తులో తీసుకోవాల్సిన పిహెచ్‌డి తప్పనిసరి అనేనిర్ణయం అర్థరహితం.

ఉన్నత విద్యావ్యవస్థ పటిష్టం చేసే అధ్యాపకులు నియామకం జరిపి పిహెచ్‌డిలు పర్యవేక్షించడా నికి అవ సరమైన మేర అర్హత కలిగిన అధ్యాపకులు దేశంలో సిద్ధమయ్యాక తీసుకోవాల్సిన నిర్ణయం ఇప్పుడు తీసుకోవడం తప్పకుండా ఒక జాతీయ విద్యా విపత్తుకి దారితీస్తుంది. ఆ అత్యవసర తలో పిహెచ్ డి సిద్ధాంత గ్రంథం కచ్చితంగా ఒక విద్యావ్యాపార వస్తువుగా మారుతుంది అనడంలో సందేహం లేదు. అధ్యాపకుల నియా మకాలకు అర్హతలు నిర్దేశిస్తున్న యుజిసి అసలు అధ్యాప కుల నియామకం జరుగుతుందో లేదో చూడకపోవడం బాధాకరం. కాంట్రాక్టు అధ్యాపకులుగా ఏళ్ల తరబడి బోధన చేస్తున్న వారు పడే ఇబ్బందుల గరించి ఆలోచించకపోవడం బాధాకరం. అధ్యాపకుల నియామకాల్లో అవినీతి జరుగుతుంది అంటూ రోజూ పత్రికల్లో చూస్తూనే ఉన్నాం. విశ్వవిద్యాలయాలను విశ్వ విలయాలుగా మార్చొద్దు. దేశ యువతని ఉన్నత విద్యకు దూరం చేయొద్దు.

ప్రజా నాడిని గుర్తించండి

- అధిష్ఠానం మెప్పుకోసమే రాష్ట్ర బిజెపి రాద్ధాంతం - లెక్కల గారడీ వద్దు - సమష్టిగా పోరాడుదాం: ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రభాతవార్త, విశాఖపట్నం: రాష్ట్రంలో నెలకొని ఉన్న రాజకీయ పరిణామాల దృష్ట్యా ప్రజల్లో అనేక అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని వారి మనోభావాలు గుర్తించి ఒక సర్వే నిర్వహించి తద్వారా వచ్చే ఫలితాలను పరిశీలించుకున్న అనంతరం రాష్ట్ర బీజేపీ నేతలు మాట్లాడితే సబబుగా ఉంటుందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. శనివారం సాయంత్రం ఆయన ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదల చూసి ఓర్వలేక టీడీపీ శ్రేణులు బీజేపీపై తప్పుడు నిందలు వేస్తూ ప్రజల్లో చులకన చేయడానికి యత్నిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించడాన్ని ఆయన తప్పు పట్టారు. బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలు వ్యక్తిగతంగా బీజేపీ ఎదుగుదలనే అడ్డుకుంటుంది తప్ప తెలుగుదేశం పార్టీకి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి బీజేపీ నాయకులు చేస్తున్న అవాస్తవ ప్రచారాలను ఆ పార్టీ అధినేతే చేసుకుంటున్నారన్నారు. వెంకన్న సాక్షిగా ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి సభలో ఢిల్లీని తలదన్నే స్థాయిలో రాజధానిని నిర్మించడానికి సహకరిస్తానని ఇచ్చిన హామీ రాష్ట్ర బీజేపీ నేతలకు గుర్తు లేదా అని ప్రశ్నించారు. విభజన హామీల అమలులో కేంద్రం సహకరిస్తుందని, ప్రత్యేక హోదాకు బదులు ప్యాకేజీతో న్యాయం చేస్తానని రెండేళ్ల కిందట చెప్పిన మాటలను కూడా నమ్మామన్నారు. నాలుగేళ్లు గడిచినా రాష్ట్రానికి తగు న్యాయం చేయడంలో కేంద్రం విఫలమైందని అందుకే మిత్ర పక్షమైనా తాము పార్లమెంటులో ఆందోళనకు తెర తీయాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజల్లో నెలకొని వున్న అభిప్రాయాలను తెలుసుకొని రాష్ట్ర బీజేపీ నేతలు మెలగాలని హితవు పలికారు. పార్టీ అధిష్ఠానం మెప్పుకోసం రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రకటనలు చేయడం వారి విజ్ఞతను స్పష్టం చేస్తోందన్నారు. విభజన చట్టంలోని హామీలు అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుల కంభంపాటి హరిబాబు రెండు పర్యాయాలు ప్రకటించిన లేఖల్లో కొత్తదనం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి జాతీయ రహదారి అభివృద్ధికి విడుదల చేసిన నిధులు, దూరదర్శన్ కేంద్రాల వల్ల ఒరిగే ప్రయోజనం ఏమిటో వారే సెలవివ్వాలని ఆయన కోరారు. కోల్‌కత్తా నుంచి మద్రాసుల మధ్య ఉన్న జాతీయ రహదారి ఆంధ్రాలో నుంచి కాకుండా సముద్రం నుంచి రోడ్డు వేయగలరా అని ప్రశ్నించారు. ఈ రహదారి వల్ల ఏపీకి అదనంగా వచ్చే ప్రయోజనం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. రాజధాని నిర్మాణానికి 2500 కోట్ల రూపాయలు విడుదల చేశామని గొప్పలు చెప్పుస్తు బీజేపీ నేతలు భూ సమీకరణకు అయ్యే ఖర్చు లెక్కించరా అని ప్రశ్నించారు. ఇప్పటివరకూ ఇచ్చిన నిధులన్నీ టీడీపీ దుర్వినియోగం చేసిందని ప్రచారం చేయడం అన్యాయన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కొత్తగా మంజూరు చేసిన విశ్వవిద్యాలయాలకు 11వేల కోట్లు అవసరం కాగా ఇప్పటివరకు విడుదల చేసిన నిధులతో పక్కా భవనాలు ఎలా నిర్మించాలని ఆయన ప్రశ్నించారు. వీటికి అవసరమైన భూమికి ఎంత నిధులు విడుదల చేశారో కూడా వారే ప్రకటిస్తే బాగుంటుందన్నారు. బీజేపీ నాయకులు తమల్ని తాము మోసం చేసుకుంటూ రాష్ట్ర ప్రజలను మోసగించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం ఎటువంటి త్యాగాలకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రయత్నాలను తాము స్వాగతిస్తున్నామంటూ అతనికి తాము సహకస్తామని ఆయన స్పష్టం చేశారు. దేశం అభివృద్ధి తమకు అక్కర లేదని ముందు రాష్ట్ర అభివృద్ధిపైనే తమ దృష్టి సారిచామన్నారు. రాష్ట్రాలు బాగుంటేనే దేశం బాగుంటుందన్న సత్యాన్ని బీజేపీ గుర్తించుకోవాలన్నారు. తమకు పార్లమెంట్ వ్యవస్థపై ఇంకా నమ్మకముందన్నారు. ఆంధ్రులకు తగిలిన గాయాల్ని మాన్పించాల్సిన బాధ్యత ఇరు పార్టీలపై ఉందని దీన్ని గుర్తెరిగి రాష్ట్ర బీజేపీ నేతలు తమకు సహకరించాలని ఆయన హితవు పలికారు. తత

ప్రజల కోసం రాజీనామాలు చేస్తాం: తిరుపతి ఎంపి వరప్రసాదరావు వెల్లడి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి వరప్రసాదరావు

నెల్లూరు (కోట,) ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు రాజీనామాలు చేస్తున్నట్లు తిరుపతి ఎంపి డాక్టర్ వెలగల వరప్రసాదరావు చెప్పారు. శనివారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోట మండలం దొరువుకట్ట గ్రామంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చిల్లకూరు దశరధరామిరెడ్డి నివాసంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా కోసం మార్చి 1న అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేస్తామన్నారు. మార్చి 3న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీని ప్రజా సంకల్పయాత్ర నుంచి పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రాన్ని విభజన చేయాలని ముందుగా లేఖ ఇచ్చింది చంద్రబాబునాయుడే అని స్పష్టం చేశారు. విభజన చేస్తే ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతుందని తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎనిమిదిరోజుల పాటు నిరాహార దీక్ష కూడా చేశారని గుర్తుచేశారు. విభజన సమయంలో ఆ నాటి ప్రభుత్వం దుగరాజపట్నం పోర్టును పొందుపరిచి రూ.10 వేల కోట్ల నిధులు కూడా మంజూరు చేసింద న్నారు. అయితే మళ్లీ దుగరాజపట్నం పోర్టుకు బదులు రామాయపట్నం పోర్టును చూపడం సహేతుకం కాదన్నారు. దుగరాజపట్నం పట్ల షార్‌కు ఎలాంటి అభ్యంతరం లేదని, అటవీశాఖ కూడా క్లియరెన్స్ ఇచ్చిందని పేర్కొన్నారు. తాను మూడురోజుల క్రితం కూడా షార్ అధికారులతో ఈ విషయంపై ప్రశ్నించగా, దుగరాజపట్నం పోర్టు వల్ల తమకు ఎలాంటి అభ్యంతరాల్లేవని అక్కడి అధికారులు చెప్పారని ఎంపి తెలిపారు. నెల్లూరు జిల్లాలోని ఓ ప్రైవేటు పోర్టుతో తెలుగుదేశం పార్టీ నాయకులు కుమ్మక్కై దుగరాజపట్నం పోర్టుకు అడ్డుపడుతున్నారని తెలిపారు. దుగరాజపట్నం పోర్టును అమలు చేయాలని తాను పార్లమెంట్లో కోరిని కేంద్రమంత్రి గడ్కరీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద నుంచి ఓ లేఖ పంపితే తాము పోర్టుకు అన్ని క్లియరెన్స్‌లు ఇస్తామని చెప్పారని వివరించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన, 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు అబద్ధాలు చెప్పడం మానుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో 600 వాగ్దానాలు చేసి నేటికీ ఒక్క దాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి 2014 ఎన్నికల సమయంలో రుణమాఫీపై ప్రకటన చేసి ఉంటే వైకాపా అప్పట్లోనే అధికారంలోకి వచ్చేదన్నారు. అయితే రుణమాఫీ చేయలేము, అబద్ధాలు చెప్పకూడదన్న ఉద్దేశ్యంతో ఆ నాడు తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పలేదన్నారు. రూ.48 కోట్లతో బకింగహామ్ కాలువకు నిధులు మంజూరైనట్లు చెప్పారు. బ్రిటీష్ హయాం నుంచి 300 సంవత్సరాల క్రితం బకింగ్‌హామ్ కాలువ ద్వారా సముద్రంలో రవాణా జరిగేదని గుర్తుచేశారు. దుగరాజపట్నం పోర్టు వస్తే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరిపోతుందన్నారు. రవాణాపరంగా మహానగరంగా గూడూరు నియోజకవర్గం మారిపోతుందన్నారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం ప్రకటించిందన్నారు. పుష్కరాల సమయంలో అనవసరంగా రూ.2వేల కోట్లు ఖర్చు చేశారని, అయితే ప్రభుత్వం నిర్లక్ష్యంతో 22 మంది మరణించారని చెప్పారు. తాను 1300 గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేశానని చెప్పారు. పుచ్చలపల్లి పంచాయతీలో కూడా దశరధరామిరెడ్డి ఎక్కడ పనులు చేయాలో ఆ ప్రాంతంలో సూచిస్తే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తుమని ప్రకటించారు. తమ పార్టీలో గూడూరు నియోజకవర్గంలోని బలమైన నాయకుడిగా చిల్లకూరు దశరధరామిరెడ్డి ఉండటం తమకు కొండంత బలమన్నారు. నల్లపరెడ్డి వినోద్‌రెడ్డికి రాష్ట్ర వైకాపా జాయింట్ సెక్రటరీ పదవి రావడం పట్ల ఎంపి వరప్రసాదరావు అభినందనలు తెలిపారు. ఇదే సందర్భంగా వినోద్‌కుమార్‌రెడ్డిని శాలువాతో దశరధరామిరెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు రవీంద్రారెడ్డి, సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా టిడిపి అడుగులు: మంత్రి పరిటాల సునీత



వ్యవసాయాధికారి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పరిటాల సునీత, తదితరులు

రామగిరి(రాప్తాడు) (అనంతపురం జిల్లా) ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కరువుతో కొట్టుమిట్లాడుతున్న రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత తెలిపారు. రామగిరి మండల కేంద్రంలో రూ.24.60లక్షలతో నిర్మించిన గోడౌన్, రూ.25లక్షల వ్యయంతో నిర్మించి వ్యవసాయాధికారి కార్యాలయాలను శనివారం ప్రారంభించారు. మంత్రి సునీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు రుణమాఫీని చేస్తున్నామన్నారు. రైతులు పండించిన వేరుశెనగ పంటను ప్రభుత్వ మద్దతు ధరతో అమ్ముకునేందుకు క్వింటాలు రూ.5450 లతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. రైతులకు వర్తించే వివిధ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారులు, ఎంపీఈఓలు రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పంటలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం మహిళలతో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు. అదేవిధంగా రామగిరిలోని ఎస్సీ కాలనీలోని దళితతేజం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జేడీఏ పీవీ శ్రీరామమూర్తి, ఎంపీపీ పరంధామయాదవ్, సర్పంచు శ్రీనివాస గౌడ్, వ్యవసాయాధికారి ఉదయ్‌కుమార్, మండల ఇంఛార్జి రామ్మూర్తినాయుడు, నసనకోట ఆలయ కమిటీ ఛైర్మన్ ధర్మవరం కొండన్న, కన్వీనర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకిరాగానే ధరలస్థిరీకరణనిధి ఏర్పాటు: ప్రజాసంకల్పయాత్రలో రైతులకు జగన్‌హామీ



పొగాకురైతుల సమస్యలు వింటున్న జగన్

కందుకూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రప్రభుత్వం దృష్టికితీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషిచేస్తానని వైసీపీ అధినేత వైఎస్‌జగన్ హామీ ఇచ్చారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా రెండోరోజు వలేటివారిపాలెం మండలం గాంధీనగర్, పోలినేనివారిపాలెం ప్రాంతాల్లో పలువురు పొగాకురైతులు, మహిళాకూలీలు జగన్‌ను కలిసి మాట్లాడారు. రెండుమూడేళ్లనుంచి సరైన వర్షాలులేక దిగుబడులు తగ్గాయని, పెట్టుబడులుకూడా రెట్టింపు అయ్యాయని తెలిపారు. అయినప్పటికీ పొగాకుకు గిట్టుబాటుధర రావడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గాంధీనగర్‌లో కట్టాహనుమంత రావు, పోలినేనివారిపాలెంలో అనుమోలు లక్ష్మీనరసింహం తదితరులు జగన్‌ఎదుట తమగోడు వెళ్లబోసుకున్నారు. ఈప్రాంతంలో ఎక్కువమంది రైతులు పొగాకుపైనే ఆధారపడి బతుకుతున్నారని, అయితే గిట్టుబాటుధరదక్కని కారణంగా అప్పులపాలయ్యారని వివరించారు. కిలోపొగాకు ఉత్పత్తికి 176రూపాయలు ఖర్చవుతుందని, కనీసం కిలోకు 210రూపాయలుఇస్తేనే గిట్టుబాటు అవుతుందన్నారు. గిట్టుబాటుధరపై ప్రతిసారి ప్రభుత్వాలు, అధికారులదృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేకపోయిందని, తమసమస్య పరిష్కారమయ్యేలా చొరవతీసుకోవాలని రైతులు జగన్‌కు విన్నవించారు. స్పందించిన జగన్, పొగాకుసాగు ఖర్చువివరాలు, సాగువిస్తీర్ణం గురించి అడిగి తెలుసుకున్నారు. పొగాకుసమస్యపై కేంద్రంతో మాట్లాడి న్యాయంజరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఇతరపంటలకుకూడా గిట్టుబాటుధర లభించేవిధంగా, తాము అధికారం లోకి రాగానే ధరలస్థిరీకరణనిధినికూడా ఏర్పాటు చేస్తామన్నారు. జామాయిల్‌కు గిట్టుబాటుధరలేక రైతులు నష్టపోతున్నారని జగన్‌కు వివరించగా, ఆవిషయంపై అసెంబ్లీలో పోరాడతామని హామీఇచ్చారు. పోలినేనివారి పాలెం బస్టాండువద్ద పలువురుమహిళలు జగన్‌తో మాట్లాడేందుకు ఆసక్తిచూపారు. తాముతీసుకున్న డ్వాక్రారుణాలు మాఫీకాలేదని జగన్‌దృష్టికి తీసుకొచ్చారు. జగన్ మాట్లాడుతూ డ్వాక్రారుణాలన్నీ విడతలవారీగా రద్దుచేస్తామన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేకహోదా వచ్చేలా పోరాడాలని, అందుకు తామంతా అండగా నిలబడతామని పలువురు న్యాయవాదులు వైఎస్‌జగన్‌కు విజ్ఞప్తిచేశారు. పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పలువురు న్యాయవాదులు, కూనిపాలెం అడ్డరోడ్డుసమీపంలో జగన్‌ను కలిశారు. దానికిజగన్ స్పందిస్తూ ప్రత్యేకహోదాపై కేంద్రం మాటతప్పిందని, బీజేపీతో టీడీపీ లాలూచిపడి ప్రత్యేకప్యాకేజీకి ఒప్పుకుందని విమర్శించారు.

ప్రత్యేకహోదాపై మొదటినుంచి పోరాడుతున్నది ఒక్కవైసీపీయేనని చెప్పారు. అనంతరం న్యాయవాదులుకూడా కొద్దిదూరం జగన్‌తోకలిసి నడిచారు. దాదాపు 50మంది న్యాయవాదులు ప్రత్యేకబస్సులో తరలివచ్చారు.

ఎటిఎం కార్డులను కాజేసి రూ.10లక్షలు అపహారణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి సౌమ్యలత

బొబ్బిలి (విజయనగరంజిల్లా) ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యాంకు ఏటీఎం లకు సొమ్ము డ్రా చేసుకునేందుకు వచ్చే అమాయకులైన ఖాతాదారులను అతి తెలివిగా తన బుట్టలో వేసుకొని పది లక్షల రూపాయలు కాజేసి ఎంచక్కా విలాసజీవితాన్ని అనుభవిస్తున్న పాతనేరస్తుడిని బొబ్బిలి పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి పి.సౌమ్యలత ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం గ్రామానికి చెందిన మీసాల నరిసింగరావు అనే పాత నేరస్తుడు గత నెల 27 న బొబ్బిలి ప్రధాన స్టేట్‌బ్యాంకు ఏటీఎం దగ్గర కాపు కాసి ఓ అమాయకుడి ఏటీఎం నుంచి 1.56 లక్షల రూపాయలను చాకచక్యంగా కాజేసాడని తెలిపారు. సాలూరు మండలం కొదమ గ్రామానికి చెందిన చోడిపల్లి రోహిణి అనే ఉపాధిహామీ పథకం మేట్ ఏటీఎం కార్డు పట్టుకొని బొబ్బిలి ఏటీఎంకు వచ్చాడు. అతని వెనుకనే నిందితుడైన నరిసింగరావు నిలుచుని ఆయనకు ఏటీఎం కార్డును వినియోగించడంలో సహాయం చేస్తున్నట్టుగా నటించి అతడి పిన్‌కార్డును తస్కరించాడన్నారు. అలాగే బాధితుని ఏటీఎం కార్డును కూడా తీసుకొని తన వద్ద గల మరో నకిలీ కార్డును అందజేశాడన్నారు. ఆ తరువాత ఆ ఏటీఎం కార్డును మూడు దఫాలు ఉపయోగించి 1.56 లక్షల రూపాయలను డ్రా చేసుకున్నాడన్నారు. ఈ సొమ్ముతో పట్టణంలోని పలుదుకాణాల్లో విలాస వస్తువులను కొనుగోలు చేశాడన్నారు. శనివారం బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల ఏటీఎం సెంటరులో నిందితుని గుర్తించి పట్టుకొని అరెస్టు చేశామన్నారు. తమకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేట్‌బ్యాంకు ఏటీఎం సీసీ పుటేజ్‌లో నిందితుని ఆచూకీని కనుగొన్నామన్నారు. అతడి నుంచి 60 వేల రూపాయల సొత్తును స్వాధీనం చేసుకొని 420, 370 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు. నిందితుడు నరసింగరావు గతంలో గజపతినగరం, విజయనగరం, పార్వతీపురం, ఎస్‌కోట, సాలూరులలో కూడా ఇదే తరహా మోసాలకు పాల్పడి మొత్తం పది లక్షల రూపాయల దాకా అమాయకుల సొమ్మును ఏటీఎం ల ద్వారా కాజేశాడని ఆమె తెలిపారు. తమకు పట్టుబడ్డ తరువాత ఏమీ ఎరగనివానిగా, చాలా అమా యకంగా నటిస్తూ కేసు నుంచి తప్పించుకోవాలని చూశాడని , అతడి పప్పులుడకలేదని ఆమె అన్నారు. నిందితునిపై సస్పెక్ట్‌షీటు ఓపెన్ చేసి వీరఘట్టం పోలీసులకు అప్పగిస్తున్నట్లు డిఎస్‌పి సౌమ్యలత తెలిపారు. ఈ సమావేశంలో సిఐ దాడి మోహనరావు, ఎస్ఐ ఎస్.అమ్మినాయుడు, ఐడీ పార్టీ సిబ్బంది రమణ, చిన్నారావు పాల్గొన్నారు. ఇలా ఉండగా గజపతినగరం మండలం మరుపల్లి గ్రామానికి చెందిన బాధితుడు లెంక రాము గత ఏడాది జనవరిలో నిందితుడు నరిసింగరావు తనను నమ్మించి ఏటీఎంలో 1.80 లక్షల రూపాయలను కాజేసినట్లు స్థానిక పోలీసులకు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు

బిజెపితోనే రాష్ట్రాభివృద్ధి

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు

పాలకొండ (శ్రీకాకుళం) ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కేంద్రంలోని మోడీ అమలు చేస్తున్న పలు అభివృద్ధి పథకాలను తనవిగా చెప్పుకుంటూ ప్రచారాలు చేసుకుంటున్నారని, రాష్ట్ర విభజన తర్వాత ఏ రాష్ట్రానికి ఇవ్వలేనన్ని నిధులు రాష్ట్రానికి ఇవ్వటం జరుగుతుందని శాసన మండలి సభ్యులు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా పాలకొండ పట్టణంలోని ఓం సాయి కళాశాల ఆవరణంలో బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాడంగి సునీత అధ్యక్షతన శనివారం నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సోము వీర్రాజు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకుంటూ చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్ఆర్‌ఇజిఎస్ కింద రాష్ట్రానికి రూ. 21వేల కోట్లు నిధులు కేటాయించటం జరిగిందని, ఆ నిధులన్నీ ఏమి చేశారని ప్రశ్నించారు. అదే విధంగా రాజదాని నిర్మాణానికి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు కేంద్రం నుంచి బదలాయించినప్పటికీ ఇప్పటి వరకు రాజధాని నిర్మాణంకు సంబంధించిన డిపిఆర్ నివేదికలు ఇంత వరకు కేంద్రానికి సమర్పించ లేదని, అలాగే ఎంతెంత ఖర్చు అయిందో తెలియపర్చటం లేదన్నారు. అప్పటి తొమ్మిదేళ్ల టిడిపి పాలనలో పోలవరాన్ని పట్టించుకోని ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు అంత ప్రేమను ఒలకబోస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజధాని నిర్మాణంలో విఠలాచార్య, బాహుబలిలు జపాన్, సింగపూర్ దేశాల నుంచి రావాలా అంటూ ప్రశ్నించారు. ఇప్పటి వరకు విభజనైన 9 రాష్ట్రాలు కూడా స్వంతంగా రాజదానులను నిర్మించుకోలేదా.. ఆంధ్రాకే కేంద్రమే రాజధాని నిర్మించాలా అంటూ ప్రశ్నించారు. గత పాలనలో ఒక్క హైదరాబాదునే అభివృద్ధి చేసి మిగిలిన జిల్లాలను విడిచి పెట్టిన చంద్రబాబు నేడు అమరావతినే అభివృద్ధి చేసి మిగిలిన 12 జిల్లాలను వెనుకబాటు తనానికి కారకులవుతున్నారన్నారు. బిజెపి అన్ని రాష్ట్రాలతో పాటు ప్రతి జిల్లాను కూడా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. చంద్రబాబు 2016లో ఒక మాట, 2017లో ఒక మాట మాట్లాడటం సరికాదన్నారు. నరేంద్ర మోడీపై తిరుగుబాటు చేసేందుకు ఎంపీలను ఉసిగొల్పటం సరికాదన్నారు. ఇప్పటికైనా మిత్ర పక్షంగా ఉన్న టిడిపి కవ్వింపు చర్యలు పాల్పడటం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు పివిఎన్ మాధవన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రరాజు, జిల్లా అధ్యక్షులు కోటగిరి నారాయణరావు, రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం, కిషాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పూడి తిరుపతిరావు, మాజీ ఎంపి కణిత విశ్వనాధం, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ పెంటయ్య, జిల్లా యువమోర్చా అధ్యక్షులు బత్తుల పవన్‌సాయి, నియోజకవర్గ నాయకులు టంకాల దుర్గారావు, కె.జె.కుమార్, ఊన్న పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు



శనివారం విమానాశ్రయంలో సమీక్షనిర్వహిస్తున్న కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు

గన్నవరం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : విజయవాడ విమానాశ్రయ విస్తరణ పనులపై కేంద్రపౌర విమాన యాన శాఖామంత్రి పి.అశోక్‌గజపతిరాజు శనివారం ఉదయం విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతంతోపాటు పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విమానాశ్రయంలో జరగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రన్‌వే విస్తరణ, విమానాశ్రయం చుట్టూ కొత్తగా సేకరించిన భూవితో కలిపి మొత్తం సుమారు 1200 ఎకరాల పొడవునా ప్రహరీగోడ నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. విస్తరణలో కనుమరుగు అవుతున్న ఆర్అండ్‌బి రహదారి పునర్నిర్మాణం, డ్రైనేజిల నిర్మాణం, విద్యుత్ లైన్‌ల మార్పిడి, తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. విమానాశ్రయంలో చేపడుతున్న పనులు మరింత వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. విమానాశ్రయంలో జరుగుతున్న ప్రతి పనికి పర్యవేక్షణాధికారిని నియమించి పనులను సత్వరమే పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీకాంతం మంత్రికి తెలిపారు. ఈసందర్భంగా ఇమ్మిగ్రేషన్‌లో విభాగంలో మొదటి బ్యాచ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారంతో పూర్తికాగా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను ఉద్దేశించి మంత్రి అశోక్‌గజపతి మాట్లాడుతూ విదేశీప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఇమ్మిగ్రేషన్ అధికారుల సత్ ప్రవర్తన వల్ల మన దేశానికి మరింత పేరు వచ్చేలా నడుచుకోవాలని సలహా ఇచ్చారు.


రేపు పోలవరానికి ముఖ్యమంత్రి సిఎం, పోగొండ రిజర్వాయర్ పరిశీలన



శనివారం పోలవరం ప్రాజెక్టును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ కె.భాస్కర్

పోలవరం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 19వ తేదీ పర్యటన ఖరారైంది. ఆయన పశ్చిమగోదావరి జిల్లా, పోలవరం ప్రాజెక్టును సందర్శించేందుకు ఉదయం 11 గంటలకు హెలికాప్టర్‌లో వస్తారు. దాదాపు నాలుగు గంటలసేపు ప్రాజెక్టులోవుండి నడుస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులపై సమీక్ష జరుపుతారు. మధ్యాహ్నం 2 గంటలకు బుట్టాయిగూడెం మండలంలో నిర్మించిన పోగొండ రిజర్వాయర్‌ను సందర్శిస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. భాస్కర్, జిల్లా ఎస్పీ ఎం. రవిప్రకాష్, శనివారం పోలవరం ప్రాజెక్టును పోగొండను కూడా పరిశీలించారు. ఎస్‌పి విలేకర్లతో మాట్లాడుతూ బందోబస్తు ఏర్పాట్లును వివరించారు. ప్రాజెక్టు పరిశరాల్లో గట్టి భద్రతను ఏర్పాటుచేసారు. ప్రాజెక్టులో సిఎం స్పిల్‌వే డయాఫ్రం వాల్ కాఫర్‌డ్యామ్, గేట్లు అమరిక ప్రదేశాలను పరిశీలిస్తారు. నిధుల విషయంపై కూడా చర్చిస్తారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు పలువురు కూడా హాజరౌతున్నారు. గత కొన్ని నెలలుగా పోలవరం ప్రాజెక్టుపై నడుస్తున్న రాజకీయాలు తెలిసినవే. ముఖ్యమంత్రి ఇప్పటికే 20 సార్లు రావడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు పనులు ఇటీవల కాలంలో అనేక మలుపులు తిరిగిన విషయం కూడా తెలిసిందే. దీంతో సిఎం పర్యటన ప్రాధాన్యతను చోటుచేసుకుంది.

రాష్ట్ర సరిహద్దులో 240 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



పట్టుకున్న రేషన్‌బియ్యాన్ని లారీకి లోడ్‌చేస్తూ జగ్గయ్యపేటకు తరలింపజేస్తున్న అధికారులు

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులోగల కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామ పంచాయితీ పరిధిలోని రావికంపాడు గ్రామ పొలాల్లో నిల్వచేసిన 240 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని అధికారులు సీజ్‌చేశారు. తెలంగాణా ప్రాంతం నుండి రవాణా అయిన బియ్యాన్ని రావికంపాడు గ్రామ పొలాల్లో డంప్‌చేసి వేరే వాహనాల్లో ఆంధ్రాకు తరలించే ప్రయత్నంలో ఉండగా అందిన సమాచారంతో తెలంగాణా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శనివారం వేకువ ఝామున మెరుపుదాడిచేశారు. దాడుల్లో తెలంగాణా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డి నాగూరావు, డిప్యూటి అధికారి రాఘవరావు, ఎస్ఐ జనార్ధన్ పాల్గొన్నారు. సమాచారం తెలుసుకున్న జగ్గయ్యపేట తహసీల్దార్ చెవుల నరసింహారావు, పిడిఎస్ డిటి రమేష్ సంఘటనా స్థలానికి వెళ్ళి బియ్యాన్ని లారీలో లోడ్‌చేయించి జగ్గయ్యపేట ఎంఎల్ఎస్ గోడౌన్‌కు తరలించారు. సమాచారాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు అందజేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా బంగారు తెలంగాణ రథసారథి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. అన్ని జిల్లాల్లో.. నియోజకవర్గాల్లో..ఊరూరా..వాడవాడలా కేసిఆర్ జన్మదిన వేడులను ఆపార్టీ నాయకులు ఉత్సాహం జరిపారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్‌లోనూ కేసిఆర్ బర్త్ డే వేడుకలను వైభవంగా నిర్వహించారు. మంత్రులు మొదలు గులాబీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున భారీ కేక్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలతోపాఉటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, భారీ కేక్ కటింగ్‌లు, అన్నదానాలు చేశారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ కవితల ఆధ్వర్యంలో జలవిహార్‌లో భారీ కేక్ కటింగ్‌తోపాటు అనేక సాంస్కృతిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. జల విహార్‌లో ఏర్పాలు చేసిన మెగా రక్తదాన శిభిరాన్ని ఎంపీ కవిత, టిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్‌తోపాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.ప్రగతి భవన్‌లోని ఆలయంలో కెసిఆర్ దంపతులు ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని 'హ్యాపీ బర్త్‌డే డ్యాడ్' అంటూ మంత్రి కేటిఆర్ ట్విట్ చేశారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్నీ పుట్టిన రోజులు జరుపు కోవాలని కెటిఆర్ ఆకాంక్షించారు. వీరాధివీరుడు అతడు..విజయానికి బావుట అతడు..ఆవేశపు విల్లంబతడు, ఆలోచన శిఖరంబతడు..అంటూ ఓ చిన్న కవితను కేటిఆర్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేశారు. తన తండ్రి సిఎం కేసిఆర్ జన్మదినం సంద ర్భంగా.. 'హ్యాపి బర్త్‌డే డియర్ ఫాదర్' అంటూ టిఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ కవిత ట్విట్ చేశారు. మీ అనుచరురాలిగా ఉండటం గర్వకారణమని.. మీ కూతురుగా పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్నానని కవిత పేర్కొన్నారు. కాగా ఉద్యమ నాయకుడిపై గాయకుడు, రచయిత గోరేటి వెంకన్న సాహిత్యంలో, బందూక్ సినిమా దర్శకుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో 'వీరాధివీరుడు అతడు' అనే పాటను రూపొందించారు. వీరాధివీరుడు అతడు అంటూ సాగిన పాటను కేసిఆర్ జన్మదినం సందర్భంగా విడుదల చేశారు.

ఆవేశపు విల్లంబతడు..ఆలోచన శిఖరంబతడు: మంత్రి కెటిఆర్

మీ కూతురుగా పుట్టడం నా అదృష్టం: ఎంపి కవిత

ఎపిలోనూ వైభవంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు!



కెసిఆర్ జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న ఎంపి కవిత

ఇదిలా ఉండగా తెలంగాణ సిఎం కేసిర్ జన్మదిన వేడుకలు పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోనూ శనివారం ఘనంగా జరిగాయి. ఏపిలో కేసిఆర్‌కు ఫ్యాన్స్ ఫాలోయింగ్ బాగా ఉంది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై అక్కడి ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. తెలంగాణలో యాదవ, కురమల సంక్షేమం కోసం తీసుకుం టున్న చర్యలు బాగున్నాయని ప్రశంసిస్తూ.. ఇటీవలే ఏపి యాదవ సోదరులు సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సంగతి తెలిసిందే. ఈవిధంగా శనివారం సిఎం కేసిఆర్ జన్మదిన వేడుకలను ఏపిలోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.

గుంటూరు జిల్లా తెనాలిలో కేసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమాని ఖాదీర్ పట్టణంలో పెద్ద ప్లెక్సీ ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఈవిధంగా కేసిఆర్‌పై తనకున్న అభిమానాన్ని ఖాదీర్ చాటుకున్నారు. ఈసందర్భంగా అనాధశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. తెలంగాణ సిఎం కేసిఆర్ తమ దృష్టిలో గొప్ప హీరో అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీలేని పోరాటం చేసి..తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. సిఎం కేసిఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆంధ్ర నేతలు ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయాలని ఖాదీర్ విజ్ఞప్తి చేశారు.



శనివారం హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

కెసిఆర్‌కు ప్రధాని, రాష్ట్రపతి, చంద్రబాబు, ప్రముఖుల జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ సిఎం కె.చంద్రశేఖర్‌రావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, గవర్నర్ నరసింహాన్, ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబులు ఫోన్ చేసి, ట్విట్ ద్వారా బర్త్ డే గ్రీటింగ్ చెప్పారు. అలాగే డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, మంత్రి కేటిఆర్, ఎంపీ కవితలతోపాటు పలువురు ప్రముఖులు కూడా సిఎంకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. అలాగే కేసిఆర్ జన్మదిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన అభిమానులు, టిఆర్ఎస్ కార్యకర్తలు కేక్ కట్‌చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. సిఎం కేసిర్‌కు ఫోన్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినా.. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయురాగ్యాలతో నిండు జీవితం గడపాలని ఆకాంక్షించారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీ.. కేసిఆర్‌కు పుట్టిన రోజు శుభాక్షాంక్షలు తెలుపుతూ ట్విట్ చేశారు. సంపూర్ణ ఆయురారోగ్యాల తో ఉండాలని, మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని మోడీ ఆకాంక్షించారు.

కెసిఆర్ జన్మదినం సందర్భంగా 90 ఎకరాల భూ పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం మొకర గ్రామంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా 32 మంది దళితులకు 90 ఎకరాల భూమిని పంపిణీ చేశారు. ప్రభుత్వ భూమిని ఈ మేరకు పంపిణి చేయడంతో పంట పొలంలోనే ఆ గ్రామ సర్పంచ్ జి.సుభాష్‌కు క్షీరాభిషేకం చేశారు. దళితులను ఆకుపచ్చని దరహాసం ముఖ్యమంత్రి పుట్టిన రోజున జరగడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా పూజలు, హోమాలు



శనివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళీ ఆలయంలో ఆయుష్య హోమంలో పాల్గొన్న ఎంపి కవిత, చిత్రంలో మంత్రులు ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని తదితరులు

ఉజ్జయినీ మహంకాళీ ఆలయంలో ఆయుష్య హోమంలో పాల్గొన్న కవిత

రక్తదాన శిబిరం, వికలాంగులకు ట్రైసైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

భారీ కేక్ కట్ చేసిన ఎంపి కవిత

హైదరాబాద్ (బేగంపేట), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు జన్మదినోత్సవ వేడుకలను శనివారం నెక్లెస్ రోడ్డులోని జలవిహార్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో డిప్యూటీ సిఎం మహమూద్ ఆలీ, మంత్రి ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి,నిజామాబాద్ ఎంపి కె.కవిత, టీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, చీఫ్ విప్ పల్లా రాజేశ్వరరెడ్డి, శంభీపూర్‌రాజు, ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ సలీం, గ్రంధాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్, కార్పోరేటర్లు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు. ముందుగా మంత్రులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళీ ఆలయంలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అయుష్య హోమంలో ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపి కె.కవితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోమంలో పాల్గొనడంతో పాటు వారు ఉజ్జయినీ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.అన్నపూర్ణ ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోనికి తోడ్కొని వెళ్లారు. పూజలు నిర్వహించిన అనంతరం వారికి తీర్థ ప్రసాదాలతో పాటు వేద పండితులచే ఆశీర్వచనాలు అందజేసారు. అనంతరం బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచా నెహ్రూనగర్‌లో 2.64కోట్ల ఖర్చుతో చేపట్టనున్న 265 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసారు.అక్కడి నుంచి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల వేదిక అయిన నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ కు చేరుకున్నారు. జల విహార్‌లో మహిళలకు చీరెలు పంపిణీ, వికలాంగులకు వీల్‌ఛైర్స్, చేతి కర్రలు పంపిణీ, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీని ప్రారంభించారు. మెగా రక్తదాన శిభిరాన్ని కవిత ప్రారంభించి రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి వారిని అభినందించారు.ఈ శిభిరంలో పెద్ద సంఖ్యలో యవత పాల్గొని రక్తదానం చేసారు. చివరగా భారీ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేసారు. తెలంగాణా సాంస్కృతిక సారధి కళాకారుల ఆట.పాటలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, ఆకుల రూపాహరికృష్ణ, ఉప్పల తరుణి, హేమలత,నామన శేషుకుమారి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, సాదం బాలరాజ్‌యాదవ్,అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్. శైలేందర్, బాబూరావు, సంతోష్‌కుమార్, గుడిగె శ్రీనివాస్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి,కరుణాకర్‌రెడ్డి, గోపీలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్ ధ్వజమెత్తారు. టిఆర్ఎస్‌తో చేతులు కలిపి ప్రభుత్వం పంచుకున్న అనుభవం కాంగ్రెస్‌కు ఉందని ఆయన పేర్కొన్నారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుభాష్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రాంభూపాల్ టిఆర్ఎస్ ప్రభుత్వ తీరును ప్రశ్నించిన సంగతి పొన్నం ప్రభాకర్ మరిచిపోయినట్లున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ చీఫ్ ప్రచారానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు మరో అధికార ప్రతినిధి నరేష్ మాట్లాడుతూ తాళం వేయాల్సింది కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకి గాని బిజెపి ఆఫీసుకి కాదన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న కార్యక్రమాలకు వోర్చలేక కాంగ్రెస్ ఇలాంటి వాఖ్యాలు చేస్తుందన్నారు. మీ పార్టీలో సఖ్యత లేదు..మీరు మాపైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వాలకంటే కేంద్రం రాష్ట్రానికి ఎక్కువ నిధులు కేటాయించిందన్నారు. బట్ట కాల్చి మీద వేయడం టిఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన మండిపడ్డారు.

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

శ్రీరామనవమి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు



శనివారం భద్రాచలంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ప్రభాతవార్త ప్రతినిధి / భద్రాద్రి కొత్తగూడెం

భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. దక్షిణ అయోధ్య భద్రాచలంలో మార్చి 26న శ్రీరామనవమి సీతారాముల కల్యాణం, 27న జరిగే మహాపట్టాభిషేక మహోత్సవాలకు వచ్చే భక్తులకు కల్పించాల్సిన ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారుల సమావేశాన్ని భద్రాచలంలో శనివారం నిర్వహించి ఆయన సమీక్షించారు. ఈ ఏడాది జరిగే బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకత ఉందని, శ్రీరాముడు అవతరించిన విళంబి నామ సంవత్సరంలోనే మళ్లీ ఈ ఉత్సవాలు వచ్చినట్లు వెల్లడించారు. ఈ విషయంపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. దేవస్థానం రూ.70లక్షలతో భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు కూడా శ్రీరామనవమి ఉత్సవాలకు చేసే ఖర్చు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, సబ్‌కలెక్టర్ పమేలా సత్పతి సూచనలు, సలహాలు పాటించాలని ఆదేశించారు. శ్రీరామనవమి నాడు మిథిలాస్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణాన్ని వీక్షించడానికి 18,807 టిక్కెట్లు విక్రయించాలని, అందులో 50శాతం 9400 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో పెట్టాలని సూచించారు. 27 నాటి పట్టాబిషేకం వీక్షణకు 3750 టిక్కెట్లు విక్రయించాలని, అందులో 50శాతం 1875 ఆన్‌లైన్‌లో ఉంచాలని అన్నారు. గోదావరి తీరంలో భక్తులకు సూచనలు, సలహాలు ఇస్తూ ప్రత్యేకమైన బోర్డులను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు వసతి ఏర్పాటు చేసేందుకు 1,30,064 అడుగుల విస్తీర్ణంలో సాధువుల మండపం, గోదావరి తీరం, స్టేడియం చుట్టూ తాత్కాలిక వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మిథిలాస్టేడియంలో 75 సీసీ కెమెరాలు, మండపం చుట్టూ 15 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బయట ఉండే భక్తులు కూడా కల్యాణం వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడీ స్క్రీన్‌లు పెడుతున్నట్లు చెప్పారు. చలువ పందిళ్లతో పాటు భక్తుల కోసం 2లక్షల లడ్డూలు ప్రసాదాలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. 15వైద్య శిబిరాలతో పాటు అత్యవసర వైద్యం కోసం అంబులెన్స్‌లు, వైద్యనిపుణులు సిద్ధం చేయాలని అడిషనల్ డిఎంహెచ్ఓ డా.సింగరాజును ఆదేశించారు. వేసవి కాలం కావడంతో చల్లని తాగునీరు ప్యాకెట్లు ద్వారా అందించాలని సూచించారు. 2లక్షల మంది భక్తులు కల్యాణం వీక్షించేందుకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖలను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రామ్‌కిషన్, సబ్‌కలెక్టర్ పమేలా సత్పతి, ఏఎస్పీ సునీల్‌దత్, దేవస్థానం ఈవో ప్రభాకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ నియోజకవర్గం దశ దిశ మారుస్తాం

- రోడ్లు, కమ్యూనిటీ భవనాలకు రూ.1.10కోట్లు మంజూరు

- సాగు, తాగునీరు అందించేందుకు అధిక ప్రాధాన్యత

- పాలమూరు ఎత్తిపోతల పథకంతో నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు: మంత్రి టి.హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

కొడంగల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన కొడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్ర స్ధానంలో నిలుపుతు ఈ ప్రాంత దశ దిశ మారుస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల, మార్కెటింగ్ మంత్రి టీ.హరీష్‌రావు అన్నారు. మహబుబ్‌నగర్ జిల్లా నారాయణపేట నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న మంత్రి హరీష్‌రావును ఎమ్మెల్సీ, నరేం దర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తది తరులు వికారాబాద్ జిల్లా సరిహద్దులో బొంరాస్‌పేట్ మండలంలోని బోట్లోనితండా సమీపంలో శాలు వాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అక్కడే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మంత్రి కట్ చేసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం మంత్రి హరీష్‌రావు ప్రజలనుద్దేశించి మాట్లాడుతు అన్ని రంగాల్లో వెనుకబడిన కొడంగల్ ప్రాంత అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో అనేక అభివృద్ధి కార్యక్రమాలను మంజూరీ చేయడం జరుగుతుందన్నారు.సీఎం ఆశీస్సులతో ప్రధానంగా కోస్గీ బస్‌డిపో,ఫైర్‌స్టేషన్‌ల మంజూరీతో పాటు అనేక సబ్‌స్టేషన్‌లు మంజూరీ చేయడం జరిగిందన్నారు. ఆయా అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాలకు గాను త్వరలోనే తాను కొడంగల్ నియోజకవర్గంలో రోజంతా పర్యటిస్తానన్నారు.అంతేగాక బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.60కోట్లు,సీసీ రోడ్ల అభివృద్ధికి రూ.30కోట్లతో పాటు కుల సంఘాల కమ్యూనిటీ భవనాల కోసం మరో రూ.20కోట్లుతో నియోజక వర్గంలో ఆయా పనులకు గాను రూ.1.10కోట్లు మంజూరీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.వీటితో పాటు నియోజకవర్గంలోని కోడంగల్,కోస్గి ప్రాంతాల్లో 50 పడకల ఆసుపత్రులతో పాటు మద్దూర్‌లో 30 పడకల ఆసుపత్రిని మంజూరీ చేసినట్లు తెలిపారు. పెంచిన ఆసుపత్రుల స్ధాయితో పాటు మరో 3 నెలల్లో వైద్యుల పోస్టుల భర్తీతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆంధ్రా పాలకుల పాలనలో తెలంగాణా ప్రాంతం పూర్తిగా నిర్లక్షానికి గురైందని,స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్ధానంలో నిలిచిందన్నారు.కొడంగల్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలన్నదే సీఎం లక్ష్యమని అందులో భాగంగానే సాగు,తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని వెల్లడించారు.ఎలాంటి సాగునీటి వనరులు లేని కొడంగల్ నియోజకవర్గంలో పాల మూరు ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తు ఈ ప్రాంతాన్ని సస్యశామలం చేస్తామన్నారు. సాగునీటితో పాటు తాగునీరు అందించేందుకు గాను మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలోపే పనుల పూర్తితో ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని అందులో భాగంగా రూ.1000 పింఛన్, పేద మహిళల ఆడపడుచుల పెళ్ళిళ్ళకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా రూ.75వేల116 ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు, త్వరలోనే కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా అందించే ఆర్థిక సమయాన్ని పెంచేందుకు సీఎం కేసీఆర్ ఆలో చిస్తున్నట్లు మంత్రి వివరించారు.అలాగే 6కేజీల బియ్యం పంపిణీ పథకంతో పాటు కేసీఆర్ కిట్ పథకం ద్వారా ఎంతో మంది మహిళలకు మేలు చేకూరుతున్నదని తెలిపారు.ప్రసూతి కోసం వచ్చే గర్బిణీలకు ఎలాంటి సమస్య లేకుండా మెరుగైన వైద్యం అందిస్తు కాన్పు అనంతరం రూ.12వేలతో పాటు కేసీఆర్ కిట్‌ను అందిస్తు తల్లిబిడ్డను ప్రభుత్వ వాహనంలోనే క్షేమంగా ఇంటి వద్దకు చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హరీష్‌రావు అన్నారు.పేదల పెన్నిదిగా అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మంత్రి ప్రజలకు ధన్య వాదాలు తెలిపారు.కాగా సమావేశంలో జర్నలిస్టులు, పోలీసులపై మంత్రి చలోక్తులు విసురుతు అందరిని నవ్వించారు. అంతకుముందు వివిధ సంఘాలు, ప్రజలు సమస్యలపై మంత్రికి వినతులు అందించేం దుకు పోటీపడ్డారు.అనంతరం మంత్రి నారాయణ పేటకు తరలివెళ్ళారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ ముద్దప్ప, ప్రతాప్‌రెడ్డి, బాల్‌సింగ్‌నాయక్, పున్నం చంద్ లాహోటీ,శ్యాసం రామకృష్ణ, భాస్కర్, దయా కర్‌రెడ్డి, మధుసుదన్ యాదవ్,సలీం, మోహన్ రెడ్డి,వీరారెడ్డి, వీరేష్‌గౌడ్,పకీరప్ప,ప్రమోద్‌రావు,విష్ణువర్ధన్‌రెడ్డి,జీ .రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఏసిఎస్‌లు కంప్యూటీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పిఏసీఎస్‌లు) కంప్యూటీకరణ చేసే పని దాదాపు పూర్తికా వచ్చింది. రాష్ట్రంలో 798 పిఏసీఎస్‌లు ఉండగా, వీటిలో 700 పిఏసీఎస్‌లను కంప్యూటీకరణ పూర్తి చేసినట్లు నాబార్డు జనరల్ మేనేజర్ నాగేశ్వరావు తెలిపారు. కరీంనగర్, రంగారెడ్డి జిల్లాల్లోని పిఏసీఎస్‌ల కంప్యూటీకరణలో రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా ఉన్నాయన్నారు. రైతుల అభివృద్ధితోపాటు, సహకార రంగాన్ని పటిష్టపరచడంలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను కంప్యూటీకరణ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రధానంగా కరంనగర్ జిల్లా సహకార బ్యాంకు పరిధిలోని గట్టుద్దిన పల్లి పిఏసీఎస్, హైదరాబాద్ డిసిసిబి పరిధి లోని ఉప్పరగుడ సహకార సంఘాల పనితీరుపై నాబార్డు దృష్టి కేంద్రీకరించింది. ఆయా సహకార సంఘాల్లో రైతుల ఆదా యాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశ్యంతో ఉంది. ఆయా సహకార సంఘాల సభ్యులకు పారదర్శకతతో పాటు, మరింత సమర్ధవంతమైన లావాదేవీలు జరిగేలా చర్యలు చేపట్టారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీల కాలపరిమితి పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల కాలపరిమితిని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా మార్కెట్ కమిటీల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించింది. ఈమేరకు వీటికి సంబంధించి శనివారం వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా పిట్లాం వ్యవ సాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఈనెల 2వ తేదీ నుండి ఆరు నెలల పాటు కాలపరిమితిని పొడిగించింది. అలాగే కామారెడ్డి జిల్లా బాచుకొండ వ్యవసాయ కమిటీ పాలకవర్గానికి జనవరి 22వ తేదీనుండి, ఇదే జిల్లా మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి జనవరి 22వ తేదీ నుండి, వికారాబాద్ జిల్లా కోటిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి 2017 నవంబర్ 6వ తేదీ నుండి, వికారాబాద్ జిల్లా బషీరాబాద్ వ్యవ సాయ మార్కెట్ యార్డు పాలకవర్గానికి 2017 నవం బర్ 25వ తేదీనుండి, సిద్దిపేట్ జిల్లా సిద్దిపేట్ వ్యవ సాయ మార్కెట్ యార్డు పాలకవర్గానికి ఈనెల 7వతేదీ నుండి, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యవ సాయ మార్కెట్ యార్డు పాలకవర్గానికి జనవరి 27వ తేదీ నుండి ఆరు నెలల పాటు పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఉత్వర్వుల్లో పేర్కొంది.

రైతుల ఆందోళనకు సిపిఐ మద్దతు, కంది, ఎర్ర జొన్నకు మద్దతు ధర పెంచాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: కంది, ఎర్ర జొన్న పంటలకు మద్దతు ధరలను పెంచాలని కోరుతూ ఆర్మూరులో కొద్ది రోజులుగా రైతులు చేస్తున్న ఆందోళన కు సిపిఐ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చాడా వెంకటరెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కందులకు కనీస మద్దతు ధర 4600 రూపాయలు వుండాల్సి వుండగా సర్కారు మాత్రం రెండు వేల రూపాయలు ప్రకటించడం అన్యాయమని ఆయన తెలిపారు. ఎర్ర జొన్న విషయంలో కూడా ఇలాగే జరిగిందని ఆయన విమర్శించారు. మిర్చి రైతుకు క్వింటాల్‌కు 11 వేల రూపాయలు ఇవ్వాల్సి వుండగా రెండున్నర వేల రూపాయలతో సరిపుచ్చారని, ఇది దళారి దో పిడి వ్యవస్థలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో అధికార తెరాస ఏమీ చేయలేక చేష్టలుడిగి పోయిందని వెంకట రెడ్డి విమర్శించారు. టిఆర్ఎస్ ఎం పిలు, పెద్దలు ఢిల్లీలో ఏం చేస్తున్నారో తెలియడం లేదని, వీరంతా కేంద్రంతో పోరాడి రైతులకు న్యాయం చేయాల్సింది పోయి తమ సొంత పనులను చక్కబెట్టుకుం టున్నారని ఆయన తెలిపారు. మూడు రోజులుగా ఆర్మూర్‌లో రైతులు ఆందోళన చేస్తున్నా సర్కారు దిగిరావడం లేదంటే రైతులంటే సర్కారుకు ప్రేమ లేదని తేలిపోయి ందని ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనం కోసం వ్యవసాయ రుణ విమోచన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల కు టుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉదయారుణ వసంతం

ప్రతిరోజు ఉదయాన్నే, కళ్లు తెరిచీ తెరవగానే మీరు చేస్తున్న మొదటి ఆలోచన ఏమిటి? ఎప్పుడైనా ఆలోచించారా? నిన్న జరిగిన సంతోషకరమైన సంఘటన, మొన్న మీ మనసుని నొప్పించిన వివాదం, ఇలాంటివేనా- అలాగే పక్కమీద నుంచి లేవగానే ఏం చేస్తారు? హడావుడిగా పనుల్లోకి పరుగులు తీస్తున్నారా?



అలా పొద్దున్నే కళ్లు తెరచిన మరుక్షణమే దినచర్యలోకి దూకేయకండి అంటున్నారు మానసిక నిపుణులు. ఓ సంతోషకరమైన సరికొత్త రోజు అనే పేజి మీ జీవనసంపుటిలో చేరాలంటే నిద్ర లేవగానే హృ(ఉ)దయానందం ఇచ్చే పనులు చేయాలంటున్నారు వారు. అవి-

◆ ముందు మీరు నిద్రలేవాలనుకుంటున్న సమయం కంటే ఒక పదిహేను నిముషాల ముందుగా అలారం పెట్టుకోండి. నిద్ర లేవగానే పక్కమీంచి లేవకుండా అలాగే కళ్లు తెరచి మంచంమీదే ఉండండి.

అలా కొన్ని క్షణాలు గడిచాక శరీరంలోని అన్ని కండరాలు సడలేలా చిన్నపాటి ఎక్సర్‌సైజులు చేయండి. మోకాళ్లు, మోచేతులు, మెడ, మణికట్టు ఇలా అన్ని శరీరభాగాలూ కదిలేలా ఎక్సర్‌సైజులు చేయండి. దీని వల్ల శరీరంలో బద్ధకం అంతా వదిలిపోవడమే కాకుండా, రక్తప్రసరణ వేగం, ఆక్సిజన్ విడుదల పెరుగుతాయి. దాంతో రోజు తాజాగా మొదలైనట్టు ఉంటుంది.

◆ ఇక నిద్ర లేచామంటే చాలు మేమున్నామంటూ ఆలోచనలు పోటీపడుతూనే ఉంటాయి కదా, అదీ మన ప్రమేయం లేకుండానే. అయితే ఈ సమయంలో ఆనందం, ఆహ్లాదం, పెల్లుబికే ఆలోచనల్ని చేయటం అలవాటు చేసుకోండి అని సలహానిస్తున్నారు నిపుణులు. దీనివల్ల రోజంతా ఆశావాదంతో పనిచేసేందుకు అవకాశం ఉంటుంది.

◆ శరీరంలో విడుదలయ్యే టాక్సిన్లు నీరసాన్ని కలుగజేస్తాయి. కొంచెం నిమ్మరసం, తేనె కలిపిన గోరు వెచ్చని నీటిని ఉదయమే తాగితే వీటిని బయటకి పంపేందుకు సహకరిస్తాయి. తేలిగ్గానూ హుషారుగానూ ఉంటుంది.

◆ మీ ఉదయంలో సంగీత సందడులు సృష్టించుకోండి. సంగీతం మనః శరీరాల్లో ఉత్తేజం రేకెత్తిస్తుంది. మీ మనసుకి నచ్చిన సంగీతం వినండి. పని మానుకుని వినాలని లేదు. పేపరు చదువుకుంటూ, కాఫీ కలుపుకుంటూ, స్నానం చేస్తూ కూడా ఆ ఉదయరాగాల్లో మునిగి తేలవచ్చు. మానసిక ప్రశాంతతతో పాటు నూతనోత్సాహం కలుగుతుంది. రిలాక్సేషన్‌నిచ్చే ప్రత్యేక సంగీత క్యాసెట్లు దొరుకుతున్నాయి. భక్తిపాటలు, మంత్రాలు వంటివి కూడా మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనాన్ని ఇస్తాయి.

◆ మీకు బాగా తృప్తినిచ్చేంత రుచిగా కాఫీని లేదా టీని తాగండి. పొద్దున్నే తీసుకునే కాఫీ లేదా టీలో సహజమైన పంచదారనే వాడండి. తీపికోసం కృత్రిమంగా వాడే స్వీటెనర్‌లని వాడకండి. అయితే పంచదారని వాడేటపుడు మరీ ఎక్కువ మోతాదులో కాకుండా ప్రతిరోజూ ఒక స్పూను లేదా అంతకంటే తక్కువగా కొంచెం మోతాదులో వాడాలి.

◆ పొద్దున్నే జాగింగ్, నడక, నృత్యం వంటివి సాధన చేయండి. ఇవి రక్తప్రసార వేగం పెంచి సంతోషానికి కారణమైన ఎండార్ఫిన్ హార్మోనును తగిన మోతాదులో విడుదలయ్యేలా చేస్తాయి.

ఎక్కువ సమయం వేడినీళ్లతో స్నానం చేయటం ఆనందంగానే ఉంటుంది గానీ హడావుడి ఉదయాల్లో అంతటి తీరిక ఉండదు. స్నానం మొత్తం వేడినీళ్లతో చేసి చివరగా ఓ రెండు చెంబులు చన్నీళ్లు పోసుకోవటం, స్నానం ఇచ్చే తాజాదనాన్ని త్వరగా తెస్తుంది. అవకాశం ఉంటే పైనుంచి పడుతున్న నీటి కింద ఓ రెండు నిముషాలు నిలబడటం చక్కని అనుభూతినే మిగులుస్తుంది. ❐

ఆవేశం అనర్థాలకు హేతువు

గ్రామాలలోను, పట్టణాలలోను జరుగుతున్న సంఘటనలే ఇందుకు నిదర్శనాలు. మన చుట్టుప్రక్కల ఎన్నెన్నో విషయాలు మనసును కలచివేస్తుంటాయి. ఇటీవల హైదరాబాద్‌లో ఒక మహిళ పాతికేళ్లు నిండకుండానే తన ఇద్దరు ఆడపిల్లల్ని ఆరేళ్లు, రెండేళ్లు నిండకుండానే ఉరివేసి చంపి తాను కూడా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇలాంటి సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట కాదు, వందలలో, వేలలో జరుగుతున్నాయి. జరుగుతాయి. జరుగబోతున్నాయి కూడా. స్త్రీలు కుటుంబ కలతలతో, కలహాలతో వందేళ్ల నిండు జీవితాలను, వందేళ్ల కాపురాలను కోటగోడల్లా కూల్చుకుంటున్నారు. వాళ్లు ఆత్మహత్య చేసుకోవడంతో తమని నమ్ముకున్న తమవాళ్లను బాధలకు గురిచేస్తున్నారు. నిత్యం కుటుంబ కలహాలతో మనస్థాపాలకు గురయితే ఇలాంటి సంఘటనలే చోటు చేసుకుంటాయని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి.

ఆత్మహత్య ఆలోచనలు మనసు నుండి వైదొలగాలంటే...

సానుకూల దృక్పథం అలవరచుకోవాలి.

ప్రతిచిన్న విషయాన్నీ భూతద్దంలోంచి చూడకూడదు. విమర్శల నైనా, సద్విమర్శలనైనా సహృదయంతో ఆహ్వానించాలి. కుటుంబాలలో అత్తా,కోడళ్ల మధ్య పోట్లాటలు, తోడి కోడళ్ల మధ్య మనస్పర్థలు మామూలే. అందరి ఇళ్లలోని దోసెలకు చిల్లులున్నట్లు, అందరిళ్లల్లో మనుషుల మధ్య గొడవలు మామూలే. అయితే ఈ గొడవలు హత్య లకు, ఆత్మహత్యలకు మరొకరి వినాశనానికి రహదారులు కాకూడదు. చావు అన్ని సమస్యలకు పరిష్కార మార్గమే అయితే అసలీ భూమిమీద జనాభా ఉండేదే కాదేమో?

ఆవేశం, ఆలోచన

ఆవేశం మనిషిలోని విచక్షణా జ్ఞానాన్ని, ఆలోచనాశక్తిని కోల్పోయేలా చేస్తుంది. ఆవేశంతో సమస్యల్ని పరిష్కరించే శక్తిని కోల్పోయి పురుగుల మందులు తాగో, బావులలో పడ్డం ద్వారా, ట్రెయిన్ కింద పడిపోవడం లాంటి విచక్షణారహితమైన పనుల ద్వారా జీవితాల్నే కోల్పోతున్నారు. మనిషిలోని ఆవేశం తగ్గిపోయాక ఆ తర్వాత ఏం చేసినా జీవితాలు తిరిగిరావు.

మంచి ఆలోచనల ద్వారా మంచి కార్యాలు చేయగలం. అతిగా ఆలోచించడం చేయకూడదు. ఒక విషయం గురించి నిర్ణయాలు తీసుకునేముందు మంచి,చెడుల్ని బేరీజు వేసుకుని, జీవితాల్ని ఆనందమయం చేసుకోవాలి.

కోపం

కోపమే అన్ని సమస్యలకు మూలం. కోపం వచ్చినపుడు కాసేపు మౌనం వహిస్తే కోపం దానంతట అదే తగ్గిపోతుంది. కోపం మనిషిలోని మానవత్వాన్ని నశింపచేస్తుంది. ఇద్దరు మనుషుల మధ్య కోపం చాలా



సమస్యల్ని తెచ్చిపెడుతుంది. మానవతకు మూసపోసి రూపాన్నిస్తే అది అమ్మగా రూపుదిద్దు కుంటుంది. అలాంటి అమ్మ, దేవుడికి ప్రతిరూపమైన అమ్మలు కష్టాలకు, కన్నీటికి, జీవితంలో ఎదురయ్యే చిన్నచిన్న సమస్యలకు భయపడి, తాము ఆత్మహత్య చేసుకుని, తమ ప్రేమకు ప్రతిరూపాలైన తమ పిల్లలను చంపి, వారు కూడా ఆత్మహత్య చేసుకుంటున్నారు. అసలు మీరెందుకు చావాలి, మీ పిల్లల్నెందుకు చంపాలి? దేవుడు మనకిచ్చిన అపురూపమైన మానవజన్మ అనే

ఇటీవల కాలంలో ఎక్కడ చూసినా, చదివినా స్త్రీ ఆత్మహత్యల విషయాన్ని వింటున్నాం, చూస్తున్నాం. ఏదో ఒక విధంగా కారణాలు చిన్నవైనా, పెద్దవైనా ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనల వలన కూడా ఆడజాతి అంతరించి పోతుంది. వివాహం, వివాహేతర సంబంధాల కారణాల వలనో, ప్రేమవలనో, అనుమానాల వలనో, అత్తా,కోడళ్ల మధ్య సత్సంబంధాలు లేకపోవడం చేతనో, వరకట్నం తోటో మగపిల్లలు కలగ లేదనో, ఇలా ఎన్నెన్నో కారణాలు స్త్రీల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి.

అవకాశాన్ని చేజేతులారా దూరం చేసుకోవడం, చేయడం నేరం కాదా? మహిళలు సమాజంలో అందరిచేత అణగదొక్కబడుతూ, గోడకు విసిరిన బంతుల్లా పైపై కెదగాలి. తనలోని శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటాలి. తామేమిటో, తమ శక్తియుక్తులేమిటో నిరూపించి, తమ స్థానాన్ని నిరూపించుకోవాలి. గానీ పిరికితనంతోటి ఆత్మహత్య చేసుకోవడం నేరం పాపం. తమలాంటి పిరికి తల్లులకు పుట్టిన నేరానికి పసిబిడ్డల్ని చంపేయడం ఎంత కసాయి తనమో కదా? జంతువులు, పక్షులు తమ బిడ్డలనెంత ప్రేమ గా చూసుకుంటాయో. ఇలాంటి నిర్ణయాలు అమ్మలకు తగవు.

పట్టువిడుపులుండాలి

భార్యాభర్తల మధ్యన కానీ, ఇతర కుటుంబసభ్యుల మధ్యన సత్సం బంధాలుండాలి. అసూయ, ద్వేషాల తోటి ఒకే ఇంట్లో ఉంటూ శత్రువుల్లా బతకకూడదు. అపార్థాల్ని వీడి అర్థం చేసుకోవాలి. ఒకరి మనసును మరొకరు తెలుసుకోవాలి.

కోడలిని ప్రేమించి పెళ్లి చేసుకొచ్చాడని అత్తగారికి కోడలిపై కోపం ఉండకూడదు. అత్తగారు ఒక కోడలిని ఒక విధంగాను, మరో కోడలిని మరోవిధంగాను చూస్తుందని కోడళ్లు అత్తలతో పోట్లాటలకు దిగకూడదు.

ఇలా ఒకటేమిటి, కుటుంబంలో సవాలక్ష ఎదురయ్యే సమస్యల్ని కుటుంబంలోని వ్యక్తులంతా ఐక్యత తోటి, సఖ్యతను పెంచుకోవాలి.

ఏడడుగుల సాక్షిగా వందేళ్ల కాపురానికి నాంది పలికిన మూడుముళ్ల బంధాన్ని తెంచే శక్తి ఏ అనుమానాలకు, అపోహాలకు లేదు. పెళ్లి అనే బలమైన బంధాన్ని అనుమానాలు బలహీనం చేసి, అపోహాలు పెరిగి భార్యభర్తల మధ్యన ఆత్మహత్యలకు, హత్యలకు దారితీసేలా చేస్తోంది. ❐

డ్రెస్‌కు తగ్గ హీల్స్

హీల్స్ వాడటం వల్ల పాదాలకు ఇబ్బందులు, అనర్థాలు ఉన్నప్పటికీ పార్టీవేర్ ధరించి ఫ్లాట్స్ వేస్తే ఏం బాగుంటుంది, మినీ స్కర్ట్ వేసినప్పుడు దానికి తగ్గట్లు హీల్స్ ధరించాల్సిందే అంటున్నారు నేటి ఫ్యాషన్ భామలు. అనటమే కాదు డ్రెస్‌కు ఖర్చు చేసినట్టుగానే హీల్స్‌కూ ఖర్చు చేస్తున్నారు. మార్కెట్లో ఎన్నో రకాల హీల్స్ లభిస్తున్నాయి కానీ. వాటిలో అధికంగా కనిపించేది మాత్రం వెడ్జ్, కిటెన్, హైహీల్డ్ బూట్స్, ఈవెనింగ్ శాండిల్స్, పంప్స్, సిలెట్టోస్. అతివల సౌకర్యాన్ని అనుసరించి ఈ హీల్స్‌ను ఎంచుకోవచ్చు.











చెలి చిట్కాలు

▌ సంపెంగ పూలని నీడలో ఎండబెట్టి, బాగా చూర్ణం చేసి ఇరవై గ్రాముల చూర్ణాన్ని ఒక స్పూను తేనెలో కలిపి ఒక మోతాదుగా ప్రతిరోజూ రెండు పూటలా తాగుతూ ఉంటే మానసిక వ్యాధి తగ్గుతుంది.

మారేడు పండును పూటకు ఒకటి చొప్పున రెండుపూటలా తింటే మానసిక వ్యాధి తీవ్రత తగ్గిపోతుంది.

▌ తలస్నానం చేసేముందు వెంట్రుకలకు నూనె రాసి, గంట తర్వాత తలస్నానం చేస్తే, వెంట్రుకల నిగనిగలాడతాయి. ❐

మహిళ చైతన్యానికి, సమస్యలకు, ఉన్నతికీ సంబంధించిన ప్రత్యేక వ్యాసాలను, రచనలను పంపవలసిన మా చిరునామా:

ఎడిటర్, చెలి, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: cheli@vaartha.com

సింపుల్ డ్రెస్

మీరు ఉద్యోగస్తురాలా! అయితే మరి మీరు ఎలాంటి దుస్తులు వేసుకుంటున్నారు. అఫిషియల్ లుక్‌కు సింపుల్‌గా కనిపించడమే అన్నిటికంటే ఉత్తమమైన పద్ధతి. అయితే సింపుల్‌గా ఉన్నంత మాత్రాన సరిపోదు. మీరు చక్కగా కనిపించడం కూడా అవసరం. మీకు అఫిషియల్ లుక్ అందించే కొన్ని సులభమైన పద్ధతులివిగో...

◆ ఆఫీస్ వేర్ కొరకు మహిళల దగ్గర ఎన్నో ఆప్షన్స్ ఉంటాయి. సంప్రదాయమైన చీర లేదా సల్వార్ కుర్తా, వెస్టర్న్ స్కర్ట్, ప్యాంట్, షర్ట్ చాలా మంచి లుక్‌ని ఇస్తాయి. మీకు ఉన్న అవకాశాన్ని బట్టి మీరు అఫీషియల్ లుక్ కోసం వీటిలో దేనినైనా ధరించవచ్చు.

◆ ఆధునిక సాంప్రదాయబద్ధమైన దుస్తులు ఏ స్టయిల్‌వి అయినా సరే అవి సాదాసీదాగా, హుందాగా ఉండేలా చూసుకోవాలి. చీరలు, డ్రెస్సులు నూలు, సిల్క్ లేదా ఖద్దరుని ధరిస్తే బాగుంటుంది. మోడరన్ స్కర్టులు, ప్యాంటు షర్టులు మంచి బ్రాండ్, ఫ్యాబ్రిక్ లేదా రెడీమేడ్‌వి మాత్రమే తీసుకోవాలి.

◆ చీరలు, సల్వార్ సూట్‌లు హెవీవర్క్ ఉన్నవి, జరీ ఉన్నవి, గేరా ఉన్నవి తీసుకోకూడదు. వీటితో పాటు రెండు నుండి నాలుగు పల్చని గాజులు లేదా ఒక లావుపాటి గాజు కానీ ధరించాలి. స్కర్టు, ప్లాంట్లతో టీషర్టు వేసుకోకుండా ఉండడం మంచిది. ఆఫీసుకు వెళ్లడానికి షర్టు బాగుంటుంది.

◆ ప్లేయిన్, లైన్ ప్యాటర్నులు రెండూ ఉపయోగించవచ్చు. కాని పువ్వులు, ఆకుల డిజైన్లు ఉన్నవి ధరించకూడదు. అలాగే మెరిసే రంగులను ఎంచుకోకూడదు.

◆ స్త్రీల కార్పొరేట్ ప్యాంటు ఎక్కువ టైట్‌గా ఉండకూడదు. ప్యాంట్ డ్రాప్ మిడ్ పాయింట్ నుండి బాటం వరకే ఉండాలి. పల్చని స్లిమ్ ఫిటింగ్ కోటు నడుము మీద సరిగ్గా ఫిట్ ఐతేనే స్మార్ట్‌లుక్ వస్తుంది. ప్రొఫెషనల్ లుక్ కోసం లో-కట్ స్కర్ట్ కింద కైమిసోల్ ధరించాలి. స్కర్ట్ కింద స్టాకింగ్స్ ధరించాలంటే సౌకర్యంగా ఉండే, చక్కగా ఫిట్ అయ్యేవే ధరించాలి. పాతవి, వదులైన స్టాకింగ్స్ వాడకూడదు.

◆ స్కర్టు లేదా ప్యాంటుతో బ్లేజర్ వేసుకోవడానికి మీరు ఇష్టపడితే అన్ని రంగుల ప్యాంట్లు, షర్టులకు నప్పే చార్‌కోల్, గ్రే, క్రీం, టోన్, బ్లూ తదితర రంగుల బ్లేజర్లను ఎంపిక చేసుకోవాలి.

◆ పసుపు, ఎరుపు, ఆకుపచ్చ, నీలం, గులాబీ లాంటి మెరిసే రంగుల దుస్తులు మీకు ఇష్టమైతే బ్లేజర్ లేదా తెలుపు రంగు షర్టు కింద స్పెగటీ లేదా అలాంటిదే మీకు నచ్చిన రంగుల్లో పల్చని లైనింగ్‌ను ధరించాలి. ◆ దుస్తులు ఏవైనా సరే వాటితో పాటు డీసెంట్ మేకప్ ఉండాలి. బ్రౌన్ పింక్, బ్రౌన్, రస్ట్ లేదా ఇతర న్యూట్రల్ కలర్ లిప్‌స్టిక్, షాడోలను ఉపయోగించాలి. ❐



కుంగ్ పావ్ చికెన్

కావలసినవి

బోన్‌లెస్ చికెన్‌ముక్కలు-ఎనభైగ్రాములు, మొక్కజొన్నపిండి-పదిగ్రాములు.

నూనె-నూట యాభై ఎం.ఎల్., ఉప్పు-తగినంత

వెల్లుల్లిపలుకులు-పదిహేను గ్రాములు, ఎండుమిర్చి-మూడు

చికెన్‌స్టాక్-వంద ఎం.ఎల్, సోయాసాస్-ఇరవై అయిదు ఎం.ఎల్


పంచదార-ఐదు గ్రాములు, వెనిగర్-మూడు ఎం.ఎల్

వేయించిన జీడిపప్పు-ఎనిమిది, ఉల్లికాడలు-రెండు,

నీళ్లలో నానబెట్టిన నూడుల్స్-నూట ఇరవై అయిదు గ్రాములు

తయారుచేసే విధానం

నూడుల్స్‌ను ఆవిరిపై ఉడికించి నీళ్ల వంపేసి పెట్టుకోవాలి.



ఒక గిన్నెలో మొక్క జొన్నపిండి తగినంత ఉప్పు కాసిని నీళ్ల తీసుకుని చికెన్ ముక్కలు కూడా చేర్చి బాగా కలపాలి. బాణలిలో నూనె వేడిచేసి ఈ చికెన్‌ముక్కలకు బంగారు రంగులోకి వచ్చే వరకు వేయించాలి. కొంత నూనె తీసేసి ఇందులోనే తరిగిన ఎండుమిర్చి ముక్కలు, వెల్లుల్లిపలుకులు వేయించాలి. తర్వాత చికెన్ స్టాక్ వేసి మరిగించాలి. ఆ తర్వాత సోయాసాస్, పంచదార, తగినంత ఉప్పు, వెనిగర్ వేయించి పెట్టుకున్న జీడిపప్పు పలుకులు చేర్చి బాగా కలపాలి. పదినిమిషాలయ్యాక వేయించిన చికెన్‌ముక్కలు చేర్చాలి. ఒక గిన్నె తీసుకుని ముందు నూడుల్స్ వేసి పైన సిద్ధం చేసిన చికెన్ మిశ్రమాన్ని పరవాలి. పైన ఉల్లికాడలను అలంకరిస్తే కుంగ్‌పావ్ చికెన్ రెడీ

వెజిటబుల్ స్టాక్: కూరగాయ ముక్కలు తీసుకుని ఒక వస్త్రంలో మూటకట్టి నీళ్లలో వేసి నాలుగైదు గంటలు మరిగించాలి. ఆ తర్వాత2 మూట తీసేస్తే సరి. అదే వెజిటబుల్ స్టాక్

గుర్తుంచుకోండి.

✪ చైనీస్ వంటకాలు వండుతున్నప్పుడు ఎంచుకునే మాంసం, కూరగాయలు సమపాళ్లలో ఉంటే, వంటకం చాలా రుచిగా ఉంటుంది.

✪ నూనెలో వేయించే పదార్థాల కోసం వెడల్పుగా ఉన్న బాణలి(వోక్) తప్పనిసరి. ఇవి చిన్న పరిమాణాల్లోనూ లభిస్తాయి.

✪ వేయించడానికి నూనె వేడి చేసినప్పుడు చాప్‌స్టిక్‌ను ముంచండి. నూనె చిటపటలాడితే బాగా కాగినట్టే.

✪ చికెన్ కూరగాయ ముక్కల్ని ఒకే పరిమాణంలో కోస్తే వంటకం చూడటానికి బాగుంటుంది. అలాగే మాంసాహారం వండుతున్నప్పుడు దానికి మసాలా ముందే పట్టించాలి. ఫ్రైడ్‌రైస్ వండుతున్నప్పుడు బాస్మతీ బియ్యాన్ని ఎంచుకుని ముందే వండేయాలి. ఆ తర్వాత పూర్తిగా చల్లారనివ్వాలి. ❐

ప్రభువులో ఆనందం

అంతర్వాణి

'శ్రమకలుగక మునుపు నేను త్రోవ విడిచితిని ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను' (కీర్తన 119:67), 'నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట నాకు మేలాయెను' (కీర్తన 119:71).

విశ్వాసులకు కష్టాలు ఎక్కువే. ఒక విశ్వాసి దేవుడిని వెంబడిస్తున్నప్పుడు తప్పనిసరిగా శ్రమలు, కష్టాలు వస్తూనే ఉంటాయి. ఒకవేళ ఇవి లేకపోతే, మన విశ్వాసాన్ని అనుమానించాల్సి వస్తుంది, మనకు రక్షణ ఉందా? లేదా? అని చెక్ చేసుకోవాలి. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో బానిసలుగా ఉన్నప్పుడు దేవుడి సన్నిధిలో ప్రార్థించేందుకు సమయం లేకపోయినా, ఆయనకు మొరపెట్టారు. *'ఇశ్రాయేలీయులు తాము చేయుచున్న వెట్టి పనులనుబట్టి నిట్టూర్పులు విడుచుచు మొరపెట్టుచుండగా, తమ వెట్టి పనులనుబట్టి వారు పెట్టిన మొర దేవునియొద్దకు చేరెను. కాగా దేవుడు వారి మూలుగును విని, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను, దేవుడు వారియందు లక్ష్యముంచెను' (నిర్గ 2: 23,24,25).* వెట్టిపనులు, చాలీచాలని ఆహారం, విశ్రాంతి లేదు, అవమానం, వివక్షతో సతమతమవుతున్న ఇశ్రాయేలీయులు కనీసం రెస్ట్ తీసుకునేందుకు కూడా అవకాశం ఉండేది కాదు. ఇలాంటి స్థితిలో వీరు దేవుడికి మొరపెట్టారు. పనులు చేస్తున్నప్పుడు, తింటున్నపుడు, పడుకుంటున్నపుడు తమ కష్టాలను, బాధలను బట్టి ప్రార్థిస్తూనే ఉన్నారు. తద్వారా దేవుడు వీరి ప్రార్థన అంగీకరించి, వారిని విడిపించి, కనాను దేశానికి నడిపిస్తున్నాడు. వీరు విస్తారంగా ఐగుప్తీయుల బంగారం, వెండి, వస్త్రాలను దోచుకున్నారు. వీరికి బంగారం వెండి ఉంది. అరణ్యంలో పయనిస్తున్నారు. ఎలాంటి కష్టాలు లేవు. దేవుడు సమయానికి తినేందుకు మన్నాను, తాగేందుకు నీటిని ఇస్తున్నాడు. దీంతో వీరు దేవుడిని మర్చిపోయి, తమకోసం ఒక దూడను చేసుకుని, ఆ దూడను పూజిస్తూ, ఆనందించారు. దీన్ని చూసిన దేవుడు వీరిపై కోపగించుకున్నాడు. తద్వారా మూడువేలమంది ఆ సమయంలో మరణించారు. తమ దేవుడిని మర్చిపోయి, దూడను దేవుడిగా చేసుకుని, పూజించడం వల్ల గొప్పనష్టం కలిగింది. కష్టాల్లో ఉన్నపుడు దేవుడికి ప్రార్థించారు. విగ్రహారాధనలు చేయలేదు. ఇప్పుడు డబ్బు, సుఖం అందగానే, దేవుడికి వ్యతిరేకంగా పూజలు చేసి, మరణాన్ని తెచ్చుకున్నారు. నోవహు 120 సంవత్సరాలు జలప్రళయానికి ముందు ఓడను నిర్మిస్తున్నపుడు సువార్తను ప్రకటించాడు. అయినా ప్రజలు ఆయన మాటలను వినకుండా, నశించిపోయారు. నోవహు ఓడ నిర్మిస్తున్న సమయంలోను, అంతకుముందు ఆయన దేవుడికి భయభక్తులతో, నీతితో జీవించాడు. జలప్రళయం భూమిపై వచ్చినప్పుడు నోవహు వయసు 600 సంవత్సరాలు. ఈ ఆరువందల సంవత్సరాలు నీతిమంతుడిగా జీవించాడు. జలప్రళయం తర్వాత, దేవుడు అతడిని ఆశీర్వదించినప్పుడు వ్యవసాయం చేసుకున్నాడు. ఈ సమయంలో నోవహు ద్రాక్షారసం తాగి, మత్తుడై, వస్త్రహీనుడిగా ఉన్నాడు. నోవహు శ్రమల్లో, ఓడను నిర్మించే పనుల్లో ఉన్నప్పుడు ఎలాంటి చెడువ్యసనాలకు గురికాలేదు. అయితే దేవుడు ఎప్పుడైతే నోవహును దీవించి, వ్యవసాయం చేసుకుంటూ, సుఖంగా జీవించడం ఆరంభించినపుడు మత్తుడై, వస్త్రహీనుడై ఉన్నాడు. తద్వారా తన కుమారుడైన హామును శపించాడు. దావీదు సౌలు నుంచి మరణభయం వెంటాడుతున్న సమయంలో అద్భుతమైన కీర్తనలు రాశాడు. ఆయన రాజుగా కాకముందు, కొండల్లో, అడవుల్లో, గుహల్లో జీవించిన సమయంలో దేవుడిని నమ్మకంగా, ఆయన హృదయానుసారుడిగా ప్రవర్తించాడు. అయితే ఎప్పుడైతే



దేవుడు దావీదును ఆశీర్వదించి, రాజుగా చేసి, యుద్ధాల్లో విజయాన్ని ఇచ్చాడో, బత్షెబతో పాపం చేశాడు. ఆమె భర్త అయిన ఊరియాను హత్యచేసాడు. దావీదుకు మరణభయం వెంటాడుతున్న సమయంలో దేవుడిపై భయభక్తులతో జీవించాడు. జీవితం హాయిగా, ఆనందంగా, ఇబ్బందులు లేకుండా ఉండేసరికి, పాపం చేసి, దాదాపు 9నెలలు దేవుడికి దూరంగా జీవించాడు. అయితే దేవుడికి స్తోత్రం, దావీదు తన తప్పును తెలుసుకుని, దేవుడిని క్షమాపణ వేడుకున్నాడు. తద్వారా 51వ కీర్తన అద్భుతంగా రాయగల్గాడు. అందుకే నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమనొంది యుండుట మేలని చెప్పాడు. మనకు కష్టాలు ఉన్నపుడు దేవుడికి సమీపంలో జీవిస్తాం. ఆయనయందు భయభక్తులతో విశ్వాస జీవితాన్ని సాగిస్తాం. ఏ కష్టం, బాధ లేకుండా ఆస్తిపాస్తులతో, సుఖంగా, హాయిగా జీవిస్తున్నట్లుగా అయితే మనమెంతో ప్రమాదంలో, అపవాది ఉచ్చులో పడేందుకు అవకాశం ఉంది. అలాగని ఆస్తిపాస్తులు, ఆనందంగా ఉన్నవారంతా పాపంలో పడిపోతారని, ఆ వ్యాసం ఉద్దేశం కాదు. ఏవి ఉన్నా లేకపోయినా దేవుడియందు భయభక్తులతో, ఆయనకు సమీపంలో జీవించడమే మనకున్న గొప్ప ధన్యత. దానినుంచి తొలగిపోతే, మన జీవితమే వ్యర్థం. **- పి.వాణీపుష్ప**



నేచురల్ స్టార్ నాని సమర్పణలో వాల్ పోస్టర సినిమా బ్యానర్‌పై రూపొందిన చిత్రం 'అ'.. కాజల్ అగర్వాల్, రెజీనా, ఈషా రెబ్బా, శ్రీనివాస్ అవసరాల , నిత్యామీనన్, మురళీశర్మ, ప్రియదర్శి తదితరుల నటించారు. .ప్రశాంత్ వర్మ దర్శకుడు.. ప్రశాంతి త్రిపిరినేని నిర్మాత..ఈసినిమా ఈనెల 16న విడుదలైంది.. ఈసందర్భంగా ప్రశాంత్ వర్మతో ఇంటర్వ్యూ విశేషాలుమీకోసం..

ముందుగా అనుకునే సినిమా చేశాను

నేపథ్యం: ఇంజనీరింగ్ చదివాను.. అ..కంటే ముందు చాలా డాక్యుమెంట్స్, షార్ట్‌ఫిలింస్, మ్యూజిక్ వీడియోస్, యాడ్ ఫిల్మ్స్ చేశాను.

సక్సెస్ రెస్పాన్స్: సినిమాకు సక్సెస్ రెస్పాన్స్ బాగా ఉంది.. ఇలాంటి జోనర్‌లోసినిమా చేయాలని ముందుగానే అనుకునే సినిమా చేశాను.. ఆలోచనలతో కూడిన సినిమా కాబట్టి కొంత మందికి మొదటిసారి చూస్తేనే అర్ధమైంది.. రెండు, మూడు సార్లు చూస్తే ..అందరికీ అర్ధమవుతుంది.. సినిమా చూసిన థియేటర్స్‌లో ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు.. నా తదుపరి సినిమా కూడ ఇలాగే ఉంటుంది.

ఇన్‌స్పిరేషన్ ఏమీ లేదు: తక్కువ బడ్జెట్:లో ఓసినిమా చేయాలని అనుకుని ఈ కథను రాయటం జరిగింది.. ఈ కథకు ఇన్‌స్పిరేషన్ లేదు. నా ఐడియా నుంచి రాసుకున్నానను.. ప్రస్తుత సమస్యపై కూడ సినిమా ఉండాలని అనుకున్నాను.. ఎక్స్‌ప్రెషనిజమ్ అనే జోనర్‌ను బేస్ చేసుకుని పాత్రలు డిజైన్ చేసుకున్నాను.. నేనే సొంతంగా సినిమా చేయాలనుకున్నా.. చేప వాయిస్ కోసం నాని గారిని కలిశాను. కానీ ఆయన ధైర్యంగా ఈసినిమాను నిర్మించటానికి ముందుకొచ్చారు.

ముందు నేనే నిర్మాంచాలనుకున్నా: కథ విన్నతర్వాత నానిగారికి నచ్చింది.. తర్వాత ఫుల్ స్క్రిప్టు ఇచ్చాను.. నానాగారికి నచ్చటంతో సెట్స్‌పైకి వెళ్లాం.. నానిగారికున్న క్రెడిబిలిటీ పాడు చేయకూడదు.. నేనే సినిమా చేసుకుంటే హిట్ అయినా, పోయినా బాధలేదు. ఈ విషయాన్ని నేను నానిగారికి ముందే చెప్పా.. నానిగారు చాలా కాన్ఫిడెంట్‌గా సినిమా చేద్దామని అన్నారు.

బెస్ట్ కాంప్లిమెంట్స్: నాకన్నా నానిగారు, ప్రశాంతిగారు , రాబోయే కొత్త దర్శకుల కోసం సినిమా హిట్ కావాలని కోరుకున్నాను.. ఈసినిమా చూసిన తర్వాత కొత్త కథలు రాయాలని అన్నారు. ఇలాంటి ఎక్స్‌పీరియన్స్‌ను మళ్లీచూడలేనేమో.. అని మరికొంత మంచి అన్నారు. వీటినే బెస్ట్ కాంప్లిమెంట్స్‌గా ఫీలయ్యా..సినిమా చేసినందుకు కంగ్రాట్స్ చెప్పకుండా ,,థ్యాంక్యూ చెప్పటం గొప్పగా అన్పించింది..

దానిపై అవగాహన తేవాలి: నా నిజజీవితంలో కూడ డిప్రెషన్‌కు లోనైన వ్యక్తులను చూశా.. అందులో సక్సెస్ అయినవాళ్లున్నారు..ఫెయిల్ అయినవాళ్లు ఉన్నారు..దీనిపై అవగాహన తేవాల్సి అవసరం ఎంతైనా ఉంది..

ఛాలెంజింగ్‌గా అన్పించలేదు: కమర్షియల్ సినిమాను బాగా చేయగలిగే దర్శకులు చాలా మంది ఉన్నారు.. ఇలాంటి సినిమా చేయాలని ముందుగానే అనుకునే సినిమా చేశాను.. ఇందులో ఏదీ ఛాలెంజింగ్‌గా అన్పించలేదు.. ఈ సినిమాతో అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించలేదు.. నేను అనుకున్న జోనర్ ప్రేక్షకులను మెప్పించాలనే ఉద్దేశ్యంతో చేశాను.

అవార్డుకోసం చేయలేదు: అవార్డుల కోసం ఈసినిమా చేయలేదు.. అయితే తప్పకుండా మా టీంలో ఒకరిద్దరికి అవార్డులువస్తాయని అనుకుంటున్నాను.. అలాగని డబ్బుల కోసమే కూడ సినిమా చేయలేదు.. మంచి సినిమా చేయాలనే ఆలోచనలతోనే సినిమా చేశాను.

కథలు చాలానే ఉన్నాయి: నేను ఈసినిమా కంటే చాలా సినిమాలు చేయాల్సింది కానీ ఆగిపోయాయి.. ఈ సినిమా వర్కవుట్ అయ్యింది. నావద్ద 30కి పైగా కథలున్నాయి.






లెజెండరీ కితాబు

ప్రియ ప్రకాష్. వారియర్ వారంరోజులుగా ఇంటర్నెట్‌ను ఊపేస్తున్న మలయాళఅమ్మాయి ముందు దక్షిణాది జనాలు మారతమే ఈ అమ్మాయి గుఇరంచి చర్చించుకున్నారు. కానీ క్రమంగా ఆమె క్రేజ్ ఉత్తరాదికి కూడ పాకింది.. ఇంకా చెప్పాలంటే దేశాల సరిహద్దులు కూడ దాటేసి ప్రపంచ వ్యాప్తంగా ఆమె వీడియో వైరల్ అవుతోంది.. అల్లు అర్జున్ సహా ఎందరో టాప్ సెలబ్రెటీలు 'ఒరు ఆదార లవ్' సినిమాకు సంబంధించిన వీడియోల్లో ఆమె హావభావాల గురించి పాజిటివ్ కామెంట్లు పెట్టారు. ఇపుడీ జాబితాలో బాలీవుడ్ లెజండరీ యాక్టర్ రిషి కపూర్ కూడ చేరిపోవటం విశేషం.. 'ప్రియ హావభావాలు అద్భుతం.. ఈ అమ్మాయి భవిష్యతు_లో గొప్ప స్టార్‌డమ్ సంపాదిస్తుందని రిషికపూర్ జోస్యం చెప్పారు. ప్రియ గొప్పగా హావభావాలు పలికిస్తూనే చాలా అమాయకంగా కన్పిస్తోందని, యువత ఈమెను చూసేందుకు తహతహలాడిపోతారని, ఏమైనా చేస్తారని.. ఆమెకు అంతా మంచే జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.. అంతేకాక. నువ్వు నా కాలంలో ఎందుకు రాలేదు' అంటూ తనదైన శైలిలో చమత్కరించారు రిషి.. కాగా ప్రియ కథానాయికగా నటించిన తొలిసినిమా 'ఒకు ఆదార్ లవ్' మార్చి 3న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఆమె క్రేజ్ చూసి ఈచిత్రాన్ని తెలుగుతోపాటు మరిన్ని భాషల్లోనూ అనువాదం చేసి రిలీజ్ చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.



'ఆనందం'.. తెలుగులో

కాలేజీ నేపథ్యంలో కథలు అల్లుకుని యువత మనసులకు హత్తుకునేటట్టు తెరకెక్కించిన ప్రతిసారి విజయం తథ్యం.. మలయాళ 'ఆనందం' ఈ విషయాన్ని మరోసారి నిరూపించింది.. రూ.4కోట్ల వ్యయంతో తెరకెక్కించిన ఈచిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.20 కోట్లు వసూలు చేసింది.. ఆహ్లాదకరమైన కథతో, భారీ విజయంతో యువ హృదయాలను కొల్లగొట్టిన మలయాళ 'ఆనందం' చిత్రం అదేపేరుతో ఇపుడు తెలుగులో విడుదల కానుంది.. సుఖీభవ మూవీస్ పతాకంపై నిర్మాత ఎత్తరి గురురాజ్ తెలుగులో అనువది స్తున్నారు.. గణేశ్ రాజ్ దర్శకత్వం వహించిన చిత్రమిద.. కేరళ టాప్ హీరో ప్రేమమ్.. ఫేం నివిన్ పాల్ ఇందులో గెస్ట్ రోల్ చేశారు.. మిలిగిన వాళ్లందరూ కొత్తవారే కావటం గమనార్హం.. వీర వెంకటేశ్వరరావు (పెదబాబు) విఆర్‌బి రాజు, రవివర్మ చిలువూరి ఈచిత్రానికి సహ నిర్మాతలు సీనియర్ నిర్మాత ఆర్‌సీతారామరాజు ఈచిత్రానికి సమర్పకులు.. ఈసినిమా గురించి నిర్మాత ఎత్తరి గురురాజ్ మాట్లాడారు. .ఆనందం సినిమా కేరళలో చాలా పెద్ద విజయాన్ని సొంతం చేసకుందన్నారు.ఇందులో కేరళ టాప్ హీరో నివిన్ పాల్ మినహా



అందరూ కొత్తవారే నటించారన్నారు. తప్పకుండా యువతకు కనెక్ట్ అయ్యే సినిమా అన్నారు.. 16న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామన్నారు..

మరో భారీ ప్రాజెక్టు!

తమిళ పరిశ్రమలో మంచి సక్సెస్ రేట్‌తో దూసుకుపోతున్న హీరో శివ కార్తికేయన్. ఈ హీరోత్వరలో రవికుమార్ తోప ఒక సైంటిఫిక్ థ్రిల్లర్‌ను చేయనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈసినిమాపై తమిళ ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి.. ప్రస్తుతం తమిళ సినీవర్గాల్లో విన్పిస్తున్న వార్తల ప్రకారం ఈసినిమాలో సౌత్ స్టార్ హీరోయిన్లలో ఒకరైన రకుల్‌ప్రీత్‌సింగ్ ఫైనల్ అయ్యిందని తెలుస్తోంది.. రవికుమార్ చెప్పిన స్క్రిపు నచ్చటంతో రకుల్‌సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట.. ప్రస్తుతం టాలీవుడ్‌లో అజయ్‌దేవగన్‌తో సినిమా చేస్తున్న ఈమె తమిళంలో సూర్య, కార్తీతో ఒక్కోసినిమా చేయనుంది.. దీంతో మొత్తం నాలుగు పెద్దసినిమాలు ఈమె చేతిలోఉన్నాయి.. అయితే తెలుగులో రకుల్ చివరి చిత్రం స్పైడర్ విడుదలై చాలా రోజులవుతున్నా ఇంకా ఈమె కొత్త ప్రాజెక్టుకి కమిటవ్వకపోవటం గమనార్హం..

25న ప్రీరిలీజ్ వేడుక

దండుపాళ్యం బ్యాచ్ అంటే సినిమా జనాల్లో క్రేజ్ ఉంది.. దండుపాళ్యం-1, దండుపాళ్యం-2 భారీ ఓపెనింగ్స్‌తో సూపర్ సక్సెస్ సాధించాయి. ఇపుడు చివరి పార్లుగా దండుపాళ్యం-3 మార్చి 2న విడుదల కానుంది.. విభిన్నమైన కథతో సహజమైన సన్నివేశాలతో, భావేద్వేగమైన నటనతో దండుపాళ్యం చిత్రాలు క్రేజ్ సంపాదించుకున్నాయి.. ఇదే ఊపులో దండుపాళ్యం -3 చిత్రం కూడ తెరకెక్కింది.. శ్రీనివాసరాజు దర్శకత్వంలో రూపొందిన ఈ సెన్సేషనల్ చిత్రం మరోసారి తెలుగు ప్రేక్షకుల్ని థ్రిల్ చేయనుంది.. ఈచిత్రాన్ని క్రేజీ ఆఫర్‌తో శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్‌స తెలుగు హక్కులను దక్కించుకోవటం విశేషం.. శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో సాయి కృష్ణ ఫిల్మ్స్ సమర్పణలో శ్రీ వాడపల్లి వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై శ్రీనివాస మీసాల, రజని తాళ్లూరి సంయుక్తంగా తెలుగు ప్రేక్షకులకు ఈచిత్రాన్ని అందిస్తున్నారు. సాయి కృష్ణ పెండ్యాల కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. బొమ్మాళి రవిశంకర్, పూజాగాంధీ, మకరంద్ దేశ్‌పాండే, రవికాలే ఇందులోప్రధాన పాత్రలు పోషించారు. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 25న నిర్వహించనున్నారు.. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, సహజత్వ ంకూడి సన్నివేశాలతో , భావోద్వేగమైనడైలాగులతో ఈ కథ సాగుతుందన్నారు. ఫిబ్రవరి 25న ప్రిరిలీజ్ వేడుక ,మార్చి 2న చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.



'ఇంతలో ఎన్నెన్ని వింతలో'..

హరహర చలనచిత్ర సమర్పణలో ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, రామ్మోహన్ రావు ఇప్పిలి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న చిత్రం 'ఇంతలో ఎన్నెన్ని వింతలో'.. హీరోహీరోయిన్లుగా నందు, సౌమ్య వేణుగోపాల్ , పూజ చంద్రన్, కాగా దర్శకుడు వరప్రసాద్ వరికూటి.. సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఎఫ్ఎం ద్వారా ఆడియోను విడుదల చేశారు.. హీరో నందు



మాట్లాడుతూ, ఈసినిమాపై నమ్మంతో ఉన్నానన్నారు. ఇవాళ సాయంత్రం మొదలై రేపు ఉదయం వరకు ఏం జరుగుతుందనేదే ఈసినిమా కథ అన్నారు. చాలా బాగా వచ్చిందని అన్నారు. మార్చి2న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.. దర్శకుడు వరప్రసాద్, నిర్మాత ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, హీరోయిన్ సౌమ్య, పూజా రామచంద్రన్, సంగీత దర్శకుడు యాజమాన్య మాట్లాడారు.

'స్పెషల్ 'తో చంపేస్తోంది

కృష్ణగాడి వీర ప్రేమ గాథ సినిమాతో కుర్రకారు కలల రాణిగా మారింది మెహ్రీన్.. మహానుభావుడు,. , రాజా దిగ్రేట్‌తో ఆమె హ్యాట్రిక్ హిట్‌ను తన ఖాతాలో జమచేసుకుంది.. ఆ తర్వాత జవాన్ సినిమాతో మెగా కాంపౌండ్‌లోకి అడుగుపెట్టింది.. సాయిధరమ్‌తేజ్ తో అందులో ఆడిపాడింది.. అయితే ఇటీవల కాలంలో ఆమె స్పెషల్ ఫొటో షూట్‌లతో చంపేస్తోంది.. అటు టాలీవుడ్‌లోని మంచి ఆఫర్లు చేజిక్కించుకుంటోంది.. కాగా అనిల్‌రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్, వరుణ్‌తేజ్ హీరోలుగా తెరకెక్కబోతున్న మల్టీస్టారర్‌లో కూడ అమ్మడు అవకాశం దక్కించుకున్నట్టు తెలుస్తోంది.. కాగా ప్రస్తుతం గోపీచంద్ తో పంతంసినిమా చేస్తోంది.. చేతినిండా సినిమాల కోసమేమో.. ఫొటోషూట్ల్లతో హోరెత్తిస్తోందని అంటున్నారు.. ఆ ఫొటోలను మీడియాకు కూడ చేరేలా చేస్తోందీ అమ్మడు చిత్రాలే ఇవి..



ఆకలి, ఆశలకు లొంగక

ఇంద్రవీల్ గుప్తా , జారాషా , అభిషేక్ , కర్తవ్య శర్మ, నీరజ్, మృణాల్, మృదాంజలి కీలకపాత్రధారులుగా రాజ్ మాదిరాజు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ఐతే 2.0' ఫర్మ్ 9 పతాకంపై కె. విజయరామరాజు, హేమంత్ వల్లపురెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ప్రసాద్ ప్రివ్యూ థియేటర్‌లో ఈచిత్రం మోషన్ పోస్టర్, టీజర్‌ను నిర్మాత కందు కూరి, దర్శకురాలు నందినీరెడ్డి విడుదల చేశారు.. నందీని రెడ్డి మాట్లాడతూ, ఈ మధ్య కాలంలో రెగ్యులర్ సినిమాతు తీస్తే ప్రేక్షకులు థియేటర్‌వైపు కూడ చూడటం లేదని, తెలుగు ఆడియెన్స్‌లో చాలా మార్పువచ్చిందన్నారు. కొత్తదనాన్ని ఆస్వాదిస్తున్నా రన్నారు. రాజ్ మాదిరాజు అమేజింగ్ కథ రాశార న్నారు. ఇది మంచి సినిమా అవుతుందన్నారు.. రాజ్ కందుకూరి మాట్లాడుతూ, ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు ఉండే సినిమా అన్నారు. ఇలాంటి కథనుఎంచుకున్న దర్శకుడు రాజ్ మాదిరాజుగారిని అభినందిస్తున్నానని అన్నారు.. దర్శకుడు రాజ్ మాదిరాజు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ పూర్తిచేసి నిరుద్యోగంలో ఉన్న నలుగు యువకులు ఆకలికి, ఆశలకి లొంగక ఆక్రోశానికి బలై క్రిమినల్స్‌గా ఎలా మారారు అన్న పాయింట్‌కే నేటి టెక్నాలజీ, సోషల్ మీడియా , హ్యాకింగ్ వంటి అంశాలను కీలకంగా తీసుకుని తెరకెక్కిస్తున్న చిత్రమన్నారు.. ప్రస్తుతం ఇంటర్నెట్ వలలో చిక్కుకుపోయిన జనాలకు ఈ సినిమా ద్వారా చక్కని సందేశం ఇస్తూ ఓ హెచ్చరిక కూడ ఇస్తున్నామన్నారు. .పూర్తిగాప్రయోగాత్మకంగా రూపొందిస్తున్న చిత్రమన్నారు.



ఎయిర్‌డెక్కన్, ఎయిర్‌ఒడిశాల జాయింట్ వెంచర్

నాలుగు సంస్థల కలయికతో 'ఉడాన్' కొత్త రూట్లు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 17: ఉడాన్‌పథకం కింద మరిన్ని నగరాలకు విస్తరించే లక్ష్యంతో కొన్ని ఎయిర్‌లైన్స్‌సంస్థలు చేతులు కలుపుతున్నాయి. తాజాగా ఎయిర్‌డెక్కన్, ఎయిర్‌ఒడిశా సంస్థలు గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కార్గో ఆపరేటర్, ఇన్వెస్టర్లు గుజరాత్ స్టేట్ ఎక్స్‌పోర్ట్స్ కార్పొరేషన్(జిసెక్),మోనార్క్‌గ్రూప్‌లు కలయికతో ఉడాన్ సేవలు అందించేందుకు ముందుకువచ్చాయి. ఎయిర్‌డెక్కన్ కెప్టెన్ జిఆర్‌గోపీనాథ్ మాట్లాడుతూ ఎయిర్ ఒడిశాతో ఇదొక భాగస్వామ్యమని ఎయిర్‌డెక్కన్, జిసెక్ మోనార్క్ సంస్థలతో సైతం కలిసి పని చేస్తామని అన్నారు. ఇప్పటికీ ఒక తుదిరూపం రానందున పెట్టుబడులపరంగా గణాంకాలు ఇవ్వలేమని గోపీనాథ్ వెల్లడించారు. ఎయిర్ ఒడిశా భారీ నెట్‌వర్క్‌సాయంతో మంచి మార్కెట్ సాధించగలమని అన్నారు.జిసెక్, మోనార్క్ సంస్థల ఇన్వెస్టర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఎయిర్‌డెక్కన్‌కు ఉన్న వైమానికరంగ అనుభవంతో ఈ భాగస్వామ్యం ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. జాయింట్ వెంచర్‌గా మౌలికవసరాలను పెంపొందించుకుని మెట్రోలు, గ్రామీణ పట్టణాలను ఉడాన్‌స్కీం కింద కలుపుతామని అన్నారు. ఎయిర్ డెక్కన్ 34 రూట్లు, ఎయిర్‌ఒడిశాకు 50 రూట్లు ఉడాన్ స్కీం కింద వచ్చాయి. మొత్తం ఉడాన్‌స్కీం కేంద్ర ప్రభుత్వం 124 రూట్లను ప్రకటించింది. జాయింట్ వెంచర్ ఏర్పాటువల్ల మరిన్ని కేంద్రాలకు సేవలు అందించగలమని సేవలు మరింత విస్తృతంచేయగలమని గోపీనాథ్ అన్నారు. ప్రతి కంపెనీ కూడా కార్యకలాపాల నిర్వహణలో చిన్నదేనని నిర్వహణ పరంగా కూడా చిన్న సంస్థలేనని అందువల్లనే జాయింట్ వెంచర్‌తో సేవలు మరింతవిస్తరింపనున్నట్లు తెలిపారు. 62 ఎయిర్‌పోర్టులకు సర్వీసులు నడపాలని నిర్ణయించినట్లు తెలిపారు.



ఇందుకోసం ఇంజనీరింగ్, మౌలికవసరులు, మానవవనరులు అధికంగా అవసరమవుతాయని గోపీనాథ్ వెల్లడించారు. ఈ జాయింట్ వెంచర్‌లో మరికొంత భాగస్వాములున్నారని వారి పేర్లను వెల్లడించలేమని అన్నారు. ఆర్థిక, మూలధన మార్కెట్లలో సలహా సంస్థగా మోనార్క్ సంస్థ వ్యవహరిస్తోంది. జిసెక్ సంస్థ అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని బావ రాకేష్ రమణ్‌లాల్‌షా నిర్వహిస్తున్నారు. రాకేష్ షా గౌతమ్ అదాని సోదరి ప్రీతిని పెళ్లిచేసుకున్నారు. ముందు వాటాలు సమతూకం కొనసాగించాల్సి ఉంటుందని లెటర్ఆఫ్ ఇంటెంట్స్‌పై సంతకాలు జరిగినాయన్నారు. ఇంకా కంపెనీలతరఫున కార్యకలాపాలపై కొన్ని ఒప్పందాలు రావాల్సి ఉంది. ప్రస్తుతం ఇవి స్వతంత్రంగానే లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు గోపీనాథ్ వెల్లడించారు. వచ్చేనెలాఖరునెలల్లో ఎయిర్ డెక్కన్, ఎయిర్ ఒడిశాసంస్థలు 13 విమానాలను 60 విమానాశ్రయాలకు అనుసంధానం సేవలందిస్తాయి. ఎయిర్‌డెక్కన్ ఇటీవలే మహారాష్ట్రలో సేవలు ప్రారంభిస్తే ఎయిర్ ఒడిశా ఇటీవలే గుజరాత్‌కు ఉడాన్ సేవలకింద అహ్మదాబాద్, ముంద్రా నగరాలకు సేవలందిస్తోంది. ఉడాన్‌స్కీం కింద ఎయిర్‌ఒడిశా 50 రూట్లను సాధించింది.అహ్మదాబాద్ నుంచి భావ్‌నగర్, జామ్‌నగర్, దయ్యు, ముంద్రా మొదటిదశలో అమలవుతాయి.ఎయిర్‌డెక్కన్‌పరంగా 34 రూట్లు ఉన్నాయి. మొత్తం విమానాలను రోజు వారిగా పదిగంటలపాటు వినియోగించుకునేవిధంగా జాయింట్ వెంచర్ ఉంటుందని అన్నారు. ఎయిర్ ఒడిశా ఇపుడు భువనేశ్వర్, ఉత్కళ, రాయ్‌పూర్, రాంచి, గ్వాలియర్, లక్నో, కాన్పూర్,వారణాసి, అహ్మదాబాద్, సూరత్,భావ్‌నగర్, సేలం, పాండిచెరి, నైవేలి, కడప, రూర్కెల్‌గూడ, జగదల్‌పూర్, విశాఖపట్టణం, రాయ్‌ఘర్ వంటి ఇతర పట్టణాలకుసైతం సర్వీసులు నడుపుతోంది. ఈ జాయింట్ వెంచర్‌తో మరిన్ని కేంద్రాలకు సర్వీసులు నడిపే వెసులుబాటు కలుగుతోంది.

ఒక్కరోజులోనే 10% పెరిగిన బిట్‌కాయిన్

ముంబయి, ఫిబ్రవరి 17: బిట్‌కాయిన్ ధరలు ఒక్కరోజులోనే పది శాతం పెరిగాయి. ఒక్కొక్క యూనిట్ విలువలు 10,800 డాలర్లుగా పెరిగినట్లు లగ్జెంబర్గ్ కేంద్రంగా ఉన్న క్రిప్టోకరెన్సీ ఎక్ఛేంజి బిట్స్‌మాప్ వెల్లడించింది. శుక్రవారం ముగింపుదశలో బిట్‌కాయిన్‌ధరలు 10,196 డాలర్ల వద్ద స్థిరపడ్డాయి. గడచిన కొన్నిరోజులుగా బిట్‌కాయిన్‌ట్రేడింగ్ భారీఎత్తున జరుగుతుండటంతో యూనిట్ విలువలు సైతం పెరుగుతూవస్తున్నాయి. ఈ నెల 13వ తేదీ ప్రారంభించిన బిట్‌కాయిన్‌ధరలు ట్రేడింగ్‌లో 8523 డాలర్ల వద్ద నుంచి ప్రారంభం అయి తదనంతరం ఒక రోజు తర్వాత 9491 డాలర్లకు పెరిగాయి. ఈనెల 15వ తేదీ ఒక్కరోజే క్రిప్టోకరెన్సీ 10,018 డాలర్లకు చేరింది. చివరకు 16వ తేదీ 10,196 డాలర్లకు చేరింది. మొత్తం మూడురోజుల్లోనే 20శాతం లాభపడింది. శనివారం బిట్‌కాయిన్‌ధరలు 27శాతం పెరిగినట్లు బిట్స్‌మాప్ వెల్లడించింది. గడచిన నెలరోజులుగా బిట్‌కాయిన్ ధరలు పదివేల డాలర్లకుపైబడి నడిచాయి. 17 రోజుల పాటు కొత్త సాధారణ స్థితికి చేరుకున్నాయి. గడచిన నెల రోజుల్లో బిట్స్‌మాప్ ఎక్ఛేంజిలో సుమారు 12 సంవత్సరాల్లో బిట్‌కాయిన్ విలువలు 11వేల డాలర్లకుపైబడి కొనసాగాయి. బ్యాంకులు, ప్రభుత్వాలు కొన్ని ఆంక్షలు ప్రకటించడం వల్ల బిట్‌కాయిన్‌ధరలు ఇటీవలకాలంలోభారీగా పతనం అయ్యాయి. ఈనెలలోనే నాలుగుప్రధాన బ్యాంకులు బ్యాంక్ ఆఫ్ అమెరికా, సిటీ బ్యాంకు, జెపి మోర్గాన్, ల్లాయిడ్స్ వంటివి తమతమ కస్టమర్లను క్రెడిట్‌కార్డుల సాయంతో లావాదేవీలు నిర్వహించ వద్దని ఆదేశించాయి. తదనంతరం సిటీబ్యాంకు కూడా డెబిట్ కార్డులపై కూడా లావాదేవీలు కొనసాగించవద్దని ఆదేశించింది.

దీనితో బిట్‌కాయిన్‌ధరలు భారీగా దెబ్బతిన్నాయి. ఒక్కొక్క యూనిట్ విలువ ఆరువేల డాలర్లకు సైతం దిగిపోయింది. 65 శాతం భారీ పతనం ఒక్కనెలలోనే చవిచూసింది. రెండున్నర నెలల కనిష్టస్థాయికి చేరింది. ఇక భారత్‌క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో బిట్‌కాయిన్ విలువలు 7.10 లక్షల రూపాయలుగా నిలిచాయి. అంతకుముందున్న 6,96,500రూపాయలతోపోలిస్తే స్వల్పంగా



పెరిగాయి. పదివేల డాలర్లకుపైబడిన మొత్తం తర్వాత ఏడు లక్షల రూపాయలుగా భారతీయ మార్కెట్లలో చెలామణి అయింది. బిట్‌కాయిన్ డిసెంబరునెలలో 20వేల డాలర్లకు సైతం అధిగమించింది. చట్టపరమైన సంస్థల ఆంక్షలు, నిషేధం వంటి వాటిద్వారా అనేక దేశాల్లో ప్రతికూల ధోరణులు వ్యక్తం కావడం వల్ల భారీ ఎత్తున పడిపోయింది. కొన్నిదేశాలయితే క్రిప్టోకరెన్సీని నిషేధించే యోచనలో కూడా ఉన్నాయి. బ్యాంకులు కస్టమర్లను తమతమ పేమెంట్ గేట్‌వేలు ఉపయోగించవద్దని నిలదీసాయి.

ఎక్కడ ఆరంభమో అక్కడే ముగింపు

ముంబై, ఫిబ్రవరి 17: గడచిన వారంలో దేశీయ స్టాక్ మార్కెట్లు ఎక్కడ మొదలయ్యాయో, అక్కడే ముగిశాయి. అయితే వారమంతా ఒకరోజు లాభాలు, మరోరోజు నష్టాల మధ్య ఆటుపోట్లకు లోనయ్యాయి. చివరికి మార్కెట్లు ఎక్కడికక్కడే అన్నట్లుగా ముగిశాయి. శుక్రవారం 16తో ముగిసిన వారంలో సెన్సెక్స్ 5పాయింట్ల నామమాత్ర లాభంతో 34,011వద్ద నిలవగా, నిఫ్టీ కేవలం 3పాయింట్లు తక్కువగా 10,452వద్ద స్థిరపడింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.2శాతం నీరసించగా, స్మాల్‌క్యాప్ మాత్రం 0.75శాతం బలహీనపడింది. పంజాబ్ నేషనల్‌బ్యాంకు(పిఎన్‌బి)లో రూ.11,400 కోట్ల కుంభకోణం నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకు కౌంటర్లలో గతవారం అమ్మకాలు ఊపందుకున్నాయి. సెన్సెక్స్ దిగ్గజాలలో ఎస్‌బిఐ 8.3 శాతం, ఎస్‌బ్యాంకు 4.2శాతం చొప్పున పతనమయ్యాయి. ఇన్ఫోసిస్ 1.2శాతం పెరిగాయి. ఇతర కౌంటర్లలో గీతాంజలి జెమ్స్ 36శాతం, పిఎన్‌బి 20శాతం చొప్పున కుప్పకూలాయి. డిసెంబరులో పారిశ్రామికోత్పత్తి (ఐఐపి) వరుసగా రెండో నెల పటిష్ట వృద్ధిని చూపుతూ 7.1శాతం పెరిగింది. జనవరిలో వినియోగ ధరలు (సిపిఐ) 5.07శాతం పెరిగాయి. డిసెంబరులో ఈ స్పీడ్ 5.21 శాతంగా నమోదైంది. ఇక జనవరిలో టోకు ధరల ద్రవ్యోల్బణం (డబ్ల్యూపిఐ) సైతం డిసెంబరులో నమోదైన 3.98శాతం పెరుగుదలతో పోలిస్తే 2.84శాతానికి మందగించింది. జనవరిలో ఎగుమతులు 9శాతం పుంజుకుని 24.38బిలియన్ డాలర్లను తాకగా, దిగుమతులు మరింత అధికంగా 256శాతం పెరిగి 40.7బిలియన్‌డాలర్లకుచేరాయి. దీంతోవాణిజ్య లోటు 65శాతం పెరిగి 16.3 బిలియన్ డాలర్లయ్యింది.



మార్కెట్లకు తప్పని ఆటుపోట్లు

వచ్చేవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు ఎఫ్అండ్ఒ ముగింపు కీలకంగా నిలవనుంది. ఫిబ్రవరి డెరివేటివ్స్ గడువు గురువారం 22న ముగియనుంది. దీంతో మార్కెట్లు కొంతమేర ఒడిదొడుకులకు లోనుకావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ట్రేడర్లు తమ పొజిషన్లను మార్చి సిరీస్‌కు రోల్‌వర్ చేసుకునే నేపథ్యంలో మార్కెట్లు ఆటుపోట్లకు గురికావచ్చని చెబుతున్నారు. ఇప్పటికే డిసెంబర్ క్వార్టర్ ఫలితాల సీజన్ ముగింపునకు రాగా, వచ్చేవారం మరికొన్ని బ్లూచిప్స్ మూడవ త్రైమాసికం పనితీరును వెల్లడించనున్నాయి. 20న అంబుజా సిమెంట్స్, మహీంద్రా సిఐఇ, పేపర్ ప్రొడక్ట్స్, 22న ఐటిడి సిమెంటేషన్, కేఎస్‌బి పంప్స్, మెర్క్, సనోఫీ, 24న అట్లాస్ సైకిల్స్, ఆయిల్ కంట్రీ, ట్రాన్స్ పోర్ట్ కార్ప్ తదితరాలు మూడో క్వార్టర్ ఫలితాలు ప్రకటించనున్నాయి. గత వారం అమెరికా సహా యూరప్, ఆసియా స్టాక్ మార్కెట్లు లాభాల బాటలో సాగాయి. అంతకుముందు వారం అమెరికాలో వడ్డీరేట్ల పెంపు అంచనాలతో ట్రెజరీఈల్డ్స్ నాలుగేళ్ల గరిష్టానికి చేరడంతో ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు పతనమైన విషయం తెలిసిందే. అమెరికా ఆర్థిక గణాంకాల ప్రభావంతో ఇటీవల డాలరు బలహీనపడింది. దీంతో ప్రపంచ మార్కెట్లలో నెలకొనే ట్రెండ్ సైతం దేశీయంగా ప్రభావం చేపడుతున్నట్లు విశ్లేషకు లు చెబుతున్నారు. డాలరుతో మారకంలో రూపాయి కదలికలు, ముడిచమురు ధరలతో పాటు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల పెట్టుబడులు వంటి పలు ఇతర అంశాలు సైతం దేశీయంగా సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తాయని విశ్లేషకులు వివరించారు.

టాటాస్టీల్ వశమైన భూషణ్ స్టీల్!

ముంబై, ఫిబ్రవరి 17: భారీ రుణాలతో బ్యాంకింగ్ రంగానికే సమస్యగా పరిణమించిన కంపెనీలలో ఒకటైన భూషణ్‌స్టీల్ కొనుగోలు రేసులో తాజాగా, టాటాగ్రూప్ మెటల్ దిగ్గజం టాటా స్టీల్ ఒక్కసారిగా ముందుకొచ్చింది. ఇప్పటివరకూ భూషణ్‌పై ఆసక్తి చూపుతున్న కంపెనీలలో జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వార్తలలో నిలుస్తూరాగా, రూ.35,000కోట్ల బిడ్ దాఖలు చేయడం ద్వారా టాటాస్టీల్ ముందు నిలిచినట్లు తెలుస్తోంది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ రూ.29,700 కోట్ల విలువైన బిడ్‌ను దాఖలు చేయడంద్వారా భూషణ్‌స్టీల్ కొనుగోలు రేసులో రెండో స్థానంలో నిలిచినట్లు వార్తలు వెలువడ్డాయి. రెండు కంపెనీలూ ఈ నెల 3న బిడ్స్‌దాఖలు చేశాయి. దేశీయ బ్యాంకింగ్ రంగంలో 25శాతం మొండిబకాయిల (ఎన్‌పిఎలు)కు కారణంగా రిజర్వ్‌బ్యాంకు గుర్తించిన 12భారీ ఖాతాల్లో భుషణ్‌స్టీల్ కూడా ఒకటికాగా, కంపెనీ సుమారు రూ.50,000కోట్ల రుణభారంతో సతమతమవుతోందిద. వీటిలో రూ.44,000కోట్ల వరకూ బ్యాంకులకు బకాయిపడింది. వీటిలో ఎస్‌బిఐ ఎక్స్‌పోజర్ రూ.6,000కోట్ల వరకూ ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, ఎస్4 పథకం ద్వారా రుణ ఊబి నుంచి బయటకు వచ్చే ప్రణాళికలు ఫలించకపోవడంతో భుషణ్ స్టీల్ విక్రయానికి రుణదాత సంస్థలు ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టాయి. దివాలా చట్టం ప్రకారం కంపెనీ లిక్విడేషన్‌విలువను రూ.15,000 కోట్లుగా అంచనా వేసినట్లు తెలుస్తోంది. వార్షికంగా 5.6మిలియన్ టన్నుల సామర్థ్యమున్న భూషణ్‌స్టీల్ కొనుగోలుకి పలు సంస్థలు ఆసక్తి చూపగా, టాటా స్టీల్‌భారీ బిడ్‌ద్వారా అనూహ్యంగా రేసులో ముందంకొచ్చింది. కంపెనీదేశీయంగా కళింగనగర్, జంషెడ్ పూర్‌లలో ప్లాంట్ల ద్వారా 13మిలియన్ టన్నుల వార్షిక స్టీల్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది.



కాగా, ప్రపంచవ్యాప్త కార్యకలాపాలపై ఆసక్తితో ఆంగ్లోడచ్ దిగ్గజం కోరస్ స్టీల్‌ను 2017లోనే 12 బిలియన్ డాలర్లకుపైగా విలువైన బిడ్‌ద్వారా కొనుగోలు చేసిన సంగతితెలిసిందే. రైట్స్ ఇష్యూ ద్వారా టాటాస్టీల్ ఇటీవలే నిధుల సమీకరణకు సైతం తెర తీసింది. రైట్స్ ఇష్యూ ఈనెల 14న ప్రారంభ మైంది. 28న ముగియనున్న ఇష్యూని కంపెనీ రెండెం చెలుగా విభజించింది. షేరుకి రూ.510 ధరలో 15.54కోట్ల షేర్లను జారీ చేయనుంది. తద్వారా రూ.8,000 కోట్లను సమీకరించనుంది. మరోవైపు షేరుకి రూ.615 ధరలో మరో 7.76కోట్ల షేర్లను విక్రయించనుంది. ఈ షేర్లు పాక్షిక చెల్లింపులతో కూడినవి కావడంతో వాటాదారులు కొంత మొత్తాన్ని మొదట చెల్లించడం ద్వారా వీటిని పొందేందుకు వీలుంటుంది. వీటిద్వారా కంపెనీ రూ.4,800 కోట్లను సమీకరించనుంది. మొత్తం రూ.12,800 కోట్లను సమకూర్చుకోవాలని భావిస్తోంది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	70
డ్రెస్డ్	(Dressed)	92
విత్ స్కిన్	(with skin)	133
స్కిన్‌లెస్	(Skinless)	152

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (18 - 2 - 2018)		NECC RATES
వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	391	Hyderabad
(రిటైల్ ధర రూ.4.50		(Retail Price Rs.4.50)
విజయవాడ	395	Vijayawada
గోదావరి	395	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	393	Warangal
చిత్తూరు	408	Chittoor
చెన్నై	415	Chennai
ముంబయి	435	Mumbai
న్యూఢిల్లీ	440	New Delhi
కోల్‌కతా	432	Kolkata
బెంగళూరు	405	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	17 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31120	30790
22 క్యారెట్లు (10గ్రా)99.5	29240	28910
వెండి .999 (కేజీ)	41856	41547
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31100	30750
22 క్యారెట్లు (10గ్రా)99.5	29220	28870
వెండి .999 (కేజీ)	41839	41532
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31130	30770
22 క్యారెట్లు	29250	28890
వెండి బార్ (కేజీ)	41844	41566
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	31170	30810
22 క్యారెట్లు (10గ్రా)	29290	28930
వెండి (కేజీ)	41874	41570
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31130	30770
22 క్యారెట్లు (10గ్రా)99.5	29250	28890
వెండి .999 (కేజీ)	41856	41547
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31130	30770
22 క్యారెట్లు	29250	28890
వెండి బార్ (కేజీ)	41856	41547

వేలకోట్ల సొమ్ము ఎవరికి చేరింది?


ముంబై, ఫిబ్రవరి 17: పంజాబ్ నేషనల్ బ్యాంకుకు వేల కోట్ల రూపాయల్లో కన్నం వేసిన వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ ఆ నగదును విదేశాలకు తరలించినట్లు తెలిసింది. పిఎన్‌బి నగదును అక్రమంగా విదేశీ కంపెనీలకు చెల్లించి, డైమాండ్ వ్యాపారాల్లో నీరవ్‌మోడీ భారీ మొత్తంలో లబ్ధి పొందారు. అయితే ఆ డబ్బు ఎవరికి వెళ్లింది? ఎవరూ ఆ ఈ అక్రమ నగదును సొంతం చేసుకున్నారు? అని సర్వత్రా చర్చనీయంశమైంది. ఔరా జెమ్ కంపెనీ, సినో ట్రేడర్స్ కంపెనీ, యునిటీ ట్రేడింగ్, సన్‌షైన్ జెమ్స్, ట్రై కలర్‌జెమ్స్, పసిఫిక్ డైమాండ్ విదేశీ కంపెనీలు ఈ నగదును పొందినట్లు తెలిసింది. గత ఏడేళ్లుగా పిఎన్‌బి, ఇచ్చిన ఉత్తర్వులపై భారతీయ బ్యాంకులు ఈ కంపెనీలకు డబ్బులు చెల్లించినటుల ఉంది. ఈ కంపెనీల పేర్లు పిఎన్‌బి, సిబిఐకి దాఖలు చేసిన ఫిర్యాదులో వెల్లడయ్యాయి. అయితే ఈ నగదును ఎలా వాడారన్నది మిస్టరీగానే ఉంది. పసిఫిక్ డైమాండ్స్ ఎఫ్‌జడ్ఇ, ట్రై కలర్ జెమ్స్ ఎఫ్‌జడ్ఇ ఈ మూడు యూనిటెడ్ అరబ్



ఎమిరేట్స్‌కు చెందినవి కాగా, సన్‌షైన్‌జెమ్స్, సినో ట్రేడర్స్ హాంకాంగ్ చెందినవిగా తెలుస్తోంది. ఔరా జెమ్ ఏ దేశ కంపెనీనో ఇంకా తెలియలేదు. తమ విదేశీ కార్యాలయాలు, ఈ కంపెనీల క్రెడిబిలీటిని పరీక్షిస్తున్నాయని, 2010 నుంచి ఇప్పటివరకు జరిగిన లావాదేవీలపై ఆరా తీస్తున్నట్లు సీనియర్ కౌంటర్ పార్టీ బ్యాంకర్ చెప్పారు. వారం తర్వాత ఈ కంపెనీలపై ఓ నివేదిక వస్తుందని, ఆ సమాచారం మేరకు అంతర్గత విచారణ కూడా చేపడతామని పేర్కొన్నారు. బాహ్యంగా కన్సల్టెంట్‌ను ఏర్పాటుచేయాలా? లేదా? అన్నది ఇంకా నిర్ణయించాల్సి ఉందన్నారు. నీరవ్ మోడీ, మెహల్ చౌక్సి గీతాంజలి జెమ్స్ కంపెనీలతో సంబంధాలున్న మరి కొన్ని కంపెనీలను కూడా ఇన్వెస్టిగేటర్లు, బ్యాంకర్లు అనుమానస్పంద కంపెనీలుగా భావిస్తున్నారు. మొత్తం 150 లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్స్ ద్వారా నీరవ్ మోడీ పిఎన్‌బికి రూ.11,400కోట్లు కన్నం వేశారు. పిఎన్‌బి ఉద్యోగులు బ్యాంకు ఉన్నతాధికారులకు తెలియకుండా ఈ మోసానికి పాల్పడ్డారు.

పిఎన్‌బి కుంభకోణంలో కీలక వ్యక్తుల అరెస్ట్

ముంబై, ఫిబ్రవరి 17: పంజాబ్ నేషనల్ బ్యాంకు భారీ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన బ్యాంకు అధికారులను సిబిఐ అదుపులోకి తీసుకుంది. ప్రధాన సూత్రదారుడు, ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీకి సహకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి పిఎన్‌బి డిప్యూటీ మేనేజర్ గోకుల్ నాథ్ శెట్టిని, పిఎన్‌బి ఎస్‌డబ్ల్యూఒ మనోజ్ ఖారత్‌ను, నీరవ్ మోడీ గ్రూప్ సంస్థలకు అధికారిక సంతకందారు హేమంత్ భట్‌ను సిబిఐ అరెస్ట్‌చేసింది. ఎటువంటి రుణ పరిమితి లేకుండా, నగదు మార్జిన్‌లేకుండానే లెటర్స్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్ఒయు) పొందేందుకు గోకుల్ నాథ్ శెట్టి, మనోజ్ ఖారత్, హేమంత్ భట్‌లతో కలిసి నీరవ్ మోడీ ఈ కుట్రకు పాల్పడ్డారని పిఎన్‌బి తన ఫిర్యాదులో పేర్కొన్న సంగతి తెలిసిందే. వీరిని నేడు ముంబైలోని సిబిఐ స్పెషల్ కోర్టు ముందు హాజరుపరచనున్నారు. కాగా, నీరవ్‌మోడీకి గోకుల్ నాథ్ శెట్టి అత్యంత సన్నిహితుడిగా ఉండేవాడని తెలుస్తోంది. ఈ క్రమంలో ముంబైలోని ఆయన నివాసంలో కూడా సిబిఐ సోదాలు నిర్వహించింది. ఈ స్కాంలో గోకుల్‌శెట్టి సహనిందితుడిగా బ్యాంకు పేర్కొంది. దాదాపు రూ.11,400కోట్ల కుంభకోణానికి పాల్పడిన నీరవ్ మోడీ ప్రస్తుతం విదేశాల్లో దాక్కున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రస్తుతం




న్యూయార్క్‌లోని జెడబ్ల్యూ మారియట్స్ ఎస్సెక్స్ హౌజ్‌లో ఉన్నట్లు సమాచారం. నీరవ్ మోడీని పట్టుకోవడం కోసం సిబిఐ, ఇడి అధికారులు వేట కొనసాగించారు. ఆయన్ను పట్టుకునేందుకు భారత్ ఇంటర్‌పోల్ సహాయంకోరింది. మరోవైపు పిఎన్‌బిలో స్కాం దెబ్బకు బ్యాంకులు విలవిలలాడుతున్నాయి. వేలకోట్ల రూపాయల్లో బ్యాంకులు భారీగా రుణాలుఇచ్చాయి. దీంతో ఆ బ్యాంకులు తలు పట్టుకుంటున్నాయి.

ఇక ఇండియాపోస్ట్ నుంచి డిజిటల్ సేవలు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి భారతీయ తపాలాశాఖపరంగా 17 కోట్ల మంది ఖాతాదారులకు అంతర్ చెల్లింపుల విధానాలను ప్రవేశపెడుతోంది. నెఫ్ట్, ఆర్‌టిజిఎస్, యుపిఐ ఇతర బిల్లుల చెల్లింపులు కూడా ఇండియా పోస్ట్ నుండే చేసుకోవచ్చు. ఇండియాపోస్టు ఖాతాదారులు ఈ విధానంతో తమ బ్యాంకింగ్ వ్యవస్థలు, క్యాష్ వ్యాలెట్‌ల నుంచి నగదు బదిలీ, డిజిటల్ బదిలీ, బిల్లుల చెల్లింపులు వంటివి చేసుకోవచ్చు. బ్యాంకు కార్డులుసైతం ఉపయోగించి లావాదేవీలు నిర్వహించే వీలుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇండియాపోస్ట్ కార్యాలయాల్లో ఈ సౌకర్యం అమలవుతున్నది. ఇండియాపోస్ట్ పేమెంట్స్ బ్యాంకు లైసెన్సు పొందడంతో డిజిటల్ చెల్లింపులపై దృష్టిపెట్టింది. ఇతర పది సంస్థలతో కలిసి 2015 ఆగస్టు 19వ తేదీ పేమెంట్ బ్యాంకు లైసెన్సులు సాధించింది. లక్షరూపాయలకులోపు డిపాజిట్లును కస్టమర్లనుంచి సేకరించుకోవచ్చు. ఈ బ్యాంకులు రుణాలు, క్రెడిట్ కార్డులు సైతం జారీచేస్తాయి. కరెంటుఖాతా, పొదుపు ఖాతాలు కూడా బ్యాంకుల తరహాలోనే పనిచేస్తాయి. పేమెంట్ బ్యాంకులు ఎటిఎం కార్డులు, డెబిట్‌కార్డులు, నెట్‌బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సదుపాయాలు సైతం కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకు డిపాజిట్లు లక్షరూపాయలలోపు సేకరిస్తోంది. యిక థర్డ్‌పార్టీ ఆర్థికసేవలు సైతం అందిస్తోంది. బీమా, మూచువల్‌ఫండ్స్, పెన్షన్, క్రెడిట్ ఉత్పత్తులు, ఫారెక్స్ వంటి వాటిని బీమా కంపెనీలు, ఫండ్ సంస్థలు, పెన్షన్ కల్పినదారులు, బ్యాంకులు, అంతర్జాతీయ నగదు బదిలీసంస్థల సౌజన్యంతో



నిర్వ హిస్తున్నది. వీటితోపాటు నేరుగా లబ్దిబదిలీ కూడా కొనసాగిస్తోంది. 2015 ఫిబ్రవరిలోనే కేంద్ర బడ్జెట్‌లో ఇండియాపోస్ట్ తన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను పేమెంట్స్ బ్యాంకు కొనసాగించేందు వినియోగిస్తుందని వెల్లడించారు. అంతకుముందు ఇదేనెలలో ఇండియాపోస్ట్ పేమెంట్‌బ్యాంకు 1150 మంది అధికారులను నియమించుకునేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. 650శాఖలు ప్రారంభించేందుకు ఇండియా పోస్ట్‌పేమెంట్స్ బ్యాంకు రూ.1450కోట్లు పెట్టుబడులు పెడుతోంది.



జాతీయ గనుల అభివృద్ధిసంస్థ (ఎన్‌ఎండిసి)లో వారంరోజులపాటు జరిగిన ఉత్పాదకత సదస్సు ముగింపు సభలో ప్రసంగిస్తున్న ఉత్పత్తివిభాగం డైరెక్టర్ పికె సత్పతి, టెక్నికల్ డైరెక్టర్ డా.నరేంద్ర కె నందా, ఫైనాన్స్ డైరెక్టర్ డిఎస్ అహ్లూవాలియాలు. చిత్రంలో ఇతర సీనియర్ అధికారులు సైతం ఉన్నారు.

మార్చిలోగా అన్ని బ్యాంకులకు చెల్లించాల్సిందే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఇతర బ్యాంకులకు బకాయిలు పడ్డ మొత్తాన్ని పంజాబ్ నేషనల్ బ్యాంకు (పిఎన్‌బి) మార్చి చివరిలోగా చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వ అధికారులు తెలిపారు. కొంత మంది ఖాతాదారులకు లబ్ధి చేకూర్చేందుకు పిఎన్‌బి సిబ్బంది తప్పుడు లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్ఒయు)ల ద్వారా కుట్రపన్ని భారీగా మోసానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఎల్ఒయుని చూపించి విదేశాల్లోని భారతీయ బ్యాంకుల నుంచి రుణాలు పొందవచ్చు. అలా కొంతమందియూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అలహాబాద్ తదితర 30 బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తేలింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు



పిఎన్‌బి రూ.1,915కోట్లు బకాయిలు పడింది. బకాయిలు పడ్డ బ్యాంకులన్నింటికీ పిఎన్‌బి మార్చి 31లోగా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఎల్ఒయు పత్రాలతో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ భారీగా బ్యాంకును మోసగించారు. సంచలనం సృష్టిస్తోనన రూ.11వేల కోట్ల భారీ కుంభకోణానికి సంబంధించి మరో ఎనిమిది మంది ఉద్యోగులను పిఎన్‌బి సెస్పెండ్ చేసింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే పది మంది సిబ్బంది సెస్పెండ్ అయిన విషయం తెలిసిందే. దీంతో సస్పెండ్‌కు గురైన వారి సంఖ్య 18కి చేరిందని ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. శుక్రవారం సస్పెండ్‌కు గురైన వారిలో జనరల్ మేనేజర్ స్థాయి అధికారి కూడా ఉన్నారు.

తగ్గిన బంగారం..పెరిగిన వెండి!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: వరుసగా రెండు రోజుల నుంచి పెరుగుతూ వస్తోన్న పసిడి ధరకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో శనివారం బంగారం ధర స్వల్పంగా తగ్గింది. రూ.70 తగ్గడంతో పది గ్రాముల బంగారం ధర రూ.31,750కి చేరింది. గత రెండు రోజుల్లో బంగారం ధర దాదాపు రూ.520 పెరిగింది. స్థానిక ఆభరణాల తయారీదారుల నుంచి కొనుగోళ్లు మందగించడం కూడా పసిడి ధర తగ్గుదలకు మరో కారణమని బులియన్ ట్రేడింగ్ వర్గాలు వెల్లడించాయి. ఇక అంతర్జాతీయంగానూ పసిడి ధర తగ్గింది. 0.50శాతం తగ్గడంతోఔన్స్ 1,346.50 డాలర్లు పలికింది. మరోవైపు వెండి ధర పెరిగింది.



నిన్న రూ.580లు తగ్గిన వెండి ధర నేడు రూ.370 పెరిగింది. ప్రస్తుతం కిలో వెండి రూ.39,750కి చేరింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ రావడంతో వెండి ధర పెరిగినట్లు ట్రేడర్లు చెబుతున్నారు.

21పైసలు క్షీణించిన రూపాయి

ముంబయి,ఫిబ్రవరి 17: భారతీయ రూపాయి వారాంతంలో 31పైసలు క్షీణించింది. డాలరుతో రూపాయి మారకం విలువలు రూ.64.22లుగా ఉన్నాయి. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్ఛేంజిమార్కెట్‌లో వారం ముగింపు రోజున భారత్ రూపాయి 63.82నుంచిప్రారంభం అయి 64.23వద్ద ముగిసింది. భారతీయ రిజర్వుబ్యాంకు మారకం రేటును 63.9097గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ట్రేడింగ్‌ప్రారంభంలో రూపాయి తొమ్మిది పైసలు పెరిగి 63.82కి చేరింది. తర్వాత క్రమేపీ 63.89కి చేరింది. వారంమొత్తంమీద చూస్తే కొన్నిరోజుల్లో 18 పైసలుసైతం పెరిగింది. ఒకదశలో రూపాయి విలువలు41పైసలుసైతంపెరిగాయి. ఫిబ్రవరిలో మొదటిసారి డాలరు రూపాయి మారకం విలువలు 64కుసైతం దిగజారాయి. అలాగే అమెరికా డాలర్‌సైతం మూడేళ్లలో కనిష్టస్థాయికి చేరింది.ఇతర పోటీకరెన్సీలతో పోలిస్తే వారం ముగింపురోజు శుక్రవారం భారీనష్టం చవిచూసింది. ట్రెజరీ రాబడులు పెరగడమే ఇందుకుకీలకమని తేల్చింది. ఇక భారతీయ స్టాక్ మార్కెట్ల కదలికలు సైతం కొంత డాలర్‌రూపాయికి కారణం అయ్యాయి. భారీ కంపెనీలైన ఐసిఐసిఐబ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్అండ్‌టి, ఎస్‌బిఐ, మారుతిసుజుకి, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, ఎస్‌బ్యాంకు, ఇండస్ ఇండ్‌బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, భారతి ఎయిర్‌టెల్ వంటివి మార్కెట్ల పతనానికి కారణం కావడంతో లావాదేవీలు సైతం ఎక్కువ డాలర్ విలువల్లోనే జరిగాయి. నిధులు రాకపోకలు ఎక్కువగా డాలర్ అవసరాలపైనే ఆధారపడి నడిచాయి. దీనితో రూపాయిమార్కెట్ 21 పైసలమేర క్షీణించిందని నిపుణుల అంచనా. గురవాఉంర వెల్లడించిన టోకుధరల సూచి ద్రవ్యోల్బణం కొంత ప్రభావితం చేసింది. జనవరినెలలో 2.84శాతంగా కేంద్రం ప్రకటించింది. ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గడమే ఇందుకుకీలకం. డాలర్‌సైతం కొన్ని ఇతర మేజర్ దేశాల కరెన్సీలతో పోలిస్తే క్షీణించింది. యూరోప్, బ్రిటన్, ఇతర మేజర్ కరెన్సీలతో పోలిస్తే కొంతమేర క్షీణించిందని అంచనా.

కుదుటపడుతున్న పరిక్కర్ ఆరోగ్యం


గోవా ముఖ్యమంత్రి మనోహర్ పరిక్కర్

ముంబయి,ఫిబ్రవరి 17: నగరంలోని లీలావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పరిక్కర్ ఆరోగ్యపరిస్థితి కొంత మెరుగుపడినట్లు వైద్యనిపుణులు వెపుతున్నారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడిందని, పాంక్రియాటిస్‌తో బాధపడుతున్న మనోహర్‌ను ముంబయికి తక్షణమే తరలించి లీలావతి ఆసుపత్రిలో చేర్పించిన సంగతి తెలిసిందే. బాంద్రా సబర్బన్‌లో ఉన్న లీలావతి ఆసుపత్రిలో ప్రముఖ అంకాలజిస్ట్ పి.జగన్నాథ్ ఆయనకు వైద్యచికిత్సలు చేస్తున్నారు. పారిక్కర్ ఆయన పనులు ఆయనే చేసుకుంటున్నారని, ఆయన భారత దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను ముందురోజు ఆసక్తిగా తిలకించారని, ప్రస్తుతం ఆయనకు ద్రవరూప ఆహారం ఇస్తున్నట్లు వైద్యనిపుణులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయనకు వివిధ పరీక్షలుచేస్తున్నారు. ఆయన్ను డిశ్చార్జిచేసే విషయమై శనివారం తర్వాత నిర్ణయం తీసుకుంటారని ఆయన సన్నిహితులు వెపుతున్నారు. అంతకుముందు పారిక్కర్‌ను గోవా వైద్యకళాశాల ఆసుపత్రిలో చేర్పించారు తదనంతరం ముంబయి లీలావతి ఆసుపత్రికి తరలించారు. ఉదరభాగంలోని ఉన్న గ్రంథుల్లో మంటలు పుట్టే బాధను కలిగించే వ్యాధినా పాంక్రియాటిస్‌ను వెపుతుం దన్నారు. రోగి ఆరోగ్యస్థితిని బట్టి ఈ వ్యాధి ఉంటుంది. ఉదరం పైభాగంలో ఎక్కువ పాంక్రియాటిస్ సమస్య వస్తుందని వైద్యులు వెపుతున్నారు. పాంక్రియాటిస్‌పల్ల హార్మోన్స్, ఎంజైమ్‌లతోపాటు జీంక్షక్తిపై ప్రభావం చూపిస్తుందని, రక్తంలో చక్కెర స్థాయిని సైతం పెంచుతుందని అంటారు.

కాశ్మీర్‌లో వేర్పాటువాదుల నిరసన



శ్రీనగర్,ఫిబ్రవరి17: కాశ్మీర్‌లో వేర్పాటువాద గ్రూప్‌లు కొన్ని నిరసనలకు పిలుపునివ్వడంతో అధికార యంత్రాంగం శ్రీనగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఆంక్షలు విధించింది. సంయుక్త ప్రతిఘటన నాయకత్వం (జెఆర్ఎల్) సయ్యద్ అలి గిలానీ, మీర్వాయిజ్ ఉమర్‌ఫరూఖ్, మహ్మద్ యాసిన్ మాలిక్‌లు ప్రస్తుతం అదుపులోనికి తీసుకున్న వారిని ఇతర జైళ్లకు తరలించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. గుర్తుతెలిని గన్‌మెన్‌లు ఒక వేర్పాటువాద కార్యకర్తను హత్యచేయడంపై తీవ్ర నిరసన వ్యక్తం అయింది. కాశ్మీర్‌లో గుర్తుతెలియని గన్‌మెన్‌లు కాశ్మీర్‌లో హక్కులను కాలరాస్తున్నారని వేర్పాటువాద గ్రూప్ నేతలు విమర్శిస్తున్నారు. షాపులు ఇతర వ్యాపార సంస్థలు, ప్రభుత్వ రవాణా సంస్థలునిలిచిపోయాయి. శ్రీనగర్‌తోపాటు కాశ్మీర్‌లోయలోని ఇతర జిల్లా కేంద్రాల్లోసైతం ఈ నిరసన ప్రభావం కనిపించింది. జమ్ముప్రాంతం లోని బన్నిహాల్ పట్టణం, బారాముల్లా లోయలో సైతం అన్ని రాకపోకలు స్తంభించాయి. పోలీస్, పారామిలిటరీ కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ బృందాలుగా విడివడి ఉద్రిక్తతలు ఎక్కువ ఉన్న ప్రాంతాతతల్లో పహారా నిర్వహించారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో కఠిన ఆంక్షలు విధించారు.

మోడీ సూచనమేరకే మావర్గాన్ని విలీనంచేశా!

డిప్యూటీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం



చెన్నై,ఫిబ్రవరి 17: ఎఐఎడిఎంకె రెండుగ్రూప్‌లుగా విడివడిన తరుణంలో తాను ప్రధాని మోడీని కలుసుకున్న సందర్భంలో ఒక్కటి కావాలని కోరారని, అంతేకాకుండా తన వర్గాన్ని ఎడప్పాడికె పళనిస్వామి వర్గంతో విలీనంచేయాలని మోడీ కోరారని ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం వెల్లడించారు. థేనిలో జరిగినపార్టీ సమావేశంలో ఆయన ఈ అంశాలనున వెల్లడించారు. మర్యాద పూర్వకంగా కలిసేందుకు వెళ్లాలనని, విలీనానికి ముందే కలుసుకున్న తనను తన వర్గాన్ని పళనిస్వామితో కలవాలని సూచించినట్లు వెల్లడించారు. అంతకుముందు జయలలితతో ఉన్న పార్టీ అంశాలనుసైతం చర్చించారని అన్నారు. ప్రస్తుత వాతావరణంలో రెండువర్గాలుగా కొనసాగడం మంచిది కాదని, పార్టీని రక్షించేందుకు రెండూ వర్గాలు ఒక్కటి కావాలని సూచించినట్లు పన్నీర్ సెల్వం కోరారు. విలీనం తనకు పెద్దప్రశ్న కాదని, విలీనానికి తాను సిద్ధమేనని వ్యక్తంచేసినట్లు పన్నీర్ సెల్వం వెల్లడించారు. అంతేకాకుండా తాను ప్రభుత్వంలో భాగంగా ఉండాలని సైతం కోరుకోవడంలేదని స్పష్టంచేశానన్నారు. అలాకాదని మీరు కూడా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగాలని ప్రభుత్వంలో భాగంగా ఉండాలని మోడీ సూచించారని అందువల్లనే నేడు తాను మంత్రిగా ఉన్నట్లు డిప్యూటి ముఖ్యమంత్రి వెల్లడించారు. మోడీని కలిసిన వెంటనే తాను తన సహచరులు తంగమణి, వేలుమణిలకు ఈ సమాచారం తెలిపానని వారు కూడా తనను ప్రభుత్వంలోనే ఉండాలని ఒత్తిడి తెచ్చారన్నారు. తాను ఒక మంత్రిగా కొనసాగాలని కోరుకోవడం లేదని, అమ్మ జయలలిత తనను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిందని, ముఖ్యమంత్రిగా రెండుసార్లు ఎంపికచేసిందని, అదే తనకు గర్వకారణమని పార్టీ కార్యకర్తలు హర్షధ్వానాలమధ్య పన్నీర్‌సెల్వం వెల్లడించారు.

కాంగ్రెస్‌లోకి లవ్‌లీసింగ్‌పునఃప్రవేశం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఢిల్లీ అసెంబ్లీ మాజీ మంత్రి అర్వీందర్‌సింగ్ లవ్‌లీ తిరిగి కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారు. గడచిన ఏడాది ఏప్రిల్‌లో బిజెపిలో చేరిన లవ్‌లీసింగ్ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ఛీఫ్ రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీ పిసిసి అధ్యక్షుడు అజయ్‌మాకెన్, కాంగ్రెస్ ఢిల్లీ ఇన్‌ఛార్జి పి.సి.చాకోల సమక్షంలో ఆయన పార్టీ తీర్థపుచ్చుకున్నారు. షీలాదీక్షిత్‌ప్రభుత్వంలో లవ్‌లీ మంత్రిగా పనిచేసారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రికిఅత్యంత సన్నిహితులని కూడా తేలింది. ఢిల్లీ పిసిసి అధ్యక్షునిగా సైతం పనిచేసిన లవ్‌లీ సింగ్ పార్టీని వీడి వెళ్లడంతో ఆయనస్థానంలో అజయ్‌మాకెన్‌ను నియమించారు. సిద్ధాంత పరంగాచూస్తే తాను బిజెపికి అవసరం లేదని లవ్‌లీ వెల్లడించారు. రెండురోజులక్రితమే షీలాదీక్షిత్, అజయ్‌మాకెన్‌లు సంయుక్తంగా పార్టీ మీడియా సమావేశం ఏర్పాటుచేసి ఆమ్‌ఆద్మీపార్టీపై విమర్శలు చేసారు. ఈసందర్భంగానే ఎలాంటి అపోహలు లేకుండా అంతా ఒక్కటే అన్న భావన కలిగించేప్రయత్నం చేసారు. దీక్షిత్,మాకెన్‌లమధ్య వర్గపోరు భారీ స్థాయిలో నడిచిన సంగతి తెలిసిందే. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ఒకరిపై ఒకరు వెన్నుపోట్లతో పార్టీకినష్టం కలిగించారని పార్టీ ఇంటిలిజెన్స్ నివేదిక ఇచ్చింది.

నీరవ్ ఆచూకీపై మోడీజీ నోరువిప్పండి

ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ డిమాండ్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: పంజాబ్‌నేషనల్‌బ్యాంకును రూ.11.400 కోట్లకు మోసం చేసిన జ్యూయెలరీ వ్యాపారి నిరవ్‌మోడీ ఉదంతంపై ప్రధాని నోరు విప్పాలని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్‌చేశారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకు ఉదంతం అటు బిజెపి ఇటు కాంగ్రెస్ రెండుపార్టీలపైనా బురదచల్లుకోవడం ఎక్కువయింది. నీరవ్‌మోడీ ఎక్కడున్నాడన్న అంశంపై మోడీ పెదవివిప్పాలని ఆయన కోరారు. నీరవ్‌మోడీ సుమారుగా 22 వేల కోట్ల రూపాయలను తీసుకెళ్లిపోయారని, ప్రధాని మాత్రం పిల్లలకు పరీక్షలు ఎలారా యాలన్న అంశంపై పాఠాలు చెపుతున్నారని, అయితే నీరవ్‌మోడీ తీసుకుపోయిన సొమ్ముపై దేశానికి పాఠాలు మాత్రం చెప్పలేరని ఎద్దేవాచేసారు. మోడీకేసులో ప్రధానిమోడీ ఏంచేయదలుచుకున్నారో స్పష్టంచేయాలని డిమాండ్‌చేశారు. తనకు నీరవ్‌మోడితో ప్రత్యక్ష సంబంధాలున్నాయన్న ఆరోపణలను రాహుల్‌గాంధీ కొట్టి పారేసారు. బిజెపి కుంభకోణాన్ని పక్కదారిపట్టిస్తోందని అన్నారు. బహుళకోట్ల పిఎన్‌బి కుంభకోనం నీరవ్‌మోడీ ఆధ్వర్యంలో జరిగిన కుంభకోణం యుపిఎ హయాంలోనే జరిగిందని చెపుతూ తప్పుదోవపట్టిస్తున్నదని అన్నారు. రాహుల్ విమర్శలపైనా, కాంగ్రెస్ పార్టీ విమ ర్శలపైనా బిజెపికేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను రంగంలోనికి దించింది. యుపిఎ హయాంలో జరిగిన కుంభకోణాలన్నీ ఎన్‌డిఎ హయాంలోనే వెలికితీసినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం మరింత స్పష్టంగా వాదిస్తూ 2017లోనే ఈ వెలుగులోనికి వచ్చిందని, 280 కోట్లపై ఫిర్యాదుచేసింది ఎప్పుడన్న సంగతి తెలియంది కాదా అని రాహుల్‌ప్రశ్నించారు. నీరవ్‌మోడీ, మేనమామ మెహుల్‌చోక్సీలకు పంజాబ్‌నేషనల్ బ్యాంకు అనుచిత లబ్ధిచేకూర్చడంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. పరీక్షలపై విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నమోడీ 22 కోట్లు ఎత్తుకెళ్లిన మోడీపై ఏం సమాధానం చెపుతారని రాహుల్ తీవ్రంగాప్రశ్నించారు. ఇప్పటికే పరారయిన ప్రముఖుల జాబితాలో తాజాగా నీరవ్ మోడీ చేరారని అన్నారు. కాంగ్రెస్ స్టీరింగ్‌కమిటీ సమావేశంలో రాహుల్‌గాంధీమాట్లాడుతూ ఈ జ్యూయలెరీ దిగ్గజం ఎక్కడున్నదీ ప్రధాని మాత్రమే స్పష్టం చేయాలని అన్నారు. ఉన్నతస్థాయి రక్షణలేకుండా ఇంతటిభారీ ఎత్తున కుంభకోణానికి పాల్పడటం సాధ్యంకాదని అన్నారు.

నేడే త్రిపురలో పోలింగ్

వామపక్ష కూటమికి బిజెపి సవాల్



అగర్తల,ఫిబ్రవరి17: ఈశాన్యరాష్ట్రాల్లో తొలివిడత పోలింగ్‌లో త్రిపుర ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా అన్ని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. అధికారంలోని సిపిఎం పార్టీకి ప్రస్తుత ఎన్నికల్లో బిజెపి ప్రధాన పోటీ పక్షంగా నిలుస్తోంది. 25ఏళ్లుగా త్రిపురలో ఏకచ్ఛత్రాధిపత్యంతో పాలన సాగిస్తున్న సీపిఎంకు ఈపర్యాయంఎన్నికలు సవాల్‌గా మారాయి. మొత్తం 60 సీట్లలో 59 స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరుగుతున్నాయి. చారిలమ్ అసెంబ్లీనియోజకవర్గానికి మాత్రం వచ్చే మార్చి12వతేదీ ఎన్నికలు జరుగుతాయి. సిపిఐఎం అభ్యర్థి మృతికారణంగా ఈసీటు వాయిదాపడింది. ఇక్కడ పోటీలో ఉన్న రామేంద్రనారాయణ్‌దేవ్ ఐదురోజులక్రితమే మరణించారు. 20 స్థానాలను ఎస్‌టిలకోసం రిజర్వుచేసారు. బిజెపని రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారంచేసింది. ప్రధాని నరేంద్ర మోడీ సైతం నాలుగు ర్యాలీల్లో పాల్గొని సిపిఎంపై ధ్వజమెత్తారు. కాషాయం పార్టీకి చెందిన దిగ్గజాలైన నేతలు పార్టీ ప్రచారానికి వచ్చారు. జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అరున్‌జైట్లీ, నితిన్‌గడ్కరీ, స్మృతి ఇరాని, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు ప్రచారం నిర్వహించారు. ఇక ఐదోసారి ముఖ్యమంత్రిగా పాలనసాగించిన ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్ రాష్ట్రంలోని 50 చోట్ల ర్యాలీల్లో పాల్గొన్నారు. ఇతర వామపక్ష నాయకులు సీతారామ్ ఏచూరి, బృందాకారత్‌లు కూడా పార్టీప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీప్రచారం పరంగా వెనుకబడే ఉంది. రాహుల్ గాంధీ కైలాష్‌నగర్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. మొత్తంగాచూస్తే 307 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సిపిఎం మొత్తం 57స్థానాలకు పోటీచేస్తున్నది. బిజెపి తన పొత్తుల పార్టీ ఇండిజీనియస్ పీపుల్స్ ఫ్రంట్‌ఆఫ్‌త్రిపుర(ఐపిఎఫ్‌టి)తో కలిసి మొత్తం 60స్థానాలకు పోటీ చేస్తోంది. బిజెపి 51స్థానాలకు పోటీచేస్తుంటే ఐపిఎఫ్‌టి తొమ్మిది స్థానాలకు బరిలో నిలిచింది. ఇక ఇతర వామపక్ష పార్టీలు ఆర్‌ఎస్‌పి, ఫవార్వార్డ్ బ్లాక్, సిపిఐ వంటివి ఒక్కొక్కస్థానంలో పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే 59స్థానాలకు పోటీచేస్తోంది. గోమతిజిల్లాలోని కాక్రబాన్ నియోజకవర్గంలో మాత్రం పార్టీ ఎలాంటి అభ్యర్థిని పోటీకి నిలబెట్టలేదు. మొత్తం 25,73,413 ఓటర్లఉ ఉన్నారు. వీరిలో 13,05,375 మంది పురుషులు కాగా, 12,68,027మంది మహిళా ఓటరుల ఉన్నారు. ఇక థర్డ్ జండర్ ఓటర్లు 11 మంది ఉన్నారు. కొత్తగా వచ్చిన ఓటర్లలో 57,803 మంది వరకూ వచ్చిచేరారు. ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ ఆదివారం పోలింగ్ నిర్వహించనున్నారు. 3214 పోలింగ్‌కేంద్రాల్లో పోలింగ్ జరుగుతున్నది. 47 కేంద్రాలను కేవలం మహిళల ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నట్లు ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. త్రిపుర ముఖ్యఎన్నికల అధికారి శ్రీరామ్ తరనికంటి మాట్లాడుతూ ఎన్నికల సంఘం పోలీస్ పరిశీలకులు, సాధారణ పరిశీలకులు, వ్యయపరిశీలకులను నియమించిందని వెల్లడించారు. ఐటిబిపి డైరెక్టర్ జనరల్ ఆర్‌కె పంచనంద రాష్ట్రంలో ప్రత్యేక పరిశీలకులుగా నియమితులయ్యారు. ఎన్నికలకు నియమించిన పోలీస్, ఇతర రక్షణ దళాలను ఆయనపర్యవేక్షిస్తారు. రాష్ట్ర పోలీస్ డిజిపి అఃలకుమార్ శుక్లా మాట్లాడుతూ త్రిపుర మొత్తం స్వేచ్ఛ ఎన్నికల కోసం గట్టిబందబోస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొత్తం 300 కంపెనీల కేంద్ర సాయుధ దళాలు రాష్ట్రానికి వచ్చాయి. వీటికితోడు రాష్ట్ర సాయుధ సిబ్బంది, పోలీసులు పనిచేస్తారు. వీటికితోడుగా బిఎస్‌ఎఫ్ 856 కిలోమీటర్ల ఇండో బంగ్లాదేశ్ సరిహద్దుపై గట్టి నిఘా ఉంచింది. మార్చి 3వ తేదీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని అదనపు ముఖ్యఎన్నికల అధికారి దేబసిస్ మోదోక్ వెల్లడించారు.

భారత్ కెనడా బంధం మరింత పటిష్టం

ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే లక్ష్యం: భారత్‌లో ఏడురోజులపాటు కెనడా ప్రధాని పర్యటన


భారత్ పర్యటనకు విచ్చేసిన కెనడా ప్రధానమంత్రి జస్టిన్‌ట్రుడావు దంపతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: భారత్ కెనడాలమధ్య సంబంధాలు మరింత పటిష్టం చేయడంతోపాటు ఇరు దేశాల్లో ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడేందుకు తన ఏడురోజుల పర్యటన దోహదం చేస్తుందని కెనడా ప్రధానమంత్రి జస్టిన్‌ట్రుడావు పేర్కొన్నారు. భారత్‌కు చేరిన వెంటనే ఆయన తన ట్విట్టర్‌లో తన ఏడురోజులపర్యటన ఇరు దేశాలమధ్య సంబంధాలను మరింతపెంపొందిస్తుందని అన్నారు. కెనడా ప్రధాని పర్యటన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదేశం నుంచి వచ్చిన ప్రతినిధిబృందం అమృతసర్‌లోని స్వర్ణదేవాలయాన్ని సందర్శించింది. ఆగ్రా, అమృతసర్, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీ నగరాల్లో ఈ పర్యటన ఉంటుందని అంచనా. భారత్‌లోని వివిధ వర్గాల నేతలనుకలుసుకునేందుకు దోహదం చేస్తుందని సమాచారం. ప్రభుత్వపరంగాను, వాణిజ్యపరంగాను, మహిళ, బాలికల హక్కుల సాధికారత, కెనడా భారత్ ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతంచేసేందుకు దోహదంచేస్తుందని అంచనా. రెండుదేశాలమధ్య గాఢమైన మైత్రీబంధాన్ని కొనసాగించేందుకు జస్టిన్ పర్యటన మరింత దోహదంచేస్తుందని భారత్ భావిస్తోంది. భారత్ పర్యటనలో ట్రుడావు అనేక వాణిజ్యపరమైన సమావేశాల్లో కూడా పాల్గొంటారు. భారత్ కెనడాలమధ్య పెట్టుబడులను మరింత పెంపొందించే దిశగా పనిచేస్తుందని అంచనా. రెండు దేశాల్లోను ఆర్థికపరమైన అంశాలపై కెనడా మరింత ముందుకు వస్తుందని అంచనా. భారత్‌లో ట్రుడావు యువతను ఎక్కువ కలుసుకుంటారు. తాజ్‌మహన్, జమామసీదు, స్వామి నారాయణ్ అక్షరధామ్‌లను సందర్శిస్తారని కెనడా ప్రతినిధిబృందం వెల్లడించింది. ప్రస్తుతం భారత్‌కెనడాల మధ్య వాణిజ్యం 8.4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎగుమతులు దిగుమతులపరంగా సమానంగా ఉన్నాయి. ఇక కెనడాపరంగా చూస్తే ఆదేశానికి భారత్ వాణిజ్యఎగుమతుల్లో ఎనిమిదో పెద్దదేశంగా మారింది. కెనడా పెట్టుబడులు మరింతగా తగ్గుతాయని, పెట్టుబడుల పరిరక్షణయంత్రాంగం తక్కువగా ఉన్నందునే ఇలా జరుగుతోందని అంచనా. ఈనెల 23వ తేదీ ప్రధాని మోడీని కిలిసి ఆర్థికపరమైన ఒప్పందంచేసుకునేందుకు సైతం వీలుందని అధికారులు చెపుతున్నారు. ప్రధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌ను సందర్శించి అక్కడి సాబర్మతి ఆశ్రమం సందర్శిస్తారు. విద్య, పెట్టుబడుల అవకాశాలపై అహ్మదాబాద్‌లోని ఐఐఎం విద్యార్థులతో చర్చా కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే గుజరాత్‌లోని అక్షరధామ్ దేవాలయందర్శన కూడా ఉంటుంది. ఢిల్లీలోని ఒక క్రికెట్‌గ్రౌండ్‌తోపాటు అమృతసర్‌లోని స్వర్ణదేవాలయం, జమామసీదు వంటి పవిత్రస్థలాలను చూస్తారు. కెనడాలో భారతీయ సంతతికి చెందిన జనాభా సుమారు 14 లక్షలమందికిపైగా ఉంటున్నారు. తన కేబినెట్‌లోసైతం ఐదుగురు మంత్రులు భారతీయ సంతతికి చెందినవారినే నియమించారు. విదేశాంగ మంత్రి క్రిస్టినా ఫ్రీలాండ్, శాస్త్రసంఆకేతిక, ఆరిధక వృద్ధి మంత్రి నవ్‌దీప్ బెయిన్స్, రక్షణమంత్రి హర్‌జీత సింగ్ సజ్జన్, శాస్త్రవిజ్ఞానం, క్రీడల మంద్రి క్రిస్టిడంకన్, మౌలికవనరుల మంత్రి అమర్‌జీత సోహిలు కూడా భారతీయ సంతతికి చెందినవారే. భారత్ పర్యటనలో వీరు కూడా జస్టిన్‌వెంట వస్తున్నారు. ఇక రక్షణరంగ పరస్పరసహకారంపై ఇప్పటికే రెండుదేశాల జాతీయభద్రతా సలహాదారులు ఒక క్షేత్రస్థాయి ప్రణాళికను సిద్ధం చేశారు. కెనడాలో సిక్కు హింసాత్మకవాదంపై కూడా ఈ చర్చల్లో ప్రస్తావనకు వస్తున్నది. మధ్యలో ముంబై నగరాన్ని సందర్శించి టాప్ బిజినెస్ నేతలతో చర్చలు జరుపుతారు. అలాగే బాలివుడ్‌లోని పలువురు అగ్రశ్రేణి వ్యక్తులనుసైతం కలుసుకుని కెనడాలో అవకాశాలపై చర్చలు జరుపుతారు.

17 రాష్ట్రాల్లో తగ్గుతున్న లింగనిష్పత్తి

ప్రతి వెయ్యిమంది బాలురకు 946 మందే బాలికలు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: శిశుజననాల్లో లింగనిష్పత్తి భారీగా తగ్గుతోంది. 21 పెద్ద రాష్ట్రాల్లో లింగ నిష్పతి సగటు సక్రమంగా లేదని సర్వేలో తేలింది. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో 53 పాయింట్లు దిగజారింది. ఆ తర్వాత బిజెపి పాలిత మరో రాష్ట్రం హర్యానా, రాజస్థాన్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, కర్నాటకల్లో సైతం లింగనిష్పతి ఆశించిన స్థాయిలో లేదు. జననాల్లో సగటు నిష్పతి మొత్తం 21 పెద్ద రాష్ట్రాల్లో 17 రాష్ట్రాల్లో భారీగా తగ్గిందని అంచనా. నీతి ఆయోగ్ వెల్లడించిన సర్వే నివేదికలు చూస్తే ఎక్కువ మంది బాలిక అని తెలియగానే అబార్షన్ చేయించుకునేందుకే ఆసక్తి చూపిస్తున్నట్లు కనిపిస్తోంది. మొత్తం 17 రాష్ట్రాల్లో మరో పది పాయింట్లు దిగజారింది. గుజరాత్‌లో లింగ నిష్పత్తి ప్రతి వెయ్యిమందికి 907 మందినుంచి 854 మందికి పడిపోయింది. 2012-14 బేస్ ఇయర్‌లో గణాంకాలప్రకారం 2013-14లో సైతం ఇదే సూచీని తెలియజేస్తోంది. గుజరాత్ తర్వాత హర్యానా సైతం ఇదేవిధంగా ఉంది. హర్యానాలో 35 పాయింట్లు, రాజస్థాన్‌లో 32 పాయింట్లు, ఉత్తరాఖండ్‌లో 27 పాయింట్లు, మహారాష్ట్రలో 18 పాయింట్లు, హిమాచల్‌ప్రదేశ్‌లో 14 పాయింట్లుఛత్తీస్‌ఘర్‌లో 12 పాయింట్లు, కర్నాటకలో 11 పాయింట్లు తగ్గినట్లు నీతిఆయోగ్ గుర్తించింది. నీతిఆయోగ్ ఇటీవలే ఆరోగ్యరాష్ట్రాలు ప్రగతిభారత్ అన్న నివేదికలోనే లింగనిష్పత్తి తగ్గుతుండటాన్ని హెచ్చరించింది. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే ముందస్తు గర్భనిర్ధారణ పరీక్షలపై నిషేధం విధించాయి. 1994లోవచ్చిన పిసిపిఎన్‌డిటి చట్టాన్ని కఠినంగా అమలుచేయాలని నిర్ణయించాయి. బాలిక విలువలను తెలియజేస్తూ బాలిక అనినిర్ధారణ అయితే అబార్షన్ చేయించుకునే విష సంస్కృతినుంచి బైటపడేయాలని నీతి ఆయోగ్ వెల్లడించింది. పంజాబ్‌లో అయితే ప్రతి 1000మంది పురుషులకు 1019 మంది బాలికలు ఉంటే ఉత్తరప్రదేశ్‌లో ప్రతి వెయ్యిమంది బాలురకు 1010 మంది, బీహార్‌లో అయితే ప్రతి వెయ్యిమంది బాలురకు 1009 మంది బాలికల నిష్పత్తి జననాలు జరుగుతున్నట్లు అంచనా వేసింది. లింగనిష్పత్తి సర్వేను చూస్తేనే భారత్‌లో ఎంతమంది అబార్షన్‌లకు సిద్ధపడుతున్నదీ తెలుస్తోంది. ఈ హేయకరమైన విధానంనుంచి బైటపడేందుకు బాలికజననాలపై అవగాహనపెంచి ప్రభుత్వ ప్రోత్సాహకాలను సైతం సద్వినియోగం చేసుకోవాలని నీతిఆయోగ్ సూచించింది.

గిట్టుబాటుధరల పేరిట రూ.2కోట్లు స్వాహా

యుపిలో సహకార సమాఖ్య అధికారుల బాగోతం

బరేలి,ఫిబ్రవరి 17: రైతులకు గిట్టుబాటుధరలు కల్పించి వారి ఉత్పత్తులకు మద్దతుధరలివ్వాల్సిన ప్రభుత్వ అధికారులే రికార్డులు తారుమారుచేసి రెండుకోట్ల రూపాయలు స్వాహాచేసేందుకు చేసిన ప్రయత్నం కొందరు నిజాయితీ అధికారుల పరిశీలనతో బట్టబయలయింది. ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో కొందరు సిబ్బంది ఏజెంట్ల సాయంతో టన్నులకొద్దీ మినపపప్పును, ఇతర పప్పుదినుసులను స్థానికమండినుంచి కనీస మద్దతు ధరకంటే తక్కువధరకు కొనుగోలుచేసారు. వెనువెంటనే రికార్డులు తారుమారుచేసి వాటిని అధిక ధరలకు కొనుగోలుచేసినట్లు చూపించారు. ఈ వ్యత్యాసం సుమారు రెండుకోట్లరూపాయలవరకూ ఉండటంతో ఛీఫ్ డెవలప్‌మెంట్ అధికారి చెల్లింపు మొత్తం విడుదలకుముందు డాక్యుమెంట్లు పరిశీలించడంతో భాగోతం బైటపడింది. ఉత్తరప్రదేశ్ సహకార సమాఖ్యకు చెందిన నలుగురు అధికారులు, ఇద్దరు దళారీలపై కూడా కేసులు నమోదు చేసింది. రికార్డులు తారుమారుచేయడంద్వారా నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు వీరిపై అభియోగాలు మోపింది. అయితే రైతులు ప్రమేయం మాత్రం లేదని వెల్లడి అయింది. స్థానిక సహకార సమాఖ్యజిల్లా మేనేజర్‌ను సస్పెండ్‌చేసి ఈ అవకతవకల్లో బాధ్యులైన అందరిపైనా చర్యలు తీసుకుంటున్నట్లు సిడిఓ సత్యేంద్రసింగ్ వెల్లడించారు.కనీస మద్దతుధరలకు అనుగుణంగా సమాఖ్య రైతులనుంచి పప్పుదినుసులు కొనుగోలుచేయాల్సి ఉంది. రైతులవద్దనే పంటకొనుగోలుకు బదులుగా సమాఖ్యసిబ్బంది స్థానిక మండికి వెళ్లి మధ్యదళారులసాయంతో 12వేల క్వింటాళ్ల మినపపప్పుఉ రూ.3600 క్వింటాలుధరతో కొనుగోలుచేసారు. అయితే కనీసమద్దతుధర క్వింటాలుకు రూ.5400గా ప్రభుత్వంప్రకటించింది. ఆ తర్వాత 527 మంది బోగస్ రైతులను రికార్డుల్లోనికి చొప్పించారు. బిల్లును ఆమోదంకోసం పంపించారు. అంతేకాకుండా బ్యాంకు ఖాతాల నెంబర్లను సైతం జాబితా చేసారు. ఫోర్జరీ సంతకాలుచేసి తనిఖీకోసం ఫైలును పంపించారు. క్వింటాలుకు రూ.1800 మొత్తం తేడాను వారే స్వాహాచేయాలని నిర్ణయించారు. ఈ మొత్తం సుమారు రెండుకోట్లకుపైబడి ఉంటుందని అంచనా. రైతుల్లో ఉన్న అవగాహన లేమిని అధికారులు సాకుగా తీసుకుని చౌకధరలకే వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలుచేసి ఆపై వారికి గిట్టుబాటుధర కల్పించకుండా వారే స్వాహాచేస్తున్నట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు.



యుపిఎ హయాంలోనే నీరవ్‌కుంభకోణం

కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: యుపిఎ హయాంలోనే నీరవ్‌మోడీ భారీ కుంభకోణం జరిగిందని బిజెపి ప్రత్యారోపణలకు దిగింది. గీతాంజలి జ్యూయెల్స్ కార్యక్రమంలో రాహుల్‌గాంధీ ఎందుకు వెళ్లారని కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌ప్రశ్నించారు. కాంగ్రెస్ నీరవ్‌మోడీ ఉదంతంపై అవాస్తవాలు ప్రచారం చేస్తోందని,ఈకుంభకోణం 2017లోనే వచ్చిందన్న కాంగ్రెస్ విమర్శలు అర్ధరహితమని కేంద్ర మంత్రి వెల్లడించారు. మోడీప్రభుత్వంలో ఈకుంభకోనం జరిగిందనడంలో వాస్తవంలేదన్నారు. నీరవ్‌మోడీ దేశాన్ని వీడివెళ్లిపోవచ్చని, అయితే ప్రభుత్వం మాత్రం ఆయనపై తీవ్ర చర్యలు తీసుకుంటుందని ఆమె స్పష్టంచేసారు. కుంభకోణాలకు పాల్పడేవారిని తామెప్పుడూ రక్షించలేదని వారిని పట్టుకునేందుకే బిజెపి ప్రభుత్వం ప్రయత్నించిందని సీతారామన్ వెల్లడించారు. ఈ కుంభకోణంపై కాంగ్రెస్ అవాస్తవాలు ప్రచారంచేస్తోందన్నారు. నీరవ్‌మోడీ ఆధ్వర్యంలో జరిగిన జ్యూయెలరీప్రమోషన్ కార్యక్రమానికి రాహుల్ గాంధీ ఎందుకువెళ్లారని ఆరోపించారు. గీతాంజలి జెమ్స్‌కు 2013లో ఆర్థికపునర్వ్యవస్థీకరణ చేయడాన్ని అలాహాబాద్ బ్యాంక్ డైరెక్టర్‌ప్రశ్నించిన వైనాన్ని ఆమె గుర్తుచేసారు. ఇది యుపిఎ హయంలో జరిగింది కాదా అని ఆమె పేర్కొన్నారు. అప్పటి బ్యాంకు డైరెక్టర్‌ను రాజీనామా చేయమన్నారని, ఆయన అసమ్మతిని సైతం రికార్డుచేయలేదని అంటే పరిగణనలోనికి తీసుకోలేదని నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్ర దర్యాప్తుసంస్థలు ఈ బ్యాంకుకుంభకోణం కేసులో తమతమ దాడులు, సోదాలు ఉధృతం చేసారు. మొత్తంగాచూస్తే 143 ఎల్ఒయులు జారీ చేసారని, చోక్సీ గీతాంజలిజెమ్స్, నక్షత్రా గిలి సంస్థలకు 4886 కోట్ల విలువైన ఎల్ఒయులు జారీచేసినట్లు తేలింది. అంతకుముందే సిబిఐ వేరువేరుగా 280 కోట్లు కేసుకు సంబంధించి మరోకేసు నమోదుచేసింది. ఇపుడు ఈఎల్ఒ యుల జారీ మొత్తంగా చూస్తే నీరవ్‌మోడీ, చోక్సీ కంపెనీలకు 6498 కోట్లు జారీచేసినట్లు తేలింది. రాజకీయంగా పెనుదుమారం సృష్టించడంతో కాంగ్రెస్, బిజెపిలు ఒకరిపై ఒకరు బురదచల్లు కోవడం ప్రారంభించాయి.

కొత్త పంటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సా హం అందించడానికి సిద్ధపడడం చెప్పుకోదగ్గ విశేషం. తమలపాకను సాగు చేస్తే ఎకరానికి రూ.50వేలు బ్యాంకు రుణం ఇస్తామని, ద్రాక్షతోట వేస్తే 85వేలు రుణంగా అందిస్తామని రాష్ట్ర ఉద్యానశాఖ చెబుతోంది. ఈ మేరకు ఈ ఏడాది పంట రుణాల పరిమితి ఖరారై నట్టు వెల్లడించింది. ప్రస్తుతం అతితక్కువ విస్తీర్ణంలో సాగవుతున్న తోటలకే బ్యాంకు రుణం అందించాలని నిర్ణయించారు.



ధారణ పంటలను సాగు చేసి నష్టపోతున్న రైతులను కొత్త పంటలవైపు మళ్లించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నించడం రైతులకు కొంత వరకైనా మేలు చేస్తుంది. వరి, చెరకు, పత్తి పంట లు సాగు చేసి అధిక దిగుబడులు సాధించినా కొను గోలు సరిగ్గా లేక దళారీ కమిషన్ల ప్రభావంతో మా ర్కెట్‌లో గిట్టుబాటు ధర లభించక పండిన పంట లనే ఎందుకూ కొరగానివిగా విడిచిపెట్టే తెగింపుతో దిక్కుతోచని రైతాంగానికి రాష్ట్ర ఉద్యా నవనశాఖ కూరగాయలు, పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సా హం అందించడానికి సిద్ధపడడం చెప్పు కోదగ్గ విశేషం. తమలపాకను సాగు చేస్తే ఎకరానికి రూ.50వేలు బ్యాంకు రుణం ఇస్తామని, ద్రాక్షతోట వేస్తే 85వేలు రుణంగా అందిస్తామని రాష్ట్ర ఉద్యా నశాఖ చెబుతోంది. ఈ మేరకు ఈ ఏడాది పంట రుణాల పరిమితి ఖరారై నట్టు వెల్లడించింది. ప్రస్తుతం అతితక్కువ విస్తీర్ణంలో సాగవుతున్న తోటలకే బ్యాంకు రుణం అందించాలని నిర్ణయించారు. ఈ తోటల విస్తీర్ణాన్ని పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కూరగాయల రైతులకు విత్తనాలు రాయితీపై ఇస్తా రు. అలాగే బ్యాంకు రుణాలు సక్రమంగా అందేలా చూస్తారు. ఆలుగడ్డల సాగుకు ప్రస్తుతం ఎకరానికి రూ.34 వేలు ఇస్తున్నారు. ఈ పరిమితిని 40 వేల కు పెంచనున్నారు. వంగ, బెండ, వంటి సాధారణ కూరగాయల సాగుకు రుణ సాయం అధికం చేస్తా రు. గత ఏడాది వంగతోట సాగుకు ఎకరానికి రూ. 20 వేలు రుణం ఇవ్వగా ఈ ఏడాది 25వేలు అం దిస్తారు. రాష్ట్రంలో ప్రస్తుతం 20 లక్షల ఎకరా ల్లో పండ్ల తోటలున్నాయి. మామిడికి ప్రస్తుతం ఎకరా నికి రూ.22వేలు రుణంగా అందుతుండగా, ఈ ఏ డాదినుంచి రూ.30వేలు ఇవ్వాలని నిర్ణయించారు. పూలకు డిమాండ్ బాగా ఉన్నందున పక్క రాష్ట్రాల నుంచి పూలను తెప్పించుకోవాల్సి వస్తోం ది. దసరా వంటి పర్వది నాల్లో మల్లె గులాబీ వంటి పూల ను కర్ణాటక, ఆంధ్రల నుంచి తెప్పించు కుంటు న్నారు. ఈ పూల సాగును పెంచడానికి హారి త పందిళ్ల రైతులకు ప్రోత్సా హం ఇస్తున్నా అనుకు న్నంత పూలసా గుపెరగడం లేదు. అందుకని బం తిపూల తోటలు పెంచే రైతులకు ఎకరానికి 22వేల నుంచి 30వేల వరకు రుణపరిమితి పెం చాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాల మేరకు రైతులకు తగి నంత ఆర్థిక సహాయం లభిస్తే ఒక వైపు కూరగా యలసాగు, మరోవైపు పూతోటల పెంపకం విస్తరిం చడమేకాక రైతుకు చక్కని ప్రత్యామ్నాయం లభి స్తుందని ఆశిస్తున్నారు. అన్నపూర్ణగా, ధాన్యాగా రంగా ప్రసిద్ధి చెందిన తెలుగు రాష్ట్రాల్లో వరిసాగు రానురాను వ్యయ ప్రయాసలే తప్ప ఫలితాలను అందివ్వడం లేదు. ప్రకృతిలో కూడా అనేక మార్పు లు వచ్చాయి. వర్షా భావ కాలాలు ఎక్కువై నెల మూడు వానలు కురిసే రోజులు పోయాయి. ఈ దుర్భర పరిస్థి తుల్లో వరి గోధుమ సాగుకు బదులు వేరే పంట లను సాగు చేయడానికి అన్నదాతలు ప్రయత్నించక తప్పదు. ముఖ్యంగా వరి, గోధుమ సాగుకు పుష్క లంగా నీరుంటేనే సాగుకు అనుకూ లమవుతుంది. కావల సిన నీటిసరఫరా ఏమాత్రం లోటయి నా ఈ రెండు పంటలు చేతికి దక్కవు. ఈ నేపథ్యంలో జొన్న సాగు చేపట్టడం అవసరమని వ్యవసాయరంగ నిపు ణులు, శాస్త్రవేత్తలు సూచిస్తు న్నారు. వరికన్నా జొన్న పంట ఆరోగ్యప్రదాయి నియే కాకుండా తక్కువ నీటితో సాగు చేయవచ్చని సూచిస్తున్నారు. దీనివల్ల కొన్ని లక్షల గ్యాలన్ల నీరు పొదుపు అవుతుందని సూచిస్తున్నారు. వరి పంట పండించాలంటే కిలోకు మూడువేల లీటర్ల నీరు అవసరం కాగా, ఈ నీరం తా ఒక గ్రామానికి 2.5 ఎకరాలు (ఒక హెక్టారు) వరి పంటకే సరిపోతుంది. ఈ నేపథ్యంలో ప్రభు త్వ అధికారులతో సహా ప్రతి ఒక్కరూ జొన్నసాగు కన్నా వరిధాన్యం సాగుకు ఎక్కువనీరు వ్యయమవతుందని అంగీకరి స్తున్నా రు. అంతే కాకుండా చీడపీడలు జొన్నసాగుకు అం టవు. క్రిమిసంహారక మందులు వాడవలసిన అవస రం ఉండదు. ఇంకా వరి కన్నా జొన్న పంట నుంచి పశువుల దాణా గడ్డివిశే షంగా లభిస్తుంది. తెలం గాణ, రాయలసీమ ,ఆంధ్రాకోస్తా,ప్రాంతాలు జొన్న సాగుకు ఎంతో అనుకూలమైనవి. ఈ ప్రాం తాలలో వ్యవసాయం వర్షాధారం లేదా భూగర్భ జలాలే ఆధారంగా సాగవుతుంటాయి. జొన్నలో పోషక విలువలు ఎక్కువగానే ఉంటున్నాయి. అయినప్ప టికీ 24జొన్న పంట రకాలు ఎవరికీ ఆన దంలేదు. ప్రభుత్వం భారీ సాగునీటి ప్రాజెక్టులకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తోంది. కానీ ఏడాదికేడాది వరిసాగుకు నీరు సరఫరా చేయడం వ్యయప్ర యాసలే మిగులు తున్నాయి. అంతేకాక భారీస బ్సిడీ, ఉచిత విద్యుత్ వ్యవసాయదారులకు అందిం చవలసి వస్తోంది. జొన్న పంటకు కనీస మద్దతు ధర కూడా కల్పించడం లేదు. అంటే జొన్న రైతు లకు రాయితీలు ఇవ్వడం లేదు. వరితో సమానమైన పంటగా జొన్న ను గుర్తించడంలేదు. వినియోగ దారులు బియ్యంకావాలనే డిమాండ్ చేస్తుంటా రు. అనారోగ్యకరమైన బియ్యానికి కిలోకు రూ. 40/- నుండి రూ50/- వరకు ధర ఉన్నా కొను గోలు చేస్తుంటారు. రూ.40/-కు కిలో జొన్నలు, రాగులు, సజ్జలు లభిస్తున్నా అంతగా కొనుగోలు చేసేవారు లేరు. కొర్ర బియ్యమైతే కిలో రూ.80/- ధర పలుకు తుంది. అయిన ఇది ఎక్కువగా సాగు చేయడం లేదు. రాగి పిండి, జొన్న పిండి కిలో రూ. 60/-ధర పలుకుతుంది. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో సన్నబియ్యాన్ని సరఫరా చే స్తుంది. విద్యార్థులకు ఆరోగ్యాన్ని బాగా అంది చేవి జొన్నలే అయినా మెనూలో జొన్నలకు చోటు దక్కడం లేదు. ప్రజాపంపిణీ వ్యవస్థలోను వరి, గోధుమ బియ్యాలను మాత్రమే పంపిణీ చేస్తుం టారు. జొన్నలు ఇవ్వరు. కొత్తగా అమలు లోకి వచ్చి న జాతీయ ఆహార భద్రత చట్టం జొన్నల సంగ తైనా ప్రస్తావించడం లేదు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం కాక మునుపు కొన్ని జిల్లాలు కేవలం జొన్న పంటను పండించేవి. నాగార్జునసాగర్ నుంచి నీటి సరఫరా ఎప్పుడైతే ప్రారంభమయిందో అప్పటి నుంచి ప్రభుత్వాలు వరి సాగునే ప్రోత్సహిం చాయి.

–వార్త రీసెర్చ్ డెస్క్

శివారుల్లో నీటి కష్టాలు

సాహెబ్‌నగర్ రిజర్వాయర్ పైపులైన్ మరమ్మతులు

రెండు, మూడు రోజులకోసారి నీరు సరఫరా, వాటర్‌ప్లాంట్లనుంచి స్థానికులు కొనుగోలు



హైదరాబాద్,ఫిబ్రవరి 17 ప్రభాత వార్త మహానగరంలో అప్పుడే నీటి కష్టా లు షూరువైయ్యారు. దీనికి తోడు ఎండాకాలం ప్రారంభ కావడంతో శివారు ప్రాంతాల ప్రజలకు నీటి కష్టాలు మొద లైయ్యా యి. సాహెబ్‌నగర్ రిజర్వాయర్ పనుల మరమ్మత్తు పనులు చేస్తుండటంతో నీరు సరఫరాలో అంత రాయం ఏర్పడిందని అధికారులు పేర్కొంటు న్నారు. దీంతో ప్రజలు వాటర్‌ప్లాంట్ల నుంచి బాటిళ్లను కొనుగోలు చేస్తున్నారు. వచ్చిన అవకాశం వదలకుండా నీటి వా ్యపారులు రూ.20 ఉండే డబ్బా ఏకంగా రూ.28లకు పెంచారు. దీంతో ఏప్రిల్, మే నెలలో పరిస్థితి ఊహిస్తే ఇబ్బందే అని చెప్పొచ్చు. నగర జనాభా పెరుగుతూ పోతుంది. శివారున కొత్త కాలనీలు పెరుగుతున్నాయి. అయితే నగరంతో పాటు శివారున ఉన్న కాలనీలకు నీటి సరఫరా చేయాల్సి న బాధ్యత జలమండలిపై ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో నీటి సరఫరా చేసే క్రమంలో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధానంగా నగర శివారు ప్రాంతాలలో సమస్యలు అన్ని ఇన్నీ కావు. నగరవాసులు నీటి కష్టాలు ఎప్పుడు తీరుతాయో తెలియదు. ఈ సారి ఎండలు ముందే మొదలయ్యాయి. గత యేడాది భారీగా వర్షాలు కురిసినప్పటికీ నీటి కష్టాలు తప్పేలా లేదు. ఫిబ్రవరి నుంచే ఎండలు మండుతుండడంతో మంచినీటి కోసం ప్రతినిత్యం యుద్ధం చేయాల్సి న పరిస్థితులనేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పేరున్న కాలనీలకు, రాజకీయ నాయకులు, పలుకుబడి ఉన్నకాలనీలకు మినహాయించి ఏ ప్రాంతాలలో కూడా నీటి సరఫరా సక్రమంగా సరఫరా చేయడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. మురికివాడలు ఉన్న బస్తీలకు, శివారు ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. బస్తీల ప్రజలు నీటిని సరఫరా చేయాలంటూ బతిమిలాడిన ప్రయోజనం కనిపించడం లేదు. గతంతో పోలిస్తే నీటి సరఫరా మెరుగుపడినప్పటికీ నివాసాలు పెరగడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా శివారు ప్రాంతాలలో నీటి సరఫరా పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. రెండు, మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుంది. అయితే సరఫరా జరిగే క్రమంలో కూడా లో ప్రెజర్‌తో సరఫరా జరుగుతుందని, దీని కారణంగా గంటల తరబడి నీటి కోసం సమయం కేటాయించాల్సి పరిస్థితులు ఏర్పాడ్డాయని ప్రజలు అంటున్నారు. ఈ విషయంలో ఆయా సర్కిల్ కార్యాలయాల్లో ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిస్థితి ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డయల్ యువర్ ఎండి, మీట్ యువర్ ఎండి కార్యాక్రమాల్లో సైతం వీటికి సంబంధించిన ఫిర్యాదుల వెల్లువెత్తుతున్నాయి. ఆయన ప్రయోజనం లేదని, ఎండి ఆదేశించినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందులు, లో ప్రెజర్, భూగర్భజలాల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో పలు ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఈ ట్యాంకర్లు కూడా ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక జలమండలి నుంచి వస్తున్న ట్యాంకర్లు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు వెల్లు వెత్తు తున్నాయి. వీటిపై పర్యవేక్షణ లోపం కార ణంగా నీటి సరఫరా లేకపోవడంతో బయట నుంచి కొను గోలు చేయాల్సి న పరిస్థితులు ఉన్నాయని వారు అంటున్నారు. అయితే గత యేడాదితో పోలిస్తే నీటి డిమాండ్ ఈసారి భారీగా ఉండే అవకాశం కనిపిసుతంది. నగర వాసులకు మంచినీరు కీలకం. 450 ఎంజిడిల నీరు అవసరం ఉండగా ప్రస్తుతం 340 ఎంజిడిల నీటికి మించి సరఫరా కావడం లేదు. సుమారు 110ఎంజిడి నీటి కొరత వేది స్తుంది. అయితే ఈ కోతను అధిగమిస్తామంటూ అధికారులు ప్రకటిస్తున్నారు. కాగా శివారు ప్రాంతాలలో రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరిగినప్పటికీ అదీ కూడా లోప్రెజర్‌తో సరఫరా జరుగుతుందంటున్నారు. ము ఖ్యంగా నీటి సరఫరా జరిగే గంట సమయంలో పట్టుమని పది బిందెల నీరు సరఫరా కావడం లేదు. ఏదీఏమైనా అధికారులు లో ప్రెజర్ విష యంలో శ్రద్ద చూపించాలని తమకు నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రత్యేక హోదాపై ప్రజలను మోసగిస్తున్న రాజకీయపార్టీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ప్రత్యే ్యక హోదాపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను మోసం టిడిపి, బిజెపి, వైఎస్ఆర్‌సి, కాంగ్రెస్, జనసేన పార్టీలపై ఎపి రాష్ట్ర ప్రజలు తిరగబడాలని 'దళిత బహుజన పార్టీ' జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. రాష్ట్ర విభజన హామీలు, విభజన చట్టంలోని అంశాలను సా ధించడంలో అన్ని రాజకీయ పార్టీలు విఫలం చెందాయన్నారు. బిజెపి ఎన్‌డిఎ భాగస్వామ్యంగా ఉన్న టిడిపి ప్రజలను మోసగించిందన్నారు. ప్రతి పక్షపార్టీ వైఎస్ఆర్‌సిపి కూడా బిజెపితో రాజకీయ సంబంధాలు కొనసాగిస్తూ అవకాశవాద రాజ కీ యాలకు జగన్‌మోహన్‌రెడ్డి పాల్పడు తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రజలనే ద్రోహం చేసిందన్నారు. జనసేనపేరుతో చంద్ర బాబుతో చేతులు కలిపి నాటక రాజకీయ డ్రామాలకు పాల్పడుతూ టిడిపి ప్రభుత్వానికి పాల రుతనం పవన్‌కల్యాన్ చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదాపై నగరంలో నిర్వహించిన జెఎఫ్‌సి సమావేశం (రౌండ్‌టేబుల్) పేరుతో సరికొత్త రాజకీ యాలకు, సమీప ఎన్నికల రాజికీయ డ్రామాలకు తెరలేపాలన్నారు. ఈ అగ్రకుల పార్టీల స్వార్థ నాయకత్వాన్ని నిలుపుకోవడం కోసం ఆంధ్రరాష్ట్ర ప్రజలను దగా చేశారన్నారు. దేశ రాజకీయ చరిత్రలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను మోసం చేసిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం అత్యంత సిగ్గుచేటన్నారు. ఇలాంటి పరిస్థితిల్లో ప్రత్యామ్నయ రాజకీయ నాయకత్వాన్ని ఆహ్వానించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ పోరు జరపడానికి 'దళితబహుజనపార్టీ' సిద్దంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసర రాంచందర్‌రావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వడ్డీ శ్రీనివాస్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెరుగుతున్న జన్యుపరమైన వ్యాధులు!

ఏటా 10 వేల మంది చిన్నారులు తలసేమియాతో జననం



హైదరాబాద్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త మేనరిక వివా హాలు, దగ్గరి బంధువులతో వివాహాలతో జన్యు పరమైన వ్యాధుల ముప్పు ఉందని కొన్ని సర్వేలు తెల్పుతున్నాయి. తెలంగాణలోని కొన్ని గిరిజిన తెగల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉన్నట్లు ఇటీవల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ అండ్ హాస్పిటల్ ఫర్ జెనెటిక్ డిసీజెస్ సంస్థ సర్వేలో తేలింది. వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని షెడ్యూల్ గిరిజిన కు టుంబాలపై పరిశోధనలు చేయగా ఈ విషయం తేలినట్లు తెలుస్తోంది. ఇందులో జన్యుకారక వ్యా ధుల ముప్పు ఉన్నట్లు ప్రాథమికంగా తేలింది. ఒకే గ్రామంలో 70 కుటుంబాల్లో మహిళలు, పురుషులకు పరీక్షలు చేయగా 5 శాంతం మందిలో తలసీమియా, సికెల్‌సెల్ అనీమియా కారక జన్యు వులున్నట్లు వైద్యనిపుణులు గుర్తించారు. ఆ తెగల్లోని మహిళలు, పురుషులను పెళ్లికి ముందు పరీక్షలతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో మార్పుదిశగా ప్రయత్నాలు మొదలు పెట్టాలని నిపుణుల బృందం పేర్కొన్నారు.

తలసీమియా వ్యాధి ఎక్కువ శాతం మేనరికం, దగ్గరి బంధువులను పెళ్లిళ్ల చేసుకోవడం వల్ల వచ్చే ప్రమాదం ఉంది. పూర్తిగా రక్త సంబంధిత వ్యాధిగా దినిని గుర్తిస్తారు.

సాధారణంగా ఆరోగ్యవంతమైన వ్యక్తిలో 11-16 శాతం వరకు హిమోగ్లోబిన్ ఉంటుంది. అదే తలసీమియా రోగుల్లో శరీరానికి కావాల్సి నంత హిమోగ్లోబిన్ ఉత్పత్తి జరుగదు. ఫలితంగా బాధితులకు తరచూ రక్తమార్పిడి చేయాలి. రక్తహీనత, నీరసం, బరువు తగ్గడం, కామెర్లు, కాలేయం, ప్లీహం వ్యాకోచిస్తాయి. తలసీమియా సంబంధిత జన్యువులు రెండు క్రోమోజోముల్లో ఉండటం వల్ల అధిక రక్తహీనతకు దారితీస్తుందని వైద్యులు తెలుపుతున్నారు. అదే జన్యువు ఒక క్రోమోజోములో రక్తహీనత తక్కువగా ఉంటే సాధారణ జీవితాన్ని గడపగలరని వైద్యులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా సుమారు ఏటా పదివేల మంది చిన్నారులు తలసీమియాతో జని మ్తస్తున్నట్లు సమాచారం. ఉత్తరభారతంలోని కొన్ని తెగల్లో ఈవ్యాధి తీవ్రత అధికంగా ఉన్నట్లు అధ్య యనాలు చెబుతున్నాయి. తెలంగాణలోని కొన్ని గిరిజన తెగల్లో ఈ వ్యాధి కారక జన్యువులు కని పిస్తుండటం ఆందోళన కలిగించే విషయం. పెళ్లికి ముందు జన్యుపరీక్షలు చేయించుకుంటే వ్యాధి ముప్పును తప్పించుకునే అవకాశా లుంటా యని డాక్టర్లు సూచిస్తునా ్నరు. ముందు జాగ్రత చర్యల్లో భాగంగా గిరిజన తెగలు నివసించే ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

వేసవిలో వన్యప్రాణులకు నీటి ఎద్దడి లేకుండా చర్యలపై కసరత్తు

టైగరు రిజర్వులు, రక్షిత అడవులు, అభయారణ్యాల్లో సర్వే

అడవుల్లో నీటి వనరులు లభ్యత, పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మరోసారి అడవుల్లోకి అటవీ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త తెలంగాణ వ్యాప్తంగా అడవుల్లో పులులు, వణ్య ప్రాణాలు జనగణన ఇటీవల పూర్తిచేసిన అటవీశాఖ మరోకసరత్తుకు సిద్ధమైంది. వేసవి సమీపిస్తున్న దశలో వణ్యప్రాణులకు అడవుల్లో నీటి వసతిపై శాఖ దృష్టి సారించింది. సహజంగా ఉన్న నీటి వనరులను కాలుష్యం నుంచి కాపాడుతూనే, అటవీ జంతువులకు వీలైనంత సమీపంలో తాగునీరు ఉండేలాచర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. అందులో భాగంగానే ఈనెల 24, 25ల్లో రెండు రోజుల పాటు అడవుల్లో నీటి వసతిపై అధ్యయనం చేయనున్నారు. అటవీ అధికారులు, సిబ్బందితో సహా ఇటీవల పులుల జనగణలో పాల్గొన్న వాలంటీర్లను కూడా ఇందులో భాగస్వామ్యం చేయనున్నారు. అమ్రాబాద్, కవ్వాల్‌టైగర్ రిజర్వులతో పాటు రక్షిత అడవులు, ఏటూరు నాగారం, కిన్నెరసాని, పోచారం అభయారణ్యాల్లో ఈ సర్వే జరుగుతుంది. వీటిలో ఎక్కడికక్కడే సహజ నీటి వనరులు ఉన్నాయి. అవి ఏ దశలో ఉన్నాయి, నీరు స్వచ్ఛతతో ఉందా, ఏ కారణాలవల్లనైనా కాలుష్యం అవుతుందా, సమీపంలో ఏవైనా మానవ ఆవాసాలు ఉన్నాయి, ఇటీవల జంతువులకు, మనుషులకు మద్య ఘర్షనలు ఏమైనా చోటు చేసుకున్నాయా, జంతువులు సంతరించే ప్రాంతానికి ఎంత దూరంలో నీటి వసతి ఉంది, ప్రత్యామ్యాయంగా కృత్రిమ నీటి వసతి ఎన్ని చోట్ల అవసరం అన్న విషయాలను ఈ రెడు రోజుల సర్వేలో నమోదు చేస్తారు. దీని ఆధారంగా వెంటనే చర్యలుచేపట్టి అడవుల్లో జంతువులకు నీటి వసతిపై కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి వల్ల, జంతువుల అడవి నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు.

ఆ సమాయాల్లో ప్రమాదాలకు గురికావటం, వేటగాళ్ల బారిన పడే అవకాశమున్నందున వీలైనంత వరకు అడవిలోనే నీటి వసతికి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ మంత్రి జోగు రామన్న తెలిపారు.

శాఖ సిబ్బందితో పాటు వాలంటర్లీను కూడా ఉపయోగించుకుని అన్ని అటవీ ప్రాంత బీట్ల వారీగా సర్వే చేస్తామని, అడవుల్లో ఉన్న జనావాసాల్లో నివసిస్తున్న వారి దగ్గరికి కూడా వెళ్లి వేసవిలో జంతువుల రక్షణ చర్యలు వివరించటంత పాటు, విపరీతంఅ వాడుతున్న ప్లాస్టిక్ వల్ల, అడవుల్లో పేరుకు పోతున్న వాటి వ్యర్థాలు, దాంతో నీరు, పర్యావరణం కలుషితమైన అటవీ జంతువులకు ముప్పు వాటిల్లుతున్న విధానాన్ని నివారించే దిశగా చర్యలు తీసుకుంటామని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ పి.కె.ఝా వెల్లడించారు. అటవీ చట్టం, వణ్యప్రాణి సంరక్షణ చట్టాలపై స్థానికులు, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించటం కూడా ఈ సర్వే ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి అని వణ్య ప్రాణి విభాగం ప్రత్యేక అధికారి ఎ.శంకరన్ తెలిపారు.

ఎంపిలు,ఎమ్మెల్యేలు ప్రాక్టీసు చేయకూడదు

అటార్నీజనరల్ సలహాకోరిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: న్యాయ వాదులుగా ప్రజా ప్రతినిధులు ప్రాక్టీసు చేయడాన్ని నిరసిస్తూ దాఖలైన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు అటార్నిజనరల్ సహకారాన్ని తీసుకుంటున్నది. ప్రధాన న్యాయ మూర్తి దీపక్‌మిశ్రా, జస్టిస్ ఎఎం ఖానివిల్కర్‌లతో కూడిన బెంచ్ ఈకేసు విచారణకు సంబంధించి అడ్వకేట్ జనరల్ కెకెవేణుగోపాల్ సహాయం తీసు కుంటున్నది. పార్లమెంటుఐభ్యులు, ఎమ్మెల్యేలు ఇతర చట్టసభలకు ఎన్నికైనప్రజాప్రతినిధులు న్యాయ వాదులుగాప్రాక్టీసుచేయడం అడ్వకేట్ల చట్టం, బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధమని ఢిల్లీ బిజెపి అధికారప్రతినిధి అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ కేసుదాఖలుచేసారు. ప్రజ ాప్రతిని న్యాయవాదిగాప్రాక్టీసు చేసేందుకు వీల ులేదని, వివిధకోర్టుల్లోప్రజాప్రతినిధులు న్యాయ ువాదులుగా ప్రాక్టీసు చేస్తున్నారని ఆయన వాదించారు. రాజ్యాంగంలోని 14వ అధికరణాన్ని ఉల్లంఘించినట్లే భావించాలని అన్నారు. ప్రభుత్వపరంగా వేతనం పొందుతూ కేసుల్లో కక్షిదారులనుంచి ఫీజులు తీసుకుంటూ రెండువైపులా ఆర్జిస్తున్నారని, ఇదొక వృత్తిపరమైన అనైతిక వ్యవహారమని తన అభ్యర్ధనలో కుమార్ వెల్లడించాడు. న్యాయవ్యవస్థపైనా, చట్టసభలపైనా తీవ్రప్రభావం చూపిస్తుందని, ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు న్యాయవాదులుగా క్రియా శీలకంగాపనిచేస్తున్నట్లు పిటిషనర్ ఆరోపించారు. అంతేకాకుండా పార్లమెంటు సభ్యులకు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పదవీచ్యుతిపై ఓటింగ్ హక్కులున్నాయని అందువల్ల వారు ప్రాక్టీసు చేయకూడదని అన్నారు.

ఈ పరిణామాలదృష్ట్యా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర చట ్టప్రతి నిధులను వివిధ న్యాయస్థానాల్లో న్యాయవాదులుగా అనుమ తించకూడదని దీనివల్ల మరిన్ని వివాదాలు తలెత్తే అవకాశం ఉందని న్యాయవాది వాదించారు. న్యాయమూర్తులు సైతం వారివైపు ఒత్తిడికి తలొగ్గే పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని అందువల్ల ఎంపిలు, ఎమ్మెల్యేలను న్యాయవాదులుగా ప్రాక్టీసుచేసేందుకు అనుమ తించకూడదని అన్నారు.

సిఎం కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంభీపూర్ రాజు



సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న రంగారెడ్డిజిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

జీడిమెట్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త తెలంగాణ జాతి పిత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం వేడుకలను పురస్కరించుకుని ప్రగతి భవన్‌లో రంగారెడ్డిజిల్లా ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శంభీ పూర్ రాజు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేశారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబి రంలో యువజన విభాగం నుండి సుమారు 150మందికి పైగా రక్తదానం చేశారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రగతిభవన్‌లో నేతల కోలాహలం నడుమ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎత్తున పార్టీ నేతలు, ఉద్యమకారులు, యువత ప్రగతిభవన్‌కు చేరుకుని కేసీఆర్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్నారు. ముఖ్యమం త్రి కేసీఆర్‌తో మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి, కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు వేడుకలలో పాల్గొన్నారు.

రానున్నది ఎకోఫ్రెండ్లీ వాహనాలే

పెట్రోల్ పంపుల తరహాలో విద్యుత్ చార్జింగ్ స్టేషన్లు

విద్యుత్ సంస్థలు ఏర్పాట్లకు సిద్ధం కావాలి

ఎస్ఆర్పిసి సమావేశంలో దేవులపల్లి ప్రభాకర్‌రావు పిలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్తదేశంలో విద్యుత్ వాహనాల పరిశ్రమ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, దీనికి తగిన విధంగా విద్యుత్ సంస్థలు సంస్థాగతంగా సంసిద్ధం కావాలని దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ సంస్థల సంఘం (ఎస్ఆర్‌పిసి) అధ్యక్షులు, తెలంగాణ ట్రాన్స్ కో,జెన్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. పాండిచ్చేరిలో రెండు రోజుల పాటు జరిగిన ఎస్ఆర్‌పిసి 33వ సదస్సులో భాగంగా శనివారం ప్రభాకర్‌రావు అధ్యక్షోపన్యాసం చేశారు. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యుత్ సంస్థల అధిపతులు వెలుబుచ్చిన అభిప్రాయాలు, సమస్యలు, అంశాలపై ప్రభాకర్‌రావు మాట్లాడారు. కాలుష్యాన్ని మరింత తగ్గించడానికి పర్యావరణహితమైన వాహనాల వాడకాన్ని ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో కూడా విద్యుత్ వాహనాల పరిశ్రమల బాగా అభివృద్ధి చెందుతున్నదని చెప్పారు. 2030 నాటికి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వ్యవస్థలో నూటికి నూరుశాతం, వ్యక్తిగత వాహనాల్లో 40శాతం విద్యుత్ వాహనాల వినియోగం ఉండాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. పెట్రోల్ పంపుల మాదిరిగానే వాహనాలకు విద్యుత్ చార్జింగ్ సదుపాయాలను వేగంగా, విరివిగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఆటోమోబైల్ పరిశ్రమల నుంచి విద్యుత్ సంస్థలకు ఉందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సంస్థలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. చార్జింగ్ స్టేషన్లకు అవసరమైన విద్యుత్‌ను అందించడానికి ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా రాష్ట్రాల విద్యుత్ రెగ్యులైటరీ కమిషన్లతో సంప్రదించి, విద్యుత్ వాహనాలకు చార్జింగ్ చేసే ఏజెన్సీలను ప్రత్యేక విద్యుత్ వినియోగదారులుగా గుర్తించాలని, వారికి ప్రత్యేక టారిఫ్ నిర్ణయించాలని చెప్పారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలు చాలినంత లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని కేంద్ర విద్యుత్ సంస్థ(సెంట్రల్ ఎలక్ట్రిక్ అథారిటీ)లకు తెలిపామన్నారు. సిఇఎ కూడా కోల్ కంపెనీలతో సంప్రదింపులు జరిపిందని, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో చాలినంత బొగ్గును నిల్వ చేయాలని కోరిందన్నారు. భవిష్యత్తులో బొగ్గు కొరత ఎదురు కాదని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రిడ్ ఆపరేషన్లను విఘాతం కలిగే విధంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని ప్రభాకర్‌రావు పిలుపునిచ్చారు. కీలకమైన విభాగాలు, పరికరాల నిర్వహణ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని, ఎప్పటికప్పుడు మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. విద్యుత్ రంగంలో సైబర్ భద్రతకు సంబంధించి, సిఇఎ కూడా అప్రమత్తంగా ఉందని, ఈ విషయంలో దేశంలోని విద్యుత్ సంస్థలకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు. గ్రిడ్ ఆపరేషన్‌లో క్రమశిక్షణ పాటించడంలో దక్షిణాది రాష్ట్రాలు చాలా మంచి ఫలితాలు సాధించాయని దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని ప్రభాకర్‌రావు వెల్లడించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన నేషనల్ పవర్ కమిటీ సమావేశంలో ఈ విషయంపై ప్రత్యేకంగా ప్రశంసలు లభించాయన్నారు. సెంట్రల్ ఎలక్ట్రిక్ రెగ్యులేటరీ కమిషన్, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ కూడా దక్షిణాది రాష్ట్రాలను ప్రశంసించాయని సిఎండి గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ దక్షిణాది విద్యుత్ సంస్థలు మరింత ప్రగతిశీల కార్యక్రమాలతో ముందంజ వేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతులకు 24గంటల విద్యుత్‌పై ఎస్ఆర్‌పిసి హర్షం

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయడంపై పాండిచ్చేరిలో రెండు రోజుల పాటు జరిగిన ఎస్ఆర్‌పిసి సమావేశం హర్షం వ్యక్తం చేసింది. సమావేశానికి అతిథ్యం ఇచ్చిన నైవేలీ లిగ్నేట్ కార్పొరేషన్ డైరెక్టర్ తుంగ పాండ్యన్ తన ప్రారంభ ఉపన్యాసంలో తెలంగాణలో వ్యవసాయానికి 24గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయం ప్రస్తావించారు. రైతులకు ఇది ఎంతగానో ఉపయోగకరమని అభినందించారు. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని కొనియాడారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, రైల్వే, కోల్ ఇండియా, పిజిసిఐఎల్ నుంచి వచ్చిన ప్రతినిధులు అభినందలు తెలిపారు. వలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా కోసం చేస్తున్న ఏర్పాట్లపై ఆరా తీయగా సిఎండి ప్రభాకర్‌రావు వివరాలను సమావేశంలో వెల్లడించారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ధేశించిన లక్ష్యానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆఉన్న 23లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వ్యయం గురించి ఆలోచించకుండా రైతుల ప్రయోజనాలే పరమావధిగా 24గంటల అరెంటు ఇస్తున్నామన్నారు.దీనికోసం 12వేల కోట్లతో అదనపు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు నిర్మించామని తెలిపారు. గరిష్టంగా 9622 మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ ఎలాంటి కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని, భవిష్యత్తులో ఎత్తిపోతల పథకాలకు మరో 11వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3200 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యం ఉందని, 2018-19 సంవత్సరంలో మరో 1800 మెగావాట్ల అదనంగా సమకూరుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 29వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ కేంద్రాలు నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఉత్తరాది నుంచి దక్షినాదికి విద్యుత్ ఇచ్చిపుచ్చుకోవడానికి వీలుగా తెలంగాణ రాష్ట్రం చూపిన చొరవతోనే ట్రాన్స్‌మీషన్ కారిడార్ల నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో ఎస్ఆర్‌పిసి మెంబర్ సెక్రటరీ ఎస్ఆర్ భట్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి విద్యుత్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు, ఎన్ఎల్‌సి, రైల్వే, కోల్ ఇండియా, పిజిసిఐఎల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో నం.1గా హైదరాబాద్

హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి



స్వచ్ఛ సర్వేక్షన్ -2018 అవగాహన సదస్సు ప్రారంభిస్తున్న హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : నగరంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వచ్ఛ సర్వేక్షన్ -2018లో పాల్గొని హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపాలని హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న విధంగానే హైదరాబాద్ నగరాన్ని స్వచ్ఛతలో అగ్ర స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. శనివారం స్వచ్ఛ సర్వేక్షన్ -2018లో భాగంగా ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నగర మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి స్వచ్ఛ సర్వేక్షన్ -2018 అవగాహన సదస్సు నిర్వహించారు. మనం మా రుదాం.. మన నగరాన్ని మారుద్దాం అనే నినాదంతో బహిరంగసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 30వేల మంది విద్యార్థులు, పొదుపు సంఘాల మహిళలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, కాలనీ నేతలకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి, రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, మల్కాజిగిరి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్వీఎస్ ప్రభాకర్, ఎంబిసి చైర్మన్ తాడూరి శ్రీనివాస్, గ్రేటర్ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎం.వి.రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ, రచ్చ రవి, ఆర్.పి.పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కలను నిజం చేస్తూ ప్రతి ఒక్కరు స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మనం స్వచ్ఛంగా ఉంటేనే హైదరాబాద్ స్వచ్ఛంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పిల్లలు సైతం తమ తల్లిదండ్రులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని కోరారు. రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా స్వచ్ఛత కోసం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మల్కాజిగిరి ఎంపి చామకూర మల్లారెడ్డి స్వచ్ఛ భారత్ ప్రారంభానికి ముందే హైదరాబాద్‌లో స్వచ్ఛ హైదరాబాద్ పేరుతో స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి కెసిఆర్‌కు దక్కిందన్నారు.

స్నేహితుడిగా నటించి నకిలీ పత్రాలతో రూ.21లక్షలుపైగా టోకరా



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ టి.స్వామి

శంకర్‌పల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : స్నేహితునిగా నటించి నకిలీ పత్రాలతో ఇల్లు కొనిస్తానని ఓ వ్యక్తి వద్ద రూ.21లక్షల20వేలు కాజేసిన సంఘటన శంకర్‌పల్లి పట్టణంలో జరిగింది. చేవెళ్ల ఏసీపీ టి.స్వామి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని సింగాపురం పరిధిలోని క్రిస్టల్ కాలనీలో మున్నూర్ జగదీశ్వర్ తమ తల్లిదండ్రులతో నివసిస్తున్నాడు. కాగా శేరిలింగంపల్లి మండలంలోని చందానగర్, గోపీనగర్ కాలనీకి చెందిన గడ్డమీది సాయిగౌడ్‌తో జగదీశ్వర్‌కు 6నెలల క్రితం స్నేహం ఏర్పడింది. సాయిగౌడ్ అక్క జగదీశ్వర్ ఇంటి ముందు మరో ఇంట్లో అద్దెకు ఉంటుంది. అక్క వద్దకు తరచూ వస్తూ ఉండడంతో వీరిద్దరి మధ్య స్నేహబంధం బాగా పెరిగింది. అయితే జగదీశ్వర్‌లకు చెందిన ప్లాటు 4నెలల క్రితం అమ్మగా వచ్చిన రూ.21లక్షలు ఇంట్లో దాచారు. కాగా ఈడబ్బుతో మరో స్థలం కాని, ఇల్లు కాని కొనాలని జగదీశ్వర్ కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఈవిషయం సాయిగౌడ్‌కు జగదీశ్వర్ తెలపడంతో చందానగర్‌లో ఓ ఇల్లు అమ్మకానికి ఉందని సాయిగౌడ్ తెల్పడంతో జగదీశ్వర్ తండ్రి విఠలయ్య ఇద్దరు కలిసి 3 నవంబరు 2015న కారులో చందానగర్‌కు వెళ్లి అక్కడ ఉన్న పాపిరెడ్డినగర్ కాలనీకి వెళ్లారు. మధ్యవర్తిగా సాంబయ్య అనే వ్యక్తిని సాయిగౌడ్ జగదీశ్‌కు పరిచయం చేశాడు. ఆ కాలనీలో నివసించే నాగలక్ష్మి ఇంటిని చూపించగా ఆ ఇంటిని రూ.23లక్షల50వేలకు కొనడానికి అంగీకరించి బయానాగా రూ.5వేలు నాగలక్ష్మికి ఇవ్వగా ఆ ఇంటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ జిరాక్స్ పేపర్లు జగదీశ్వర్‌కు ఇవ్వడం జరిగింది. శంకర్‌పల్లికి వచ్చి అగ్రిమెంట్ డీడ్ తయారు చేసి దానిపై సాంబయ్య సంతకం పెట్టడంతో ఇదేంటని జగదీశ్వర్ ప్రశ్నించగా సాంబయ్య ఈ ఇంటి కొనుగోలు కార్యక్రమాలన్ని అతనే చూస్తాడని జగదీశ్వర్‌ను సాయిగౌడ్ నమ్మించడంతో అతను మరో రూ.5లక్షలు సాయిగౌడ్‌కు ఇవ్వడం జరిగింది. 10రోజుల తర్వాత సాయిగౌడ్ జగదీశ్వర్ ఇంటికి వచ్చి ఇంటి యజమాని నాగలక్ష్మి కూతురు పెళ్లి ఉందని అందుకు మరో రూ.10లక్షలు ఇస్తే రూ.2లక్షల50వేలు తగ్గిస్తానని చెప్పడంతో జగదీశ్వర్ 10లక్షలు ఇవ్వడం జరిగింది. కాగా జగదీశ్వర్ వద్ద ఉన్న 6లక్షలు అల్మారీలో దాచుకున్నాడు. అయితే ఈవిషయం సాయిగౌడ్‌కు మాత్రమే తెలుసు ఎలాగైనా ఆ 6లక్షలు కూడా కాజేయాలన్న దురుద్దేశంతో సాయిగౌడ్ తన స్నేహితులైన ఆయాజ్, సునీల్, నాందేవ్‌లను ఒకసారి జగదీశ్వర్ ఇంటికి తీసుకువచ్చి పరిచయం చేశాడు. ఆ తర్వాత తన స్నేహితులను పురమాయించి ఆ ముగ్గురిని చంపి డబ్బులు తీసుకురావాలని సూచించాడాన్నారు. ఆ ముగ్గురు కలిసి జగదీశ్వర్ ఇంటికి వచ్చారని ఆ సమయంలో జగదీశ్వర్ తల్లి బట్టలు ఉతుకుతుందని చెప్పారు. ఆసమయంలోనే అదను చూసి 6లక్షల రూపాయాలను దొంగిలించి తలా 2లక్షలు పంచుకున్నారని తెలిపారు. గతంలో ఒకసారి జగదీశ్వర్‌ను పటాన్‌చెర్వుకు పిలిపించి చంపాలని పథకం కూడా వేశారని చెప్పారు. కాగా ఏదో పని ఉండడంతో జగదీశ్వర్ అక్కడికి వెళ్లలేదని చెప్పారు. జగదీశ్వర్ 2 ఫిబ్రవరి 2018న పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశాడని తెలిపారు. కాగా తమ సిబ్బంది సీసీ కెమెరాలు, సాక్షుల ద్వారా నిందితులను పట్టుకున్నారని తెలిపారు. సాయిగౌడ్ నుండి 5తులాల బంగారం ఒక జత వెండి పట్టగొలుసులు, 4సెల్‌ఫోన్లు, వెంటో కారు, సోని కెమెరా, 2రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌లు, ఫల్సర్ బైక్, ఎల్‌సిడీ టీవీ, హూవర్‌లు, ఆంప్లిఫయర్, రూ.51వేలు, అయాజ్ నుడి రూ.61వేలు, సెల్‌పోన్, సునీల్ నుండి ఆపిల్ పోన్, నాందేవ్ నుండి ఒక పల్సర్ బైక్, ఒక సెల్‌పోన్ రూ.2లక్షల నగదు, సాంబయ్య వద్ద ఒక సెల్ ఫోన్‌ను స్వాదీనం చేస్తుకున్నామని తెలిపారు. మొత్తం వసువులు, నగదు రూ.16లక్షలు రికవరీ అయ్యాయని, నేరస్థులను ఫిబ్రవరి 15న అరెస్టు చేశామని, 16న కోర్టులో హాజరుచేశామని చెప్పారు.

పిల్లలను రక్షించిన ఇండో-అమెరికన్ టీచర్



ఇండో అమెరికన్ టీచర్ శాంతి విశ్వనాథన్

వాషింగ్టన్, ఫిబ్రవరి17,ప్రభాతవార్తఫ్లోరిడా రాష్ట్రం లోని పార్క్‌లాండ్ సమీపంలో ఒక హైస్కూల్‌పై ఆ స్కూల్ మజీ విద్యార్థి విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 17మంది పిల్లలను చంపిన ఘటనలో ఇండో-అవెరికన్ టీచర్ సాహసం వెలుగులోకి వచ్చింది. భారత్‌కు చెందిన శాంతి విశ్వనాథన్ అక్కడి స్కూల్‌లో ఆల్జీబ్రా టీచర్‌గా పని చేస్తోంది. నికోలస్ క్రూజ్ బుల్లెట్ల దాడి ప్రారంభించగానే అలారంలు మోగాయి. పిల్లలను సురక్షత ప్రదేశానికి తీసుకువెళ్లే బదులు... వెంటనే ఆమె తరగతి గదులు మూసివేసి పిల్లలందరినీ ఒక మూలకు చేర్చింది. కిటికీ అద్దాలకు పేపర్లను అడ్డుపెట్టి గదిలో పిల్లలు లేరు అనిపించేందుకు ప్రయత్నం చేసింది. అదృష్టవశాత్తూ ఆ నరహంతకుడు అటువైపు రాలేదు. స్వాట్ టీం వచ్చి తలుపు తెరవమన్నా ఆమె నిరాకరించింది. మీరు పోలీసు టీం అయితే మీరే తలుపులు బద్దలు కొట్టుకొని లోపలి రండి తాను మాత్రం తలుపు తీయను అని తెగే సి చెప్పింది. చివరికి తాము పోలీసులమని ఆమెను తెలియజెప్పి కిటికీ అద్దాలను పగులకొట్టి పోలీసులు లోపలికి వెళ్ళాల్సి వచ్చింది. ఆమె సమయస్ఫూర్తికి విచక్షణకు పిల్లల తల్లిదండ్రులు అభినందించకుండా ఉండలేకపోయారు. పిల్లలను సురక్షితమైన గదిలోకి మార్చే ప్రయత్నంలో ఆ నరహంతకుడు పిల్లలను చూస్తే ఘోరం జరిగేదని.. తన తెలివితేటలతో పిల్లలందరినీ కాపాడిందని విద్యార్థులు తల్లి దండ్రులు ఆమెను అభినందించారు. పార్క్‌లాండ్ లోని మార్జోరీ స్టోన్‌మన్ డగ్లస్ హైస్కూల్ ప్రాంగణంలో నికోలస్ క్రూజ్ కొద్దిసేపు ఉన్మాదిలాగా కాల్పులు జరిపి 17 మందిని అక్కడిక్కడే చంపి కొద్దిమందిని గాయపరచి గన్‌ను పాఠశాల ప్రాంగణంలోనే వదిలి పారిపోయాడు. అయితే సరిగ్గా 40 నిమిషాల తర్వాత అతడిని పోలీసులు వెంటడి పట్టుకొన్నారు. కాల్పులలో గాయపడి ఆసుత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పరామర్శించారు.

బిజెపి అన్యాయం చేస్తే టిడిపి కూడా భాగస్వామే

టిడిపి-బిజెపిలు కలిసే అన్యాయం చేస్తున్నాయి

వైఎస్సార్సీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్తఆంధ్రప్రదేశ్‌లో గడిచిన నాలుగు సంవత్సరాలలో టిడిపి, బిజెపి పాలనపై రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వైఎస్సార్సీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఏపికి రెండు పార్టీలు కలిసి అన్యాయంచేశాయన్నారు. నాలుగు సంవత్సరాలుగా కేంద్రంతో కలిసి భాగస్వామిగా ఉన్న టిడిపిక ఇప్పుడు బిజెపి చేసిన అన్యాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. వైఎస్సార్సీ ముందు నుంచి బిజెపి అన్యాయం చేస్తుందని చెప్తుందన్నారు. నాలుగు సంవత్సరాలుగా ఏ ఒక్క రోజు బిజెపిని ఒక్క మాట అనని చంద్రబాబు నాయుడు అజ్ఞాతంలో ఉండి పోరాటం చేస్తున్నారన్నారు. వివిధ పార్టీలు నేతలు బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై తీవ్రంగా విమర్శలు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టి 16రోజులు అయిందని, 16రోజులుగా నోరు మెదపకుండా లీకుల ద్వారా చంద్రబాబు డ్రామలు కొనసాగించారన్నారు. మూడు సంవత్సరాలుగా కేంద్రంతో కలిసి పనిచేసి ఇప్పుడు నయాపైసా విడుదల చేయడం లేదని చెప్తున్నారన్నారు. ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేస్తామని చంద్రబాబు చెప్పడం దారుణం అన్నారు.ప్రత్యేక హోదాతోనే అభివృద్ధి సాధ్యమని అందరూ చెప్తుంటే, మీరేమో కేంద్రంతో ప్రత్యేక ప్యాకేజిని స్వాగతించారు. ఆహక్కు చంద్రబాబు కులేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన విభజన నష్టానికి ప్రతిఫలంగా నష్టాన్ని పూరించడానికి ప్రత్యేక హోదా ఇచ్చారు. మీ స్వప్రయజనాలు కోసం ఎలా తాకట్టుపెడతారు. సెప్టెంబర్ 8, 2016న ప్యాకేజీపై ప్రకటన వస్తే ఢిల్లీ వెళ్లి ప్రత్యేక హోదా కోసం వీధి వీధిన, వాడవాడన వైఎస్సార్సీ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందన్నారు. మేం పోరాటం చేస్తే అప్పుడు టిడిపి నేతలు హేళన చేశారు. ఇప్పుడు ఏం రాలేదని టిడిపినే అంటుందన్నారు. అసలు మీ స్ట్రాటజీ ఏంటిన్నారు. దేశంలో కొన్ని సంస్కరణలు వల్ల బిజెపి ప్రతిష్ట కోల్పోయిందని, టిడిపి భావిస్తున్నట్లు తెలిపారు. హోదాను తీసు కురా లేకపోయారని టిడిపిని ప్రజలు పాతి పెడ తారని చంద్రబాబు బయపడుతున్నారు. బిజెపిని వదిలించుకునే ప్రయత్నంలో మీకు అను కూలమైన మీడియాతో బిజెపి ఈ రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు.ఏపి ప్రజల ప్రయో జనాల కోసం టిడిపి ఏనాడు పనిచేయలేదు. బిజెపిని ఎదుర్కొనే శక్తి టిడిపికి లేదన్నారు. ఎన్ని కలకు సమయం ఉంది, అందుకే వైస్సార్సీ పార్టీ రాజీనామా చేస్తున్నారని విమర్శలు చేసు న్నార న్నారు. రాష్ట్ర యువత అంతా తమ భవిష్యత్తు నాశ నమ్మై పోయిం దంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని యువత చెబు తున్నారు.

మహా విరాగి బాహుబలికి వైభవోపేతంగా మహామస్తకాభిషేకాలు



శ్రవణబెళగొళ,(కర్ణాటక),ఫిబ్రవరి 17,(ప్రభాతవార్త): భగవాన్ బాహుబలి మంగళమూర్తికు నేడు శ్రవనబెళగొళ వింధ్యగిరి పర్వతంపైన లక్షలాది మంది భక్తుల సమక్షంలో మహామస్తకాభిషేకం జరి గింది. జైనుల కాశిగా ప్రసిద్ధిచెందిన శ్రవణబెళగొళ ప్రాంతంలో విచ్చేసిన లక్షలాది భక్తులు ఈ మహమూర్తికి జరిగిన మహ మస్తకాభిషేకాలను చూసి సంతోషపరవశులయ్యారు.దేశవిదేశాలనుంచి తండోపతండాలుగా ఈ పట్టణానికి విచ్చేసిన జైనభక్తులు తమ ఇష్టదైవం భగవాన్ బాహుబలికు జరిగిన మహామస్తకాభిషేక పుష్కరాలను చూసి సంతోషం పట్టలేక నృత్యాలు చేశారు.ఈ శతాబ్దాపు రెండో దశకంలో జరుగుతున్న మహామస్తకాభిషేకాలకు ఉదయం నుంచి పెద్దఎత్తున ఏర్పాటు జరిగాయి. శ్రవణబెళగొళ పట్టణం నవ వధువులాగా ముస్తాబైంది.మంగళమూర్తి జైనమత తీర్థంకరుల్లో అగ్రగణ్యుడు భగవాన్ బాహుబలికి జరిగిన అష్టద్రవ్యాల కుంభాభిషేకాలను తిలకించిన భక్తగణం జై బాహుబలి స్వామికి జై అంటూ నినాదాలు చేశారు.గత శతాబ్దాం 1981లో జరిగిన బాహుబలి 1000 సంవత్సరాల మహామస్తకాభిషేకాలను దిగ్విజయంగా నెరవేర్చిన జైనమత జగద్గురువు చారుకీర్తి భట్టారక స్వామీజి నాలుగోసారి 48వ సంవత్సరంలో జరిగిన ఈ మహామస్తకాభిషేకానికి సాక్షీభూతులై అద్భుతంగా తొలిరోజు ఉత్సవాన్ని నిర్వహించారు.తొలి పూజలకు వేలాదిమంది భక్తులు కొండపైన హాజరయ్యారు.తొలి కలశాన్ని రాజస్తాన్‌కు చెందిన మార్బల్ వ్యాపారి ప్యాట్నీ కొనుగోలు చేసి ఆయనే తొలి కుంభాభిషేకం జలాలను స్వామివారిపైన ప్రోక్షించారు.ఆ తరువాత వరుసగా వందలాది మంది భక్తులు భగవాన్ బాహుబలి విగ్రహం నెత్తిన ఏర్పాటైన ఉక్కుకమ్మీల వేదిక నుంచి కలశాలతో పవిత్ర జలాలను అభిషేకించారు .సంత వర్ధమాన సాగర్ మహాముని నేతృత్వంలో జైన మునులు గోమతేశ్వరుడికి పూజలు జరిపి మహ మస్తకాభిషేకాలను ప్రారంభించారు. కొబ్బరి నీళ్ల, కషాయాలు, పాలు, బియ్యం పిండి, పసుపు, చందనం ద్రవ్యాలతో కలశాల్లో నింపి బాహుబలి మూర్తిపైన అభిషేకం చేశారు.

జైనభక్తులకు కాశిగా వర్ధిల్లుతున్న శ్రవణబెళగొళ నేడు అందరిని అక్కున చేర్చుకుంది.భగవాన్ బాహుబలి విగ్రహం క్రీ.శ.981లో నిర్మించగా అప్పటినుంచి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ ఉత్సవాలను ఆచరిస్తూ వచ్చారు.ఇది బాహుబలి మూర్తికు జరిగిన 88వ మహ మస్తకాభిషేకం. వేలాది మంది జైనమునులు ఈ ఉత్సవాన్ని కళ్లార తిలకించారు.జైన మా తాజీలు భజనలు చేశారు.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జైనభక్తులు భక్తిపారవశ్యంతో భగవాన్ బాహుబలి నామ స్మరణం చేస్తూ కుంభాభిషేకాల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య వింధ్య గిరి దిగువ నుంచి కాలినడకన కొండపైకి చేరుకుని మహామస్తకాభిషేకంలో పాల్గొన్నారు. పాత మైసూరు ప్రాంతంలో తన చిన్ననాటి నుంచి ఈ ఉత్సవాల గురించి ప్రజలు ఘనంగా చెప్పుకొనేవారని సిఎం చెప్పారు.వైరాగ్యమూర్తి శాంత స్వరూపుడు భగవాన్ బాహుబలి కన్నడనాడు ప్రజలకు తన శాంతి సందేశాల ద్వారా పరమత సహనాన్ని ప్రబోధించారని చెప్పారు.ఈ ఉత్సవంలో పాల్గోనటం తనకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.కొండపైన వచ్చే భక్తులకు ఎలాంటి శ్రమ కలగకుండా అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేసిందన్నారు.చావుండరాయ నిర్మించిన బాహుబలి విగ్రహానికి చరిత్ర ప్రకారం 1398లో మహ మస్తకాభిషేకం జరిగినట్లు దాఖలాలు లభించాయి.

స్వామీకు కలశాలతో కుంభాషేకం చేసే అవకాశాన్ని వేలం వేయటం ద్వారా శ్రవణబెళగొళ జైనమతానికి నిధులు సమకూరాయి. ఈసారి ఇలా కలశాల వేలం ద్వారా సమకూరిన నిధులతో శ్రవణబెళ గొళలో పేద రోగుల కోసం 200పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని శ్రీ చారుకీర్తి భట్టారక స్వామీజి చెప్పారు.జినమూర్తి చూపిన దారిలో యువతరం పయనిస్తే సమాజంలో శాంతినెలకొంటుందని చెప్పారు. ఈ ఉత్సవాలను ఆచరించటం ద్వారా ప్రజలందరిని ఒకచోటకు చేర్చి సమైకృత తత్వాన్ని ప్రబోధించేందుకు వీలు కలుగుతుందన్నారు. సిద్ద రామయ్య మంత్రి వర్గంలోని పలువురు మంత్రులు, హాసన్‌జిల్లా ఇంఛార్జీ మంత్రి ఎ.మంజు తదితరులు మహ మస్తకాభిషేకాలకు హాజరయ్యారు.కాగా అన్న మాట ప్రకారం హాసన్‌లోక్‌సభ సభ్యుడు మాజీ ప్రధాని హెచ్‌డి.దేవెగౌడ తొలిరోజు మహ మస్త కాభిషేకం ఉత్సవానికి దూరంగా ఉన్నారు. ముఖ్య మంత్రి పనితీరు పట్ల ఆగ్రహంతో ఉన్న మాజీ ప్రధాని దేవెగౌడ సిఎం సిద్దరామయ్య పాల్గోనే మహ మస్తకాభిషేకం కార్యక్రమంలో పాలు పంచుకోబోమని ఇటీవల ప్రకటించారు.అలాగే దూరంగా ఉన్నారు.

కాంగ్రెస్ యాత్రలు షురూ 26 నుంచి బస్సుయాత్ర

మే 15 నుంచి భట్టి, రేవంత్,పొన్నం పాదయాత్ర

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్తతెలంగాణ కాంగ్రెస్ పార్టీలో యాత్రల పర్వం మొదలైంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎట్టకేలకు బస్సు యాత్ర, పాదయాత్ర, రథయాత్రలను ఖరారు చేసింది. ఈనెల 26 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించాలని నిర్ణయించింది. టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సమావేశమైన కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీ యాత్రపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 26న చేవెళ్లలో మధ్యాహ్నం 1గంటకు బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. మార్చి 11 వరకు మొదటి విడత యాత్ర జరుగనుంది. మధ్యలో మార్చి 1నుంచి 3వ తేదీ వరకు హోలీ పండగ విరామంగా ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి 15మే వరకు రెండో విడత బస్సు యాత్ర నిర్వహించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యాత్ర నిర్వహించనున్నారు. మే 15 నుంచి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క, రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌లకు పాదయాత్రలు నిర్వహించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీరంతా రాష్ట్రంలోనివివిధ ప్రాంతాల నుంచి పాదయాత్రలు చేపడతారు. అంతే కాకుండా మాజీ ఎంపి వి.హనుమంతరావు రథ యాత్ర నిర్వహించేందుకు టిపిసిసి అనుమతించింది. ఈ యాత్రలన్ని జూన్ 1 నాటికి ముగించుకుని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పదిలక్షల మందితో భారీ బహిరంగసభ నిర్వహించాలని నిర్ణయించారు. బహిరంగ సభ వరంగల్‌లో కానీ, హైదరాబాద్‌లలో కానీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ అఖిల భారత అధ్యక్షులు రాహుల్‌గాంధీ హాజరు కానున్నారు.మూడు నెలల పాటు ఈ యాత్రలు కొనసాగుతాయని ఉత్తమ్ ప్రకటించారు.

ఎన్‌పిడిసిఎల్ 2553 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి (ఎన్‌పిడిసిఎల్)2553 జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వరంగల్ 575, కరీంనగర్ 674, ఖమ్మం 365, నిజామాబాద్ 500, ఆదిలాబాద్ 439 ఇలా మొత్తం జూనియర్ లైన్‌మెన్‌లకు సంబంధించి 2553 పోస్టులను భర్తీ చేయనున్నారు.

ఏప్రిల్‌లో ఇస్రో చంద్రయాన్-2

వార్త సైన్స్‌డెస్క్ : భారతీయులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అద్భుతం మన కళ్ల ముందు కొద్ది నెలలలో జరగబోతోంది. అదే చంద్రయాన్-2. మెదటి నుండీ ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న చంద్రయాన్‌ను జాగ్రత్తగా రూపొందించారు. ఇది ఒక సీరిస్ లాంటిది. చంద్రయాన్1 ను అక్టోబరు,2008లో చంద్రుడి పైకి ప్రయోగించారు. అదే ఏడాది నవంబరులో రోవర్‌ను చంద్రుడి కక్షలోకి చేర్చి.. కొద్దిరోజుల తర్వాత చంద్రుడి సౌత్‌పోల్‌లో కఠిన శిలా ప్రదే శంలో క్రాష్ లాండిగ్‌ని చేసారు. దాని నుండి ఎక్కువ సమాచారం రాబట్ట లేకపోయినా అది పని చేసిన కొద్ది కాలంలోనే నీటి జాడల గురించి విలువైన సమాచారాన్నే అందించింది. అది ఇస్రో మొదటి చంద్రయాన్ కథ. ఇప్పుడు చంద్ర యాన్-2 ఈ ఎడాది ఏప్రియల్‌లో ప్రయోగించను న్నారు. ఇది కూడా సౌత్‌పోల్‌నే టార్గెట్ చే స్తుందట. ఇది మూడు భాగాలు. రోవర్, ఆర్బిటర్, లాండర్. ఈసారి క్రాష్ లాండింగ్ కాదు... స్మూత్ లాండిగ్. నీటి జాడలతో బాటు అనేక విషయాలను చంద్రయాన్-2 రోవర్ మనకు అందించనుంది. అత్యంత కఠిన శిలా ప్రాంతాన్ని అధ్యయనం చేయటం ద్వారా బిగ్‌బ్యాంగ్ లేదా బిగ్‌బబుల్ తర్వాత గ్రహాలు.. ఉపగ్రహాలు ఏర్పడిన తీరు తెన్నుల రహస్యాలను ఎన్నింటినో మనకు అందిస్తుందని అంచనా. ఇది అందిచబోయే వివరాలలతో సౌరవ్యవస్థలు ఏర్పడిన తీరు... అందులో జీవజాలం పరిణామం చెందిన తీరును అధ్యయనం చేసే వీలుందని ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తల అంచనా. అత్యంత తక్కువ ఖర్చుతో ప్రయోగిస్తున్న భారత్ చంద్రయాన్‌పై భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు ఆసక్తి కనబరుస్తున్నాయి.

ప్రధాన ఉత్సవాలు విజయవంతం!

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఉత్సవాల్లో సమయపాలన, పరిపాలనలో సమయస్ఫూర్తితో శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు విజయవంతం అయ్యాయి. కృషి, పట్టుదల, జవాబుదారి తనం ఉంటే ఎంతటి క్లిష్ట కార్యక్రమాల్ని అయినా సునాయాసంగా విజయవంతం చేయవచ్చునని ఆలయ కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ నిరూపించారు. శివరాత్రి బ్రహ్మోత్సవాలను తన పట్టుదల, క్రమశిక్షణతో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లోని ప్రధాన ఉత్సవాల్ని ముందుగా ప్రకటించినట్లే 'నభూతో' అన్నట్లు నిర్వహించి పట్టణంలో శభాష్ భ్రమరాంబ అనిపించుకున్నారు. ఆలయంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో 'ఎట్లా జరుగుతాయన్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలని బెంగపడిన వారు ఊపిరి పీల్చుకున్నారు.

సంస్కరణలు సక్సస్:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధర్మకర్తల మండలి లేకున్నా ఆమె కొత్త పాలకమండలి నియామకానికి సంబంధించిన ఊహాగానాలు సాగుతున్నా ఎదురు చూడక నిర్ణయాలు తీసుకున్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ సూచనలు పర్యవేక్షణ ఆమె తీసుకున్న సంస్కరణలు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోని ప్రధాన ఉత్సవాల విజయానికి సహకరించాయి. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన సుమారు లక్షమందికి పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా 'సుదర్శనం' ఏర్పాటు చేశారని మంచిపేరు వచ్చింది. ఇందుకు ఆమె తీసుకున్న నిర్ణయం ప్రతి భక్తుడు క్యూలైన్లలో వెళ్లటం. శివరాత్రి పర్వదినాన ప్రతి ఒక్కరు టిక్కెట్లు కొనుగోలు చేసే క్యూలైన్లలో వెళ్లాలనే నిర్ణయం విజయానికి పునాదిగా మారింది. సామాన్యభక్తుడైనా వివిఐపి, వివిఐపిలు ఎవరైనా ఒక్కటే అని సుదర్శనంకు అవకాశం కల్పించి శభాష్ అనిపించుకున్నారు. అలాగే శివరాత్రి పర్వదినాన ప్రత్యేకంగా నిర్వహించే 'లింగోద్భవ అభిషేకం'లో కూడా చొరవ చూపటంతో సామాన్య భక్తునికి కూడా లింగోద్భవ అభిషేకం దర్శనం లభించింది. ఇక్కడ ఇఒ ప్రదర్శించిన సమయపాలన, సమయస్ఫూర్తి ఎంతో ఆకట్టుకుంది. పాతికేళ్ళగా తాము చూడని విధంగా స్వామి 'నిజరూపదర్శనాన్ని కన్నులార చూసుకున్నామని భక్తులు ప్రశంసించటం గమనించదగ్గ విషయం.' స్వామి అమ్మవార్లు నంది సేవ నుంచి వచ్చిన వెంటనే ఆయన శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తుల్ని లోపలకు అనుమతించారు. దాంతో వివిఐపిలకు, సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్గింది. ఇక రథోత్సవం సందర్భంగా లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇఒనే స్వయంగా సమీక్షించారు. రథోత్సవం సాగిన మూడు గంటల పాటు ఆమె ఎంతో జాగ్రత్తగా పర్యవేక్షించారు. తెప్పోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా పరిశీలించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా రాత్రంతా జాగరణ చేసి విమర్శలు ఆరోపణలకు ఫుల్‌స్టాప్ పెట్టారు.



శ్రీకాళహస్తీశ్వరస్వామిఅమ్మవార్లకు బంగారు తాపడం వాహనాల దృశ్యం

ఉత్సవాల నిర్వహణలో సమయపాలన:

ఉత్సవాల నిర్వహణలో ప్రధానంగా బాధ్యతల్ని అప్పగించారు. దాంతో ఎవరి పరిధిలో వారు వ్యవహరించారు. ముఖ్యంగా ఉత్సవాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఉత్సవం ఉదయం పదిగంటలకు రాత్రి తొమ్మిది గంటలకు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నారు. పూల కాంట్రాక్టర్, అలంకార గురుకుల్, ఉత్సవ మోత పని చేశారు. నందిసేవను రాత్రి పదిన్నర గంటలకు కళ్యాణోత్సవం సందర్భంగా ఉత్సవాన్ని రాత్రి 11గంటలకు తీసుకురావటంతో భక్తులు తమ ఇష్టదైవాన్ని మనసారా దర్శించుకున్నారు. ఉత్సవాలకు ముందు ఇఒ డి.భ్రమరాంబ ప్రకటించిన చిన్నెల్లి భక్తుల సుదర్శనం, సత్వర దర్శనం కల్పించి తన సత్తామిటో నిరూపించుకున్నారు. సిబ్బందిలో కూడా జవాబుదారి తనం పెరిగింది. అంతేకాక ఈ ఏడాది ఉత్సవంలో భక్తులకు వేదపఠనం వినబడింది. ఆలయ అధికారి గ్రామోత్సవంలో తప్పని సరిగా దర్శనమిచ్చారు.



శనివారం తిరుమలలో వెంకన్న దర్శించుకున్న సుప్రీంకోర్టు జడ్జి గగోయ్

శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టుజడ్జి గగోయ్

తిరుమల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దేవదేవుని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంజన్‌గగోయ్ తెలిపారు. శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్న జస్టిస్ గగోయ్ కుటుంబసమేతంగా ఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు స్వామివారి వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇవో కె.ఎస్ శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరింద్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహూకరించి చిత్రపటాన్ని అందించారు. వీరివెంట ఓఎస్‌డి లక్ష్మీ నారాయణయాదవ్, ఆలయ ఏవిఎస్‌వో కూర్మారావు వున్నారు. కాగా ఆలయంలో కరెంట్‌పైక్లు అవసరాన్ని ఇవో సింఘాల్ జస్టిస్ గగోయ్‌కు వివరించారు.

లోకంసుభిక్షంగా వుండాలి

శ్రీవారిని దర్శించుకున్న శ్రీలంక సిఎం శరత్‌ఏకనాయకే

తిరుమల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోని, శ్రీలంక ప్రజలకు మేలుజరగాలని, ప్రజలు సంతోషంగా వుండాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని ప్రార్థించినట్లు శ్రీలంక కెంసెంట్రల్‌ప్రావిన్స్ సిఎం శరత్‌ఏకనాయకే తెలిపారు. శనివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. తిరుమల జెఇవో కె.ఎస్.శ్రీనివాసరాజు, ఆలయ డిప్యూటీ ఇవో పి.హరింద్రనాథ్, ఓఎస్‌డి లక్ష్మీనారాయణయాదవ్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి చిత్రపటం బహూకరించారు.

పరిశోధనలు చేసి భారతదేశం రుణం తీర్చుకోండి

బిఐటి కళాశాల వార్షికోత్సవంలో హైకోర్టు జడ్జి గంగారావు

హిందూపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ సాంకేతిక రంగంలో ఇంజనీరింగ్ విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందని క్రమశిక్షణతో చదివి దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేసి రుణం తీర్చుకోవాలని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి ఎం.గంగారావు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా హిందూపురం సమీపంలో ఉన్న బిఐటి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆ విద్యాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పరికూల చంద్రమోహన్ అధ్యక్షతన శనివారం వైభవంగా జరిగాయి. హైకోర్టు జడ్జి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, గౌరవ అతిథులుగా బెంగళూరు బిఎంఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.మల్లికార్జునబాబు, అనంతపురం జిల్లా పరిశ్రమలశాఖ జిఎం సుదర్శన్‌బాబు, కొరిటెరి జెకె మెమోరియల్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ హనుమంతరెడ్డి, హైదరాబాద్‌లోని స్వతేక్ట స్టార్ట్ సంస్థ వ్యవస్థాపకులు శశనకోట మాధవి, విశిష్ట అతిథిగా రామకోతి రామకృష్ణారెడ్డి దస్యామి, వ్యక్తిత్వ వికాస నిపుణులు శివరాం ప్రసాద్ హాజరయ్యారు. తొలుత చంద్రమోహన్



శనివారం వేడుకల్లో హైకోర్టు జడ్జితోపాటు ముఖ్యఅతిథులు

మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఒక వ్యాపకంగా కాకుండా జీవితంలో ఏదైనా సాధించాలన్న మహా సంకల్పంతో విద్యనభ్యసించాలని పిలుపునిచ్చారు. కన్న తల్లిదండ్రులకు, సొంత ఊరికి, కళాశాలకు, దేశానికి పేరు వచ్చేలా జీవితాన్ని సార్థకం చేసుకోవాలని సూచించారు. ధనార్జన ధ్యేయంగా కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కాకుండా ఉన్నత సాంకేతిక విద్యను తక్కువ ఫీజులతో అందుబాటులోకి తేవాలని 2001లో ఈ కళాశాలను స్థాపించామని గుర్తు చేశారు. ఆ తరువాత జడ్జి గంగారావు మాట్లాడుతూ సమాజంలో మంచి విద్యార్థిగా ఎదిగి అందరికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఆధునిక విజ్ఞానాన్ని వినియోగించుకుని విజయాన్ని అందుకోవాలన్నారు. సుదర్శన్‌బాబు మాట్లాడుతూ పేపర్‌లో పట్టా రూపంలో వచ్చే డిగ్రీతో ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. వివిధ ఆధారిత విద్య జ్ఞానం, సత్ప్రవర్తన వల్ల సాధ్యమవుతుందని చెప్పారు. అనుకోకుండా కలిగే వైఫల్యాలతో కుంగిపోకుండా విజయాలుగా మార్చుకోవాలని పేర్కొన్నారు. సుదర్శన్ బాబు మాట్లాడుతూ కియా పరిశ్రమ జిల్లాలో ఏర్పాటవుతున్నందున వేలాదిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ రమేష్ కళాశాల వార్షిక నివేదిక వివరించారు. క్యాంపస్ ప్రోగ్రాం అనంతపురం జిల్లాలో బిఐటిలో మాత్రమే ఉందని తెలిపారు. అనంతరం చదువు, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతితోపాటు ప్రశంసా పత్రాలు, మెమొంటోలను వారి తల్లిదండ్రులతో కలిపి అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

తెలుగుప్రజలకు శుభాలు కలగాలి

శ్రీవారిని దర్శించుకున్న సినీనటిమెహరిన్‌రెబ్బ

తిరుమల,ఫిబ్రవరి17 ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుఖసంతోషాలతో వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు సినీనటి మెహరిన్‌రెబ్బతెలిపారు. శ్రీవారి దర్శనార్థం శనివారం ఉదయం ఆమె ఉదయం విఐపి బ్రేక్‌దర్శనం సమయంలో శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు స్వామివారికి వేదాశీర్వచనంచేశారు. శ్రీవారిఆలయ డిప్యూటీ ఇవో పి.హరింద్రనాథ్ స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రాన్ని బహూకరించి చిత్రపటాన్ని అందించారు.

చెన్నైలో పర్యాటక సంస్థల ప్రదర్శన ప్రారంభం

చెన్నై, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ట్రావెల్ అండ్ టూరిజం ఆధ్వర్యంలో పర్యాటక సంస్థల ప్రదర్శన చెన్నై ట్రేడ్‌సెంటర్‌లో శనివారం ప్రారంభమైంది. భారత టూరిజం రీజినల్ మేనేజర్ శ్రీవాత్స సంజయ్, ఫెయిర్‌ఫెస్ట్ మెడియల్ లిమిటెడ్ చైర్మన్ సంజీవ్ అగర్వాల్, మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ అగర్వాల్, బీహార్ పర్యాటక డైరెక్టర్ అశోక్‌కుమార్ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, అండమాన్ నికోబార్, బీహార్, ఢిల్లీ, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర 21 రాష్ట్రాలకు చెందిన పర్యాటక సంస్థలు, ఎనిమిది విదేశాలకు చెందిన స ంస్థలు తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయి. తమతమ రాష్ట్రాల్లోని పర్యాటక స్థలాలకు సంబంధించిన వివరాలు, పర్యాటక రంగం అభివృద్ధి గల అవకాశాలను సందర్శకులకు తెలియజేయనున్నాయి. ఈ ప్రదర్శనను తికించేందుకు వ్యాపార సందర్శకులుగా 700 మంది ఇప్పటికే తమ పేర్లను నమోదు చేసుకున్నాయని, మూడు రోజులపాటు జరిగే పర్యాటక సంస్థల ప్రదర్శనను సుమారు పది వేల మందికి పైగా సందర్శించే అవకాశముందని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శనలో భాగస్వామ్య దేశంగా తమవంతు సేవలందిస్తున్నామని తెలిపారు. గూగుల్ ప్రీమియర్ పార్టనర్-ఒ3ఎం డైరెక్షనల్ మార్కెటింగ్ సంస్థ టీటీఎఫ్ సహకారంతో సహకారంతో పర్యాటక పరిశ్రమలను డిజిటల్ రూపం కల్పించే విషయంలో సందర్శకులకు శిక్షణ కూడా అందిస్తోందని పేర్కొన్నారు.



శనివారం శ్రీకాళహస్తీలో గిరిప్రదక్షిణకు బయలుదేరిన స్వామి అమ్మవార్లు

బంధుగణానికి శివపార్వతుల వీడ్కోలు!

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి శనివారం ముక్కంటీశుడు తన కళ్యాణానికి పిలుచుకొని వచ్చిన కైలాస గిరుల్లోని ముక్కోటిదేవతలను మళ్ళీ వదిలిపెట్టడానికి గిరిప్రదక్షిణ నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా కనుమపండుగ రోజు నిర్వహించే కైలాసగిరి ప్రదక్షిణను స్వామిఅమ్మవార్ల కళ్యాణానికి పిలుపుగా అభివర్ణించారు. అలాగే శివరాత్రి తరువాత గిరిప్రదక్షిణను వివాహానికి వచ్చిన దేవతలను మళ్ళీ తీసుకెళ్ళి వదిలిపెట్టడమని అంటారు. శనివారం ఆలయంలోని అల ంకార మండపంలో స్వామిఅమ్మవార్లను ఎంతో ముచ్చటగా అలంకరించి రుద్రాక్ష పల్లకిలో ప్రతిష్ఠించారు. బోయిలు మోసుకుంటు, మేళాతాళాలు, తప్పెట్ల మోతతో గిరిప్రదక్షిణ ప్రారంభించారు. స్వామి అమ్మవార్లను ఎంతో చక్కగా అలంకరించారు. ఉత్సవాల్లో ప్రత్యేకాకర్షణ గిరిప్రదక్షిణం. ఈ ఉత్సవానికి పట్టణానికి చెందిన పలువురు హాజరౌతారు. సుమారు 21 కిలోమీటర్లు దూరం నడిచి వెళ్ళే ఉత్సవానికి వేలాది మంది హాజరౌ తారు. మనిషికి నడక ఎంతోముఖ్యమంటారు. ఈ నేపథ్యంలో స్వామి అమ్మవార్లతో కొందరు ముందుగానే మరి కొందరు కొండచుట్టు సాగిస్తారు. ఇలా ఉదయం బయలుదేరి సాయంత్రం వరకు కొండల్లోని కోనల్లో గడుపుతూ వస్తారు. ముఖ్యంగా కొండచుట్టులో వేయి లింగాల కోన, దక్షిణకాళిమాత ఆలయానికి సంబందించి విశిష్టత ఉంది. కొండకోనల్లో గాలి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందంటారు. ఈ ప్రదక్షిణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, డి.భ్రమరాంబ టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు సుదర్శనం, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, ఉభయదారులు బియ్యపుమధుసూధనరెడ్డి దంపతులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు గిరిప్రదక్షిణం సాగి రాత్రి శ్రీకాళహస్తి చేరుకున్నారు. రాత్రి అశ్వవాహనంపై స్వామి, సింహం వాహనంపై దేవేరి దర్శనమిచ్చారు. ఈ ఏడాది ఉత్సవాల్లో బంగారు వాహనాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

కెసిఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్న వైద్యుడు

ప్రభాతవార్త ప్రతినిధి-జగిత్యాల: ముఖ్యమంత్రి కల్వకుంట్లచంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అరుణ ఆస్పత్రిలో సామాజికవేత్త డా. ఎల్లాల శ్రీనివాస్‌రెడ్డి కెసిఆర్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేసేలా ఆస్పత్రిలో ఓ పోస్టర్‌ను (ఫ్లెక్సిని)ఏర్పాటు చేసాడు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆపోస్టర్‌లో పొందుపరిచాడు. అర్హులందరూ పథకాలను వినియోగించుకోవాలని ప్రజల్లో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి చైతన్యం తీసుకువస్తున్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు వెయ్యేండ్లు వర్థిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

19న జెఎన్‌టియు 9వ స్నాతకోత్సవం

అనంతపురము సిటి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఈ నెల 19వ తేదీన జెఎన్‌టియూ 9వ స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు వర్శిటీ ఉపకులపతి యస్.శ్రీనివాసకుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జెఎన్‌టియూలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జెఎన్‌టియూ 9 స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా రెండు రాష్ట్రాల గవర్నర్ ఈ.ఎస్.ఎల్ నరసింహన్ , విశిష్ట అతిథిగా మంత్రి గంటా శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. 21,801 మంది విద్యార్థులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. బంగారుపతకాలను బి.టెక్‌లో 6మంది, బి.ఫార్మశీలో ఒక్కరు, ఎస్‌బిహెచ్ బంగారు పతకాన్ని ఒక్కరి ఉత్తమ విద్యాసంవత్సర ప్రతిభను కనబరిచిన జెఎన్‌టియూ పులివెందల కళాశాలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. 2016-17 బి.టెక్ టాపర్స్ 6మందికి బంగారు పతకాలు, ఏ.ఎస్.ఈ. సి.ఏ.ఏ 1982 ఎండోమె ంట్ ఉత్తమ విద్యా సంవత్సర ప్రతిభను కనబరిచిన ఇద్దరూ విద్యార్థులకు బంగారుపతకాలు , ఎండోమెంట్ 2016-17 బి.టెక్ 8మంది విద్యార్థులకు బంగారు పతకాలు, యం.టెక్ 2016 -17 ఎండోమెంట్ బంగారు పతకాలను ముగ్గురు విద్యార్థులు అందుకొనున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఐ.ఎన్.ఎస్.ఏ విశిష్ట శాస్త్రవేత్త, మాజీ డిప్యూటి డైరెక్టర్ ఇండియన్ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్.ఏ.శ్రీధరన్‌ను డాక్టరేట్ ప్రధానం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. 9వ స్నాతకోత్సవాన్ని ఎన్‌టిఆర్ ఆడిటోరియం, శ్రీ నందమూరి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ స్నాతకోత్సవాన్ని వర్శిటీ విభాగాల అధిపతులు, విజయవంతం చేయాలని కోరారు.

ఎసిబి కి చిక్కిన ఆడిట్ అధికారి

రూ.5వేలు లంచం తీసుకుంటూ దొరికిన బత్తిన రాజేంద్ర

కాకినాడ టౌన్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త: కాకినాడ నగరం నరసన్న నగర్‌లో గల జిల్లా అడిట్ కార్యాలయంలో రూ.5వేలు లంచం తీసుకుంటూ..,అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ హ్యాండెడ్‌గా చిక్కాడు. అ.ని.శా డిఎస్పి ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం స్థానిక మహాలక్ష్మీ నగర్‌కు చెందిన పెబ్బిలి పద్మావతి భర్త, తండ్రి ఇరువురూ కూడా ఇటీవలే మరణించారు. అయితే భాదితురాలు పద్మావతి తండ్రి కాకినాడ మత్స్యశాఖ కార్యాలయంలో ఉద్యోగం చేస్తుండగా మరణించాడు. పద్మావతికి భర్త, తండ్రి మరణించడంతో ఎటువంటి అధారం లేక పలు ఇబ్బందులు పడుతోంది. ఇటీవల తన తండ్రి ఫించన్ కోసం మత్స్యశాఖలో దరఖాస్తు చేసుకుంది. తన తండ్రి యొక్క ఫించన్‌కు సంభందించిన కాగితాలు నరసన్న నగర్‌లోని జిల్లా అడిట్ అధికారి కార్యాలయానికి చేరాయి. ఫించన్ కోసం ఎన్ని రోజులు వేచి చూసినా రాకపోవడంతో పద్మావతి అడిట్ కార్యాలయానికి వెళ్ళింది. దీంతో అడిట్ అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ అడిట్ అధికారిగా పనిచేస్తున్న బత్తుల రాజేంద్ర భాదితురాలికి ఫించన్‌ను మంజూరు చేయాలంటే రూ.25వేలు లంచం తీసుకురావాలంటూ..,అమెను డిమాండ్ చేసాడు. ఫించన్ మంజూరుకు అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చుకోలేనని అడిట్ అధికారి బత్తుల రాజేంద్రను కోరడంతో రూ.5వేలు లంచం ఇస్తే ఫించన్ మంజూరు చేస్తానని తెలిపాడు. అడిట్ అధికారి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా లంచం కోసం అధికారులు పాకులాడుతున్నారని విసుగు చెందిన పెబ్బిలి పద్మావతి శనివారం ఉదయం అవినీతి నిరోధక శాఖ అధికారులను అశ్రయించింది. శనివారం ఉదయం అడిట్ అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ అడిట్ అధికారి బత్తుల రాజేంద్ర రూ.5వేలు లంచం తీసుకుంటూ., రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడినట్లు ఎసిబి డిఎస్పి ఎం. సుధాకర్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి ఇన్స్‌పెక్టర్‌లు మోహన్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ దారుణ హత్య

గూడూరు (మహబూబాబాద్), ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పొనుగోడు శివారు తేకులతండాలో ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం జరిగింది. హంతకుడు మహిళ తలను పదునైన ఆయుధంతో కోసి తలను, మొండాన్ని వేరు చేసి పాశవికంగా హత్య చేసాడు. పట్టపగలే చోటు చేసుకున్న ఈ సంఘటన మండలంలో సంచలనం రేపింది. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణంగా స్థానికులు చెప్పుకుంటుండగా పోలీసులు పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు. మహిళ దారుణ హత్య సమాచారం అందుకున్న గూడూరు సిఐ రమేష్‌నాయక్, ఎస్ఐలు యాసిన్, రామారావుల ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తండావాసుల సహకారంతో వివరాలు సేకరించే ప్రయత్నం చేసారు. క్లూస్‌టీం, డాక్‌స్క్వాడ్‌ను రప్పించి వారి సహాయాన్ని తీసుకున్నారు. సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పొనుగోడు శివారు తేకులతండాకు చెందిన భూక్య వినోద (26)ను వారి ఇంటి సమీపంలోని పత్తి చేనులో గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి దారుణంగా హత్య చేసారు. నెల్లికుదురు మండలం నర్సింహులగూడెంకు చెందిన గుగులోతు వీరన్న కూతురు వినోదను తేకులండాకు చెందిన భూక్య హర్య రెండవ కుమారుడు రమేష్‌కు ఇచ్చి 12 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు. కాగా వీరి ఇంటి సమీ పంలోనే ఉన్న అయోధ్యాపురం గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయభూమిని కౌలుకు తీసుకొని సా గు చేస్తున్నారు. ఎప్పటిలాగే శనివారం ఉదయం చేనుకు నీళ్లు కట్టేందుకు వెళ్లిన వినోద హత్యకు గురైంది.

28నుంచి అనంతవరం శ్రీవేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

తిరుమల,ఫిబ్రవరి 17ప్రభాతవార్తప్రతినిధి: టిటిడికి అనుబంధంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుజిల్లా తుళ్ళూరుమండలం అనంతవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుంచి ప్రారంభమవుతున్నాయి. మార్చి 3వతేదీ వరకు జరగనున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 27వతేదీ సాయంత్రం 7గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. 20వతేదీ ఆలయంలో కోయిల ఆళ్వారుతిరుమంజనం జరుగుతుంది. 28వతేదీ ఉదయం 9గంటలకు మీనలగ్నంలో ధ్వజారోహణం, రాత్రి 7గంటలకు అశ్వవాహనం నిర్వహిస్తారు. మార్చి 1వతేదీ రాత్రి 7గంటలనుంచి 9గంటలవరకు స్వామిఅమ్మవార్లకు శాంతికల్యాణ మహోత్సవం జరుపుతారు. మార్చి 2వతేదీ ఉదయం 11గంటలకు చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. మార్చి 3వతేదీ సాయంత్రం పుష్పయాగం కన్నులపండువగా చేపడతారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతిరోజూ సాయంత్రం 3గంటలనుంచి 4గంటలవరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. మార్చి 18వతేదీ ఉగాది సందర్భంగా ఉదయం 4గంటలనుంచి 5గంటలవరకు అభిషేకం, సాయంత్రం 5గంటలనుంచి 6గంటలవరకు పంచాంగశ్రవణం, సాయంత్రం 6గంటలనుంచి 7గంటలవరకు ఆస్థానం నిర్వహిస్తారు.

-17నుంచి ఫాల్గుణమాస శనివారాలు:

అనంతవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫాల్గుణమాసంలో మాస శనివారాలు జరుగుతాయి. ఫిబ్రవరి 24,మార్చి 3,10 17వతేదీల్లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

ఏడుకొండలపై మోస్తరుగా భక్తులరద్దీ

శ్రీవారి దర్శనానికి 6గంటలు



తిరుమల,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి: వారాంతపురోజులు రావడంతో తిరుమలలో శనివారం భక్తులరద్దీ మోస్తరుగా వుంది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు పెద్దగా కొండపై లేకపోవడంతో సాయంత్రానికి స్వామివారి సర్వదర్శనానికి వైకుంఠం-2లో 15కంపార్టుమెంట్లునిండి భక్తులు సర్వదర్శనానికి 6 గంటలు పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 46వేలమంది భక్తులు స్వామివారిని మహాలఘు దర్శనంలో దర్శించుకున్నారు.

అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కనికట్టు

హైదరాబాద్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : నగరంలో యువతను ఉద్యోగాల పేరుతో కొత్త ఆశలు పెంచుతూ లక్ష రూపాయలు దండుకుంటున్న అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు, భారీగా ఖజనా నింపుకునేందుకు అభ్యర్థులకు మాయామాటలు చెప్పి గురు కులాల పాఠశాల్లో, యూనివర్శిటీల్లో క్లర్స్, జూనియర్ అసిస్టెంటు పోస్టులకు సంబం ధించిన వాటి భర్తీ ప్రక్రియను తమకే దక్కిందని పేర్కొంటూ నిరుద్యోగులకు వల విసురుతున్నారు. ఖాళీ పోస్టులో చేరితే రానున్న రెండేళ్ల శాశ్వత ఉద్యో గులుగా ప్రభుత ్వం గుర్తించే అవకాశం ఉందని పేర్కొంటూ అర్హులైన యువత త్వరగా చేరిపోవాలని సూక్తులు వల్లిస్తున్నారు. ఈఏజెన్సీలు ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహకుల సహాయం తీసుకుని అభ్యర్ధులకు ఎర వేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా బిఎడ్ చేసిన వారు చేరవచ్చని వాటాప్స్ ద్వారా సమాచారం చేరవేస్తునా న్నరు. ఆసక్తి ఉన్న వారు వెంటనే సమీపం నిర్వహకులను సంప్రదించాలని పేర్కొంది. దీంతో యువకులు చాలా మంది ఇలాంటి అవకాశం రాదని లక్షల రూపాయలు వెచ్చించి గురుకులా పాఠశాలలు, కళాశాల్లో అధ్యాపకులుగా చేరేందుకు రాజకీయ పైరవీలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు చేరితే నెలకు రూ.14వేలు, కళాశాల అధ్యాపకులుగా చేరితే రూ.21వేల ఇస్తామని చెబుతున్నారు. వీటికి ఆకర్షితులై యువతీ, యువకులు వాటిలో పనిచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్‌పరిధిలో సరూర్‌నగర్, మలక్‌పేట, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, మెహిదిపట్నం, ముషీరాబాద్, ఎల్‌బినగర్, మల్కాజిగిరి, ఈసిఐల్, కూకట్‌పల్లి, బాలానగర్, చార్మినార్, కార్వాన్, నాంపల్లి, అసిఫ్‌నగర్, ఖైరతాబాద్, షేక్‌పేట వంటి ప్రాంతాల్లో మైనార్టీ, బిసి, ఎసీ్స, ఎస్టీలకు చెందిన 35వరకు గురుకులాలు ఏర్పాటు చేశారు. వీటిలో 584మంది బోధనకుల తోపాటు, కంప్యూటర్ ఆరపరేట ర్, క్లర్కులను తీసుకుంటున్నారు. ఈపోస్టు పూర్తిగా ఏజెన్సీల చేతిలో ఉండటంతో ఇష్టానుసారంగా భర్తీ చేస్తున్నారు. ఈపాఠశాల్లో పేద, మద్యతరగతి అభ్యర్దులు పోస్టు దక్కక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్దులకే దక్కడంతో మిగతా అభ్యర్దులు తమ భవిష్యత్తుపై ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అదే విధంగా ఉస్మానియా, అంబేద్కర్ యూనివర్శిటీల్లో కూడా రికార్డు అసిస్టెంటు, జూనియర్ అసిస్టెంటు, అటెండర్లకు సంబంధించిన పోస్టులకు త్వరలో ఉత్తర్వులు వస్తాయని వాటిని తామే భర్తీ చేస్తామని ముందుస్తుగానే ప్రచారం చేస్తూ అడ్వాసులు తీసుకునేందుకు అభ్యర్దులను మభ్యపెడుతున్నారు.

ప్రభుత్వ శాఖలో ప్రైవేటు ఏజెన్సీల పెత్తనం చేయడం సరికాదు : విద్యార్ధి సంఘాలు

పలు శాఖలో ప్రభుత్వం నియమించే ఉద్యోగాల భర్తీ ప్రక్రియను అధికారులే చేపట్టాలని, ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగిస్తే ధనవంతులకే దక్కుతాయని పేద, బలహీన వర్గాల ప్రజలకు దక్కవని బహుజన విద్యార్ధి సంఘం బొడ్డుసైదులు పేర్కొన్నారు. కొన్ని ఏజెన్సీల నిర్వహకులు ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలు పూర్తిగా విస్మరించి ఎక్కువ నగదు చెల్లించిన వారికే కట్టబెడుతున్నారని దీంతో స్దానికంగా ఉండే వారు నష్టపోతారని చెప్పారు. ఇకనుంచి ఏశాఖలో ఉద్యోగాల భర్తీలు చేపటిన ఆయాశాఖలకు చెందిన అదికారులు అభ్యర్దుల ప్రతిభ ఆధారంగా చేపట్టి అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

పిల్లల ఎదుగుదలపై పారిశుద్ధ్య ప్రభావం

వయసుకు తగినట్టు ఎదుగుదల పిల్లల్లో కనిపించకపోడానికి ప్రధానమయిన సమస్యల్లో పారిశుద్ధ్య దుస్థితి ఒకటి. ఈ పారిశుద్ధ్యప్రభావాన్ని రెండువిధాలుగా అధ్యయనం చేశారు. నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత,, ప్రధాన అంశాలుగా బంగ్లాదేశ్, కెన్యన్ గ్రామల్లో రెండేళ్లపాటు అధ్యయనం సాగించారు. వర్ధమాన దేశాల్లో రెండేళ్లలోపు పిల్లల్లో కనిపించే ఎదుగుదల లోపాన్ని అధ్యయనంచేశారు. ప్రత్యేకంగా 'వాష్' (వాటర్, శానిటేషన్, హైజీన్) మధ్యవర్తిత్వం వహించి నాణ్యత లేని టాయిలెట్లకు బదులుగా నాణ్యమయిన టాయిలెట్లను ఏర్పాటుచేయడం, మంచి నీటిలో క్లోరిన్‌కలపడం, చేతులుకడుక్కోవడాన్ని అభివృద్ధిచేయడం, ఇవన్నీ మలవిసర్జనాలనుంచి వెలువడే హానికర బ్యాక్టీరియా నుంచి పిల్లలను రక్షించుకోడానికి ఒకేసారిప్రయత్నించాలి, ఈబ్యాక్టీరియా పిల్లల పెరుగుదలకు ఆటంకం కలిగిస్తుందన్ని అభిప్రాయం చాలామందిలో ఉంది. కానీచివరకు ప్రయోగాత్మక చర్యలు పూర్తయిన తరువాత పరిశీలిస్తే నిరాశే మిగిలింది. ఏ పిల్లలపై ప్రయోగాలు జరిపారో వారు ప్రయోగాలు లేని పిల్లల ఎత్తుకన్నా మించి పెరగక పోవడం గమనార్హం, పారిశుద్ధ్యం అభివృద్ధిచెందితే పిల్లలను వెంటాడుతున్న అనారోగ్య సమస్యలన్నీ తొలగిపోతాయన్న సిద్ధాంతానికి వాస్తవ ఫలితాలే భిన్నంగానే కనిపించాయి. బంగ్లాదేశ్, కెన్యాదేశాల్లోని పిల్లలను వెంటాడే అనారోగ్య సమస్యలకు భారత్‌వంటిదేశాల పిల్లలసమస్యకు తేడా కనిపిస్తోంది. భారత్‌లో 50శాతం కన్నా ఎక్కువమంది జనాభా ఇంకా ఆరు బయట మలవిసర్జన అలవాటు తోనే ఉంటున్నారు. జనాభా లోనూ, జనసాంద్రతలోనూ భారత్‌కు చేరువుగా ఉన్న బంగ్లాదేశ్‌లో ఆరుబయట మలవిసర్జన అలవాటును బాగాతగ్గించ గలిగారు. అక్కడ2003లో 42శాతం మంది ఆరుబయలు మలవిసర్జన అలవాటులో ఉండగా 2016 నాటికి ఆ అలవాటు ఒక్క శాతానికి చేరింది. దీన్నిబట్టి అక్కడ ప్రజలల్లో ఎంత మార్పు తీసుకురాగలిగారో తెలుస్తుంది. బంగ్లాదేశ్‌లో కేవలం 3.9 శాతం మంది అధ్యయనంలో పాల్గొనగా, కెన్యాలో 5 శాతం కన్నా తక్కువ మందిఅధ్యయనంలో పాల్గొన్నారు. చాలామంది ప్రజలకు మరుగుదొడ్లు అవి నాణ్యతలేనివైనా ఉన్నాయి. ఆది అధ్యయనం అభివృద్ధికి దోహదపడింది. ఈ పిల్లల నమూనాలను పరిశీలించగా తక్కువ స్థాయిలో మొదటిస్థానంలో మలవిసర్జన బ్యాక్టీరియా ఉన్నట్టు బయటపడింది. కనీస మరుగుదొడ్ల సదుపాయం నుంచి పూర్తిగా ఆధునికీకరించిన మరుగుదొడ్ల సదుపాయం వరకు గల అభివృద్ధికే ఈ అధ్యయనం తోడ్పడింది తప్ప పిల్లల ఎదుగుదలలో తేడా మాత్రం కనిపించలేదని'రైస్' పరిశోధకుడు డేన్‌స్పియర్స్ వెల్లడించారు. వాష్' మధ్యవర్తిత్వం ఉన్నాఫలితం చూపించలేదు. భారతదేశానికి ప్రధాన సమస్యగా మారిన ఆరుబయట మలవిసర్జన పై ఎవరోఒకరు దృష్టి కేంద్రీకరించాలన్న సమాచారం అంతాగాలేదని



డీన్‌స్పియర్ పేర్కొనారు. అయితే మరికొందరు ఈ కొత్త అధ్యయనాలు. ప్రయత్నాలు సందేహాలను లేవనెత్తుతున్నాయని వాదిస్తున్నారు. భారత్‌లో వెంటాడుతున్న అనారోగ్యసమస్యలకు పారిశుధ్యానికి సంబంధంపై సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ వంటి దేశాల్లో తక్కువ నాణ్యత గలనాసిరకం మరుగుదొడ్ల వల్ల మలవిసర్జన నుంచి వచ్చే అంటువ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని వుల్ఫ్‌పీటర్ విశ్లేషించారు. లండన్‌స్కూల్ ఆఫ్‌హైజిన్ సంస్థకు చెందిన ఎపిడెమియాలిజిస్టుగా ఆయన పని చేస్తున్నారు స్టాక్‌ఫర్డ్ వుడ్స్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన ఎపిడెమియోలజిస్టు స్టీపెన్ లూబీ బంగ్లాదేశ్‌లో అధ్యయనంలో పరిశోధకునిగా ఉంటున్నారు. బంగ్లాదేశ్‌లో అధ్యయనం చేసిన గ్రామాల్లో ఎక్కువగా అంటువ్యాధులు, పిల్లల్లో ఎదుగుదల లేకపోవడం కనిపించాయని చెప్పారు." వాష్" అభివృద్ధి చర్యలు ఈ గ్రామాల్లో అమలవుతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రాలేదని దీన్ని బట్టి ఇతర అంశాలు పిల్లల ఎదుగుదల లేకపోడానికి కారణమవుతున్నాయని చెప్పారు భారత్‌లోని పిల్లల ఎదుగుదలకు, ఆరుబయలు మలవిసర్జనకు గల సంబంధం వెనుక బలమైన కారణాలు ఉన్నాయని వివరించారు

భారతదేశానికి ప్రధాన సమస్యగా మారిన ఆరుబయట మలవిసర్జన పై ఎవరోఒకరు దృష్టి కేంద్రీకరించాలన్న సమాచారం అంతాగాలేదని డీన్‌స్పియర్ పేర్కొనారు. అయితే మరికొందరు ఈ కొత్త అధ్యయనాలు. ప్రయత్నాలు సందేహాలను లేవనెత్తుతున్నాయని వాదిస్తున్నారు. భారత్‌లో వెంటాడుతున్న అనారోగ్యసమస్యలకు పారిశుధ్యానికి సంబంధంపై సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ వంటి దేశాల్లో తక్కువ నాణ్యత గలనాసిరకం మరుగుదొడ్ల వల్ల మలవిసర్జన నుంచి వచ్చే అంటువ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని వుల్ఫ్‌పీటర్ విశ్లేషించారు.

పిల్లల్లో ఎదుగుదల లేకపోవడం క్లిష్ట సమస్య, నిరుపేద సబ్ సహారాన్ ఆఫ్రికా దేశాల పిల్లల కన్నా ధనిక దక్షిణఆసియా దేశాల పిల్లలు సరాసరిన పొట్టిగా ఉంటారు. ఈ తేడాను ఇంత వరకు ఏ మధ్యవర్తి చర్యలూ తీర్చలేవు. గర్భస్థ శిశుఆరోగ్యం, మాతృస్తన్య పోషణ, సంపూర్ణఆహారం, తదితర పన్నెండు అంశాలు పిల్లల ఎదుగుదలకు దోహదపడతాయి. బిడ్డకు తల్లి పాలు అందించడం, తల్లీబిడ్డలకు సంపూర్ణఆహారం అందివ్వడం వంటివి ప్రోత్సహించే చర్యలు త్వరలో ప్రారంభమవుతాయి. ఇదే సమయంలో పరిశోధకులు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని రూపొందించారు. పారిశుద్ధ్య లోపం పిల్లల ఎదుగుదలలో ప్రధాన పాత్ర వహిస్తుందని స్పష్టం చేశారు. మలవిసర్జన బ్యాక్టీరియా, పరాన్నజీవులు పిల్లల పోషకంపై విపరీత ప్రభావాన్ని చూపిస్తాయని చెప్పారు. ఈ సిద్ధాంతానికి సాక్ష్యం గత కొన్ని దశాబ్దాలుగా మూలనపడి ఉంది. 1990లో గేంబియన్ పిల్లలపై జరిగిన అధ్యయనంలో పేగుల్లో మంటపుట్టడం ప్రధానసమస్యగా తేలింది. మలవిసర్జన బ్యాక్టీరియాల వల్లనే ఇది సంభవించి చివరికి పిల్లల్లో ఎదుగుదల ఆగిపోడానికి దారి తీస్తుందని 1990 నాటి అధ్యయనం స్పష్టంచేసింది. జంతువులకు సంబంధించి ఎలుక పిల్ల ఏస్టిరిబియాకొలి' అనే మలవిసర్జన బ్యాక్టీరియాకు గురవుతుందని, మెల్లగా అది పెరిగి పేగుల్లో మంట పుట్టించే సంకేతాలు ఇస్తుందని ఆ ఎలుకపిల్లను కోసి పరిశోధించగా తేలింది,. 2013లో శాస్త్రవేత్త స్పియర్స్ 65దేశాల వివరాల సమాచారాన్ని విశ్లేషించారు. ఆరుబయలు మలవిసర్జన ఎక్కువగాఉన్నప్రాంతాలు, తక్కువగా ఉన్న ప్రాంతాల మధ్యగల తేడాను అంటువ్యాధుల ప్రభావాన్ని వివరించారు. భారత్ బంగ్లాదేశ్ వంటి అత్యధిక జనసాంద్రత గల దేశాల్లో ఆరు బయలు మలవిసర్జనప్రభావాన్నివివరించారు. భారత్, బంగ్లాదేశ్ వంటి అత్యధిక జన సాంద్రతగల దేశాల్లో ఆరుబయలు మలవిసర్జన ప్రభావం బలంగా ఉంటుందని వివరించారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి కృషి

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్



శనివారం కీసరగుట్ట బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం రాత్రి పాల్గొన్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే, ఎంపి, కలెక్టర్ తదితరులు

కీసర,మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: యాదాద్రి, వేములవాడ ఆలయాలను అభివృద్ధి చేస్తున్న విధంగా కీసరగుట్టను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. శుక్రవారం రాత్రి కేసరగిరి (కీసరగుట్ట) శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. దీనికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. దీనికి ముందుగా రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్‌తో పాటు ఆయన సతీమణి జమున శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయం వారు మర్యాద పూర్వకంగా మంత్రి దంపతులను సత్కరించారు. ఖ తరువాత బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా సేద తీర్చుకునేందుకు వీలుగా కీసరగుట్ట అభివృద్ధికి ఆస్కారం ఉందన్నారు. దక్షిణాది ఆలయాల మాదిరిగా కీసరగుటట్ట ఆలయం పరిశుభ్రంగా ఉందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు మిషన్‌భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్నామని, మిషన్‌భగీరథ ద్వారా కీసరగుట్టకు నీరు సరఫరా చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగు కుండా పనిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవి రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. దాదాపు 12లక్షల మంది భక్తులు కేసరగిరి రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారన్నారు. దాదాపు 3వేల మంది సిబ్బంది ఉత్సవాల్లో పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుకుండా చూశారని అన్నారు. 300జట్లు దాదాపు 4వేల మంది విద్యార్థులు, యువత క్రీడోత్సవాలలో పాల్గొన్నారని అన్నారు. ఉత్సవాల నిర్వహణ దాదాపు 3కోట్ల నిధులు హెచ్చించటం జరిగిందని, ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, త్వరలో అన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి మెమోంటోలను ఆయన అందజేశారు. అదే విధంగా వివిధ ప్రభుత్వ శాఖలకు ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి మల్లారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కీసరగుట్ట ఆలయ చైర్మన్ టి.రమేశ్‌శర్మ, ఎంపిపిలు, జడ్పిటిసిలు, జిల్లా గ్రంధాలయచైర్మన్, తదితరులు పాల్గొన్నారు.



శనివారం కాంగ్రెస స్టీరింగ్ కిమిటీ అనంతరం మీడియాతో మాట్లడుతున్న రాహుల్

మోడీ లక్ష్యం దేశ ఆర్థికవ్యవస్థను నాశనం చేయడమే: రాహుల్‌గాంధీ

నోట్లరద్దుతో అప్పుడు బ్యాంకులను కొల్లకొట్టి ఇప్పుడూ మోడీ నాటకం

కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ మీటింగ్ అనంతరం మీడియాతో రాహుల్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త: మోడీ ప్రభుత్వం దేశ ఆర్థికవ్యవస్థను నాశనం చేసో్తందని, ప్రజలు తమ డబ్బును బ్యాంకులలో దాచుకుంటే మోడీ స్నేహితులు బ్యాంకులను మోసంచేసి డబ్బును కొల్లగొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎఐసిసి కార్యలయంలో కొ్తగా ఏర్పడిన స్టీరింగ్ కమిటీ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం బ్యాంకిగ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. అనాలోచితంగా అదాటుగా పెద్దనోట్లను రద్ధుచేసి సగం ఆర్థికవ్యవస్థను దెబ్బకొట్టారు... ఇప్పుడు ప్రజల జేబులలో డబ్బును గుంజుకొని ఏదోవిధంగా బా ్యంకులలోకి చేర్చి వాటిని మోడీ స్నేహితులు దర్జాగా కొల్లకొడుతున్నారని ఆరోపించారు. పియన్‌బి కుంభకోణం చిన్నది కాదని దాదాపు 20వేల కోట్లు అని ఆరోపించారు. దీనికి కారణం మోడీనేనని .. పైగా ఆయనతో కాంగ్రెస్‌కు లింకులు ఉన్నాయని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారి అన్నారు. సమారు 22వేల కోట్ల కుంభకోణం ఏఒక్కరి వల్లో జరగదని.. దీని వెనకాల బిజెపి నాయకులు,ప్రభుత్వ సహకారం ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, ఎ.కె ఏంటోనీలతో బాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కమిటీ సమావేశంలోనూ పియన్‌బి కుంభకోణంపై కొద్దిసేపు చర్చ జరిగినట్లు సమాచారం. బిజెపీ హయాంలో వెలుగు చూస్తున్న కుంభకోణాలను ప్రజలలోకి తీసుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిని రాహుల్ కూడా బిజెపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. బ్యాంకు ఫ్రాడులతో కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ప్రజలను బిజెపి నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని.. ఒక చేత్తో పెద్దనోట్లను రద్దుచేసి మరో చేత్తో వ్యాపారులు అక్రమాలకు పాల్పడేలా బిజెపి వ్యవహారించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయటమే పనిగా పెట్టుకుందని రాహుల్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలను గుప్తించారు.

రాష్ట్ర క్రీడాకారులను భారీ ఎత్తున ప్రోత్సహిస్తాం

క్రీడల మంత్రి పద్మారావు గౌడ్

ఫతేమైదాన్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ క్రీడా ప్రాధికార సందర్భంగా ముఖ్య మంత్రి కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎల్బీస్టేడియంలో నిర్వహించిన క్రీడాకారుల సన్మానం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ క్రీడాంశాల్లో జాతీయ స్థాయి పోటీలలో పతకాలుసాధించిన రాష్ట్ర క్రీడాకారులకు శనివారం నాడు సాయంత్రం ఎల్బీస్టేడియంలో 350 మంది సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ క్రీడాకారులను సన్మానించడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న సుమారు 150 మంది కోచ్‌లకు కిట్లను కూడా ఈ సందర్భంగా అందజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,క్రీడల మంత్రి విచ్చేసి క్రీడాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా అర్థిక సహకరాలను,క్రీడల్లో ఎదగడానికి కృషి చేస్తామన్నారు. నూతన క్రీడా పాలసీని రూపొందించిన ముఖ్య మంత్రి కేసిఆర్ ఆమోదం పొందడానికి ప్రయత్నిస్తామన్నారు. శాట్స్ కోచ్‌ల క్రమబద్ధీకరణ గురించి ముఖ్య మంత్రిగారితో చర్చించి పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడల యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతుందన్నారు. ఎల్బీస్టేడియంను నూతన అంతర్జాతీయ పరిణామాలతో పునర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో అద్భుతమైన జీవోను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. నేను మంత్రిగా ఉన్న సమయంలోనే క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో నేను మంత్రిగా ఉన్నా లేకున్నా క్రీడాకారుల అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తామన్నారు. వచ్చే బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 200 మంది కోచ్‌లను నియమించడానికి ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ హాస్టల్ నిర్మించడానికి కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 30 మంది జాతీయ క్రీడాకారులకు నెలకు 10 వేల రూపాయలను తైఫండ్‌ను తెలంగాణ ప్రభుత్వ నుండి అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు శాట్స్ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. దక్షిణ తెలంగాణలోని మహబూబ్ నగర్‌లోని జెట్చెర్లలో స్పోర్ట్స్ స్కూల్‌ను నిర్మించేందుకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా క్రీడల మంత్రిని కోరారు. పట్టుదలతో తెలంగాణ రాష్ట్రాన్నిసాధించిన సిఎం కేసిఆర్‌ను స్పూర్తిగా తీసుకొని రాష్ట్ర క్రీడాకారులను కూడా అదే పట్టుదలతో కష్టపడి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగాలన్న ఆ కాంక్షతో ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని శాట్స్ చైర్మన్ చెప్పారు. శాట్స్ వి.సి.ఎండి దినకర్‌బాబు మాట్లాడుతూ కోచ్‌లు తమ వృత్తిని బాధ్యతగా నిర్వహించి పిల్లలను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా క్రీడల్లో ఎదిగేందుకు కృషి చేయాలనా న్రు. హర్యాన రాష్ట్రంతో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడలు అనుసందానం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఖేలో ఇండియా పోటీలలో మన రాష్ట్ర క్రీడాకారుడు మంచి ప్రతిభా పాతవాలు చాటారని ఆయన చెప్పారు. క్రీడాకారులకు శాట్స్ ఆధ్వర్యంలో రావాల్సిన సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్ర క్రీడల మంత్రి స్పూర్తితో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అయన అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం జరుగుతుందని విసి ఎండి అన్నారు. ఈ కార్యక్రమంలో బేవరేస్ కార్పోరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, ప్రభుత్వ సలహాదారుడు పాపారావు, ప్రకాశ్‌రావు, రాంమోహన్‌రావు, కార్పోరేటర్లు స్వప్న, మమతగుప్తా, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ప్రొఫెషర్ కె.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.



శనివారం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఎల్బీస్టేడియంలో కేక్‌కట్ చేస్తున్న క్రీడల మంత్రి పద్మారావు గౌడ్



శనివారం తమ సమస్యల గురించి ప్రొ. కోదండరాంకు వివరిస్తున్న విశ్వకర్మలు

కుల వృత్తులను విస్మరించిన ప్రభుత్వం

ప్రొ. కోదండరాం

తార్నాక, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేదిశగా కృషి చేస్తానని టిజెఏసీ చైర్మన్ ప్రొ. కొదండరాం పేర్కొన్నారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న వివిద రకాల సమస్యలను చర్చించేందుకు విశ్వకర్మ జేఏసీ ప్రతినిధులు తార్నాకలోని ప్రొ. కోదండరాంను శనివారం కలిసి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం వారిని విస్మరించిన తీరును అయనకు వివరించారు. ఈ సందర్భంగా ప్రొ. కొదండరాం మాట్లాడుతూ కుల వృత్తులను, గ్రామీణా భివృద్దిని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. అనంతరం విశ్వకర్మ జెఏసీ చైర్మన్ మారేడు పాక రాజకుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాడిన నాటి నుంచి నేటి వరకు విశ్వకర్మలకు అర్థిక, సామాజిక, రాజకీయ పరమైన అంశాలలో పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. విశ్వకర్మ సమాజం వెనుకబాటుకు కారణాల గురించి ప్రొ. కోదండరాంతో మాట్లాడం జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మా వర్గాన్ని విస్మరించిన తీరును అయనకు వివరించామన్నారు. అనంతరం విశ్వకర్మ జెఏసీ కన్వీనర్ చిలుపూరి వీరాచారి మాట్లాడుతూ విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమానికి ఎలాంటి నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేటికి ఒక్క రూపాయి కూడ అందలేదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వాన్ని సమాచార హక్కు చట్టం (అర్టీఐ) ద్వార అడిగినప్పుడు విశ్వకర్మలకు ఎలాంటి నిధులు మంజూరు చేయలేదని ప్రభుత్వం చెప్పడం జరిగిందన్నారు. చేతి వృత్తిని మాత్రమే నమ్ముకొని జీవిస్తున్న విశ్వకర్మలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.250 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ వర్గం వారి అభివృద్ధికి పూర్తి స్థాయి విశ్వకర్మ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. విశ్వకర్మ స్వర్ణకార వృత్తి దారుల మీద జరిగే అక్రమ రికవరీలను అరికట్టేందుకు జిఓ. నెం. 270ను అమలు చేయాలన్నారు. తమ వర్గంవారు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో సిఎం కెసిఆర్‌ను కలివనున్నట్లు అయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వలబోజు క్రాంతి గిరి చారి, ముక్లోజు మధుచారి, రుద్రోజు శివలింగా చారి, యూత్ కన్వీనర్ మేడోజు రామబ్రహ్మాం తధితరులు కోదండరాంను కలిసిన వారిలో ఉన్నారు.

25 లక్షల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

గంజాయి సరఫరా చేసే 11 మంది ముఠా వ్యక్తుల అరెస్ట్

రెండు కార్లు స్వాధీనం

చార్మినార్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో గుట్టు చప్పుడు కాకుండ అక్రమంగా గంజాయిని విక్రయించటానికి తరలిస్తున్న పదకొండు మంది సభ్యులు గల ఓ ముఠాను శనివారం సౌత్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. దాదాపు 25 లక్షల రూపాయలు విలువ చేసే 175 కిలోల గంజాయితో పాటు రెండు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులతో పాటు తూర్పు కనుమలు ప్రాంతాల నుంచి ఈ ముఠా గంజాయిని తీసుకుని హైదరాబాద్ నగరంతో పాటు మహారాష్ట్రలో విక్రయిస్తున్నారు. శనివారం ఉదయం పాతబస్తీ కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఈ ముఠా సభ్యులు వాహనాలలోకి గంజాయి సరఫరా చేయటానికి లోడింగ్ చేస్తున్న సమయంలో దక్షిణ మండలం టాస్క్ ఫోర్స్ పోలీసులు, కంచన్‌బాగ్ పోలీసులు కలిసి సంయుక్తంగా దాడి జరిపి 11 మంది ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పాతనగరం పురానీహవేళిలోని పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగర టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.చైతన్య కుమార్ వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా, మద్రిపేడకు చెందిన గుగులోత్ వీరభద్రం 48. వృత్తి రీత్యా రైతు. 2006 సంవత్సరంలో వీరభద్రం కుటుంబ సభ్యులతో కలిసి నగరానికి వచ్చి హయత్‌నగర్‌లోని భాగ్యలత రెసిరెన్సీలో ఉండున్నాడు. కాగా సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో వీరభద్రం గంజాయిని సరఫరా చేయాల నిర్ణయించుకున్నాడు. గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన నల్లబోతుల నరేష్ కుమార్ 29, తోట శ్రీనాధ్ 33, నరసారావుపేట్‌కు చెందిన ఎస్‌కె నజీర్ బాషాలతో కలిసి వీరభద్రం ముఠా సభ్యులుగా ఏర్పడ్డాడు. అదే విధంగా ఒరిస్సా రాష్ట్రంలోని మాల్కాన్‌గిరి జిల్లా, జాదుగుడ గ్రామనికి చెందిన నీల్ కమల్



శనివారం వివరాలను వెల్లడిస్తున్న నగర టాస్క్ ఫోర్స్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.చైతన్య కుమార్

బిస్వాస్ 23తో వీరభద్రం ఫోన్‌ద్వారా మాట్లాడుకుని ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల ద్వారా హైదరాబాద్ నగరానికి గంజాయిని తీసుకు వస్తున్నాడు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దులలోని ప్రాంతాలలో కిలో గంజాయి వెయ్యి రూపాయలు చొప్పున ఖరీదు చేసి హైదరాబాద్, మహారాష్ట్రాలలో కిలో గంజాయిని 12 వేల రూపాయలు వరకు విక్రయిస్తున్నారు. కాగా 2016 సంవత్సరంలో వీరభద్రం గంజాయి సరఫరా కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్ళాడు. జైలు నుంచి తిరిగి వచ్చిన తర్వాత మళ్ళీ వీరభద్రం గంజాయి సరఫరా చేయటం ప్రారంభించాడు. కాగా ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల ప్రాంతాల నుంచి ముఠా సభ్యులు తీసుకు వచ్చిని గంజాయిని శనివారం ఉదయం పాతబస్తీ కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాయిబాబా మందిరం సమీపంలో వాహనాలపై లోడింగ్ చేస్తున్న సమయంలో సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కంచన్‌బాగ్ పోలీసులు కలిసి సంయుక్తంగా దాడి జరిపి 25 లక్షల రూపాయల విలువ గల 175 కిలోల గంజాయితో పాటు రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నింధితుడైన వీరభద్రం, నరేష్ కుమార్, త్రినాధ్, షేక్ నజీర్ బాషా, నీల్ కమాల్ విశ్వాస్‌తో పాటు మరో ఆరు మంది సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో దక్షిణ మండలం టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె.మధుమోహన్ రెడ్డి, కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐలు కె.ఎన్.ప్రసాద్ వర్మ, జి.వెంకట్‌రామిరెడ్డి, ఎన్.శ్రీశైలం, మహ్మద్ తఖియుద్దీన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం చేస్తున్న అన్యాయంపై రాజీలేని పోరాటం

రాష్ట్రానికి నష్టం చేస్తే సహించబోం

హామీలపై చేసే పోరాటాలకు కలిసి రావాలంటూ ప్రజలకు పిలుపు

జెఎన్‌టియు కళాశాల శంకుస్థాపన సభలో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు



శనివారం కోటప్పకొండలో జెఎన్‌టియు భవనాల శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న ఏపి సిఎం చంద్రబాబు

నరసరావుపేట(గుంటూరుజిల్లా), ఫిబ్రవరి 17 ప్రభాత వార్త: "కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సిఎం చంద్ర బాబు కన్నుమన్నారు...గుంటూరుజిల్లా కోటప్పకొండ వద్ద జరిగిన బహిరంగ సభలో కేంద్ర ప్రభుత్వంపై రాజీలేని పోరాటంచేస్తామని హెచ్చరికలు పంపారు... ఇన్నాళ్లు అన్యాయాన్ని సహించామని ఆవేదన వ్యక్తం...". రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. గుంటూరుజిల్లా కోటప్పకొండ వద్ద ఉన్న కాకాని గ్రామ సమీపంలో నిర్మించనున్న జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల భవనాలకు, కోటప్పకొండలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సిఎం చంద్రబాబు రాష్ట్ర విభజన, కేంద్ర ప్రభుత్వ హామీలు, రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి తదితర అంశాలపై మాట్లాడారు. కేంద్రంలో ఆ నాడు కాంగ్రెస్ హేతుబద్ధతలేని అడ్డదిడ్డమైన విభజన చేసిందని, నేడు అక్కడ ఉన్న బిజెపి అభివృద్ధికి సహకరించడం లేదని ఆయన ఆక్రోశించారు. అన్యాయానికి న్యాయం చేయమని అడుగుతున్నామని, ఇది ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల డిమాండ్‌గా తాను చేస్తున్నానని తెలిపారు. దీనిపై వ్యక్తిగత ఎజెండాలతో రాజకీయాలు చేయడం శోచనీయమన్నారు. భావి తరాల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కొరకు కేంద్రంపై ఒత్తిడి పెంచుతామన్నారు. మొదటి నుండి రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై టిడిపి మాత్రమే మాట్లాడుతుందన్నారు. ఆవేశంలో ప్రజలు ఉన్నారని, హామీలపై కేంద్రంతో ఎటువంటి రాజీపడేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులకు లెక్కలు చెప్పాలని మాట్లాడటం సరికాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు స్నేహం ఉంటుందని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో మాత్రమే ఆర్థిక వ్యవహారాలు సంబంధించిన లెక్కలపై మాట్లాడతారని స్పష్టం చేశారు. రాష్ట్రం, కేంద్రం కలిసి ప్రజలకు మేలు చేయాలన్నారు. సంఘటితంగా రాష్ట్రానికి సంఘీభావం తెలపాలని ప్రజలను సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే టిడిపి పుట్టిందని, సాక్ష్యాత్తు సిఎం పార్లమెంట్‌లో చెప్పారన్నారు. 29 సార్లు ఢిల్లీ వెళ్లి జరిగిన అన్యాయంపై చెప్పినా ఇంతవరకు స్పందన లేదన్నారు. చివరి బడ్జెట్‌లోనూ అన్యాయం జరిగిందన్నారు. సమైక్యాంధ్రను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కొన్ని దురదృష్టకర పరిణామాలతో ఏపి వెనుకబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న అన్యాయం గురించి ఇప్పుడు కూడా చెప్పకుండా ఉండలేమని సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సభా కార్యక్రమంలో ఏపి సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, మంత్రులు నక్కా ఆనందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, శిద్దా రాఘవరావు, మాణిక్యాలరావు, ఎం.పి.రాయపాటి సాంబశివ రావు, ఎమ్మెల్యేలు కరణం బలరాం, జి.వి.ఆంజనేయులు, యరపతినేని శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, మాజీమంత్రి జె.ఆర్.పుష్ప రాజ్, మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, జిల్లా పరిషత్ ఛైర్మన్ షేక్.జానీ మూన్, ఎమ్మెల్సీ రామకృష్ణ, యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ, దివ్యాంగుల కమిషన్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిషింగ్ హార్బర్‌లో బోటు దగ్ధమవుతున్న దృశ్యం

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం

బోటు దగ్ధం, రూ. 30 లక్షల ఆస్తినష్టం

విశాఖపట్నం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: విశాఖలోని ఫిషింగ్ హార్బర్‌లో ఒడ్డున నిలిచి ఉన్న బోటు నుంచి శనివారం ఉదయం ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. చూస్తూండగానే బోటు పూర్తిగా దగ్ధం అయ్యింది. రెండు ఫైరిం జన్లు ముమ్మర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లభించలేదు. బోటులో దాదాపు 15 వందల డీజిల్ ఉండడంతో మంటలకు మరింత ఆజ్యం పోసినట్లైంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు వాసుపల్లి పోలీసుకు చెందిన ఎంఎం 1133 నెంబరు గల బోటు అగ్ని ప్రమాదానికి గురైంది. బోటులో వెల్డింగ్ పనులు నిర్వహిస్తున్న కిరణ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యం కోసం కిరణ్‌న్ను ఆసుపత్రికి తరలించారు. ఇటీవల వేటకు వెళ్ళిన బోటు శుక్రవారం సరుకుతోపాటు తిరిగి వచ్చింది. సరుకు అన్‌లోడ్ చేసిన అనంతరం ఎప్పటి మాదిరిగానే బోటులో తలెత్తే చిన్నపాటి మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బోటులో వెల్డింగ్ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ముఖ్యంగా బోటులో డీజిల్ ఆయిల్ ఉండడంతో మంటల తీవ్రత మరింతపెరిగింది. సుమారు అర కిలోమీటరు దూరం వరకూ వేడి చోటు చేసు కోవడంతో ఫైర్ సర్వీసుసిబ్బంది దగ్గరకు వెళ్లేం దుకు సాహసించలేకపోయారు. ఈవేడికి జెట్టీలో ఉన్న ద్విచక్ర వాహనం కూడా దగ్ధం అయ్యింది. వాసుపల్లి పోలీసుకు చెందిన ఎంఎం 1133 నెంబరు గల బోటు అగ్ని ప్రమాదానికి గురైంది. బోటులో వెల్డింగ్ పనులు నిర్వహిస్తున్న కిరణ్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యం కోసం కిరణ్‌న్ను ఆసుపత్రికి తరలించారు. ఇటీవల వేటకు వెళ్ళిన బోటు శుక్రవారం సరుకుతోపాటు తిరిగి వచ్చింది. సరుకు అన్‌లోడ్ చేసిన అనంతరం ఎప్పటి మాదిరిగానే బోటులో తలెత్తే చిన్నపాటి మరమ్మతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బోటులో వెల్డింగ్ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ముఖ్యంగా బోటులో డీజిల్ ఆయిల్ ఉండడంతో మంటల తీవ్రత మరింతపెరిగింది. సుమారు అర కిలోమీటరు దూరం వరకూ వేడి చోటు చేసు కోవడంతో ఫైర్ సర్వీసుసిబ్బంది దగ్గరకు వెళ్లేం దుకు సాహసించలేకపోయారు. ఈవేడికి జెట్టీలో ఉన్న ద్విచక్ర వాహనం కూడా దగ్ధం అయ్యింది.

ఎపిలో మరో ఏడాదిలో 150 మున్సిపాల్టీలు: మంత్రి నారాయణ

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికి 110 మున్సిపాల్టీలు ఉండగా మరో 150 మేజర్ పంచాయితీలను మున్సిపాల్టీలుగా పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యోచన చేశారని, 2019లో మొత్తం 260 మున్సిపాల్టీలు రాష్ట్రంలో ఉంటాయని పురపాలకశాఖ మంత్రి పి నారాయణ అన్నారు. కృష్ణాజిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం ఉదయం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ నగర్ (పిఎంఎవై-ఎన్‌టిఆర్) పథకం కింద ఏపి పట్టణ నివాస-మౌళిక సముదాయాల అభివృద్ధి కార్పొరేషన్ ప్రాజెక్టు చేపట్టిన 1504 గృహ నిర్మాణాలకు మంత్రి నారాయణ శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం స్థానిక సంస్థలుగా ఉన్న 150 మేజర్ పంచాయితీలను మున్సిపాల్టీలుగా మార్చటం సాధ్యం కాదని, స్థానిక సంస్థల గడువు 2019 నాటికి తీరిన తర్వాత వాటిని మున్సిపాల్టీలుగా మార్పుచేయటం జరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి కూడా ఎక్కువ మొత్తంలో నిధులు వస్తాయన్నారు. కాగా జగ్గయ్యపేట బలుసుపాడు రోడ్‌లో బాలయోగి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల వద్ద అపార్ట్‌మెంట్ విధానంలో నిర్మించనున్న గృహసముదాయాలకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన లబ్ధిదారుల సభకు ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షత వహించారు. సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో బలహీనవర్గాలకు ఆధునాతన విధానంలో కార్పొరేట్ స్థాయి గృహసముదాయాలు నిర్మిస్తున్నామన్నారు.

ప్రజల ప్రయోజనాలు తాకట్టు పెడితే

టీఆర్ఎస్ ఎంపిలకు కుంకుమ, గాజులు పంపిస్తాం: మాజీ ఎంపి పొన్నం

'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోలవరంపై ఎమెండ్‌మెంట్‌ను తొలగిస్తాం'

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కేంద్రం మెడలు వంచి తెలంగాణ తెచ్చానని చెప్పుకునే ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు విభజన హామీలు ఎందుకు సాధించలేక పోయారని టిపిసిసి ఉపాధ్య క్షుడు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ విభజన హామీలపై మాట్లాడకుండా మోడీ జపం చేస్తున్నారని విమర్శించారు. కాజీపేట్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, ఎయిమ్స్, హైకోర్టు ఇవేవి ఎందుకు సాధించలేక పోయారని ప్రశ్నించారు. సిబిఐ కేసు భయంతోనే కెసిఆర్ మోడీని ప్రశ్నించడం లేదన్నారు. తెలంగాణను కించపరుస్తూ మాట్లాడుతుంటే టిఆర్ఎస్ ఎంపిలు చవటలు, దద్దమ్మల్లా మౌనంగా కూర్చున్నారని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ఎంపిలకు పౌరుషం, చీము నెత్తురు లేదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ఎంపిలు డిఎన్ఎ పరిక్షించుకోవాలన్నారు. ఇలాగే రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడితే టిఆర్ఎస్ ఎంపిలకు కుంకుమ, గాజులు పంపిస్తామని పొన్నం ప్రభాకర్ అన్నారు. మోడీ ప్రభుత్వం ఏపికి చెంబు, మట్టి ముంత ఇచ్చి తెలంగాణకు ఆవుకథ చెబుతున్నారని విమర్శించారు. తలుపులేసి తెలంగాణ ఇచ్చారని మోడీ పార్లమెంట్‌ను అవమానించారని విమర్శించారు. ఏ బిల్లు కౌంటింగ్ వచ్చినా తలుపులు మూసి కౌంటింగ్ చేస్తారన్నది మోడీకి తెలియక పోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దేశంలోనే నంబర్‌వన్ అన్న తరువాత బిజెపి రాష్ట్రశాఖ ఎందుకని ప్రశ్నించారు. బిజెపి, టిఆర్ఎస్‌ల మధ్య అనైతిక స్నేహం ఉందని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపి కవిత తెలంగాణ గురి ంచి మాట్లాడనందుకు తెలంగాణ అమరవీరుల ఆత్మ క్షోభిస్తుందని విమర్శించారు. పార్లమెంట్‌లో జై ఆంధ్ర అన్న ఎంపి కవితకు ఎర్రజొన్న రైతులు ఆందోళన చేస్తుంటే వారి సోయి లేదా అని ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావు కంది రైతుల సమస్యలపై కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. అరవై ఏళ్లలో 69వేల కోట్ల అప్పులు అయితే కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక లక్షా అరవైవేల కోట్ల అప్పులు అయ్యాయని ఇది టిఆర్ఎస్ పాలనకు అద్దం పడుతుందన్నారు. మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షలను మోడీ కించపరుస్తుంటే టిఆర్ఎస్ ఎంపిలు వ్యవహరించిన తీరు సిగ్గుపడేలా ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోలవరంపై ఎన్డీఎ రెండవ సారి తీసుకువచ్చిన అమైండ్‌మెంట్‌ను తొలగిస్తుందని ప్రకటించారు.,

19న కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను కలవనున్న టిపిసిసి ప్రతినిధి బృందం

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా ఓటరులిస్టుల్లోంచి పేర్లను తొలగించిందని, షెడ్యూల్‌ను పొడిగించాలని కోరుతూ ఈనెల 19న దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కలవాలని టిపిసిసి ఎన్నికల కమిటీ కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. తెలంగాణ సర్కార్ రాష్ట్రంలోని 83 నియోజక వర్గాల్లో అక్రమంగా ఓట్లు తొలగించారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఓటర్ల తుది జాబితాను ప్రకటించకుండా వాయిదా వేయాలని కోరుతూ గత 14న టిపిసిసి ఎన్నికల కమిటీ ఛైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల అధికారి అనూప్‌సింగ్‌ను కలిసి ప్రతినిధి బృందం కలిసింది. పంచాయితీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇదే విషయంపై కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించేందుకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో కలవాని నిర్ణయించినట్లు కమిటీ కన్వీనర్ జి.నిరంజన్ వెల్లడించారు.

కడెం ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్‌పై క్రాస్ రెగ్యులేటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: కడెం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువపై రెగ్యులేటర్‌ను ప్రభుత్వం అనుమతించింది. దీనికి సంబంధించి 84.15లక్షల రూపాయల అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వం అమోదించింది. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకరరావు విజ్ఞప్తి మేరకు క్రాస్ రెగ్యులేటర్‌ను మంజూరీ చేస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ టరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కడెం కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని వృధా చేయోవద్దని మంత్రి రైతులను సూచించారు. కాలువల ద్వారా నీటిని వృధా చేయకుండా, అవసరం మేరకు నీటిని మాత్రమే వినియోగించుకోవాలన్నారు. కడెం డిస్ట్రిబ్యూటరీ 30 కింద 10,252 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. డి-30 కెనాల్ నుంచి గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డెలవరీ చాంబర్ మధ్యన క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటు లేనందున సాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. డి-30 కెనాల్ ఆయకట్టు చివరి భూములకు నీరందించే పరిస్థితి నెలకొందన్నారు. దండేపల్లి, చింతపల్లి, కుందల్ పహాడ్, కొరివిచేల్మ ఏజెన్సీ ప్రాంతాల్లోని రైతాంగానికి కడెం డి-30 కెనాల్ కీలకం అన్నారు. ఈ నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులతో చర్చలు జరిపి క్రాస్ రెగ్యులేటర్ నిర్మించాలని మంత్రి నిర్ణయించారు.

ఎల్ఆర్ఎస్ చెల్లింపులు ఆదివారం కూడా స్వీకరణ: హెచ్ఎండిఎ కమిషనర్ చిరంజీవులు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త: ఎల్ఆర్ఎస్ పథకం కింద లే అవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తు దారుల కోసం ఆదివారం ఉద్యోగులు విధులు నిర్వహించనున్నట్లు హెచ్ఎండిఎ కమిషనర్ టి.చిరంజీవులు స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది ఉత్తర్వులను జారీ చేసే ప్రక్రియ వేగవంతం చేసిన నేపథ్యంలో ఆదివారం సైతం ఎల్ఆర్ఎస్ కోసం చెల్లించాల్సిన ఫీజు, నాలా చార్జీలు చెల్లింపులు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నగదు రూపంలో తార్నాకా కార్యాలయంలోని బ్యాంకు కౌంటర్లలలో ఛలానా రూపంలో గానీ, చెక్కులు, డీడీల రూపంలో, ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తుందని, హెల్ప్ డెస్క్ కూడా పనిచేస్తుందని తెలిపారు. చెల్లించాల్సిన మొత్తాలను ఇప్పటికే ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పనిచేస్తాయని కమిషనర్ తెలిపారు.

రాష్ట్రాధికారులకు కేంద్రం పిలుపు

అమరావతి, ఫిబ్రవరి17,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన చట్టం అమలు చేయాలని,రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ నిధులను విడుదల చేయాలంటూ బిజెపి,టిడిపిమిత్రపక్షాల మధ్య నెలకొన్న వివాదాలు కేంద్రం ఒకపక్క తెర తీయడానికి మరోపక్క తెరదింపడానికి ఏ నిమిషానికి ఏ నిర్ణయం తీసుకుంటుందో రాష్ట్ర ప్రజల చూపంతా కేంద్రంపై పడింది.అయితే రాష్ట్రప్రభుత్వం అచీతూచీ అడుగులు వేస్తూ తొందరపడి ఏ ప్రకటన తీసుకోకపోవడంతో పాటు రాష్ట్రప్రభుత్వం నాడీపై కేంద్రానికి కూడా అంతుపట్టడం లేదు.ఈ నేపథ్యంలో ఈనెల 21,22న రాష్ట్ర అధికారులతో కీలకశాఖ అధికారులను నివేదికల ద్వారా ఢిల్లీకి రావలెనని కేంద్ర ముఖ్య అధికారుల నుంచి సీఎంఒకు ఆదేశాలు అందాయి.అలాగే జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఏర్పాటుచేసిన జెఎఫ్‌సీ సమావేశానికి శనివారం రాష్ట్రానికి చెందిన కీలక అ ది . ర ా ం ్ ు ల ు ఎల్.ప్రేమచంద్రారెడ్డి,బాలసుబ్రహ్మణ్యంలను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదుకు పంపారు. పవన్ కేంద్రంను అడిగిన సమాచారం అందివ్వక పోవడంపై పవన్ కేంద్రాన్నే టార్గెట్‌గా చేసుకొని ప్రత్యేకహోదా కోసం తారాస్థాయిలో కేంద్రంతో ఢీ అంటే ఢీకి సిద్ధపడుతున్నట్లు తెలిసింది.

ఇక కేంద్ర పెద్దలు రాష్ట్ర బిజేపి నేతల ద్వారా పలు అస్త్రాలు రాష్ట్ర ప్రభుత్వానికి సంధించినా ప్రజల్లోకేంద్రంపై తీవ్రఅసంతృప్తి నెలకొని ఉంది. రాష్ట్ర బిజేపినేతల వాదనలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు.అయితే కేంద్రం మన్ననలను పొందడానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కె.హరి బాబు నేతృత్వంలో రాష్ట్ర బిజేపి మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీలు పార్టీలోని వివిధ పదవుల ముఖ్యనేతలు విజయవాడలో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు.బిజేపి రాష్ట్ర నేతలు ప్రజల్లోనికి కేంద్రం తీసుకొంటున విభజన హామీలను తీసుకెళ్లడంలో ఘోరంగా విఫలమైనట్లుగా రాష్ట్ర బిజేపి నేతల్లో చర్చ మొదలై మల్లగుల్లాలు పడుతున్నారు.

జెఎఫ్‌సి సమావేశానికి ఇరువురు సీనియర్ అధికారులు

నేడే బిజెపి నేతల సమావేశం, మల్లగుల్లాల మధ్య రాష్ట్ర బిజెపి శ్రేణులు

ఇక ఈ వివాదం నెలకొని దాదాపు 20రోజుల అవుతున్నా సిఎం చంద్రబాబు నాయుడు ఏపికి జరిగిన అన్యాయంపై పార్టీఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యులతో తరచూ సమావేశమై మదనపడుతూవస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం బాబు నోరువిప్పుతూ కేంద్రం రాష్ట్రానికి చేసిన అన్యాయంపై తాను మౌనంగా ఉండలేకపోతున్నానని,పార్టీ శ్రేణుల్లో కోసం కట్టలు తెంచుకొని వస్తున్న నేతలను కట్టడి చేస్తున్నారని ఇక కట్టడిచేయలేని స్థితిలో ఉన్నట్లు బాబు సన్నిహితులంటున్నట్లు తెలుస్తోంది. ఇక కేంద్రం మాత్రం ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాల ఆదుకుంటున్నామని, విభజన హామీలను అమలుకు కట్టుబడి ఉన్నామని,విభజన చట్టం అమలుకు పదేళ్ళ గడువు అంటూ బుకాయిస్తున్నారు.విభజన జరిగి నాలుగేళ్ళు అయినా కేంద్రం సాయంఅందక ఇప్పటివరకు రూ.2లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నారు.ముఖ్యమంత్రి బాబు మాత్రం తాము రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజెపితో పొత్తుపెట్టుకొన్నామని,కేంద్రం ఇచ్చిన హామీలు,విడుదల చేసిన నిధులు ఇతర రాష్ట్రాలకు విడుదలచేసిన నిధులతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేశారని బాబు కేంద్రంపై ధ్వజమెత్తారు. బిజేపి రాష్ట్రానికి విడుదల చేసిన నిధులపై,అన్యాయంపై చర్చించడానికి బాబు సిద్ధమంటూ శనివారం సవాల్ విసిరారు.ఇదిలా ఉండగా పవన్ కల్యాణ్ ఏర్పాటుచేసిన జెఎఫ్‌సీ సమావేశ సమీక్ష సందర్భంగా శనివారం సమీక్షకు ఎపిప్రభుత్వం తరపున కేంద్రం ఇచ్చిన హామీలను,విడుదల చేసి నిధుల వివరాలను పవన్‌కు అందజేశారు.దీంతో జెఎఫ్‌సీ నేతలు వాటిపై శనివారం రాత్రి హైదరాబాదులో చర్చించినట్లు తెలిసింది.ఈనెల 18న విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ సమా వేశంలో చర్చించి ఢిల్లీలో పెద్దఎత్తున కేంద్రంపై పవన్ కల్యాణ్ ఆందోళన చేపట్టడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.పవన్ అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కేంద్రంపై దాడికి దిగనున్నట్లు వినికిడి.ఈ లోపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు చేసి వచ్చేనెల 5నుంచి ప్రారంభమయ్యే రెండవ విడత పార్లమెంట బడ్జెట్ సమావేశాలలోపు నిధుల సాధనలో ఉన్నట్లు తెలిసింది.కేంద్రంనుంచి సానుకూలత రానిపక్షంలో బిజేపితో తెగదెంపులకు కూడా సిద్ధమైనట్లు వినికిడి.ఇక వైఎస్సార్సీపీ అధిష్టానం తాము ప్రత్యేకహోదాను కోరుతున్నామని ఏప్రిల్ 5లోపు కేంద్రం దిగివచ్చి హోదా కల్పిస్తేసరి లేని పక్షంలో ఏప్రిల్ 6న తమ ఎంపీలచే రాజీనామా చేయిస్తామని ప్రకటించారు.

మహిళా జట్టు చరిత్ర సృష్టించనుందా?

సిరీస్ కైవసంపైనే దృష్టి
నేడు సౌతాఫ్రికా-భారత్‌ల మధ్య మూడో టీ20



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత మహిలా జట్టు...టీ20 సిరీస్‌లో కూడా తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే రెండు వరుస విజయాల్ని సాధించిన భారత మహిళా జట్టు హాట్రిక్ విజయంపై కన్నేసింది. ఆదివారం ఇరు జట్ల మధ్య వాండరర్స్ స్టేడియంలో మధ్యాహ్నం 1.15గం. లకు మూడో టీ20 ఆరంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తే కనుక ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. ప్రస్తుతం ఫామ్‌లో ఉన్న భారత మహిళా జట్టు ఇక్కడే సిరీస్‌ను కొట్టాలనే యోచనలో ఉంది. ఆదివారం మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధిస్తే మాత్రం సఫారీ గడ్డపై తొలి టీ20 సిరీస్ గెలిచిన చరిత్రను లిఖిస్తుంది. గతంలో ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లో భాగంగా మొదటిసారి ఏకైక టీ20 మ్యాచ్ జరిగింది. 2014-15 సీజన్‌లో స్వదేశంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఆ తర్వాత ఇంతకాలానికి ఇరు జట్లు మరొక ద్వైపాక్షిక సిరీస్‌లో తలపడుతుండటం ఇదే తొలిసారి. తొలి రెండు టీ20 మ్యాచ్‌ల్లో భారత జట్టు ఘన విజయాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. మొదటి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో గెలిచిన భారత మహిళలు...రెండో టీ20లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ రెండు మ్యాచుల్లో మిథాలీరాజ్ హాఫ్ సెంచరీలతో మెరవడంతో పాటు చివరి వరకు క్రీజులో ఉండి అజేయంగా నిలిచింది. మరొకవైపు స్మృతి మంధన కూడా అవసరమైన సందర్భాల్లో బ్యాట్‌ను ఝుళిపిస్తోంది. ఇక హర్మన్ ప్రీత్ కౌర్, వేదా కృష్ణమూర్తిలు అదనపు బలం. బౌలింగ్ విభాగంలో అనుజా పటిల్, పూనమ్ యాదవ్, శిఖా పాండే, పూజా వాస్ట్రాకర్‌లు రాణిస్తూ ప్రత్యర్థిని కట్టడి చేస్తున్నారు. కాగా, దక్షిణాఫ్రికా మహిళలు మాత్రం భారీ పరుగుల్ని చేయడంలో విఫలమవుతున్నారు. తొలి రెండు టీ20ల్లో దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌విభాగంలో ఏ ఒక్క మహిళా క్రికెటర్ కూడా హాఫ్ సెంచరీ మార్కును చేరలేకపోవడం గమనార్హం. ఈ తరుణంలో భారత జట్టు సిరీస్‌పై కన్నేయగా, మూడో టీ20లో విజయం సాధించి సిరీస్‌పై ఆశల్ని సజీవంగా నిలుపుకోవాలని సఫారీ మహిళా జట్టు భావిస్తోంది.

అఫ్ఘాన్ టీనేజీ స్పిన్నర్ ప్రపంచ రికార్డు



న్యూఢిల్లీ: ఆఫ్ఘాన్ స్పిన్ సంచలనం రషీద్ ఖాన్ బాటలోనే మరో యువ స్పిన్నర్ వెలుగులోకి వచ్చాడు. ఆదేశానికి చెందిన లెగ్ స్పిన్నర్ ముబీజ్ జర్దాన్ టీనేజీలోనే అంతర్జాతీయ వన్డేల్లో ఐదు వికెట్ల హాల్ సాధించాడు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో జర్దాన్ 50 పరుగులిచ్చి 5 వికెట్లు తీశాడు. తద్వారా ఐదు వికెట్ల హాల్‌ను సాధించిన పిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డు పాకిస్తానీ ప్లేయర్ వకార్ యూనిస్ పేరిట ఉండగా....దాన్ని ముజీబ్‌జర్దాన్ బ్రేక్ చేశాడు. వకార్ యూనిస్ 18 ఏళ్ల 164 రోజుల వయసులో ఐదు వికెట్ల హాల్ సాధించాడు. ముజీబ్ ఉర్ రహ్మాన్ గాను పిలుచుకునే జర్దాన్ ఐదు వికెట్ల హాల్ సాధించడంతో జింబాబ్వే 34 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘాన్ జట్టు 22 ఓవర్లలోనే పది వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో ఆఫ్ఘాన్ 3-1 తేడాతో ఐదు వన్డేల సిరీస్‌లో ఆధిక్యంలో నిలిచింది. ముజీబ్ జర్దాన్‌ను ఐపిఎల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టు రూ.4కోట్లకు కొనుగోలు చేసింది. అండర్ 19 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌పై 4 వికెట్లు తీసిన ముజీబ్ జర్దాన్ జట్టును సెమీస్‌కు చేర్చాడు. ఇప్పటివరకు ఏడువన్డేలు ఆడిన ముజీబ్ జర్దాన్18 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. ఈ టీనేజీ ప్లేయర్ త్వరలోనే యువీ, అశ్విన్,ఫించ్‌తో కలిసి ఐపిఎల్‌లో బరిలో దిగనున్నాడు.



ముంబైకి అంబాసిడర్‌గా సచిన్

న్యూఢిల్లీ: బ్యాటింగ్ దిగ్గజం, భారత మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుర్రాళ్ల కోసం మరోసారి అంబాసిడర్ కాబోతున్నాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో సంస్థలు, కంపెనీలకు ప్రచారకర్తగా వ్యవహరించిన ఆయన ఈసారి కుర్రాళ్ల క్రికెట్‌కు అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. మార్చి నెలలో జరగనున్న టీ20 ముంబై లీగ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేందుకు మాస్టర్ బ్లాస్టర్ నిర్ణయించుకున్నారు. ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఏ) సహకారంతో ప్రాబబిలిటీ స్పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న లీగ్ మార్చి 11 నుంచి 21 మధ్య జరగనుంది. ఆరు జట్లతో నిర్వహించే టోర్నీలో భాగస్వామ్యయ్యే ఫ్రాంచైజీల కోసం బిడ్లను కూడా ఆహ్వానించింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న సచిన్ క్రేజ్‌ను లీగ్ ప్రచారం కోసం ఉపయోగించుకోవాలని నిర్వాహకులు భావించారు. ఈ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ....ఎంసిఏతో అనుబంధం కలిగి ఉండటం ఎప్పటికీ సంతోషమే. టీ20 ముంబై లీగ్ క్రికెట్ అభిమానులను అలరించేందుకు మాత్రమే కాదని యువ క్రికెటర్లు తమ సత్తాను చాటుకునేందుకు వచ్చిన గొప్ప అవకాశమని సచిన్ పేర్కొన్నాడు. ప్రాబబిలిటీ సిఈఓ మాట్లాడుతూ సచిన్ పాపులారిటీతో మాకు ఈ విధంగా సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశాడు. అతని రాకతో తమజట్టుకు కొత్త ఉత్సాహం వచ్చిందని అభిప్రాయపడ్డారు. లీగ్‌కు వేలం అనంతరం ఆరు జట్లు ఖరారైనాయని పేర్కొన్నారు. ముంబై నార్త్, ముంబై నార్త్-వెస్ట్, ముంబై నార్త్-ఈస్ట్, ముంబై నార్త్ సెంట్రల్, ముంబై సౌత్ సెంట్రల్, ముంబై సౌత్ జట్టు ఈలీగ్‌లో తలపడనున్నాయి.

హాకీ ప్రపంచకప్‌కు పాకిస్థాన్ : బాత్రా

ఢిల్లీ, ఫిబ్రవరి 17 : భువనేశ్వర్ వేదికగా ఈ ఏడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 16 వరకు జరిగే పురుషుల హాకీ ప్రపంచకప్‌లో పాకిస్థాన్ పాల్గొంటుందని అంతర్జాతీయ హాకీ సమాఖ్య అధ్యక్షుడు నరేంద్ర బాత్రా వెల్లడించారు. లండన్‌లో జరిగిన ప్రపంచకప్ హాకీ లీగ్‌లో పాకిస్థాన్ అర్హత సాధించిన నేపథ్యంలో ప్రపంకప్‌లో పాల్గొంటుందని అభిప్రాయపడ్డారు. రాజకీయ కారణాలతో ఇరు దేశాల మధ్య వైరం నెలకుందని, దీంతో భావోద్వేగాలు తరచు రగులుతున్నట్టు పేర్కొన్నారు. అయితే క్రీడా స్ఫూర్తితో ప్రపంచకప్‌కు ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అనుమతించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం దేనని బాత్రా వెల్లడించారు. టోర్నీకి ముందు 60 రోజుల్లో అనుమతి పొందాల్సి వుందన్నారు. కాగా, పిహెచ్‌ఎఫ్ అనుమతి కోరుతూ భారత హైకమీషన్‌ను వినతి చేసింది. ఇస్లామాబాద్‌లోని భారత హైకమీన్ కలిసి వినతి పత్రం అందజేసింది. ప్రభుత్వం అనుమతి స్తుందనే ఆశాభావంతో వున్నట్టు బాత్రా తెలిపారు.

కామన్వెల్త్ క్రీడలకు 225 మంది అథ్లెట్లు

ఢిల్లీ, ఫిబ్రవరి 17 : ఆస్ట్రేలియాలో ఏ ఫ్రిల్ నాలుగు నుంచి 15 వరకు జరిగే కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొనే భారత క్రీడాకారుల జాబితాను ఐఓఎ ప్రకటించింది. ప్రముఖ జిమ్నాస్ట్ దీపాకర్మాకర్ గాయం కారణంగా కామన్వెల్త్ క్రీడల నుంచి వైదొలగింది. ఈనేపథ్యంలో 15 అంశాల్లో 225 మంది క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటున్నారు. అథ్లెటిక్స్‌లో 37 మంది ప్రముఖ అథ్లెట్లు పాల్గొననుండగా. వీరితో పాటు ఆక్వాటిక్స్, జిమ్నాస్టిక్స్, షూటింగ్, బాక్సింగ్, బాడ్మింటన్, సా క్వాష్, టేబుల్ టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. 2017 ఆసియా కప్ హాకీ విజేత భారత మహిళల, పురుషుల జట్ల తోపాటు బాస్కెట్‌బాల్ జట్లు పాల్గొంటున్నాయ. బాస్కెట్ బాల్ జట్లు అర్హత పోటీల్లో విజయం సాధించి ససాసరి కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొంటున్నాయి. ఆటగాళ్లతోపాటు కోచ్‌లు, సహాయక సిబ్బంది కూడా హాజరవుతున్నారు.



కోహ్లీ రికార్డుల పరంపర

సెంచూరియన్: విదేశీ పర్యటనలో భారత్ రెండు టెస్టుల తర్వాత నుంచి విజయాలతో దూసుకుపోతుంది. ముఖ్యంగా టీమిండియా కెప్టెన్ కోహ్లీ సఫారీగడ్డపై 43 రోజుల్లోనే 800పైగా పరుగులు చేశాడు. ఆఖరి వన్డేలో సైతం 82 బంతుల్లోనే సెంచరీతో చెలరేగాడు. ఇమ్రాన్ తాహిర్ బౌలింగ్‌లో బౌండరీ బాదిన కోహ్లీ...ఈ సిరీస్‌లో మూడో శతకాన్ని ఖాతాలో వేసుకున్నాడు. వరుసగా రెండు సిక్స్‌లను ఝుళిపించిన కోహ్లీ సఫారీ జట్టుకు చుక్కలు చూపించాడు. వన్డేల్లో కోహ్లీకి ఇది 35వ సెంచరీ కాగా... ఈ టూర్లో దక్షిణాఫ్రికాపై నాలుగో శతకం కావడం విశేషం. ఛేజింగ్‌లో విరాట్‌కు ఇది 21వ సెంచరీ కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో ఏకంగా 17ఫోర్లు, 2 సిక్స్‌లు బాదిన కోహ్లీ కేవలం బౌండరీలతోనే 80 పరుగులు సొంతం చేసుకున్నాడు. 23వ ఓవర్‌కే అతని సెంచరీ పూర్తయ్యింది. ఆరు మ్యాచ్‌ల్లోనే మూడు శతకాలు బాదిన కోహ్లీ. సఫారీ గడ్డ మీద అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా కెవిన్ పీటర్సన్ రికార్డును సమం చేశాడు. ఫీల్డర్‌గాను కోహ్లీ ఖాతాలో మరో రికార్డు చేరింది. వన్డేల్లో 100వ క్యాచ్‌ను అందుకున్న ఆరో భారత ఆటగాడిగా విరాట్ అరుదైన ఘనత సాధించాడు.

బ్యాట్‌తో పాటు, ఫీల్డ్‌లోనూ కోహ్లీ సెంచరీ కొట్టాడు. 2003 ప్రపంచ కప్‌లో గంగూలీ సౌతాఫ్రికా గడ్డపై మూడు సెంచరీలు బాదగా...మరుసటి ఏడాది ఆస్ట్రేలియాలో వివిఎస్ లక్ష్మణ్ మూడు శతకాలు సాధించాడు. సఫారీ గడ్డ మీద ద్వైపాక్షిక సిరీస్‌లో మూడు శతకాలు బాదిన తొలి భారత బ్యాట్స్‌మెన్ కోహ్లీనే.

కోహ్లీ సెంచరీలపై సెహ్వాగ్ జోస్యం



న్యూఢిల్లీ: నామమాత్రంగా జరగాల్సిన మ్యాచ్‌ను రికార్డు స్థాయిలో గెలిచేలా చేసిన టీమిండియా కెప్టెన్ కోహ్లీని పొగడ్తలు ముంచేస్తున్నాయి. సెహ్వాగ్ ఏకంగా అతను వన్డే సెంచరీలు ఎన్ని చేయగలడో కూడా చెప్పేస్తున్నాడు. కోహ్లీ తన ఫామ్‌తో క్రికెట్ ప్రేమికుల్ని ప్రతి మ్యాచ్‌లోనూ ఆశ్చర్యానికి గురి చేస్తున్నాడు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో సెంచరీలతో చెలరేగుతున్న తీరు అందర్నీ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే క్రికెట్ లెజెండ్ సచిన్‌ను కూడా దాటేస్తాడంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. మరి కోహ్లీ వన్డేలో ఎన్ని సెంచరీలు సాధిస్తాడు. ఈ ప్రశ్నకు ఇండియన్ మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ సమాధానం ఇచ్చాడు. కోహ్లీ తన కెరీర్ మొత్తంలో 62 వన్డే సెంచరీలు నమోదు చేస్తాడని వీరూ తెలిపాడు. ట్విట్టర్‌లో ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు తదైన స్టయిల్లో విశ్లేషణ చేశాడు. భవిష్యత్ అంచనాల ప్రకారం కోహ్లీ వన్డేల్లో మొత్తం 62 సెంచరీలు చేస్తాడని వీరూ తేల్చేశాడు. ఫామ్, ఫిట్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ అంచనా వేస్తున్నట్లు వీరూ తెలిపాడు. 463 వన్డేలు ఆడిన సచిన్...49 సెంచరీలు, 96 అర్ధ సెంచరీలు చేశాడు. ప్రస్తుతం కోహ్లీ 208 వన్డేలు ఆడాడు. అందులో 35 సెంచరీలు చేశాడు. బ్యాటింగ్ సగటున సచిన్ కన్నా కోహ్లీదే బెస్ట్‌గా ఉంది. ఒక వన్డేల్లో అత్యుత్తమ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీయేనని ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మైఖేల్ వాన్ కూడా ఆసక్తికర కామెంట్లు చేయడం విశేషం.

36 ఏళ్ల వయసులో ప్రపంచ నంబర్‌వన్



న్యూఢిల్లీ: స్విస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ చరిత్ర సృష్టించాడు. ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడిగా అగ్రపీఠం అధిరోహించాడు. ఎటిపి ర్యాంకింగ్స్‌లో ఈ టెన్నిస్ దిగ్గజం నెంబర్ వన్ ప్లేస్‌లో నిలిచాడు. ఇందులో కొత్తేముంది. గతంలో ఫెదరర్ అగ్రస్థానంలో నిలిచాడు కదాని అనుకుంటున్నారా. 36 ఏళ్ల వయస్సులో ఓ ఆటగాడు ప్రపంచ నంబర్‌వన్‌గా నిలవడం ఇదే తొలిసారి. అది కూడా సింగిల్స్‌లో..ఔను...ఇప్పుడు ఫెదరర్ వయస్సు 36ఏళ్లు.

తాజా ర్యాంకింగ్స్‌లో పురుషుల సింగిల్స్‌లో స్విస్ క్రీడాకారుడు రోజర్ ఫెదరర్ తిరిగి నంబర్‌వన్ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అంతర్జాతీయ టెన్నిస్‌లో ఇప్పటివరకు 36 ఏళ్ల వయసులో ఏ ఆటగాడు నంబర్‌వన్ ర్యాంకులో నిలవలేదు. గతంలో అమెరికా క్రీడాకారుడు ఆండ్రూ అగసీ 33 ఏళ్ల వయస్సులో నంబర్‌వన్ ర్యాంకును దక్కించుకున్నాడు. అగస్సీ రికార్డును ఫెదరర్ అధిగమించాడు. 2012 తర్వాత ఫెదరర్ నంబర్‌వన్ ర్యాంకును దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇప్పటివరకు ఫెదరర్ పేరిట 20 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు ఉన్నాయి. గత నెల ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన సంగతి తెలిసిందే. ఫెదరర్ ప్రస్తుతం రోటర్ డ్యాం ఓపెన్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో ఇప్పటికే సెమీఫైనల్ చేరుకున్నాడు. నంబర్‌వన్ ర్యాంకు కైవసం చేసుకోవడంపై ఫెదరర్ మాట్లాడుతూ...ఇది నాకెంతో ప్రత్యేకమైనది. చాలా సంతోషంగా ఉంది. తిరిగి నంబర్‌వన్ ర్యాంకు దక్కించుకుంటానని అనుకోలేదు. నా కెరీర్‌లో ఇది ఎప్పటికీ గుర్తిండిపోతుంది. ప్రతి ఆటగాడు నంబర్‌వన్‌గా నిలవాలని ఎంతో కష్టపడతాడు. యువ ఆటగాళ్లపై విజయం సాధించిఅగ్రస్థానంలో నిలవాలంటే చాలా కష్టపడాలి. నాకల నెరవేరిందని ఫెదరర్ అన్నాడు.

వాలీబాల్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రజతం

'వార్త క్రీడాప్రతనిధి- తిరుపతి: రాజస్థాన్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ బాలుర వాలీబాల్ చాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ కుర్రాళ్లు రజత పతకం చేజిక్కించుకున్నారు. ఆతిథ్య రాజస్థాన్‌తో హోరాహోరీగా జరిగిన ఫైనల్లో 22-25, 19-25, 25-20, 19-25 స్కోరుతో పోరాడి ఓడింది. జట్టును కెప్టెన్ నూకరాజు ముందుండి నడిపించడంతో ఫైనల్స్‌కు చేరింది. పవన్‌కల్యాణ్, కృష్ణారెడ్డి ఎం.రుగ్వేద్, మల్లికార్జున్, సుధీర్ బాబు, రామ్‌సాయి, హార్షవర్ధన్, మణికాంత్, హరీష్‌కుమార్, విజయ్‌కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచారు. నూకరాజు, పవన్‌కల్యాణ్, కృష్ణారెడ్డి ఆల్‌రౌండర్ షో ప్రదర్శించడంతో సెమీస్‌లో పటిష్టమైన గుజరాత్‌పై చెమటోడ్చి నెగ్గారు. గుజరాత్ 23-25, 25-21, 25-23, 25-23 స్కోరుతో పోరాడి ఓటమి పాలైనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు చుక్కలు చూపింది. ఆంధ్ర క్రీడాకారులను ద్రోణాచార్య అవార్డు గ్రహీత, భారత ఛీఫ్ కోచ్ శ్రీధరన్ అభినందించారు. జట్టును ఫైనల్స్ వరకు చేర్చిన కోచ్ రాధాకృష్ణ, ఇస్మాయిల్ జుబేర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కాగా, గత ఏడాది స్వర్ణం దక్కించుకున్న రాష్ట్ర జట్టు ఈ ఏడాది రజతంతో సంతృప్తి చెందింది.

నేను బిరుదులు, సత్కారాలు కోరుకోవట్లేదు: కోహ్లీ



సిరిస్ గెలిచిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న భారత్ కోచ్ రవిశాస్త్రసీ, కెప్టెన్ కోహ్లీ

సెంచురియాన్: నాకు బిరుదులు, పొగడ్తలు, సత్కారాలు అలాంటివేమీ అక్కర్లేదని టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అన్నారు. ఆరో వన్డేలో అద్భుతంగా ప్రదర్శించి 35వ వన్డేను పూర్తి చేశాడు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడాడు. నేను ఎవరికీ పోటీ అనుకోను. కేవలం సిద్ధమైనంత వరకు ప్రదర్శించగలిగినా లేదా అన్నది చూస్తానని పేర్కొన్నాడు. కేవలం నా జట్టుకు నేనెంత వరకు చేయగలతో అంతే ఆలోచిస్తా. జట్టు గురించి ఆలోచిస్తేనే విజయాన్ని చేరుకోగలం. అలా కాకుండా వ్యక్తిగత స్కోరును లక్ష్యంగా చేసుకుని పోరాడితే మాత్రం జట్టును గెలిపించలేం. ఇదే నేపథ్యంలో పోరాడతాను. కానీ, నేను బిరుదులు, సత్కారాలు ఆశించి ఆడనని అభిప్రాయపడ్డాడు. ఇదే గదిలో రెండు టెస్టుల వైఫల్యాల అనంతరం పాల్గొన్నప్పుడు మీడియాతో ఇలానే మాట్లాడాను. ఇప్పుడు ఇలానే మాట్లాడుతున్నాను. 90శాతం జట్టు గెలిచేందుకే కష్టపడతాను. పొగడ్తలకు పొంగిపోయి కలలోల బతకాలని నాకు లేదు. నిజం చెప్పాలంటే ఇది నాకు పెద్ద విషయం కాదని ఆరో వన్డేలో అతని ప్రదర్శన గురించి కొట్టి పడేశాడు. మరో వైపు రవిశాస్త్రి...కోహ్లీ పొగిడేందుకు పదాలు సరిపోవేమో డిక్షనరీ కొనుక్కోండని భారత జట్టు ప్రధాన కోచ్ రవిశాస్త్రి అన్నారు. సిరీస్ గెలవడమేకాదు. కేవలం నయమానుసారం జరగాల్సిన మ్యాచ్‌లో కూడా విరాట్ కోహ్లీ అద్భుతమైన ప్రదర్శన చేసి...నాయకుడిగా జట్టు సభ్యులతోనూ అదే రీతిలో ఆడించాడు. దీనికిగాను మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో ప్రధాన కోచ్ విలేకరుల ముందు కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తాడు.



మ్యాచ్ ముగిసిన అనంతరం తన ఐపిఎల్ సహచరుడు అయిన డివిలియర్స్‌కు వీడ్కోలు చెపుతున్న కోహ్లీ


మళ్లీ ఐపిఎల్‌లో కలుద్దాం

సెంచూరియన్: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ, సౌతాఫ్రికా స్టార్ ఆటగాడు ఎబి డివిలియర్స్ మధ్య అనుబంధం మరోసారి కెమెరా కంట పడింది. ఐపిఎల్ జట్టు సహచర ఆటగాడైన డివిలియర్స్‌ని మ్యాచ్ అనంతరం కోహ్లీ మనస్ఫూర్తిగా అభినందించారు. హృదయానికి హత్తుకుని మళ్లీ ఐపిఎల్‌లో కలుద్దామని చెప్పి వీడ్కోలు తీసుకున్నాడు. ఐపిఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ సహచరులైన వీరిద్దరి మధ్య చక్కటి అవగాహన ఉంది. మంచి మిత్రులుగా కలిసి సాగుతారు. ఎప్పుడు కనిపించినా సోదరభావంతో మెలుగుతారు. ఒకరు బాగా ఆడితే మరొకరు ప్రశంసిస్తారు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఆరో వన్డేలో విజయానంతరం ఈ విషయం మరోసారి వెల్లడైంది. గత భారత పర్యటనలో వన్డే సిరీస్‌లో డివిలియర్స్ 3 సెంచరీలు సాధిస్తే...ప్రస్తుత సఫారీ పర్యటనలో కోహ్లీ కూడా మూడు సెంచరీలతో డివిలియర్స్ లెక్క సరి చేశాడు. అజేయశతకంతో ఆరో వన్డేను కోహ్లీ (129)తో గెలిపించాక డివిలియర్స్...విరాట్ దగ్గరకు వచ్చిహత్తుకుని కంగ్రాట్స్ చెప్పాడు. 5-1 తేడాతో సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రియ మిత్రున్ని అభినందించాడు. ఈ దృశ్యం క్రికెట్ అభిమానులను మనసును హత్తుకుంది. డివిలియర్స్ కూడా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తాడు కాబట్టే ...అతడు ఆడుతుంటే భారత అభిమానులు కూడా తమ వాడిగానే భావించి ఉత్సాహపరుస్తారు.

కోహ్లీ ఆటకు పాక్ ఉమన్ క్రికెటర్లు ఫిదా



లాహోర్: సౌతాఫ్రికాలో వన్డే సిరీస్‌లో 3 సెంచరీలతో కదంతొక్కిన భారత సారథి విరాట్ కోహ్లీపై ప్రశంసల వర్షం కురుస్తోంది. అతి తక్కువ వన్డేల్లో 35 సెంచరీలు చేయడం అతడికి సాధ్యమైనదని పలువురు ఆటగాళ్లు కోహ్లీని కొనియాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు విరాట్ కోహ్లీ పేరు మారుమోగుతోంది. ప్రధానంగా పాకిస్తాన్‌లోనూ అతడిపై ప్రశంసలు కురుస్తుండటం విశేషం. పాక్ మహిళా క్రికెటర్లు కోహ్లీ ఆటకు ఫ్లాట్ అయిపోయారు. 35 సెంచరీలా నిజంగా అద్భుతమైన బ్యాటింగ్. కోహ్లీ ఓ జీనియస్ అంటూ పాక్ బ్యాట్స్‌ఉమెన్ సయేదా నైన్ అబిదీ ట్వీట్ చేయగా...వాట్ ఏ ప్లేయర్ అంటూ పాక్ బౌలర్ కైనత్ ఇంతియాజ్ ప్రశంసల్లో ముంచెత్తింది. పరుగుల యంత్రం+సెంచరీల యంత్రం+చేధన యంత్రం=విరాట్ కోహ్లీ అంటూ ఆఫ్గాన్ ఆటగాడు రషీద్ ఖాన్ ట్వీట్ చేయగా 'రాక్ స్టార్ పోరాట యోధుడు, విజేత, ఆత్మ విశ్వాసం ఉన్నవాడు...' అంటూ ఇంగ్లాండ్ మాజీ ఆటగాడు కెవిన్ పీటర్సన్ కొనియాడాడు.



షోయబ్ అక్తర్‌కు కీలక పదవులు

ఇస్లామాబాద్: పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి)లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మాజీ పేసర్ షోయబ్ అక్తర్‌కు రెండు ముఖ్యమైన పదవులు కట్టబెడుతున్నట్లు బోర్డు శనివారం ప్రకటించింది. పిసిబి బ్రాండ్ అంబాసిడర్‌తో పాటు సలహాదారు పదవుల్లో అక్తర్‌ను నియమించారు. క్రికెట్ సంబంధాల విషయంలో పిసిబి అధ్యక్షుడికి సలహాదారుగాను, అదే సమయంలో పిసిబికి బ్రాండ్ అంబాసిడర్‌గాను అక్తర్ నియమితులయాా్యరని ఛైర్మన్ నిజం సేథీతెలిపారు. నిర్ణయాన్ని స్వాగతించిన అక్తర్...తన 14 ఏళ్ల కెరీర్‌లో దేశానికి ఏవిధంగా సేవలు చేశానో, అదే స్ఫూర్తిని కొనసాగిస్తానని చెప్పుకొచ్చారు.

నాడు విరోధులు...నేడు ఆత్మీయులు: కెరీర్ ఆసాంతం క్రికెట్ బోర్డుతో ఘర్షణ పడుతూ వచ్చిన అక్తర్ ...రిటైర్మెంట్ తర్వాత కూడా పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సేథీ ఛైర్మన్‌గా ఉంటే పాక్ క్రికెట్‌కు కష్టాలు తప్పవనీ అన్నారు. ఒక దశలో బద్ధ విరోధులుగా వ్యవహరించిన సేథీ, అక్తర్‌లు...ఇప్పుడు ఆత్మీయులుగా మారిపోవడం క్రీడా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.